28-10Pg1exHMNWJQE:Layout 1 10/28/22 12:27 AM Page 1

మొజాయిక్ నవ సాహిత్యం పై వెలుగు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

28-10-2022 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 267, పేజీలు : 10+6 వెల : 6.50

ఆజంఖాన్‌కు జైలు.. బెయిలు

13లో

భారత్‌పై పాకిస్థాన్ భారీ కుట్ర

# విద్యుత్‌లో మరో ముందడుగు

- ఎపిజెన్‌కో మూడవ యూనిట్‌ను జాతికి అంకితం చేసిన సిఎం జగన్
- నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరాయే లక్ష్యం
- పెన్నానదిపై కాజ్‌వేకు శంకుస్థాపన
- సాగుకు 9 గంటల ఉచిత విద్యుత్ కొనసాగిస్తాం: సిఎం



ఎపిజెన్‌కో మూడవయూనిట్ ప్రారంభిస్తున్న సిఎం జగన్

**నెల్లూరు కలెక్టరేట్, ముత్తుకూరు, అక్టోబరు 27 ప్రభాతవార్త:** శ్రీదామోదరం సంజీవయ్య ఎపిజెన్‌కో ధర్మల్‌స్టేషన్‌లో మూడవయూనిట్‌ను జాతికి అంకితం చేసిన నేపథ్యంలో రాష్ట్ర విద్యుత్ రంగంలో మరో ముందడుగు వేసినట్లయ్యిందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని ముత్తుకూరు మండలం నేలటూరులో గల శ్రీదామోదరం సంజీవయ్య ఏపిజెన్‌కో ధర్మల్‌స్టేషన్‌లో 800 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తిచేసే మూడవ యూనిట్‌ను ఆయన గురువారం జాతికి అంకితం చేశారు. దీనితోపాటు మత్స్యకారేతర ప్యాకేజీ కింద ముత్తుకూరు మండలంలోని 1,61,128 మంది లబ్దిదారుల ఖాతాలో రూ. 36 కోట్లు జమ చేసిన ముఖ్యమంత్రి, 400 పడవలు నిలిచేలా రూ. 25 కోట్ల రూపాయలతో ముత్తుకూరు సమీపంలో నిర్మించనున్న ఫిషింగ్‌జెట్టికి శంకుస్థాపన చేయడం తోపాటు కోవూరు నియోజకవర్గంలోని ముదివర్తి-ముదివర్తిపాలెంలమధ్య పెన్నానదిపై రూ. 93.32 కోట్ల రూపాయలతో నిర్మించనున్న కాజ్‌వేకు శంకుస్థాపన చేశారు.

అనంతరం నేలటూరు సమీపంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో సిఎం మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సూపర్ క్రిటికల్ టెక్నాలజీలతోఎపిజెన్‌కో స్వయంగా నిర్మించిన శ్రీదామోదరం సంజీవయ్య ధర్మల్‌పవర్ స్టేషన్‌లో 800 మెగావాట్ల ప్లాంట్‌ను జాతికి అంకితం చేయడంతో రాష్ట్ర విద్యుత్‌రంగంలో మరో ముందడుగు పడిందన్నారు. దివంగత ముఖ్య మంత్రి వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి 2008లో శంకుస్థాపన చేసిన ధర్మల్‌స్టేషన్‌కు రాష్ట్ర తొలి దళిత ముఖ్య మంత్రి శ్రీదామోదరం సంజీవయ్య పేరు పెట్టుకో వడం జరిగిందన్న ఆయన దేశంలోనే తొలిసారి ప్రభుత్వ రంగంలో సూపర్ క్రిటికల్ ధర్మల్ పవర్‌స్టేషన్ నిర్మాణానికి మహానేత రాజశేఖర్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు.

**నాణ్యమైన..నిరంతర విద్యుత్ సరఫరానే లక్ష్యంగా..**

రాష్ట్రంలో గృహ, వాణిజ్య, పారిశ్రామిక రంగాల వినియోగదారులందరికీ రోజంతా నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే లక్ష్యమని పేర్కొన్న ముఖ్యమంత్రి దీనితోపాటు వ్యవసాయానికి తొమ్మిది గంటలపాటు ఉచితవిద్యుత్‌ను అందించేలా అన్ని చర్యలు తీసుకుంటున్నా మన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక శ్రీదామోదరం సంజీవయ్య ధర్మల్ పవర్‌స్టేషన్‌లోని మూడవయూనిట్ కోసం రూ. 3200 కోట్లు యుద్ధ ప్రాతిపదికన ఖర్చుచేశామన్న జగన్మోహన్ రెడ్డి మూడు సంవత్సరాల నాలుగు

≫2



గురువారం నరసాపురం మండలం పెదమైనవానిలంక గ్రామంలో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

## పల్లె ప్రజల ఆత్మవిశ్వాసమే ప్రగతికి తొలిమెట్టు

### కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

### సముద్రపు కోత నివారణకు రూ.15 కోట్లు

### దత్తతగ్రామంలో పర్యటించిన కేంద్ర మంత్రి

**నరసాపురం- ప్రభాతవార్త :** గ్రామస్తుల ఐక్యత అందరూ ఒకే మాటపై ఉండి అభివృద్ధి పనులు చేసుకుంటే సమస్యలు పరిష్కారం కాగలవని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఆత్మ విశ్వాసంతో ఒకటిగా కదిలినప్పుడు సముద్రపు కోతనుకూడా నివారించుకోగలుగుతారని ఇందుకు పెదమైనవానిలంక గ్రామం చక్కని ఉదాహరణగా నిలుస్తుందన్నారు. గురువారం నరసాపురంమండలం, పెదమైనవానిలంక గ్రామంలో దాదాపు మూడు గంటల పాటు ఉండి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దాదాపు రెండు దశాబ్దాలుగా గ్రామాన్ని పట్టి పీడిస్తున్న సముద్రపు కోతనుకూడా నివారించడానికి ఆమె నడుంబిగించారు. నాలుగేళ్ల క్రితం నిర్మలా సీతారామన్

≫2

## ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారుగా హాస్యనటుడు ఆలీ



**విజయవాడ,అక్టోబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం జగన్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. చలనచిత్ర హాస్యనటుడు, కథానాయకుడు ఆలీని ఎపి ప్రభుత్వ ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారునిగా నియమిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. గత కొద్ది సంవత్సరాలుగా అధికారిక పదవి కోసం ఎదురు చూస్తున్న ఆలీకి ఇది శుభవార్తగా మారింది. సిఎం జగన్ తనకు నమ్మకంతో అప్పజెప్పినందుకు ఆలీ కృతజ్ఞతలు తెలిపినట్లు సమాచారం. ఈ పదవిలో తాను బాధ్యతాయుతంగా నియమ నిబంధనలతో నిర్వహిస్తానని ఆలీ ఆనందంతో చెప్పినట్లు తెలుస్తోంది. ఆలీ సిఎం జగన్ వెన్నంటి ఉంటున్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో ఆయన వైఎస్సార్సీ ఎన్నికల ప్రచా

≫2

## ఇక రవాణా వ్యవస్థ పటిష్టం

### నేషనల్ హైవేలను అనుసంధానిస్తూ 25 రహదారుల నిర్మాణం

### వెనుకబడిన రాయలసీమ జిల్లాలకు కనెక్టివిటీ

### ఎన్‌హెచ్-5, ఎన్‌హెచ్-16ని కలుపుతూ కృష్ణానదిపై వంతెన

**విజయవాడ,అక్టోబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకుని రవాణా వ్యవస్థలో పూర్తి స్థాయిలో మార్పులు తీసుకుని వస్తామని సిఎం జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. రాష్ట్రంలో పారిశ్రామికరణను ప్రోత్సహించే దిశలో ఈ చర్యలను చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్రంలో గ్రామీణ రహదారుల నిర్మాణం, నిర్వాహణ, నూతన వంతెనల నిర్మాణాన్ని చేపట్టామన్నారు. రెండు విడతలుగా ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టారు. రాష్ట్రంలోని రవాణా వ్యవస్థలో పటిష్టమైన మౌలిక మార్పులు తీసుకుని రావాలని ప్రభుత్వం భావిస్తోంది. సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలు, నిరంతర పర్యవేక్షణలో అయిదు ప్రధాన పోర్టులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు అనుగుణంగా ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసింది. రవాణా వ్యవస్థలో మౌలిక మార్పులు తీసుకుని రావడం ద్వారా మంచి ఫలితాలను సాధించడానికి నేషనల్ హైవేలను అనుసంధానిస్తూ 400కిలోమీటర్ల మేరకు 25 రహదారులను నిర్మించేందుకు రాష్ట్రప్రభుత్వం ప్రతిపాదనలను రూపొందించింది. ఇందుకు అనుగుణంగా అత్యధిక హైవేల నిర్మాణానికి సంబంధించి కేంద్రంతో సమన్వయం చేసుకునే దిశలో అడుగులు వేస్తోంది. ఇందుకు అనుగుణంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారయంత్రాంగంతో చర్చించి కార్యచరణ ప్రణాళికను రూపొందించారు. రవాణా వ్యవస్థ అన్ని విధాలుగా మెరుగుపడితే పారిశ్రామికాభివృద్ధి సత్వరం జరుగుతుందని పలు సందర్భంలో వెల్లడించారు. అధికార వర్గాల సమాచారాన్ని అనుసరించి రాష్ట్రంలో నిర్దేశిత రహదారుల అభివృద్ధిపై సిఎం జగన్ తరచు ఉన్నతస్థాయి అధికార యంత్రాంగంతో ఇటారక్ట్ అవుతున్నారు. అయిదు ప్రధాన రోడ్డులు అభివృద్ధి, 25 వాటికి అనుసంధాన రహదారులకు సంబంధించి సమాచారాన్ని అనుసరించి ఈ సందర్భంలో ఆయన ఆయా అధికారులు మార్గదర్శనం చేస్తూ ఇప్పటికే రాష్ట్రంలో కొత్తగా జాతీయ రహదారుల అభివృద్ధికి సంబంధించిన అనేక ప్రతిపాదనలను కేంద్రానికి పంపినట్లు తెలిపారు. విజయవాడలో శరవేగంగా పెరుగుతున్న ట్రాఫిక్ కోసం బైపాస్ రోడ్డు నిర్మాణం జరుగవలసివుందన్నారు. విజయవాడలో 78కిలో మీటర్లుకు రింగ్‌రోడ్డు నిర్మాణం చేపట్టాల్సి వుందన్నారు. దీని వలన రవాణా వ్యవస్థ మెరుగుపడటంతో పాటుగా రాష్ట్రం ఆర్థికంగా బలిష్టమవుతుందన్నారు. విజయవాడ బెంజి సర్కిల్ వద్ద పశ్చిమ వైపుకు మూడు లైన్ల ప్లైవోవరుకు సంబంధించిన ప్రతిపాదనను కేంద్రం దృష్టిలో పెట్టినట్లు తెలిపారు. ఈ దారిలో ట్రాఫిక్‌నునియంత్రించే క్రమంలో భాగంగానే ఎన్‌హెచ్-5, ఎన్‌హెచ్-16ని కలుపుతూ కృష్ణానదిపై వంతెనను తొలి దశలో నిర్మించాల్సి వుందన్నారు. ఇందుకు కేంద్రం అనుమతి లభించిందన్నారు. వెనుకబడిన రాయలసీమ జిల్లా లలోని ప్రాంతాలకు కనెక్టవిటీని ఏర్పాటుచేసి బెంగుళూరు- విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌ను భారతీయమాల తొలిదశలో చేపట్టాల్సి వుందన్నారు. కొడికొండ చెక్‌పోస్టు, పులివెందుల, ముద్దనూరు మీదుగా రహదారి నిర్మాణం జరుగుతుందన్నారు. రహదారుల అభివృద్ధి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తోందన్నారు. కేంద్ర సహకారంతో పాటుగా రాష్ట్ర ప్రభుత్వం భాగస్వామ్యమవుతుందన్నారు. కేంద్రానికి జాతీయరహదారుల నిర్మాణానికి సంబంధించి స్థానికంగా ఎదురయ్యే సమస్యల పరిష్కారంతో పాటుగా, భూసేకరణలో రాష్ట్రప్రభుత్వం పూర్తి సహకారాన్నిస్తుందని తెలిపారు. వీలైనంత త్వరగా ఆయా ప్రాజెక్టులు చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని కేంద్రాన్ని కోరినట్లు ముఖ్యమంత్రి జగన్ వివరించారు. ఇప్పటికే కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీ

≫15



## బ్రేక్ దర్శనాల్లో మార్పులు!

### తిరుమలలో భక్తుల సౌకర్యం కోసం నవంబర్ 8 నుంచి కొత్త వేళలు!

### ప్రయోగాత్మకంగా అమలుకు టిటిడి నిర్ణయం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమలలో సుదీర్ఘ కాలంగా అమలవుతున్న శ్రీవేంకటేశ్వరస్వామి విఐపి బ్రేక్ దర్శనాల వేళల్లో మార్పుకు తిరుమల తిరుపతి దేవస్థానం కార్యాచరణ సిద్ధం చేసింది. ఇందుకు ప్రయోగాత్మకంగా ఆచరణలోకి తీసుకురావడానికి నవంబర్ 8,9,10తేదీలను ఖరారుచేసింది. సాధారణరద్దీ ఉండే మంగళ,బుధ,గురువారాల్లో విఐపి బ్రేక్ దర్శనాల వేళలను ఉదయం 5.15గంటలకు బదులు ఉదయం 10గంటలకు మార్పుచేస్తే ఎలా ఉంటుందనే సాధ్యాసాధ్యాలను పరిశీలించనున్నారు. ఈ సమయంలో విఐపిల నుంచి శ్రీవారి సామాన్యభక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకపోవడం, విఐపిలు సాఫీగా, ప్రశాంతంగా కొండకు చేరుకుని స్వామివారిని దర్శించుకుని రెండుమూడు గంటల్లోపే తిరుగుప్రయాణం కావడానికి సులభంగా ఉంటుందనే అంచనా. దీనివల్ల రాత్రివేళల్లో సర్వ దర్శనం కోసం వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలో వేచివుండే భక్తులకు ఉదయంవేళ మరింత త్వరగా, సులభంగా స్వామివారిని దర్శించుకునే వీలుకల్పించినట్లవుతుందనేది టిటిడి వర్గాల ఆలోచన.

అంతేగాక ఇప్పుడు అమలవుతున్న విఐపి బ్రేక్ దర్శనాల వేళ తెల్లవారుజామున 5.15గంటల నుంచి ఉదయం 8,9గంటల వరకు సుమారు మూడుగంటలు విఐపి బ్రేక్ దర్శనాలే అమలవుతున్నాయి. దీనివల్ల ముందురోజు తిరుమలకు చేరుకొంటున్న ప్రముఖ భక్తులేగాక సిఫార్సు లేఖల ద్వారా విఐపి బ్రేక్ దర్శనాలు టిక్కెట్లు పొందిన భక్తులు వసతికోసం గదులను ముందురోజు ఉదయం 10గంటలకే బుక్‌చేసుకుని మరుసటిరోజు మధ్యాహ్నం 12,1గంటలోపు ఖాళీచేస్తున్నారు. ఇది సామాన్యభక్తులకు చాలా అసౌకర్యంగా మారిందనేది టిటిడి పాలకమండలి, అధికారుల అంచనా. ఈనేపథ్యంలో విఐపి బ్రేక్‌దర్శనాలవేళలను మార్పుచేస్తే వసతి సౌకర్యం కొంత సులభమవుతుందనేది భావిస్తున్నారు. ఈవిషయంలో ఇప్పటికే బ్రహ్మోత్సవాల ముందు పాలకమండలి కూలంకుషంగా చర్చించి వెల్లడించింది. దీన్ని వెంకన్న బ్రహ్మోత్సవాలు ముగిసిన తరువాత ప్రయోగాత్మకంగా అమలు చేయాలని నిర్ణయించినా

≫2

## అమరావతి పాదయాత్రపై విచారణ రేపటికి వాయిదా

**విజయవాడ,అక్టోబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రైతుల పాదయాత్రకు అనుమతిని రద్దు చేయాలంటై ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్, పాదయాత్రకు అడ్డంకులు లేకుండా చూడాలని రైతులు వేసిన పిటిషన్లపై హైకోర్టు గురువారం విచారించింది. పాదయాత్రలో 600 మంది రైతులు మొదటి నుంచి చివరి వరకు పాల్గొనడం కష్టమని రైతుల తరుపు న్యాయవాది కోర్టులో వాధించారు. రోటేట్ అవతుంటారని తెలిపారు. ప్రభుత్వం తరపు న్యాయవాది వాదనలువిన్నిస్తూ హైకోర్టు ఉత్తర్వులను అనుసరించి మాత్రమే పాదయాత్రకు సంబంధించి పోలీసులు వ్యవహరించారని వివరించారు. ఈ విషయంలో తమకు సమయంలో కావాలని కోర్టును కోరారు. పోలీసు ఆంక్షలు కారణంగా తాము బలవంతంగాయాత్రను వాయిదా వేసుకున్నామని రైతుల తరుపు న్యాయవాది కోర్టుకు వివరించారు. తమకు వెంటనే కేసు విచారించాలని కోరారు. దీనిపై న్యాయస్థానం స్పందిస్తూ విచారణను శుక్రవారానికి వాయిదా వేస్తున్నట్లు తెలిపింది. రేపు అన్ని పిటిషన్లు కలిపి విచారించి ఉత్తర్వులు జారీ చేస్తామని వెల్లడించింది.

## పిల్లలపై విచారణ ఏమిటి? హైకోర్టు

**విజయవాడ,అక్టోబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** టిడిపి ప్రధానకార్యదర్శి చింతకాయల విజయ్‌పై సిఐడి కేసులో అధికారులు పదే,పదే ఆయన ఇంటికి వెళ్లడం ఎందుకని, పిల్లలను విచారించడం ఏమిటనిహైకోర్టు ప్రశ్నిం

≫2

## బిగ్‌బాస్‌కు చిక్కులు!

### నాగార్జున సహా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు

**విజయవాడ,అక్టోబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగులో ప్రసారమవుతున్న బిగ్‌బాస్ ఆరవ సీజన్‌కు న్యాయపరమైన చిక్కులు ఎదురవుతున్నాయి. ఈ షో మధ్యలో నిలిచిపోతుందా? అనే సందేహాలు తలెత్తున్నాయి. అశ్లీలత అనగా కేరాఫ్‌గా బిగ్‌బాస్ రియాల్టీ షోమారిందనే విమర్శలున్నాయి. ఇటీవల మూడు నాలుగు వారాలుగా ఈ షోలో వస్త్రధారణ విషయంలో ఇంటి సభ్యులు జాగ్రత్త పడినా, ఆరో సీజన్ ఆరంభం నుంచి షోను పరిశీలిస్తే అత్యంతరకరంగా మారింది. ఇంటి సభ్యులమధ్య ద్వందార్థ సంభాషణలు చోటు చేసుకున్నాయి. నట్టింట్లో ఈ షో చూడలేమని విమర్శలు వచ్చాయి. సిపిఐ నారాయణ దీనిని ఓ బూతు కార్యక్రమంగా ఆరోపించారు. ఈ నేపథ్యంలో నట్టింట్లో ఈ షోను చూడలేమంటూ ఎపి హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. గురువారం ఈ షోపై విచారణ నిర్వహించింది. షోకు అతిధ్యమిస్తున్న టాలీవుడ్ హీరో అక్కినేని నాగార్జునకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. నాగార్జునతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కుడా హైకోర్టు నోటీసులు జారీ చేసింది. రెండు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలంటూ ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే ఈ పిటిషన్‌పై హైకోర్టు రెండు దఫాలు విచారణ జరిపింది. బిగ్‌బాస్ షోను కనీసం రెండు లేదా మూడు ఎపిసోడ్‌లను చూస్తామని ఎపి హైకోర్టు ప్రశాంత్‌కుమార్ మిశ్రా, జస్టిస్ డీవీఎస్ సోమయాజులుతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది.

## క్రికెట్ బెట్టింగ్ ముఠా అరెస్టు

**విజయవాడ క్రైం,అక్టోబరు 27,ప్రభాతవార్త:** పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రసాదంపాడు, వీక్షిత్ రెసిడెన్సీలో క్రికెట్ బెట్టింగ్‌ను నిర్వహిస్తున్న తణుకుకు చెందిన అడబాల బాపన్న, చేబ్రోలుకు చెందిన పసినిపల్లి దుర్గారావు, ఉంగుటూరుకు చెందిన రావిపాటి శ్రీనివాసరావు, ప్రసాదంపాడుకు చెందిన వెలగా తులసీరాం, కైకవరంకు చెందిన వెలగ సాయికృష్ణ, కైకవరంకు చెందిన ఉండే రాఖడకుమార్, నిడదవోలుకు చెందిన రామకుర్తి ప్రతాప్‌దుర్గ నాగ సురేష్‌లను అరెస్ట్‌చేసి వారి నుండి 13 సెలఫోన్‌లు కల్గిఉన్న కమ్యూనికేషన్ లైన్‌బాక్స్‌లు-2, 2 లాప్‌టాప్‌లు, 10 సెల్‌ఫోన్‌లు, రూ. 2,40వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఏడిసిపి కె.శ్రీనివాసరావు, ఎసిపి వివిఎన్ వర్మ, సిఐ చంద్రశేఖర్‌లు వారి సిబ్బందితో కలిసి పట్టుకున్నారని సెంట్రల్ ఏసిపి పేర్కొన్నారు. గురువారం ఆయన కార్యాలయంలో నిర్వహిం

≫2

### తెలంగాణలో ఎమ్మెల్యేల కొనుగోలు కేసు

## రిమాండ్‌కు తిరస్కృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, అక్టోబరు27:** నలుగురు టిఆర్‌ఎస్‌ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం కేసులో అరెస్టయిన ముగ్గురు నిందితులను గురువారం రాత్రి సరూర్‌నగర్‌లోని ఏసీబీ కోర్టు న్యాయమూర్తి ఎదుట హాజరుపర్చారు. పోలీసులు భారీ బందోబస్తు నడుమ 8 పోలీస్ వాహనాల్లో నిందితులనునివాసానికి తీసుకొచ్చారు. కాగా, ఈ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. పోలీసుల విజ్ఞప్తి మేరకు నిందితులను రిమాండ్‌కు ఇచ్చేందుకు న్యాయమూర్తి తిరస్కరించారు. సరైన ఆధారలులేవని న్యాయమూర్తి పేర్కొన్నారు. ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ పీసీ యాక్ట్ కింద ఈ కేసు వర్తించదని, 41 సిఆర్‌పీసీ నోటీసు ఇచ్చి విచారించాలని ఆదేశించారు. కాగా, బుధవారం రాత్రి హైదరాబాద్ శివారు మొయినాబాద్ అజీజ్ నగర్‌లోని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి ఫాంహౌస్‌లో సోదాలు చేసిన పోలీసులు ఫరీదాబాద్‌కు చెందిన రామచంద్ర భారతి, హైదరాబాద్‌కు చెందిన నంద కుమార్, ఏపీలోని అన్నమయ్య జిల్లా చిన్న మండెం మండలంలో శ్రీమంత్రరాజ పీఠం నిర్వహిస్తున్న సింహయాజీలను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. రాత్రి నుంచి శంషాబాద్ గ్రామీణ పోలీస్ స్టేషన్‌లోనే ముగ్గురు నిందితులను విచారించారు. అనంతరం

≫2



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డిసిపి విశాల్‌గున్ని

## లోన్‌యాప్ కేసులో ఏడుగురు నిందితుల అరెస్టు


### మరి కొందరి కోసం గాలింపు

**విజయవాడ క్రైం,అక్టోబరు 27,ప్రభాతవార్త:** బెజవాడలో సంచలనం సృష్టించిన లోన్‌యాప్‌కు బలైన ఆటోడ్రైవర్ మణికంఠ కేసులో వేగంగా స్పందించిన విజయవాడ పోలీసులు లోన్‌యాప్‌కు సంబంధం 7గురు నిందితులను అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిసిపి విశాల్‌గున్ని మాట్లాడుతూ కేసు దర్యాప్తులో భాగంగా గజియాబాద్, బెంగుళూరు, ముంబై, పూణె, జైపూర్ ప్రాంతాలకు బృందాలుగా వెళ్లి అక్కడ ఎంతో చాకచక్యంగా 2 యాప్ కంపెనీలకు చెందిన డైరెక్టర్లయిన లతీఫ్, అనురాగ్ సింగ్, శంకరప్ప మంజునాథ్, సోహైల్, అరుణ్, మాతుర్, నవీన్‌రెడ్డి, రిత్విక్ అహిర్‌వాల్ అనే ఏడుగురు నిందితులను అరెస్ట్ చేసామని తెలిపారు. వీరిలో సొహైల్, లతీఫ్‌లు వన్సిహో టెక్నాలజీకి సంబంధించిన వారు కాగా, శంకరప్ప మంజునాథ్, నవీన్‌రెడ్డిలు గిబ్సోనార్ టెక్నాలజీకి సంబంధించిన వారన్నారు. టెక్నికల్‌గా ఈ కేసు చాలా క్లిష్టమైన కేసని నిందితుల మోడరన్ ఆప్టిట్యూట్ ఏంటంటే రుణాల చెల్లింపుగా జమ చేసిన మొత్తాన్ని చిన్న చిన్న కమీషన్లు చెల్లించిన థర్ట్ పార్టీ వ్యక్తుల ఖాతాలలో, యుపిఐల ద్వారా జమ చేస్తారన్నారు. ఆపై మధ్యవర్తుల సదరు డబ్బును వేరే ఖాతాల లోకి మళ్లిస్తారని పేర్కొన్నారు.

≫2

28-10Pg2exHMNWJQE:Layout 1 10/28/22 12:23 AM Page 1






గురువారం నెల్లూరుజిల్లా ముత్తుకూరు మండలం నేలటూరులో మత్స్యకారేతర ప్యాకేజీ జమ చేస్తున్న సీఎం

# విద్యుత్‌లో మరో ముందడుగు

నెల్లూరులో ప్రాజెక్ట్ పూర్తిచేసి జాతికి అంకితం చేశామన్నారు. రాష్ట్ర విద్యుత్ అవసరాలలో దాదాపు 45 శాతం విద్యుత్ ప్రభుత్వ రంగ విద్యుత్‌సంస్థలే ఉత్పత్తి చేస్తున్నాయన్న ముఖ్యమంత్రి నేడు జాతికి అంకితం చేయబడ్డ మూడవ ప్లాంట్‌నుండి రోజుకు 19 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఎపీడీసీకు సరఫరా అవుతుందన్నారు. సాధారణ థర్మల్ విద్యుత్‌ప్లాంట్‌తో పోలిస్తే సూపర్ క్రిటికల్ ప్లాంట్ తక్కువ బొగ్గుతో విద్యుత్ ఉత్పత్తి చేస్తుందన్న ఆయన దీనివల్ల వెలువడే కాలుష్యం కూడా తక్కువగానే వుంటుందన్నారు.

**భూములిచ్చిన రైతులకు అభివాదం**

కాగా ఒక వైపు కృష్ణపట్నం పోర్టు..మరోవైపు థర్మల్‌పవర్‌ప్లాంట్...ఈ రెండూ ఈ ప్రాంతంలో రావాలి..వీటి ద్వారా జిల్లా అభివృద్ధి చెందాలని ఈ ప్రాజెక్ట్ కోసం భూములిచ్చిన రైతులందరికీ నిండుమనస్సుతో శిరస్సు వంచి అభివాదం చేస్తున్నానన్న ముఖ్యమంత్రి వారందరికీ మంచి కార్యక్రమాలు చేసే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే ఇప్పటికే 326 కుటుంబాలకు ఉద్యోగాలివ్వడమే కాకుండా రెండవదశలో మరో 150 కుటుంబాలకు ఉద్యోగాలిచ్చే ప్రక్రియ మొదలుపెట్టామన్నారు.

**మరో ఎన్నికల హామీ నెరవేర్చుకున్నాం**

ఇక తాను ఇక్కడికి వచ్చేందుకు ప్రాజెక్ట్ ప్రారంభోత్సవం ఒక కారణమయితే మరో కారణం ఎన్నికల సమయంలో తానిచ్చిన హామీని నెరవేర్చేందుకేనన్న ముఖ్యమంత్రి ఆనాడు చెప్పిన మాటను నిలబెట్టుకుంటూ 16,337 మత్స్యకారేతర కుటుంబాలకు రూ. 36 కోట్లు జమ చేస్తున్నామన్నారు. చంద్రబాబు నాయుడుకు ఎన్నికల సమయంలోనే ప్రజలు గుర్తొస్తారన్న సిఎం ఆయన పరిపాలనలో మంచేమీ జరక్కపోయినా..ఎన్నికలప్పుడు హడావుడి మాత్రం వుంటుందన్నారు. అందులో భాగంగానే అప్పట్లో 3500 మందికికూడా రూ. 14 వేలు ఇవ్వలేకపోయారన్న జగన్మోహన్‌రెడ్డి నేడు వారికి మిగిలిన సొమ్ము ఇవ్వడమే కాకుండా మిగిలిపోయిన 12,787 కుటుంబాలకు మంచిచేస్తూ మొత్తం అందరికీ కూడా మత్స్యకారేతర ప్యాకేజీ ఇస్తున్నామన్నారు.

**రూ.93 కోట్లతో కాజ్‌వే..రూ. 25 కోట్లతో జెట్టి**


ఇక ఈ ప్రాంత మత్స్యకారుల కోసం రూ. 25 కోట్లతో ప్రత్యేకజెట్టీ నిర్మించనున్నామన్న ముఖ్యమంత్రి దానికి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. అలాగే కోవూరు ఎమ్మెల్యే అడిగినమీదట ముదివర్తి-ముదివర్తిపాలెం మధ్య పెన్నానదిపై రూ. 93 కోట్ల రూపాయలతో కాజ్‌వే నిర్మించనున్నామన్న ఆయన అందుకు సంబంధించిన శంకుస్థాపన కూడా నేడు చేయడం జరిగిందన్నారు. దీనివల్ల సముద్రం నుండి వచ్చే ఉప్పునీటికి అడ్డుకట్టవేయడమే కాక..నాలుగు మండలాలకు నీటిసమస్య పరిష్కారం అవుతుందన్నారు. ఇక మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అడిగిన ఉప్పుకాలువ, వెంకటాచలం-తిరుమలమ్మ హైలెవల్ బ్రిడ్జి నిర్మాణాలకు కోసం రూ. 12 కోట్లు, కృష్ణపట్నం రోడ్డు-పోర్టు వయా బ్రహ్మదేవం రోడ్డు నిర్మాణానికి మరో రూ. 10 కోట్లు మంజూరు చేస్తున్నామన్న సిఎం ఈమధ్యకాలంలో ప్రారంభించిన నెల్లూరు బ్యారేజ్‌కు స్వర్గీయ నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి పేరు పెడుతున్నట్లు ఆయన ఈ సందర్భంగా ప్రకటించారు. ప్రతి ఒక్కరికీ మంచి చేస్తూ అడుగులు వేగంగావేస్తున్న మనందరి ప్రభుత్వానికి... ప్రతిఇంటికీ మంచి చేయాలన్న తపన, తాపత్రయంతో అడుగులు వేస్తున్న ప్రభుత్వానికి...ప్రతి గ్రామంలోకూడా రూపురేఖలు మార్చాలన్న తాపత్రయంతో అడుగులు వేస్తున్న మన ప్రభుత్వానికి అందరి ఆశీస్సులు వుండాలని ఆయన ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

**విద్యుత్‌రంగంలో ఎన్నో మార్పులు : మంత్రి పెద్దిరెడ్డి**

కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర విద్యుత్-అటవీశాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ మూడున్నర సంవత్సరాలుగా రాష్ట్రంలోని విద్యుత్‌రంగంలో ఎన్నో మార్పులు తీసుకురావడం జరిగిందన్నారు. చంద్రబాబునాయుడు పాలనలో ఏపీజెన్కో నష్టాల ఊబిలో కూరుకుపోయాయని వాటన్నింటినీ నేడు ముందుకు తీసుకువెళుతున్నామన్న ఆయన 24 గంటలు నిరంతరం నాణ్యమైన విద్యుత్‌ను ఇస్తుండడం తోపాటు రైతులకు ఉచితవిద్యుత్తు వ్యవసాయానికి పగటిపూట నిరంతరంగా 9 గంటల విద్యుత్ ఇస్తున్నామన్నారు. ఇక చవక విద్యుత్తు తీసుకొచ్చి ఆదా చేయాలన్న ఉద్దేశంతో ఈ మూడేళ్ళలో దాదాపు రూ. 4,925 కోట్లు ఆదా చేశామన్న విద్యుత్‌శాఖామంత్రి డిస్కంలను ఆదుకోవడంకు ఈ మూడేళ్లలో ముఖ్యమంత్రి రూ. 40 వేల కోట్లు ఆర్థికసాయం చేశారన్నారు. విద్యుత్‌శాఖ మరో 20 సంవత్సరాల తర్వాత కూడా ఇబ్బందులుండరాదన్న ఆలోచనతో సిఎం వున్నారని..ఈ నేపథ్యంలో ప్రతినెలా విద్యుత్‌శాఖపై సమీక్షలు జరుపుతూ అండదండగా వున్నారన్నారు.

**ఏది కావాలన్నా లేదు అనని ముఖ్యమంత్రి : మంత్రి కాకాణి**

కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్‌ప్రాసెసింగ్‌శాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏది అడిగినా కాదనకుండా..ఏది కావాలన్నా లేదనని సిఎం మన రాష్ట్రానికి వుండడం మనందరికీ గర్వకారణమన్నారు. ఫిషింగ్‌జెట్టీగానీ, మత్స్యకారేతరప్యాకేజీ గానీ జగన్మోహన్‌రెడ్డి తప్ప మరెవ్వరూ ఇవ్వలేరన్న ఆయన చంద్రబాబునాయుడు మాటలరూ పరిమితమన్నారు.



నరసాపురం మండలం పెదమైనవానిలంక గ్రామంలో సముద్రకోతను పరిశీలిస్తున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

# తిరస్కృతి

గురువారం సాయంత్రం శంషాబాద్ గ్రామీణ పోలీస్ స్టేషన్‌లోనే వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆ తర్వాత నిందితులను సరూర్‌నగర్‌లోని న్యాయమూర్తి ముందు పోలీసులు హాజరుపరిచారు. జడ్జి ఇంటి ముందు పోలీసులు పటిష్ట భద్రతను ఏర్పాటు చేశారు. కాగా, శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలోనే వైద్య పరీక్షలు పూర్తి చేసినట్లు వైద్యులు చెప్పారు. నర్కుడ పీహెచ్‌సీ వైద్యుడు పీఎస్‌కు వచ్చి నిందితులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ముగ్గురి సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఫోన్ డేటా ఆధారంగా వీరు ఎవరితో టచ్‌లో ఉన్నారన్న కోణంలో ఎంక్వయిరీ చేస్తున్నారు. కాగా, నందు అనే వ్యక్తి పొలిటికల్ లీడర్లతో దిగిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి. ఈ ముగ్గురూ, టీఆర్ఎస్‌కు చెందిన అచ్చంపేట, పినపాక,కొల్లాపూర్,తాండూరు ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, రేగా కాంతారావు, హర్షవర్ధన్‌రెడ్డి, రోహిత్‌రెడ్డిలు పార్టీ మారితే డబ్బు,కాంట్రాక్టులు, పదవులు ఇస్తామంటూ ప్రలోభ పెట్టారని పోలీసుల అభియోగం. ఈ కుట్రను సైబరాబాద్ పోలీసులు భగ్నం చేయడం. తెలంగాణ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది.

**ముగ్గురిపై ఎఫ్ఐఆర్... అందులో కీలక అంశాలు**

రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫాంహౌస్ వేదికగా టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొనుగోలుకు యత్నించిన ఘటనలో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ప్రలోభాలకు గురిచేసేందుకు ప్రయత్నించిన ముగ్గురు నిందితుల్ని పోలీసులు విచారించారు. ఎమ్మెల్యేల బేరసారాల వెను ఎవరున్నారనే విషయంపై ప్రశ్నిస్తున్నారు. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్-8,సెక్షన్-120 బి కింద మొయినాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో ఏ1గా ఢిల్లీకి చెందిన రామచంద్ర భారతి, ఏ2గా హైదరాబాద్‌కు చెందిన నందకిశోర్,ఏ3గా తిరుపతికి చెందిన సింహయాజులును చేర్చారు. నిందితుల నుంచి వివరాలను సేకరించిన తర్వాత ఏసీబీ న్యాయమూర్తి ముందు హాజరుపరిచారు. కాగా, ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. బీజేపీలో చేరితే వంద కోట్లు ఇప్పిస్తామని సతీశ్ శర్మ అలియాస్ రామచంద్ర భారతి ఆఫర్ చేశారని రోహిత్ రెడ్డి పేర్కొన్నారు. నందు మధ్యవర్తిత్వంతో ఫామ్‌హౌజ్‌కు సతీశ్‌శర్మ,సింహయాజులు వచ్చారని ఫిర్యాదులో తెలిపారు. టీఆర్ఎస్‌కు రాజీనామా చేసి బీజేపీలో చేరితే వంద కోట్ల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చినట్టు రోహిత్‌రెడ్డి ఆరోపించారు. బీజేపీలో చేరకపోతే ఈడీ,సీబీఐ వంటి దర్యాప్తు సంస్థలతో కేసులు నమోదు చేస్తామని బెదిరించినట్లు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు.

# నిందితుల అరెస్టు

లోన్ యాప్‌కు సంబంధించి సుమారు 138 అకౌంట్లను ఫ్రీజ్ చేసామ,ఈ కేసులో మరి కొంత మంది నిందితులకోసం 4 టీంలు దర్యాప్తు నిమిత్తం తిరుగుతున్నాయన్నారు. ప్రజలెవరూ కూడ అనధికార లోన్ యాప్‌లనుండి లోన్ తీసుకో వద్దని వారు గనక ఏవైనా వేధింపులకు పాల్పడితే పోలీసులకు ధైర్యంగా ఫిర్యాదు చేయాలని, విజయవాడ పోలీసులు ప్రజల భద్రతకు చాలా ప్రాముఖ్యత నిస్తున్నామన్నారు.నేషనల్ బ్యాంక్‌లు,లోన్ రిజిష్టర్ ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూట్ నుండి మాత్రమే లోనులు తీసుకోవాలని ఆయన ప్రజలను కోరారు.

# తొలిమెట్టు

ఈగ్రామాన్ని దత్తత తీసుకున్నారు. గ్రామంలో అప్పటి నుండి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వం నిధులతో అనేక అభివృద్ధి పనులు చేపట్టారు. సమస్యలతో మూలుగుతున్న మారుమూల గ్రామంలో సీతారామన్ చేయూతతో మత్స్యకారుల జీవితాలకు కొత్త వెలుగులువచ్చాయి. ఈ సందర్భంగా పూర్తయిన పలుపనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన భారీ బహిరంగ సభలో ఆమె మాట్లాడుతూ గ్రామస్తులంతా ఒకటిగా ముందుకు సాగాలని ఏ సమస్య వచ్చినా గ్రామ సమస్యగా భావించాలని సూచించారు. దేశంలో ఒకటి రెండుచోట్ల మాత్రమే సముద్రపు కోతకు ఇంతవరకు అడ్డుకట్ట వేయగలిగారని అదే టెక్నాలజీతో పెదమైనవానిలంక గ్రామంలో కూడా ఐఐటి నిపుణుల సహకారంతో రూ.15 కోట్లు ఖర్చుతో పెదమైనవానిలంక బీచ్ అందాలు చెక్కు చెదరకుండా కోతను నివారించడానికి అత్యంత అధునాతన సాంకేతికతను జోడించి నిర్మిస్తారన్నారు. ఇందుకు ఉపద్రవంతో అత్యంత ఉన్నత స్థాయి నిపుణులు గ్రామానికి వచ్చి కేంద్రమంత్రి సమక్షంలో విషయాలను వెల్లడించారు. గ్రామంలో రూ.35 లక్షలతో వాటర్‌షెడ్ ట్యాంక్, రూ.40 లక్షలతోనిర్మించిన గ్రామసచివాలయం, రూ.21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం భవనాలను మంత్రి ప్రారంభించారు. జిల్లా పర్యటనలో భాగంగా తొలుత మత్స్యపురి గ్రామంలో ఎంపి లాడ్స్ నుండి రూ.125 లక్షలతో నిర్మించిన రాపిడ్ సాండ్ ఫిల్టర్ కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. నీరు శుద్ధిచేస్తున్న తీరును పరిశీలించారు. మంచినీటి చెరువు గట్టున కొబ్బరి మొక్కలు నాటారు. అనంతరం మంత్రి నరసాపురం మున్సిపల్ గెస్ట్ హౌస్‌కు చేరారు. అక్కడ అధికారులతో సమీక్ష జరిపారు. బిజెపి రాష్ట్ర నాయకులు సోము వీర్రాజుతో కలిసి పార్టీ విషయాలపై చర్చించారు. రాష్ట్ర ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు పలు అంశాలను ప్రతిపాదనలను మంత్రి దృష్టికి తెచ్చారు. అక్కడ నుండి బయలుదేరి మంత్రి పిఎం లంక వచ్చారు. గ్రామంలో నైపుణ్యతా కేంద్రాన్ని జిల్లాస్థాయిలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామానికి మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని గ్రామ యువత ఉన్నతస్థాయికి వెళ్లేలా తీర్చిదిద్దగలమన్నారు. సభలో రాష్ట్ర ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు, జిల్లాకలెక్టర్ పి.ప్రశాంతి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు, జిల్లా పరిషత్ చైర్మన్ కవురు శ్రీనివాస్, నరసాపురం ఎంపిపి మైలాబత్తుల సోని, జెడ్పీటిసి బొక్కా రాధాకృష్ణ, బిజెపి జిల్లా అధ్యక్షులు భూపతిరాజు వర్మ తదితరులు మాట్లాడారు. తొలుత మంత్రికి ప్రసాదరాజు, డైరెక్టర్ బి.ఎస్.ఆర్ శ్రీ వెంకటరమణ పుష్పగుచ్ఛాలిచ్చి స్వాగతించారు. స్థానిక నాయకులు వివిధ పార్టీల వారు వైసిపి నాయకులు మంత్రిని కలిసి పుష్పగుచ్ఛాలతో అభినందించారు.

## వారం - వర్జ్యం

**28-10-2022 శుక్రవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, కార్తిక మాసం, శుక్ల పక్షం, కార్తి స్వాతి
తదియ ఉ.11-56; అనూరాధ మ.12-55
వర్జ్యం సా.06-12 ల 07-42
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:27/10/22

DAY - SINGAM SERIES Dr No:158
1st Prize Rs.100000/- 284892
2nd Prize Rs.7000/- 00842
3rd Prize Rs.3500/-
07836 23027 24920 39297 45359
46091 53563 54016 55527 68372
4th Prize Rs.200/-
1130 2074 2282 2354 3032 3555 4261
5829 7183 8782
5th Prize Rs.100/-
0268 0519 1911 2601 2751 2865 3774
5729 6626 8427
6th Prize Rs.50/-
0164 1559 3984 5618 7070 8186 9163
0285 1764 4117 5728 7081 8404 9217
0463 1930 4246 5732 7088 8461 9331
0520 1983 4258 5734 7145 8498 9386
0613 2026 4322 5758 7155 8501 9457
0801 2048 4391 5832 7242 8627 9469
0979 2196 4462 5862 7277 8630 9543
1009 2718 4468 5864 7307 8666 9756
1010 2732 4592 6285 7409 8681 9858
1094 3194 4905 6702 7426 8685 9875
1134 3423 4966 6715 7445 8702
1257 3528 4967 6776 7531 8953
1350 3652 5354 6901 7548 9043
1395 3743 5520 6915 7702 9058
1500 3887 5566 7063 8127 9094

DAY - KUIL SERIES Dr No:158
1st Prize Rs.100000/- 979276
2nd Prize Rs.7000/- 58055
3rd Prize Rs.3500/-
05531 09037 18484 27160 61595
63629 66059 67953 73736 78268
4th Prize Rs.200/-
0310 0400 1637 2397 3084 5178 7108
7449 7667 9384
5th Prize Rs.100/-
1487 3030 3156 3700 3720 4700 6305
6930 8295 8995
6th Prize Rs.50/-
0106 1774 3433 4491 6011 7612 9178
0446 1785 3491 4498 6055 7689 9321
0517 1875 3508 4513 6236 7699 9545
0654 2187 3573 4763 6395 7813 9578
0666 2238 3618 4800 6396 7815 9599
0728 2245 3689 4891 6488 7832 9629
0763 2271 3760 4987 6866 8019 9690
0812 2421 3797 5012 6901 8150 9803
0885 2531 3830 5069 7024 8299 9851
0897 2739 3908 5259 7126 8383 9984
0974 2755 3960 5621 7280 8518
1114 2795 4109 5630 7344 8519
1380 2815 4161 5799 7509 8597
1471 2878 4168 5837 7554 9026
1744 2949 4410 5982 7604 9052

ROSA DEER PLATINUM THURSDAY
DrawDate on:27/10/22

DAY - ROSA SERIES Dr No:158
1st Prize Rs.100000/- 518935
2nd Prize Rs.7000/- 68067
3rd Prize Rs.3500/-
15852 24542 27154 45991 52045
67623 72839 82703 86503 96396
4th Prize Rs.200/-
0464 1963 2339 2443 2842 5001 6345
6608 7683 8247
5th Prize Rs.100/-
2853 3276 3624 3731 3970 4463 5215
5959 8156 8558
6th Prize Rs.50/-
0175 1785 3241 4802 6206 7527 8514
0202 1842 3312 4842 6246 7569 8633
0207 1878 3436 4939 6486 7638 8715
0224 2026 3461 5078 6506 7649 8768
0336 2036 3565 5129 6527 7727 9100
0357 2166 3579 5179 6646 7928 9167
0367 2168 3652 5204 6854 8014 9643
0571 2304 3738 5217 7090 8077 9678
0763 2426 3784 5265 7091 8093 9724
1011 2531 3841 5376 7106 8153 9989
1294 2576 4181 5572 7320 8195
1372 2731 4259 5785 7343 8289
1454 2788 4302 5797 7345 8378
1563 2834 4376 5878 7394 8413
1776 2932 4676 5978 7430 8455

DAY - DEER SERIES Dr No:158
1st Prize Rs.100000/- 583567
2nd Prize Rs.7000/- 99447
3rd Prize Rs.3500/-
23485 24564 42244 43025 53986
70876 80728 84967 91220 94156
4th Prize Rs.200/-
0229 0274 0281 1257 2321 4730 5806
5934 6934 9783
5th Prize Rs.100/-
0235 1189 1426 1780 2011 5344 6379
6492 6637 8017
6th Prize Rs.50/-
0013 1706 2694 4436 5696 6789 8224
0057 1712 2841 4517 5760 6884 8739
0150 1859 2882 4578 5803 6912 8795
0365 1879 3059 4586 6008 6991 8993
0509 1884 3190 4757 6069 7007 9110
1083 1915 3233 4974 6155 7163 9114
1296 1975 3239 5061 6174 7311 9164
1299 1977 3269 5104 6205 7326 9307
1378 2188 3623 5143 6242 7752 9531
1414 2382 3630 5212 6267 7776 9655
1437 2385 3787 5230 6500 7830
1555 2626 3868 5551 6523 7942
1556 2646 4201 5603 6537 8037
1576 2647 4266 5633 6672 8181
1582 2693 4309 5644 6770 8202

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:27/10/22

DAY - THANGAM SERIES Dr No:158
1st Prize Rs.100000/- 375481
2nd Prize Rs.7000/- 72174
3rd Prize Rs.3500/-
08038 12078 17371 53994 58338
60562 66716 79609 91115 99793
4th Prize Rs.200/-
0839 1282 2316 3001 3150 4750 7372
7373 7698 8286
5th Prize Rs.100/-
1891 2520 4321 5567 6494 6512 8117
9479 9554 9976
6th Prize Rs.50/-
0093 1304 2332 4313 5593 7108 8959
0180 1321 2334 4385 5681 7128 9166
0264 1339 2515 4402 5782 7218 9179
0414 1413 2516 4504 5811 7554 9204
0476 1494 2748 4683 5822 7580 9348
0546 1524 2866 4823 6040 7846 9409
0561 1569 3268 4850 6228 7960 9611
0628 1630 3392 4884 6378 7983 9852
0676 1683 3550 4887 6418 8000 9936
0829 1684 3898 4916 6424 8186 9990
0983 1919 3972 5097 6513 8220
1027 2005 4020 5125 6532 8239
1050 2048 4054 5454 6624 8398
1098 2127 4201 5458 6628 8437
1188 2275 4267 5461 6879 8843

DAY - VAIRAM SERIES Dr No:17
1st Prize Rs.50000/- 177863
2nd Prize Rs.7000/- 67982
3rd Prize Rs.3500/-
03289 06320 07626 27405 29613
33382 41634 61598 68244 79422
4th Prize Rs.200/-
0398 0970 1542 3889 6135 8395 8403
8851 9016 9565
5th Prize Rs.100/-
0720 1609 2272 2412 4053 5803 6217
7318 7421 9839
6th Prize Rs.50/-
0054 1522 3505 4984 6635 7505 8834
0221 1641 3584 5003 6649 7540 8942
0371 1822 3733 5033 6659 7705 9191
0559 1943 3741 5097 6676 7802 9404
0634 1950 4034 5103 6721 7925 9650
0686 2043 4133 5484 6794 7952 9675
0728 2057 4365 5699 6886 8116 9681
0749 2095 4455 5993 7015 8191 9695
0816 2166 4492 5994 7242 8204 9815
0842 2528 4635 6242 7253 8276 9993
0843 2913 4698 6274 7257 8388
1265 3040 4724 6420 7383 8467
1396 3080 4799 6487 7397 8542
1418 3098 4820 6502 7439 8550
1452 3283 4955 6518 7469 8817

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:27/10/22

DAY - NALLANERAM SERIES Dr No:158
1st Prize Rs.50000/- 448619
2nd Prize Rs.7000/- 62549
3rd Prize Rs.3500/-
20930 23382 24496 32141 51872
55296 80004 82329 94516 97459
4th Prize Rs.200/-
2273 2700 3248 3869 3950 5303 7963
8109 9280 9861
5th Prize Rs.100/-
1666 2535 5119 7529 7789 8100 8401
9347 9884 9978
6th Prize Rs.50/-
0133 2052 2907 4584 5561 7885 9118
0308 2102 3482 4680 5605 7892 9124
0312 2184 3485 4704 5704 7898 9332
0392 2260 3535 4722 5849 7962 9517
0464 2396 3590 4747 5855 8073 9627
0571 2447 3613 4789 6071 8146 9729
0848 2452 3690 5136 6280 8243 9742
0969 2543 3714 5187 6286 8448 9947
1084 2633 3732 5192 6718 8632 9957
1565 2682 3819 5220 6879 8637 9997
1577 2748 3823 5322 7023 8673
1692 2781 4039 5428 7300 8857
1723 2853 4252 5469 7469 8865
1991 2875 4267 5477 7823 8884
2048 2882 4487 5516 7836 9084

DAY - MANI SERIES Dr No:17
1st Prize Rs.50000/- 217204
2nd Prize Rs.7000/- 01977
3rd Prize Rs.3500/-
06772 09107 10281 64979 72008
78946 85164 86602 87191 96505
4th Prize Rs.200/-
0077 0261 0408 1602 1677 1806 3195
3636 3639 8392
5th Prize Rs.100/-
0123 1405 2753 6053 6059 6112 8038
8670 9031 9397
6th Prize Rs.50/-
0432 1446 3409 4658 6355 7649 9123
0471 1861 3640 4659 6430 7737 9208
0520 1894 3660 4710 6476 7875 9430
0531 1969 3685 4805 6493 8030 9440
0552 2010 3708 4860 6765 8119 9452
0620 2025 3895 4945 6918 8202 9613
0662 2055 3937 5105 6937 8385 9672
0685 2099 4058 5546 7082 8632 9746
0792 2362 4148 5640 7097 8639 9869
0871 2702 4172 5757 7117 8655 9915
0926 2819 4178 5834 7130 8664
0934 2849 4341 5964 7134 8775
1033 2868 4571 6050 7186 8943
1176 2930 4595 6250 7296 8968
1401 3077 4632 6335 7505 9070

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:27/10/22

DAY - KUMARAN SERIES Dr No:158
1st Prize Rs.50000/- 734126
2nd Prize Rs.7000/- 53027
3rd Prize Rs.3500/-
29086 42486 58823 65141 71449
78846 81651 83671 94210 98803
4th Prize Rs.200/-
0421 1320 1481 1496 2490 3820 4700
5279 6272 8571
5th Prize Rs.100/-
0302 0851 2562 4158 5821 5904 8349
8775 9187 9198
6th Prize Rs.50/-
0073 1799 3338 5581 7232 8340 9717
0212 2033 3632 5586 7329 8384 9731
0220 2098 3929 5925 7386 8429 9751
0232 2154 4186 5973 7392 8501 9816
0415 2314 4681 6141 7440 8514 9822
0781 2340 4789 6224 7452 8560 9875
0882 2461 4928 6431 7465 8965 9877
0890 2564 5031 6562 7586 8968 9913
0917 2586 5060 6568 7748 8984 9933
1154 2626 5285 6590 7750 9049 9994
1216 2682 5345 6601 7877 9053
1426 2715 5414 6680 7890 9152
1461 2820 5495 7011 8034 9464
1774 2833 5505 7030 8052 9469
1793 2968 5532 7148 8246 9565

DAY - VISHNU SERIES Dr No:158
1st Prize Rs.50000/- 937962
2nd Prize Rs.7000/- 73850
3rd Prize Rs.3500/-
13121 47326 48123 48162 49595
55042 58284 59333 59783 85425
4th Prize Rs.200/-
2531 3864 4100 4779 5291 5982 6528
6533 8890 9834
5th Prize Rs.100/-
0346 3315 3773 4189 5182 6566 8351
8388 9570 9895
6th Prize Rs.50/-
0003 1696 3491 4559 6016 7708 9184
0181 1773 3554 4598 6274 7742 9218
0242 1844 3620 4732 6306 8041 9234
0272 2040 3672 5048 6413 8166 9360
0297 2089 3690 5272 6458 8390 9385
0603 2133 3722 5335 6892 8484 9421
0659 2214 3756 5340 7035 8556 9615
0811 2534 3760 5376 7194 8626 9620
0826 2589 3781 5517 7223 8725 9784
1043 2607 3816 5574 7237 8752 9886
1291 3077 4057 5618 7279 8796
1426 3277 4143 5702 7388 8814
1483 3286 4352 5718 7412 8832
1549 3330 4356 5744 7472 8857
1570 3428 4369 5873 7640 9111

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:27/10/22

SWARNALAXMI SERIES Dr No:158
1st Prize Rs.50000/- 735946
2nd Prize Rs.7000/- 81701
3rd Prize Rs.3500/-
13917 24640 35237 35728 46828
57538 68602 79334 81405 92716
4th Prize Rs.200/-
1489 2930 3468 4858 6669 6825 7737
8085 8850 9063
5th Prize Rs.100/-
1352 1398 3989 4392 4960 6079 6132
6394 8091 8470
6th Prize Rs.50/-
0061 0932 1799 3602 5208 7160 8466
0102 0964 1885 3634 5257 7167 8570
0238 1015 1922 3720 5383 7210 8573
0367 1172 1932 3780 5849 7411 9097
0386 1279 2043 3897 5920 7491 9140
0477 1302 2051 3988 6549 7684 9666
0660 1304 2322 4123 6565 7857 9803
0691 1528 2567 4494 6646 7929 9870
0721 1529 2590 4620 6824 8107 9897
0773 1592 2729 4653 6872 8115 9932
0832 1597 2822 4830 6923 8222
0833 1633 2844 4959 6980 8284
0844 1680 2935 5014 7052 8294
0859 1688 3378 5082 7053 8437
0880 1715 3481 5142 7149 8449

DAY - LION SERIES Dr No:17
1st Prize Rs.50000/- 389555
2nd Prize Rs.7000/- 12940
3rd Prize Rs.3500/-
12314 23708 34745 45646 56530
67184 67920 78710 89440 91611
4th Prize Rs.200/-
1309 1607 2073 2624 3584 3891 5423
7707 8555 9625
5th Prize Rs.100/-
0504 1781 2026 2100 3473 3732 3888
4050 6263 6486
6th Prize Rs.50/-
0016 1444 2919 4053 5543 8045 9215
0110 1475 2954 4085 5680 8131 9288
0119 1605 3141 4122 5786 8165 9437
0139 1719 3181 4224 5814 8237 9533
0281 1872 3192 4244 5919 8274 9596
0286 1942 3244 4432 5992 8300 9626
0366 1981 3252 4512 6116 8319 9780
0474 1999 3287 4519 6117 8407 9892
0638 2013 3331 4524 6264 8653 9939
0854 2058 3447 4629 6509 8657 9941
0891 2141 3600 4739 7057 8706
1155 2158 3608 4755 7305 8777
1165 2843 3618 4844 7446 8845
1293 2847 3742 4878 7924 9098
1401 2877 3824 5328 7948 9105

# పిల్లలపై విచారణ ఏమిటి?

చింది. సిఐడి తీరుపై తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేసింది.సీఐడీ చింతకాయల విజయ్‌పై సిఐడి కేసు నమోదు చేసింది.ఆయనకు నోటీసులు ఇచ్చేందుకు హైదారాబాద్‌లోని విజయ్ ఇంటికి వెళ్ళింది.ఆ సమయంలో ఆయన లేకపోవడంతో విజయ్ పిల్లలను విచారించింది.దీనిప ఆయన అధికారుల వైఖరిని తప్పుపడుతూ హైకోర్టులో పిటిషన్ వేసారు.ఈ పిటిషన్ గురువారం విచారించే సందర్భంలో హైకోర్టు సిఐడీ అధికారులపై మండిపడింది.విజయ్‌కు జారీ చేసిన నోటీసుల్లో పేర్కొన్న అంశాలకు, కోర్టుకు చెబుతున్న అంశాలకు అసలు పొంతన లేదని కుడా హైకోర్టు వ్యాఖ్యానించింది.పదే,పదే విజయ్ కుటుంబాన్ని ఎందుకు వేధిస్తున్నారని కుడా హైకోర్టు సీఐడీ అధికారులను నిలదీసింది.

# క్రికెట్ బెట్టింగ్ ముఠా అరెస్టు

చిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైజాగ్‌కు చెందిన జిలాని,షేక్ దర్గాలు వైజాగ్‌లో ఉంటూ ఆన్‌లైన్ ద్వారా క్రికెట్ బెట్టింగ్‌కు ప్రధాన బుకీగా వ్యవహరిస్తూ ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌లను నిర్వహిస్తున్నారన్నారు. అతని వద్ద పని చేస్తున్న తణుకుకు చెందిన వెలగా సతీష్,అడబాల బాపన్న నుండి లైన్ తీసుకొని క్రికెట్ బెట్టింగ్‌లకు బుకీగా ఉంటూ,క్రికెట్ బెట్టింగ్‌ను నిర్వహిస్తున్నారన్నారు. ఇందులో కొంత మంది నిందితుల నుండి సబ్‌లైన్ తీసుకొని మిగిలిన నిందితులు క్రికెట్ బెట్టింగ్‌ను నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుం జరుగుతున్న టీ ట్వంటీ వరల్డ్ కప్ క్రికెట్ మ్యాచ్ ఇండియా వర్సెస్ నెదర్లాండ్ మ్యాచ్‌ను ఆధారంగా చేసుకొని ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగులు ఫోన్ల ద్వారా లైన్ క్రికెట్ బెట్టింగులను ఫోన్‌ల ద్వారా లైన్ నెంబర్లకు కనెక్ట్ చేసి క్రికెట్ మజా,క్రికెట్ ఎక్స్చేంజ్ యాప్‌లను ఉపయోగించుకుంటూ బెట్టింగ్‌ను నిర్వహిస్తున్నారు. మిగిలిన కొందరిని పంటర్లుగా చేర్చి ఆన్‌లైన్ జూదం ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకున్నామన్నారు. ఇందులో కొందరు నిందితులను ఇంకా అదుపులోకి తీసుకోవాల్సి ఉందన్నారు

# హాస్యనటుడు ఆలీ

రంలో పాల్గొన్నారు. ఆయనకు గత మూడున్నర ఏళ్లుగా పలు పదవులకు ఎంపిక చేసినట్లు కథనాలు వెలుగులోకి వచ్చాయి.ఒక దశలో ఆయనను సిఎం జగన్ రాజ్యసభకు పంపిస్తున్నట్లు ప్రచారం జరిగింది.అయితే ఏవీ కార్యచరణకు నోచుకోలేదు.పార్టీ పట్ల విరక్తితో ఆలీ రాజీనామా చేసి బయటకు వెళ్తున్నారనే ప్రచారం కుడా జరిగింది.తాను వైఎస్సార్సీని వదిలిపెట్టేది లేదని ఈ సందర్భంగా తనపై వచ్చిన వార్తలను ఖండించారు.తాను సిఎం జగన్‌ను అంటిపెట్టుకుని ఉంటానని తెలిపారు.ఈ క్రమంలో ఆయనను ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారుని పదవి లభించింది.చలన చిత్రాల్లో హాస్యనటుడిగా,కథానాయకుని ఆలీ ప్రసిద్దులు.పలు ఛానల్స్‌లో ఆయన యాంకర్‌గాను వ్యవహరించారు.ఓ ప్రముఖ చానల్‌లో ఆయన ఇప్పటికి ఆలీతో సరదాగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.1995 తరువాత నుంచి తెలుగుదేశం పార్టీ సానుభూతిపరునిగా, పార్టీ సభ్యునిగాను వ్యవహరించారు.జనసేన అధినేత పవన్‌కు సన్నిహితుడైన ఆలీ ఆయనతో పాటు ఆ పార్టీలో చేరతారని భావించారు.అందుకు భిన్నంగా ఆయన గత సార్వత్రిక ఎన్నికల నాటికి జగన్‌కు మద్దతు ప్రకటించారు.గత ఎన్నికల్లో రాజమండ్రి నుంచి వైఎస్సార్సీ అభ్యర్థిగా పోటీ చేస్తారని ప్రతిపాదన వచ్చినా ఆలీ అందుకు సుముఖత వ్యక్తం చేయలేదు,

# బ్రేక్ దర్శనాల్లో మార్పులు!

సామాన్యభక్తుల రద్దీ విపరీతంగా ఉండటంతో రద్దీ తగ్గుముఖం పట్టిన సమయంలో రానున్న నవంబర్ నెలలో సాధారణ రోజులైన మంగళ, బుధ,గురువారాలు 8,9,10తేదీల్లో ప్రయోగాత్మకంగా అమలుచేయాలని సిద్ధమవుతున్నారు.అందుకు తగ్గట్లు ఆ మూడురోజులు ఆలయంలో కూడా క్యూలైన్లలో మార్పులు చేసే విషయంగా ఆలయ అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. ప్రస్తుతం తిరుమలలో దేవదేవుడు వెంకన్న విఐపి బ్రేక్ దర్శనాలలో ప్రోటోకాల్ విఐపి దర్శనాలు ఉదయం 5గంటలకు మొదలైతే, శుక్రవారం రోజు 6గంటలకు మొదలవుతున్నాయి. విఐపిల సిఫార్సులేఖల ద్వారా టిక్కెట్లు కలిగిన భక్తులను ఆది,సోమ,మంగళ,బుధ వారాలు ఉదయం 6.30గంటలకు, గురువారం 7.30గంటల ప్రాంతంలో, శుక్రవారం 8.30గంటలసమయంలో ఇలా అనుమతినిస్తున్నారు. దీనివల్ల వేర్వేరు సమయాలు అమలవుతుండటంతో సామాన్యభక్తుల సర్వదర్శనాల సమయం మరింత ఆలస్యమవుతోంది. గంటలుగంటలు కంపార్టుమెంట్లలో, క్యూలైన్లలో వేచివుండే సామాన్యభక్తులు శ్రీవారి దర్శనం ముగించేలోపు మరీ అసహనం చెందుతున్నారు. వీటన్నిటికీ కొంతవరకు నివారించడానికి రానున్న రోజుల్లో విఐపి బ్రేక్ దర్శనాల వేళలను ప్రయోగాత్మకంగా ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు అమలుచేస్తే దానిపై అభిప్రాయాలు బట్టి పూర్తిస్థాయిలో కొనసాగించేందుకు చూడనున్నారు.విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో మార్పుచేస్తే విఐపిలు ఉదయం 8,9గంటల ప్రాంతంలో కొండకు చేరుకుని నేరుగా స్వామివారిని దర్శించుకుని తిరిగి వెళ్ళిపోతారనేది టిటిడి వర్గాల సూచాయప్రాయ అభిప్రాయం. ప్రోటోకాల్ విఐపి భక్తులు ,సిఫార్సులేఖల విఐపి దర్శనాల భక్తులతోబాటు శ్రీవాణిట్రస్ట్ విఐపి బ్రేక్ దర్శనాల్లో మొత్తం 3వేలమంది వరకు భక్తులు కులశేఖరపడి వరకు ఆలయంలోనికి వెళ్ళి వడ్డీకాసులవాని దర్శనం చేసుకుంటున్నారు. ఈ సమయం మార్పుచేస్తే టిక్కెట్ల సంఖ్య,విఐపి భక్తుల సంఖ్య తగ్గుముఖం పట్టే సూచనలు కూడా లేకపోలేదు.మిగిలిన ఆర్జితసేవలు, సామాన్యభక్తులు మహాలఘులో జయవిజయులకే దర్శనం పరిమితం.

## వార్తాఫలం

**మేషం:** సాహస నిర్ణయాలు అమలు చేస్తారు.వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది.

**వృషభం:** గృహ రుణాలు తీరుస్తారు. ఆకస్మిక ప్రయాణం లాభిస్తుంది.

**మిథునం:** శత్రువులు మిత్రులవుతారు. వృధా ఖర్చులుంటాయి. వాహన యోగం.

**కర్కాటకం:** స్త్రీలకు శుభ యోగం. తొందరపాటు నిర్ణయాలు తీసుకోకండి.

**సింహం:** వివాదాలకు దూరంగా ఉండండి. చిరు వ్యాపారులకు సామాన్యం.

**కన్య:** సాహితీ మిత్రులను కలుస్తారు. క్రయ-విక్రయాలు సామాన్యంగా వుంటాయి.

**తుల:** ఉద్యోగులకు స్థాన చలనం/పదోన్నతి. ఊహించని సంఘటనలు జరుగుతాయి.

**వృశ్చికం:** విలువైన వస్తువులు కొనుగోలు. విద్యార్థులకు పోటీ పరీక్షల్లో విజయం.

**ధనుస్సు:** వ్యాపారులకు లాభదాయకం. ప్రారంభించిన పనులు పూర్తి చేస్తారు.

**మకరం:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు. ఆకస్మిక ధన యోగం.

**కుంభం:** భూ వివాదాలు మరింత తీవ్రం. విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఫలిస్తాయి.

**మీనం:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. శత్రువులు మిత్రులవుతారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 63.43కోట్లు
మరణాలు-65.88 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 1108
మరణాలు - 2

**తెలంగాణలో**
తాజా కేసులు- 81
మృతులు -0

28-10Pg3exHMNWJQE:Layout 1 10/28/22 12:22 AM Page 1



# తిరుమల కల్యాణకట్టలో క్షురకుల నిరసన



## ఐదుగంటలు స్తంభించిన సేవలు

## విజిలెన్స్‌తీరుపై విమర్శలు

**తిరుమల,అక్టోబరు 27ప్రభాతవార్త ప్రతినిధి:** సాక్షాత్తు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరునికి భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా తలనీలాలు సమర్పించే కల్యాణకట్టల్లో విధులు నిర్వహిస్తున్న క్షురకులపై విజిలెన్స్ వింగ్ విభాగం వ్యవహార తీరుతో క్షురకులు నిరసనకు దిగారు. ఒక్కసారిగా గురువారం ఉదయం 8గంటలకు విధులు నిర్వహించాల్సిన సిబ్బందిని విజిలెన్స్ సిబ్బంది మానసికంగా వేధింపులకు గురిచేయడం, నానాదుర్భాషలాడారని ఆవేదనతో క్షురకులు నిరసన తెలిపారు. అంతేగాక తామంతా కార్పొరేషన్‌లో విలీనం కాలేదని కక్షతో ఇబ్బందిపెడుతున్నారని ప్రధాన ఆరోపణలు. దీంతో ఉదయం నుంచి దాదాపు ఐదు గంటలు పాటు ఎక్కడి సేవలు అక్కడ స్తంభించి పోయాయి. ప్రధాన కల్యాణకట్టతో బాటు మినీ కల్యాణకట్టల్లో కూడా క్షురకులు నిరసనకు దిగడంతో భక్తులు తలనీలాలు సమర్పించేందుకు ఇబ్బందులు పడ్డారు. ఓవైపు దర్శన సమయం సమీపించడం, మరోవైపు మొక్కుబడులు చెల్లించక పోవడంతో భక్తులు తీవ్ర అసహనానికి గురయ్యారు.

కల్యాణకట్టల్లో సేవాభావంతో విధులు నిర్వహిస్తున్నా తమపై విజిలెన్స్ సిబ్బంది అనవసరంగా వేధింపులకు గురిచేస్తున్నారని భారీసంఖ్యలో క్షురకులు మండిపడ్డారు. శ్రీవారి సేవలో తరిస్తున్న తమపై పిచ్చుకపై బ్రహ్మాస్త్రంలా లాకర్లు తనిఖీ చేయడం, తమ సంచులు, సెల్‌ఫోన్‌లు లాక్కుని పలురకాలుగా వేధింపులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

తాము తలనీలాలు తీసే ప్రక్రియలో కొందరు భక్తులు వారి ఇష్టపూర్వకంగానే 20రూపాయల నుంచి 50రూపాయల వరకు మనస్ఫూర్తిగా ఇస్తుంటారని క్షురకులు బాహాటంగానే చెబుతున్నారు. ఇదే విషయాన్ని స్వయంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, పాలకమండలి సభ్యులకు కూడా విన్నవించామని వాపోయారు. భక్తులను ఎవరినీఎక్కడా బలవంతం చేయడంలేదని, ఒక్కో క్షురకుడు 13ఏళ్ల నుంచి 18ఏళ్లపాటు సేవాభావంతో విధులు నిర్వహిస్తున్నామని చెబుతున్నారు. ఈ సమయంలోమాపై ఇలా అనవసరంగా వేధింపులు చేయడం తగదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమను కులాల పేరుతో విజిలెన్స్ సిబ్బంది దూషించి, తమ జీవితాలు గురించి అసభ్యవ్యాఖ్యలు చేయడం సహించలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. విజిలెన్స్ సిబ్బంది వేధింపులకు నిరసనగా గురువారం ఉదయం ప్రధాన కల్యాణకట్టతోబాటు మినీకల్యాణ కట్టలు నందకం, కౌస్తుభం, జిఎన్‌సి, సప్తగిరి విశ్రాంతి గృహం,పిఎసిలోని కల్యాణకట్టలక్షురకులు కూడా పెన్‌డౌన్‌కు దిగారు. దీంతో ఎక్కడ సేవలు అక్కడ స్తంభించిపోయాయి.

**పిచ్చుకపై బ్రహ్మాస్త్రాలు**

ఏడుకొండల వెంకన్న దర్శనార్థం రోజుకు లక్షమంది వరకు భక్తులు దేశవిదేశాల నుంచి తిరుమలకు వస్తున్నారు. భక్తుల్లో యాభైశాతంమంది తమ మొక్కుబడుల్లో భాగంగా తలనీలాలు సమర్పిస్తుంటారు. టిటిడిలో తిరుమలలోని ప్రధాన కల్యాణ కట్టతోబాటు 10వరకు మినీకల్యాణకట్టలు ఉన్నాయి. కల్యాణకట్టల్లో సేవలందించేందుకు 1189మంది సిబ్బందిలో శాశ్వత ఉద్యోగులు 337మంది ఉన్నారు. వీరిలో ఒక మహిళ క్షరకురాలు ఉంది. పీస్‌రేట్‌క్షురకులు కెకెటి క్రింద 852మంది సేవలందిస్తుండగా 639మంది పురుషులు, 213మంది మహిళా క్షురకురాళ్లు ఉన్నారు.

వీరిపై డిప్యూటీ ఇఓ, ముగ్గురు సూపరింటెండెంట్‌లు, అసిస్టెంట్‌లు, 20మంది రెగ్యులర్ మేస్త్రీలు, 46మంది సహాయక సిబ్బంది మూడు షిఫ్టుల్లో విధులు నిర్వహిస్తుంటారు. ఇక్కడ ప్రతి రోజూ భక్తులు తమ తలనీలాలు సమర్పించిన సమయంలో స్వచ్ఛందంగా శ్రీవారికానుకగా వారికి తోచినంత క్షురకులకు ఇచ్చుకుంటారు. దీనిపై ఇప్పటివరకు భక్తుల నుంచి టిటిడికి ఫిర్యాదు లేనప్పటికీ విజిలెన్స్ సిబ్బంది కక్షకట్టి దాడులు చేస్తున్నారనేది క్షురకుల ఆవేదన. ఇంకా భారీగా అవినీతి అక్రమాలు ఉన్న విభాగాలను వదలి పిచ్చుకపై బ్రహ్మాస్త్రంలా క్షురకులను ఇబ్బంది పెట్టడం సమంజసం కాదనే వాదనలు వినిపిస్తున్నాయి. గురువారం ఉదయం క్షురకులు విధులు బహిష్కరించడంతో మధ్యాహ్నం కల్యాణకట్ట డిప్యూటీ ఇఓ శెల్వం, విజిలెన్స్ ఏవిఎస్‌ఓ,విఐలు, కల్యాణకట్ట సూపరింటెండెంట్‌లతో అత్యవసర సమావేశం నిర్వహించారు. క్షురకులకు వేధింపులు లేకుండా చూస్తామని భరోసా నివ్వడంతో సాయంత్రం 3 గంటలకు సేవలు మొదలయ్యాయి.



## ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు విరాళం

**తిరుమల, అక్టోబరు 27ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి తిరుమలలో భక్తులకు నిరంతరాయంగా అక్షయపాత్రలా రుచిగా,శుచిగా అన్నప్రసాదం అందిస్తున్న ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు నంద్యాలకు చెందిన దాత 5.5లక్షలు రూపాయలు విరాళమిచ్చారు. నంద్యాల జిల్లా ఉయ్యాలవాడకు చెందిన భక్తులు తులసమ్మ, ఈశ్వర్‌రెడ్డి దంపతులు 5.5లక్షల రూపాయలు డిడి విరాళాలను గురువారం టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు

## ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం



**తిరుమల,అక్టోబరు 27ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి నిర్వహిస్తున్న పలు ట్రస్ట్‌లలో ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్‌కు భువనేశ్వర్‌కు చెందిన దాత 10లక్షలు రూపాయలు విరాళమిచ్చారు. భువనేశ్వర్ శివం కాండెవ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధి రాఘవేంద్ర గురువారం ప్రాణదానట్రస్ట్‌కు 10లక్షల విరాళాల చెక్కును టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు. ఈ సంస్థ తరపున ఇప్పటివరకు 3కోట్ల రూపాయలు విరాళాలు అందాయి.

## విజయవాడ జంక్షన్ మీదుగా 100 ప్రత్యేక రైళ్లు

**విజయవాడ,అక్టోబరు 27,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రయాణీకుల రద్దీని దృష్టిలో ఉంచుకొని నవంబర్ రెండు నుండి జనవరి 1వ తేదీ వరకు విజయవాడ మీదుగా 100 ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు అధికారులుప్రకటించారు. తిరుపతి- ఔరంగాబాద్ (07637),నవంబరు 6 నుండి 27 వరకు ప్రతి ఆదివారం,ఔరంగాబాద్-తిరుపతి(07638) నవంబర్ 7 నుండి 28 వరకు ప్రతి సోమవారం, తిరుపతి-అకోలా(07605) నవంబర్ 4నుండి డిసెంబర్ 30 వరకు ప్రతి శుక్రవారం, అకోలా-తిరుపతి(07606 నవంబర్ 6 నుండి 2023 జనవరి ఒకటి వరకు ప్రతి ఆదివారం, హైదరాబాద్- తిరుపతి(07643) నవంబర్ 7 నుండి 28 వరకు ప్రతి సోమవారం, తిరుపతి- హైదరాబాద్ (07644) నవంబర్ 8 నుండి 29 వరకు ప్రతి మంగళవారం,విజయవాడ-నాగర్‌సోల్(07698)నవంబర్ 4నుండి 25వరకు ప్రతి శుక్రవారం, నాగర్‌సోల్-విజయవాడ(07699) నవంబర్ 5నుండి 26 వరకు ప్రతి శనివారం నడపనున్నట్లు తెలిపారు. కాకినాడ టౌన్-లింగంపల్లి(07141) నవంబర్ 2 నుండి 30వరకు ప్రతి సోమ, బుధ, శుక్రవారాల్లో, లింగంపల్లి-కాకినాడ టౌన్(07142) నవంబర్ 3 నుండి డిసెంబర్ 1 వరకు ప్రతి మంగళ,గురు, శని వారాల్లో ప్రత్యేక రైళ్లు నడపను న్నట్లు వివరించారు. కాజీపేట- తిరుపతి (07091), తిరుపతి-కాజీపేట(07092) రైళ్లు నవంబర్ 8నుండి డిసెంబర్ 27వరకు ప్రతిమంగళవారం, మచిలీ పట్నం-సికింద్రాబాద్(07185),సికింద్రాబాద్-మచిలీపట్నం(07186) రైళ్ళు నవంబర్ 6నుండి డిసెంబర్ 25 వరకు ప్రతి ఆదివారం నడుస్తాయని తెలిపారు.

# నగరిలో వైఎస్సార్సీ నేతలమధ్య వర్గపోరు

## సిఎం జగన్‌కు మంత్రి రోజా ఫిర్యాదు



**విజయవాడ,అక్టోబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర పర్యాటక,సాంస్కృతిక శాఖా మంత్రి ఆర్కే రోజా ప్రాతినిధ్యం వహిస్తున్న నగరి నియోజకవర్గంలో అంతర్గత వర్గపోరుపై సిఎం జగన్‌కు ఆమె స్వయంగా కలసి ఫిర్యాదు చేసారు.రోజా ప్రాతినిధ్యం వహిస్తున్న నగరిలో అధికార పార్టీలో రెండు వర్గాలు ఉన్నాయి. వీరిలో ఒక వర్గం రోజాకు తెలియకుండానే అధికారిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని రోజా వాదిస్తున్నారు. తనను నియోజకవర్గంలో అగౌరవపర్చేందుకు,బలహీన పర్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రాణాలకు తెగించి తాను పార్టీ కోసం పనిచేస్తున్నానని, అనరాని మాటలు ప్రత్యర్థులంటున్నా నిబ్బరంగా భరిస్తున్నానని ఆమె సిఎం జగన్ ఎదుట వాపోయినట్లు సమాచారం.నగరి నియోజకవర్గంలో ఇంధనశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి అనుకూలరీతిలో వ్యవహరిస్తున్న శ్రీశైలం దేవస్థానం ఛైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి, వడమాలపేట జడ్పీటీసీ సభ్యుడు మురళీధర్ రెడ్డి,ఈడిగ కార్పోరేషన్ ఛైర్‌పర్సన్ కేజేశాంతి తదితరులు రోజాకు గత మూడున్నర ఏళ్లుగా దూరంగా ఉంటున్నారు. నియోజకవర్గంలో వారంతా ఒక వర్గంగాను, మంత్రి రోజా అనుచరులంతా ఒక వర్గంగా కార్యక్రమాలు విడి, విడిగా నిర్వహిస్తున్నారు. ఒక దశలో సిఎం జగన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ రోజా వర్గీయులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు చించివేసారు.అది పార్టీలోని తన ప్రత్యర్థుల పనినేనని ఆమె ఆరోపించారు. తనకు తెలియకుండానే పార్టీలో కొందరికి మంత్రి పెద్దిరెడ్డి ప్రమేయంతో పదవులు రావడం పట్ల ఆమె తీవ్ర అసహనం వ్యక్తం చేసారు.ఈ పరిణామాల నడుమ రోజా ప్రత్యర్థివర్గం ఆమెతో సంబంధం లేకుండా కొప్పేడులో రైతుభరోసా కేంద్రానికి, విలేజీ క్లినిక్‌కు శంకుస్థాపన చేసారు.దీంతో తీవ్ర ఆవేదన చెందిన రోజా పార్టీని నాయకులను ఉద్దేశిస్తూ మంత్రి ప్రాతినిధ్యం వహించే తన నియోజకవర్గంలో పార్టీని బలహీన పర్చడమేమిటని ప్రశ్నించారు. ఇలా చేయడం ద్వారా తెలుగుదేశం, జనసేన నాయకులు నవ్వుకునే విధంగా, ఆయా పార్టీల వారికి మద్దతూ ఉండటం ఎంత వరకు సబబు అని తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేసారు. ఇటువంటి వారు పార్టీలో ఉంటే తాను రాజకీయాలు చేయడంకష్టమని ఆమె ఆడియోలో వ్యాఖ్యానించారు. సామాజిక మాధ్యమాల్లో ఈ ఆడియో చక్కర్లు కొడుతుంది.ఈ నేపథ్యంలో రోజా నేరుగా సిఎం జగన్‌ను కలిసి పరిస్థితిని వివరించారు. ఆయన ఎదుట తీవ్ర అసహనాన్ని, కోపాన్ని ఆమె ప్రదర్శించినట్లు సమాచారం. చూస్తుంటే ఉద్దేశపూర్వకంగానే తన ప్రత్యర్థులను ప్రోత్సహిస్తున్నట్లు కన్పిస్తుందని ఆమె సిఎం జగన్ ఎదుట తన మనస్సులో మాటను వెళ్లగక్కినట్లు చెబుతున్నారు.

రోజా పట్ల పార్టీలోని ప్రత్యర్థి వర్గ వ్యవహార సరళిపై సిఎం జగన్‌కుడా అసహనం వ్యక్తం చేసినట్లు కథనాలు వెలుగులోకి వచ్చాయి.ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో నియోజకవర్గ బాధ్యురాలికి తెలియకుండా కార్యక్రమాలు చేపట్టడం సరి కాదనే అభిప్రాయాన్ని రోజా దగ్గర వ్యక్తం చేసినట్లు సమాచారం.ఈ విషయాన్ని ఇంతటితో వదిలి పెట్టాలని, సమస్యను పరిష్కరిస్తానని సీఎం జగన్ రోజాకు చెప్పినట్లు సమాచారం.

# అహంకారానికి, పెత్తందారీ విధానానికి నిదర్శనం



## లోకేష్ ట్వీట్‌పై మండిపడ్డ మంత్రి నాగార్జున

## గాంధీపై విక్టర్ ప్రసాద్ వ్యాఖ్యలతో తమకు సంబంధం లేదని స్పష్టీకరణ

**తుళ్లూరు, అక్టోబర్27, ప్రభాతవార్త:** బీసీల సదస్సుపై నారా లోకేష్ పెట్టిన ట్వీట్ ఆయన అహంకార భావజాలానికి, తెలుగుదేశం పార్టీ పెత్తందారీ విధానానికి నిదర్శనమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున మండిపడ్డారు. మహాత్మాగాంధీపై ఎస్సీ కమిషన్ ఛైర్మన్ విక్టర్ ప్రసాద్ చేసిన వ్యాఖ్యలతో తమ ప్రభుత్వానికీ, పార్టీకి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. గురువారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నాగార్జున మాట్లాడారు. విజయసాయిరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి ఎప్పుడు బీసీలు అయ్యారంటూ బీసీల సదస్సు గురించి లోకేష్ పెట్టిన ట్వీట్ మతి ఉంటే పెట్టాడా? ఆయనకు అసలు బుర్ర పని చేస్తోందా లేదా అన్నది అర్థం కావడం లేదని విమర్శించారు.

బీసీలు అందరూ ఒక తాటి మీదకి వచ్చి ఒక సమావేశం పెట్టుకుని గతంలో తమకు ఎలా అన్యాయం జరిగిందో, ప్రస్తుతం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో తమకు ఎలాంటి సహాయం అందుతుందనే విషయాలను గురించి చర్చించుకుంటుంటే వైఎస్సార్సీప్రధాన కార్యదర్శి హోదాలో విజయసాయిరెడ్డి ఆసమావేశానికి హాజరయ్యారనిచెప్పారు. అంతమాత్రానికే ఇదంతా జగన్ మాయ అంటూ మాట్లాడటానికి నీకు నోరెలా వచ్చిందని ప్రశ్నించారు. కనీసం కార్పోరేటర్‌గా కూడా గెలవని లోకేష్‌కు విజయ సాయి, సజ్జల, పెద్దిరెడ్డి గురించి మాట్లాడే అర్హత కూడా ఆయనకు లేదని నాగార్జున ధ్వజమెత్తారు.

**విక్టర్ ప్రసాద్ వ్యాఖ్యలతో సంబంధం లేదు**

కాగా గాంధీ మహాత్మునిపై రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ చేసిన అనుచిత వ్యాఖ్యలతో తమ ప్రభుత్వానికి, పార్టీకి ఎటువంటి సంబంధంలేదని ఒక ప్రశ్నకు బదులుగా మేరుగ స్పష్టం చేశారు. అంబేద్కర్, జగజ్జీవన్‌రామ్, పూలే, మహాత్మా గాంధీలను మహనీయులుగా గౌరవించడం తమ విధానమని చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో, గాంధీ జయంతి, వర్ధంతి కార్యక్రమాల్లో సీఎం జగన్ ఇచ్చిన సందేశాలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తాయని తెలిపారు. విక్టర్ ప్రసాద్‌కు ఎస్సీ కమిషన్ ఛైర్మన్ పదవి తమ ప్రభుత్వమే ఇచ్చినా ఆయన ఎప్పుడూ తమ పార్టీలో పెద్ద స్థాయిలో పని చేసిన వ్యక్తి కాదని వెల్లడించారు.

# రాజకీయ నేపథ్యంలో రెండు భాగాలుగా ఆర్జీవీ కొత్త సినిమా



## మొదటి భాగం 'వ్యూహం', రెండో భాగం 'శపథం'

**విజయవాడ,అక్టోబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** రాజకీయ నేపథ్యంలో తన తదుపరి చిత్రం రెండు భాగాలుగా నిర్మాణమవుతుందని వివాదస్పద చలనచిత్ర దర్శకుడు రామగోపాల్‌వర్మ తెలిపారు. గురువారం ట్విటరు వేదికగా ఆయన ఈ విషయం వెల్లడిస్తూ రెండు భాగాలు తాను నిర్మించే తొలి భాగం "వ్యూహం " పేరుతోను, రెండో భాగాన్ని "శపథం" పేరుతో విడుదల చేస్తున్నట్లు తెలిపారు.వంగవీటి చిత్రాన్ని నిర్మించిన నిర్మాతే ఈ చిత్రాన్ని ప్రొడ్యూస్ చేస్తున్నారని వివరించారు.సీఎం జగన్‌ను నిన్న ఆయన వ్యక్తిగత కార్యాలయంలో కలుసుకున్న రామగోపాల్‌వర్మ ఆయనతో చాలా సేపు బేటీ అయ్యారు.అనేకాంశాలు చర్చించారు. సీఎం జగన్‌తో బేటీ అంశాలను నిన్న వెల్లడించని వర్మ తాను రాజకీయ నేపథ్యంలో రెండు భాగాలుగా తదుపరి సినిమాను తీస్తున్నట్లు తెలిపారు." అహంకారాని,ఆశయానికి మధ్య జరిగిన పోరాట నుంచి ఉద్భవించిన కథ వ్యూహం అన్నారు. చిత్రమంతా రాజకీయ కుట్రలతో విషంతో నిండి ఉంటుందన్నారు. చిత్రం రెండుభాగాల్లోను రాజకీయ అరాచకాలు ఉంటాయన్నారు. ప్రేక్షకులు తొలి చిత్రం షాక్ నుంచి తేరుకునేలోపే వారికి ఇంకె ఎలక్ట్రిక్ షాక్ నిస్తూ" శపథం' పేరుతో రెండో పార్ట్ ఉంటుందన్నారు.ఈ చిత్రం బయోపిక్ కాదన్నారు. అంతకన్నా లోతైన రియల్‌పిక్ అన్నారు. బయోపిక్‌లోనైనా అబద్దాలు,కల్పితాలు ఉండొచ్చునన్నారు. రియల్ పిక్‌లో అన్ని నిజాలు ఉంటాయన్నారు. రామగోపాల్ వర్మ ట్విటరు వేదికగా చేసిన ప్రకటనలను అనుసరించి ఆయన సీఎం జగన్ కలవడంలో అంతరార్థంపై స్పష్టత వచ్చినట్లు వ్యాఖ్యానాలు విస్తృతంగా విన్పిస్తున్నాయి. రాజకీయం,నేతల నేపథ్యంగా నిర్మించే సందర్భాల్లో సంబంధిత కథాంశంతో అంతర్లీన సంబంధం ఉన్న నేతలను కలుసుకోవడం వర్మకు అలవాటు!

# సామాజిక న్యాయం సిఎం జగన్‌తోనే సాధ్యం

## బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ

**సచివాలయం. అక్టోబర్ 27. ప్రభాతవార్త:** బిసిల్లో వెనుకబాటుతనాన్ని పూర్తిగా రూపుమాపేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గత మూడున్నరేళ్ల పరిపాలనలో చేపట్టిన చర్యలు సత్ఫలితాలనిసు ్తన్నాయని బీసీ సంక్షేమ శాఖ మ ంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. తాడేపల్లి వైయస్సా ర్సీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ మాట్లాడుతూ బిసి సదస్సు విజయవంతం కావడంతో ప్రతిపక్ష టిడిపిలో వణుకు మొదలైం దన్నారు. బిసిలు పూర్తిగా టిడిపికి దూరమయ్యార న్నారు. దీంతో ప్రభుత్వంపై టిడిపి అసత్య ఆరోపణలు చేస్తుందని విమర్శించారు. బిసి, ఎస్సి, ఎస్టీ, మైనార్టీలను పరిపాలనలో భాగస్వాములను చేస్తూ సీఎం జగన్ మంచి పరిపాలన చేస్తున్నార న్నారు. సామాజిక న్యాయం సిఎం జగన్‌తోనే సాధ్యమన్నారు. 2015-19 కాలంలో బీసీలకు టిడిపి సర్కారు ఖర్చు చేసింది సుమారు రూ.19 వేల కోట్లు మాత్రమేనన్నారు. అదే జగన్ ప్రభుత్వ మూడున్నరేళ్ల కాలంలో బీసీల అభివృద్ధి కోసం రూ.82,373 కోట్లు ఖర్చు చేశారన్నారు. జగన్ ప్రభుత్వ పాలనలో పేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కోసం నాడు-నేడు కార్యక్రమంలో ప్రభుత్వ స్కూళ్లను అభివృద్ధి చేయడం, గోరుముద్ద, అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, విద్యా కానుక లాంటి అనేక పథకాలతో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు వారి బంగారు భవిష్యత్ కోసం సీఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. వైయస్సా ర్‌సీపీ అధికారంలోకి వచ్చాక గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా 1.3 లక్షల శాశ్వత ఉద్యోగాలు కల్పిస్తే, అందులో 84 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వరా ్గలకు అవకాశం కలి ్పంచామన్నారు. మంత్రి వర్గంలో బీసీలకు అధిక ప్రాధాన్యత కల్పించడంతో పాటు కార్పొరేషన్ పదువుల్లో 129 మంది బీసీ ఛైర్ పర్స న్లు ఉన్నారన్నారు. 484 మంది డైరెక్టర్లు ఉంటే వారిలో సగం మంది బీసీలే అన్నారు. బీసీలకు ప్రత్యే ్యకంగా 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేయడంతో పాటు 672 మంది డైరెక్టర్లు ఉన్నారన్నారు. అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా లబ్ధిదారులకు నేరుగా డీబీటీ ద్వారా నగదును జమ చేస్తున్న ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం సీఎం జగన్ కృషి చేస్తున్నారని బీసీ సంక్షేమ శాఖ మ ంత్రి చెల్లుబోయిన

# పట్టాలు తప్పిన ఆయిల్ ట్యాంకర్



**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 27 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో ఓ ఆయిల్ ట్యాంకర్ పట్టాలు తప్పింది. ఈ ప్రమాదానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గుంతకల్లు రైల్వే డివిజన్, నక్కనదొడ్డి రైల్వే స్టేషన్‌లోని ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ నుంచి కేరళలోని ఇరింబానమ్‌కు ఖాళీ ట్యాంకర్ల ఫార్మేషన్‌తోవెళ్తున్న ఐపిఎన్ బిటిపిఎన్ ఖాళీ ట్యాంకర్ల గూడ్స్ రైలు డివిజన్‌లోని ఆధోని-గుత్తి సెక్షన్‌లోని నక్కనదొడ్డి రైల్వే స్టేషణ్ రోడ్ నెంబర్ 4 నుండి వెల్తున్న సమయంలో స్టాటర్ సిగ్నల్ వద్ద గూడ్స్ రైలుకు చెందిన 33వ టా ్యంకర్ (నెంబర్ ఎన్‌సిఆర్ బిటిపిఎన్ 40131081288) పట్టాలు తప్పింది. ఈ ఘటనలో ట్యాంకర్‌కు చెందిన అండర్ ట్రక్ తొలిభాగం 4 చక్రాలు పట్టాలు తప్పాయి. దీంతో ముంబై-చెన్నై ప్రధాన రైలు మార్గానికి అంతరాయం ఏర్పడింది. ఆపరేటింగ్ అధికారులు సమయస్ఫూర్తితో ప్రయాణికుల రైళ్ల రాకపోకలకు ఎలాంటి ఆలస్యం లేకుండా ఎప్పటికప్పుడు సమయస్ఫూర్తితో తగు చర్యలు తీసుకుంటూ రైళ్లను సాగనంపారు. ప్రమాద వార్త తెలియగానే అదనపు డిఆర్‌ఎం కె.సూర్యనారాయణ, క్యారేజ్, వాగన్ విభానికి చెందిన సీనియర్ డిఎంఇ పుష్పరాజ్, డిఎంఇ, ఏఎంఇ, ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు, సీనియర్ సబార్డినేట్లు, సిబ్బంది ప్రమాద స్థలంలోనే ఉండి రైలు మార్గం పునరుద్ధరణ చర్యలు నిర్వహించారు. డిఆర్‌ఎం కె.వెంకట రమణారెడ్డి, ఎడిఆర్‌ఎం బి.మురళీకృష్ణ, డిఓఎం వై.బాలాజీ కిరణ్, డిఇఇ/టిఆర్‌ఎస్‌ఓ ప్రశాంత్ క్రిష్ణసాయి, డిఎస్‌ఓ మల్లికార్జున, ఎఓఎం బి.లక్ష్మినాయక్, సంబంధిత ఉన్నతాధికారులు, సీనియర్ సబార్డినేట్లు, సిబ్బంది కంట్రోల్ కార్యాలయంలోనే ఉండి రైలు మార్గం పునరుద్దరణ పనులను పర్యవేక్షించారు.

## సాగర్ కాల్వ చివరి భూముల వరకు సాగునీరు అందించటం ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త :** నాగార్జునసాగర్ ఎడమ కాల్వ పరిధిలో జగ్గయ్యపేట నియోజకవర్గమే కాకుండా కాల్వ చివరి భూముల వరకు సాగునీరు అందించటమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తుందని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను స్పష్టం చేశారు.

గురువారం ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని పులిచింతల అతిధిగృహ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన నీటి పారుదలశాఖ అధికారుల, రైతుల సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సాగర్ కాల్వలోని తూటికాడ మట్టిని తొలగించి ఆయకట్టు కింది భూముల్లోని ప్రతి ఎకరానికి నీరు అందిస్తామని భరోసా ఇచ్చారు. రైతులు, అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయ పరుస్తూ రైతులకు ఏ విధమైన ఇబ్బందులు కలుగకుండా చూసుకోవటం జరుగుతుందన్నారు. అధికారులు రేపటి నుండే కాల్వలో తూటికాడ తొలగింపు ప్రక్రియను మొదలు పెట్టాలని ఆదేశించారు. సమావేశంలో కెడిసిసి బ్యాంక్ ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, యార్డు ఛైర్మన్‌గా నియామక ఉత్తర్వులు పొందిన ముత్తినేని విజయశేఖర్, నాయకులు ఆవాల భవానిప్రసాదు, వాసు, నరసాని రాంబాబు, పలు గ్రామాల రైతు నాయకులు, సర్పంచ్‌లు, ఎన్ఎస్‌పి ఇఇ శ్రీనివాస్, పులిచింతల ఈఈ శ్యామ్‌ప్రసాదు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వాలంటే స్మార్ట్ మీటర్లెందుకు?: సిపిఐ రామకృష్ణ

**విజయవాడ,అక్టోబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు తీరని అన్యాయం చేస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ఆరోపించారు.వ్యవసాయ మోటార్లుకు మీటర్లు పెట్టి రైతులకు అత్యంత దారుణంగా వంచిస్తోందన్నారు. అంతేకాకుండా మోటార్లు మీటర్లు పెట్టేందుకు రైతులు ఆసక్తి చూపుతున్నారనే తప్పుడు ప్రచారం సాగిస్తోందన్నారు.ఆయన సీపీఐ రాష్ట్ర కార్యాలయం నుంచి విడుదల చేసిన ఒక ప్రకటనల్లో ప్రభుత్వం వ్యవసాయ మోటార్లుకు మీటర్లు పెట్టేందుకు చేసే ప్రయత్నాలను మానుకోవాలన్నారు.వ్యవసాయ మోటార్లకు విద్యుత్ మీటర్ల బిగింపుపై మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వ్యాఖ్యలను తప్పుబట్టారు. పెద్దిరెడ్డి చెప్పినట్లుగా స్మార్ట్ మీటర్ల కోసం ఖర్చయ్యే 1150 కోట్లు ఎవరి సొమ్మని నిలదీశారు.

నిజంగా రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వాలనుకుంటే స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ఎందుకని ప్రశ్నించారు. ప్రభుత్వం చెబుతున్నట్లు రైతులకు విద్యుత్తు ఖర్చును చెల్లించడం ఒక బూటక మన్నారు. వారి ఖాతాల్లో విద్యుత్తు చార్జీలు వేయదన్నారు. తొమ్మిది గంటల పాటు వ్యవసాయానికి ఉచిత విద్యుత్తును అందిస్తానన్న మాటకు భిన్నంగా వ్యవహరిస్తున్నారన్నారు.

## క్షమాపణలు చెప్పకుంటే టిడిపి రాష్ట్రకార్యాలయం ముట్టడి

### మాజీ మంత్రి జవహర్‌కు మేదర సురేష్ హెచ్చరిక



**విజయవాడ, అక్టోబరు 27, ప్రభాతవార్త :** రాష్ట్ర ఎస్‌సి కమీషన్ ఛైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్‌ను దేశద్రోహి అని పరుషవ్యాఖ్యలు చేసిన టిడిపికి చెందిన మాజీ మంత్రి కెఎస్ జవహర్ వెంటనే క్షమాపణలు చెప్పకుంటే టిడిపి రాష్ట్ర కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఏపి రాష్ట్ర దళిత సంఘాల నేత మేదర సురేష్ కుమార్ హెచ్చరించారు. గురువారం విజయవాడలో జరిపిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా దళిత వర్గాలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాడుతున్న విక్టర్ ప్రసాద్‌ను, నిత్యం మత్తుతో జోగే జవహర్ విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. గాంధీ దళితులకు రావలసిన కమ్యూనల్ అవార్డును అడ్డుకుని దళితుల పట్ల దుర్మార్గంగా ప్రవర్తించాడని, అలాగే అన్ని కులాల ప్రజలకు ఓటు హక్కు ఇచ్చే విషయంలో రెండవ రౌండ్ టేబుల్ సమావేశంలో వ్యతిరేకించారని ఒక కార్యక్రమంలో విక్టర్ ప్రసాద్ వ్యాఖ్యానిస్తే వాటిని చిలవలు పలువలు చేసి చంద్రబాబు వంటి దళిత ద్రోహం చేసిన టిడిపిలో వున్న జవహర్ విమర్శించడం విడ్డూరమన్నారు. జవహర్ వెంటనే క్షమాపణ చెప్పకుంటే దేహశుద్ధి చేస్తామని హెచ్చరించారు.

వార్త

ఈ ప్రపంచాన్ని ప్రజాస్వామ్యానికి సురక్షితమైన ప్రదేశంగా మార్చాలి.

–ఉడ్రోవిల్సన్

# వెక్కిరిస్తున్న ధరలు!

ఎవరిగోల వారికి ఆనందం అంటారు. తెలంగాణలో ఉపఎన్నిక,ఆంధ్రప్రదేశ్‌తో పాటు రాబోయే అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికలకు దేశవ్యాప్తంగా వ్యూహ, ప్రతివ్యూహాలతో రాజకీయ పార్టీలు మునిగితేలుతుంటే మరోకపక్క పెరిగిన ధరలతోసామాన్యుడు అతలాకుతలం అవుతున్నాడు. పార్లమెంటు సమావేశాలు జరిగినా,అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తున్నా ఏ రాష్ట్రంలో కూడా పెరిగిన, పెరిగిపోతున్న ధరల గురించి ఏమాత్రం చర్చకు అవకాశాలు రాకపోవడం దురదృష్టకరం. అసెంబ్లీలోనో, పార్లమెంట్‌లోనో ఈ సమస్యను చర్చిస్తే అన్నీ పరిష్కారం అవుతాయని ప్రజలు ఎవరూ భావించడం లేదు. కానీ తమ సమస్యలు ప్రస్తావనకు వచ్చాయనే సంతృప్తి కూడా ఏమాత్రం మిగలడం లేదు. ధరల నియంత్రణ విషయంలో పాలకులు చెప్తున్న మాటలకు, ఆచరణకు పొంతన లేదేమోననిపిస్తున్నది. అన్నింటికంటే ముఖ్యంగా చట్టాలను అమలు చేయించే సత్తా పాలకులకు లేకపోవడమే, అమలు చేయాలనే చిత్తశుద్ధి అధికారగణంలో లోపించడం వల్లనే పరిస్థితి ఇంతగా దిగజారుతున్నది. పెరుగుతున్న ధరలపై ఉక్కుపాదం మోపుతాం, నల్లబజారు వ్యాపారులపై ఎస్మా చట్టాన్ని కూడా ప్రయోగించడానికి వెనుకాడం అని పాలకులు చేస్తున్న ప్రగల్భాలు చూసి సామాన్యులు సైతం ముక్కున వేలేసుకుంటున్నారు.అటు కేంద్రంలో కానీ, ఇటు రాష్ట్రాల్లో కానీ అధికారంలో ఏపార్టీ ఉన్నా అక్రమ నిల్వలు చేసే వారిపై చర్యలు తీసుకొని జైళ్లకు పంపుతామని బెదిరించడం రివాజుగా మారిపోయింది.ఈ విషయంలోఎప్పుడూ చర్యలు తీసుకోలేదని చెప్పడంలేదు. ఏదో నామమాత్రంగా కేసుపెడుతున్నారు. జైళ్లకు పంపుతున్నారు. కానీ శిక్షలు అనుభవించి, జైళ్ల నుంచి తిరిగి వచ్చి, మళ్లీ అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. నల్లబజారు వ్యాపారులకు రానురాను ప్రభుత్వమన్నా, అందులో పనిచేసే అధికారులన్నా భయభక్తులు సన్నగిల్లుతున్నాయి.గతంలో ఈ పరిస్థితి లేదు. ప్రభుత్వ అధికారులన్నా, ప్రభుత్వమన్నా గజగజలాడిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. కానీ ఇప్పుడు నల్లబజారు వ్యాపారులను ఇబ్బందిపెట్టే అధికారులను శంకరగిరిమాన్యాలు పట్టిస్తున్నారనే విమర్శలు పెల్లుబుకుతున్నాయి. అందుకే పాలకుల అరుపులు తప్ప చర్యలు నామమాత్రంగా మిగిలిపోతున్నాయి. ఇందుకు ప్రధాన కారణం రాజకీయాల్లో కీలకపాత్ర వహిస్తున్న కొందరు పెద్దలు ఈ అక్రమ వ్యాపారులతో మమేకం కావడం.కొన్ని ప్రాంతాల్లో నాయకులే వారి బంధుమిత్రుల పేరుతో వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. పెట్రోల్ బంక్‌లనే తీసుకోండి ఏ నాయకులకు చెందినవో ఆయా ప్రాంత ప్రజలను అడిగినా బహిరంగంగానే చెప్తారు. లాభసాటిగా ఉండే అన్నివ్యాపారాలలో ఇదే పరిస్థితి. ఇదేమీ కొత్తకాకపోయినా ఇప్పటికిప్పుడు పుట్టకపోయినా ఈ సంప్రదాయం రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. వాస్తవంగా చూస్తే రాజకీయమే వ్యాపకంగా జీవనం సాగించేవారి సంఖ్య క్రమేపీ తగ్గిపోతున్నది. బడా వ్యాపారులతో కొందరు రాజకీయ నాయకులకు అవినాభావ సంబంధాలు ఏర్పడుతున్నాయి. ఎన్నికల్లో చందాల రూపంలో అందించడం ఆ తర్వాత అవి రాబట్టుకోవడం కోసం ఇష్టానుసారంగా ధరలు పెంచి అమ్ముకోవడం పరిపాటి అయింది. ఈ భారమంతా ప్రజలపైనే పడుతుందనేది కాదనలేనివాస్తవం.దీంతో ఎన్నికేకలు పెట్టినా,మరెన్ని హెచ్చరికలు చేసినా తమను ఏమీచేయలేరనే ధీమా ఈ అక్రమ వ్యాపారుల్లో పెరిగిపోయింది.ద్రవ్యోల్బణం, మార్కెట్ మాయాజాలం, ఎన్డీయే ప్రభుత్వం ప్రవేశపెట్టిన జిఎస్టీ విధానం అన్నీ కలిపి ధరలు సామాన్యుడు అందుకోలేనంతగా పెరిగిపోతున్నాయి.వాస్తవంగా ఈసారి తెలుగురాష్ట్రాలతోసహా దేశవ్యాప్తంగా వరిధాన్యం విపరీతంగాపండింది. ఒక దశలో ధాన్యంకొనలేమని, నిల్వలు చేసుకునేందుకు గోడౌన్‌ల కొరత ఉన్నదని కేంద్రప్రభుత్వమే చేతులెత్తేసింది. మళ్లీ ఈ వర్షాకాలం రాబోయే రబీలో కూడా ఆశించిన దానికంటే సాగు ఎక్కువయ్యే అవకాశాలున్నాయి. అన్ని ప్రాజెక్టులు చిన్నాచితక నీటి వనరులు అన్నీ నిండి కళకళలాడుతున్నాయి. రైతులు కూడా రబీపై ఎంతో ఆశ పెట్టుకున్నారు. మొన్నటివరకు ధాన్యం అమ్ముకోవడంలో రైతులు పడిన ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ఇప్పుడేమో బియ్యం ధరలు ఆకాశాన్నిఅంటుతున్నాయి. ఒక్కబియ్యమే కాదు పప్పుదినుసులు, నూనె, తదితర నిత్యావసర వస్తువుల ధరలు అందుకోలేనంతగా పెరిగిపోయాయి. ధరలను నియంత్రించలేకపోతున్నారు. చట్టాల్లో కొన్ని లొసుగులు ఉన్నమాట వాస్తవమే.వాటికంటే మించి రాజకీయజోక్యం, అవినీతి, అధికారుల అసమర్థత, వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నాయి.ప్రజాపంపిణీ వ్యవస్థ కొందరికి కల్పతరువుగా మారిపోయింది. మధ్యవర్తులు లేకుండా రైతులే తమ ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు అమ్ముకునే రైతుబజార్లు కూడా దళారుల వశమయ్యాయి. శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు దళారులేరైతుల అవతారం ఎత్తారు. కూరగాయల ధరలను వారే నిర్ణయిస్తున్నారు. ఇదంతా అధికారులకు తెలియందికాదు. ఎవరు రైతో, ఎవరో కాదో పెద్దగా పరిశోధన చేయాల్సిన అంశం కూడా కాదు. తమ చిన్నిపొట్టకు శ్రీరామరక్ష అనుకునే అధికారుల వల్లే ఇదంతా జరుగుతున్నదనేది కాదనలేని నిజం. పాలకులే పెట్రోలు, డీజిల్ ధరలను ఇష్టానుసారంగా పెంచుతుంటే ఎవరికి చెప్పుకోవాలి? ఏమని చెప్పుకోవాలి?ఇదంతా చివరకు సామాన్యులపై భారం పడుతున్నది.వ్యాపారులు లాభాల కోసమే వ్యాపారాలు చేస్తున్నారనేది వాస్తవం. కమిషన్‌ల కోసమే కొందరు దళారులు ఉన్నారనేది కూడా వాస్తవం. అలా వ్యవహరిస్తే అందుకు వారిని పెద్దగా తప్పుపట్టలేం.కానీ ప్రజాసంక్షేమమే ధ్యేయమని చెప్పి,ప్రజల ఓట్లతో పదవులెక్కి, ప్రజలు కట్టేపన్నులతో సర్వసౌఖ్యాలు అనుభవిస్తూ ప్రజానాయకులమని చెప్పుకుంటున్న నేతలు ఆత్మపరిశీలన చేసుకుంటే ఏ మేరకు న్యాయం చేస్తున్నారో వారికే అర్థం అవుతుంది.

యథా రాజా తథాప్రజా అనడం కాదు. ఈ ప్రజాస్వామ్య యుగంలో యథా ప్రజా, తథా రాజా అనడం యోగ్యం.




గురూజీ గోల్వాల్కర్

ఈ ప్రపంచం స్వభావం వింతగా ఉంటుంది. మంచి చేసిన వాళ్లనే అది ముంచుతుంది.



గాలిబ్

## ప్రజావాక్కు



### జీవన విధానం మార్చుకోవాలి

అందివచ్చిన విలాసాలను విచ్చలవిడిగా వాడుతున్నాం. ముఖ్యంగా పట్టణాల్లో ఇటువంటి ధోరణి ఎక్కువగా కనిపిస్తోంది. ఎసిలు, కాస్మోటిక్స్, స్ప్రేల నుంచి ప్లాస్టిక్ వరకు ప్రతి వస్తువును పరిమితికి మించి వినియోగిస్తున్నాం. ఇదే ఓజోన్ పొరకు ప్రమాదం వాటిల్లే పరిస్థితి తీసుకువస్తోంది. సిఎఫ్‌సి తగ్గాలంటే తొలుత ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలి. అవసరం మేరకు స్ప్రేలు వాడాలి. ఎసిల వాడకం తగ్గించాలి. పాలిథిన్ వినియోగం తగ్గించాలి.బజారుకు వెళ్లేవారంతా గుడ్డ సంచులు తీసుకుని వెళ్లాలి.మానవ జీవనవిధానంమార్చుకోవాలి. ఓజోన్ పొరకుహాని కలిగించే వస్తువుల వాడకంపై ప్రజల్లో చైతన్యం రావాలి. భారతదేశంలో ఓజోన్ ప్రభావం పడిందనే నివేదికలు లేవుగానీ భవిష్యత్తును పరిగణనలోకి తీసుకుని జాగ్రత్తపడాలి.

-పిన్నింటి బాలాజీరావు, హన్మకొండ

### రెండేళ్లయినా మారని ధరణి

కేవలం పదినిమిషాల్లో క్రయవిక్రయాలు పూర్తి చేయాలన్న లక్ష్యంతో ప్రారంభించిన ధరణి పోర్టల్ రెండేళ్లు పూర్తి చేసుకున్నప్పటికీ ఆచరణలో మాత్రం అనుకున్న రీతిలో విజయవంతం కాలేకపోయింది. రోజురోజుకీ తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరిగే రైతులతోపాటు, అధికారుల్లో కూడా అవినీతి తారాస్థాయికి చేరుకుంది. ధరణి ఎప్పుడు పనిచేస్తుంది. ఏమాడ్యూల్ పనిచేయడం లేదో అన్న కనీస సమాచారం కలెక్టర్లవద్ద కూడా ఉండటంలేదు. భూముల్ని ప్రభుత్వం ఎన్నిసార్లు సర్వేలు, రీసర్వేలు చేసినా కూడా లోపాలు మాత్రం సరికావడం లేదు. డిజిటల్ సర్వే పేరిట ప్రభుత్వం ప్రకటనలకుమాత్రమే పరిమితమయింది. రెండేళ్లు పూర్తయినా కూడారైతులకు కనీస సేవలు అందించలేని ధరణి పోర్టల్‌ను ప్రభుత్వం వెంటనే రద్దు చేసి మునుపటి రీతిలోనే సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లోనే రిజిస్ట్రేషన్లు కొనసాగించడమే ఉత్తమం అనిపిస్తోంది.

-పసునూరి శ్రీనివాస్, మెట్‌పల్లి, జగిత్యాలజిల్లా

### కార్యాలయం తరలింపు పట్టదా?

రాష్ట్ర సచివాలయాన్ని చట్ట విరుద్ధంగా విశాఖకు తరలించాలని తహతహలాడుతున్న రాష్ట్ర పాలకులకు హైదరాబాద్‌లో కొనసాగుతున్న విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ కార్యాలయాన్ని రాష్ట్రానికి తరలించాలన్న స్పృహ లేకపోవడం పాలకుల చిత్తశుద్ధికి అద్దం పడుతున్నది. ఏవో కొన్ని కార్యాలయాలను తరలించి అదే అభివృద్ధి వికేంద్రీకరణ అని చెప్పుకుంటున్న పాలకుల నిర్లక్ష్యాన్ని ఎలా అర్థం చేసుకోవాలి?

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### రైతుల ఉసురు తగులుతుంది!

అమరావతి రైతులపై మంత్రులు, మాజీ మంత్రులు, ఇతర వైకాపా నేతలు నోరు పారేసుకోవడం పరమ దుర్మార్గం. ఆస్తుల కోసమే అమరావతి రైతుల ఆరాటం అని మాజీ మంత్రి కొడాలి నాని వ్యాఖ్యానించడం సరికాదు. వారు ఇచ్చిన భూములు తాతలు, ముత్తాతలు ఎండకు ఎండి, వానకు తడిచి కష్టించి పండించి కుటుంబాలను పోషించుకున్న భూములు. అవి ఇడుపులపాయ కబ్జా భూములుకాదు. వారితో ప్రభుత్వం ఒప్పందం చేసుకున్నప్పుడు వైకాపా అభ్యంతరం చెప్పలేదు. ఇప్పుడు వారితో ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం షరతులను అమలు చేయాలని న్యాయస్థానం చెప్పినాకోర్టు ఉల్లంఘనకు పాల్పడింది ప్రభుత్వం.ఇక్కడ దుర్మార్గులుఎవరు?రైతులా? ప్రభుత్వమా? రాష్ట్ర రైతాంగంమొత్తం ప్రభుత్వంవైఖరిని నిరసిస్తున్నది. రాష్ట్ర రైతుల ఉసురు పాలకులకు తప్పక తగులుతుంది.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### అటెండెన్స్ యాప్ నవీకరణ చేయాలి

ఎపిలో పాఠశాల విద్యాశాఖ ఉపాధ్యాయులకు ముఖ ఆధారిత హాజరును తప్పనిసరి చేసింది. ఇందుకొరకు స్కూల్ అటెండెన్స్ యాప్ తీసుకువచ్చింది.ఉపాధ్యాయులు ప్రతిరోజు ఉదయం9గంటల లోపు,సాయంత్రం పాఠశాలసమయం ముగిసిన తర్వాత ఈ ఫేషియల్ హాజరు యాప్ ద్వారా వేయాల్సి ఉంది. ఉపాధ్యాయులు ఏదేని కారణం చేత పాఠశాలకు సెలవు పెట్టాలన్నా యాప్‌లో సెలవు నమోదు చేసి అనుమతి తీసుకోవాలి.ఇందుకొరకు వివిధరకాల సెలవులను యాప్‌లో పొందుపరిచారు.అయితే సమైక్యాంధ్ర ఉద్యమంలో పాల్గొన్న ఉపాధ్యాయులకు 17రోజులు,కరోనాలాక్‌డౌన్ సమయంలో నాడు-నేడు పనులు నిర్వహించిన ఉపాధ్యాయులకు 15 రోజులు ప్రత్యేక సెలవులు మంజూరు చేసి ఉన్నారు. అటెండెన్స్ యాప్‌లో ఈ సెలవులను కూడా చేర్చి నవీకరణ చేయాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### నాయకులు భాషను మార్చుకోవాలి

ప్రస్తుతం కొంత మంది అధికార పార్టీ నాయకులు వాడుతున్న భాష చాలాదారుణంగా ఉంటుంది. ప్రతిపక్ష నాయకుల వ్యక్తిగతవిషయాలు, కుటుంబవ్యవహారాలను కూడా రాజకీయాలతో ముడిపెట్టి మాట్లాడడం అత్యంత అసహ్యకరం. ఏదైనా విధి విధానాలు మీద మాట్లాడుకోవాలి గానీ, ఈ విధమైన బూతులు మాట్లాడుకోవడం వల్ల నాయకులు ప్రజల్లో మరింత పలుచన అయ్యే అవకాశం ఉంది. కొంత మంది నాయకులు నోటికి అయితే అడ్డు,అదుపు ఉండడం లేదు.

-భావన నరేష్‌చంద్ర, కోనసీమ జిల్లా

# పట్టభద్రుల నిర్లిప్తత దేనికి సంకేతం?

**ప్రజాభిప్రాయానికి విలువ లేకపోవడం, అదే సమయంలో డబ్బుకు ప్రాధాన్యత పెరగడం కూడా సగటు ఓటరు ఓటు వేయకపోవడానికి కారణంగా తెలుస్తోంది. తాను ఓటు వేసిన వ్యక్తి విజయం సాధించాక వ్యాపారం కోసమే, ఇతర రాజకీయ ప్రయోజనాల కోసమో తాను వ్యతిరేకించే పార్టీలోచేరితే ఇక తన ఓటుకు విలువెక్కడదని ఓటరు ప్రశ్నించుకుంటున్నాడు. చదువుకున్న వ్యక్తులు బాధ్యతారహితంగా ప్రవర్తిస్తే దేశం మనుగడ ఎలా సాధిస్తుంది. ఎవరికివారే యమునా తీరే అన్నట్లు వ్యవహరిస్తు న్నారు. అధికార,విపక్షాలపై విశ్వాసం సన్నగిల్లటం కూడా ఓటింగ్ శాతం తగ్గడానికి కారణంగా చెప్పుకోవచ్చు. ఓటుహక్కు, ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదిరాయి.**

డాక్టర్ యం.సురేష్ బాబు

గత నెల రోజుల నుంచి శాసనమండలి ఓటరునమోదు కార్యక్రమం జరుగుతుంది. కేవలం పదిహేను శాతం ప్రజలు ఓటు నమోదు చేసుకున్నారు. ప్రజాస్వామ్యంలో సామాన్యుడి ఆయుధం ఓటు. బ్యాలెట్ పోరు వచ్చిన ప్రతిసారీ వినిపించే మాట ఇది. నిజంగా సామాన్యుడు ఈ ఆయుధాన్ని ఎంత వరకు వినియోగించుకుంటున్నాడు? విద్యావంతులు మాత్రమే ఓటర్లుగా ఉండే పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికకు ఓటరు నమోదు మందకొడిగా సాగుతుండడంతో అభ్యర్థులలో ఆందోళన వ్యక్తమవుతోంది. ఏనభై శాతంపైగా ప్రజలు ఇంకా ఓటర్లుగా నమోదు చేసుకోలేదంటే ప్రజాస్వామ్యం పట్ల ప్రజలకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుంది. అలాగే ఓటర్లుగా నమోదు చేసుకున్నవారు ఎన్నికల సమయంలోనూ ఆశించిన స్థాయిలో పోలింగ్ నమోదు కాకపోవడం ఒకవంతైతే, ముఖ్యంగా విద్యావంతులు పోలింగ్‌రోజు గడపదాటి బయటకు రాకపోవడమనేది ప్రతిసారి జరుగుతున్నదే. ఈ క్రమంలో పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలోనూ ఇదే తంతు కొనసాగుతుండడంతో అందరినీ ఆందోళనకు గురి చేస్తుంది. ఇందుకు గతంలో జరిగిన పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల పోలింగ్ నిదర్శనం. గత ఎన్నికల సమయంలో 42 శాతం, 45 శాతం, 49 శాతం పట్టభద్రులు తమ ఓటును నమోదు చేయించుకున్నారు. గతంలో హైదరాబాద్ జిల్లాలో అతి తక్కువగా 29 శాతం మంది మాత్రమే తమ ఓటు హక్కును వినియోగించుకోగా, మిగిలిన వారు పోలింగ్ కేంద్రాలవైపు కన్నెత్తి కూడా చూడలేదు. ఓటింగ్ రోజు సెలవు కావడంతో సుదూర ప్రాంతాలకు విహార యాత్రలకు పనికట్టుకొని వెళ్లడం జరుగుతున్న తంతు. అసలు ప్రధాన పార్టీల దిగజారుడు రాజకీయాల వల్లే ఓటర్లు రాజకీయాలంటే అసహ్యించుకునేలా తయారయ్యాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఏళ్లతరబడి ఒకే ప్రాంతంలో ఉంటున్నా ఓట్లు గల్లంతు కావడం, ప్రతి ఎన్నికలకూ ఓటరుగా నమోదు చేసుకోవడం ప్రహసనంగా మారుతోంది. ముఖ్యంగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, టీచర్లు, ప్రభుత్వఉద్యోగులు, ప్రైవేట్ ఉద్యోగులు ఓటు వేయడానికి బద్ధకిస్తున్నట్లు తెలుస్తోంది. పోలింగ్ సందర్భంగా ఇచ్చిన హాలిడేని ఎంజాయ్ చేయడానికి బంధువుల ఊళ్లు వెళుతున్నారు. కొన్ని సందర్భాల్లో వరుస సెలవులు రావడం కూడా ఓటింగ్ శాతం పడిపోవడానికి బలమైన కారణంగా కనిపిస్తోంది. ఓటరు నమోదు కార్యక్రమానికి ప్రజలందరూ సంసిద్ధులు కావాలి. ప్రజాభిప్రాయానికి విలువ లేకపోవడం, అదే సమయంలో డబ్బుకు ప్రాధాన్యత పెరగడం కూడా సగటు ఓటరు ఓటు వేయకపోవడానికి కారణంగా తెలుస్తోంది.తాను ఓటు వేసిన వ్యక్తి విజయం సాధించాక వ్యాపారం కోసమే, ఇతర రాజకీయ ప్రయోజనాల కోసమో తాను వ్యతిరేకించే పార్టీలోచేరితే ఇక తన ఓటుకు విలువెక్కడదని ఓటరు ప్రశ్నించుకుంటున్నాడు. చదువు



కున్న వ్యక్తులు బాధ్యతారహితంగా ప్రవర్తిస్తే దేశం మనుగడ ఎలా సాధిస్తుంది. ఎవరికివారే యమునా తీరే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. అధికార,విపక్షాలపై విశ్వాసం సన్నగిల్లటం కూడా ఓటింగ్ శాతం తగ్గడానికి కారణంగా చెప్పుకోవచ్చు. ఓటుహక్కు, ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదిరాయి. ప్రజలు నిర్మించుకున్న వ్యవస్థ మార్పుకై సమర్థవంతమైన వ్యక్తిని నాయకునిగా నిలబెట్టడానికి తమ అభిప్రాయాన్ని ఓటు హక్కు అనే ఆయుధం ఉపయోగిస్తూ ఎన్నికల్లో గెలిపించి చట్టసభల్లోకి పంపడం జరుగుతుంది. అనగా ఒక వ్యవస్థ నిర్మించడానికైనా, కూల్చడానికైనా సామాన్య ప్రజానీకంలో ఉన్న ఏకైక ఆయుధం ఓటుహక్కు. దేశ చరిత్రలో ఇది ఒక కీలక మైలురాయి. ఆంగ్లేయుల కాలంలో పరిమిత ప్రాతిపదికన భారతీయులకు కల్పించిన ఓటుహక్కును ధనిక, పేద, కులం, మతం, లింగబేధాలు అనే తేడా లేకుండా రాజ్యాంగం ద్వారా సార్వత్రిక వయోజన ఓటు హక్కును రాజ్యాంగం ద్వారా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారతీయ పౌరులందరికీ కల్పించడం జరిగింది. దేశ స్వతంత్ర వ్యవస్థలో ఆగస్టు 15,1947లో ఆంగ్లేయుల కబంధ హస్తాల నుండి ఈ దేశ మట్టికి స్వతంత్రం వస్తే జనవరి26, 1950లో కులం, మతం, లింగబేధాలు అనే చారిత్రక అడ్డుగోడలకు చరమగీతం పాడి మనుషులకు స్వతంత్రం సిద్ధించడం జరిగింది. తద్వారా రాజ్యాధినేతను ఎన్నుకొనే గణతంత్ర వ్యవస్థకు పునాది వేసిన గొప్ప పవిత్ర భారత రాజ్యాంగం. ప్రజాప్రాతినిధ్య చట్టం 1951, ఆర్టికల్ 19(1)ఎ ప్రకారం ఓటు అనేది రాజ్యాంగబద్ధ ప్రాథమిక హక్కుగా భారత రాజ్యాంగంలో పేర్కొని ఒక ఓటు ఒక విలువతో సమానత్వం ప్రస్తావించడం జరిగింది. భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యాంగం నిర్మించుకుని పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కల్పిస్తామని రాజ్యాంగ పీఠికలో పేర్కొన్న రాజ్యాంగ అంతర్లీన సూత్రాన్ని పీఠిక ద్వారా ప్రజలముందు ఉంచడం జరిగింది. భారతదేశంలో కులం, మతం, లింగబేధాలు అనే చారిత్రక అడ్డుగోడలను కూకటివేళ్లతో కూల్చేసిన పవిత్ర గ్రంథం భారతరాజ్యాంగం. రాజ్యాంగం ద్వారా 'ఒక ఓటు ఒక విలువ' రాజకీయ వ్యవస్థలో సాకారం అయినప్పటికీ సామాజిక, ఆర్థికవ్యవస్థ నేటికీ సాకారం కావడంలేదు. అంబేద్కర్ భారత రాజ్యాంగంలో ఓటు హక్కు ప్రవేశపెట్టి మన తలరాతను మార్చిన దేవుడు. ప్రజల సామాజిక,ఆర్థిక,అసమానతలు లక్ష్యంగా చేసుకొని నేడు రాజకీయ పార్టీల అభ్యర్థులు ఓటర్లకు ఎరవేస్తూ సామాన్య ప్రజానీకం ఓటుఅనే ఆయుధాన్ని చిధిమేస్తున్నారు. ధన ప్రవాహం ద్వారా గెలిచినఅభ్యర్థులు అవినీతివైపు వెళుతూ సామాన్య ప్రజానీకం గొంతుకు తాళంవేసి అంధకారంలోకి నెడుతున్నారు. ప్రపంచంలో ప్రజాస్వామ్య రాజ్యాంగ దేశాలు వేగవంతమైన అభివృద్ధివైపు ప్రయాణిస్తుంటే, గడిచిన 75 వసం తాలు స్వతంత్ర భారతదేశం నేటికీ ఆశించిన స్థాయిలో అభివృద్ధికి నోచుకోక, కులం, మతం, వర్గం అనే తారతమ్యాలతో కొట్టుమిట్టా డడం జరుగుతుంది. అదేవిధంగా ధనబలం, అధికార బలంతో పరిపాలనను హస్తగతం చేసుకొని చట్టసభల్లో వెళ్లి ప్రగతిశీల చట్టాలకు పాతరేసి భారత రాజ్యాంగాన్ని సంక్షోభంలోకి నెట్టడం జరుగుతుంది. ●

# ప్రాణాలు తీస్తున్న నకిలీ మందులు

పూసాల సత్యనారాయణ

అసలే జీవితం చిన్నది. నేటి ప్రజల జీవనశైలి మరింత చిన్నదిగా చేస్తుంది. అందులో సగటు మనిషిజీవితం దుర్భరం. రుగ్మతల వలయంలో చిక్కుకొని హాస్పిటల్ చుట్టూ అప్పుచేసి తిరుగుతూ ఉంటే 'రామాయణంలో పిడకల వేట' లాగా మందుల మాయాజాలం ఒక్కటి. నాసిరకం మందులతో అమాయక ప్రజల ప్రాణాలను బలి తీసుకుంటుంది. డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్‌లో హద్దుపద్దూ లేకుండాపోయింది. ముడుపులు చెల్లిస్తే చాలు అన్నీ మాఫ్. పనులు సవ్యంగా సాగిపోతాయి. అవినీతి అధికారులు ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నారు. మెడికల్ షాప్‌లు, బ్లడ్ బ్యాంకులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినా చర్యలు తీసుకునే నాథుడు లేడు. ప్రతివారం పర్యవేక్షణ, శాంపిల్స్ సేకరణ,రెన్యువల్ ఫార్మాసిస్టుల నియామకాలు డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు చూసుకోవలసిన బాధ్యత. 'నగరంలో 15వేలకుపైగా మందుల దుకాణాలు ఉండగా, 20 మంది అధికారులు మాత్రమే ఉన్నారు. ప్రతి వంద మందుల దుకాణాలకు ఒక డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఉండాలి. అంటే నగరంలో సుమారు 150 మంది అవసరం ఉంటుంది. దీంతో ఎక్కువ మందుల దుకాణాలు ఉండడంతో వారు ఆడిందే ఆట పాడిందే పాటగా తయారైంది.కొందరు అధికారులపై ఆరోపణలు దండిగా వచ్చిన విచారణ లేదు. చర్యలు అంతకన్నాలేవు. పైకం చెల్లిస్తే చాలు మెడికల్ దుకాణాలు బ్లడ్ బ్యాంకుల నిర్వహణపై క్లీన్ సర్టిఫికెట్లు ముమ్మరంగా ఇస్తున్నారు. మెడికల్ దుకాణాలు బ్లడ్ బ్యాంకులు మందుల తయారీ సంస్థల్లో ఎన్ని అవకతవకలు చేసుకుంటున్నా కొందరు అధికారులు తమకేమీ పట్టనట్లుగా మంది సొమ్ము మంగళహారతిలా వ్యవహరిస్తున్నారు. మెడికల్ దుకాణాల లైసెన్స్ పరిశీలించడం ఏ మేరకు మందుల నిల్వ ఉంటుంది? అన్నది పరిశీలించాలి. మందుల గడువు అమ్మకపు బిల్లు తదితర అంశాలు అధికారులు పరీక్షించాలి. కానీ గ్రేటర్ పరిధిలో నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా వీటిని నడిపిస్తున్నారు. ఉత్పత్తి సంస్థల్లో నాణ్యత ప్రమాణాలపై అధికారులు తనిఖీ చేయాలి. ఎప్పటికప్పుడు గుర్తింపు పొందిన లేబరేటరీల్లో వాటిని పరీక్షించాలి. ఫార్మాసిస్టులకు మందులను నిలువ చేయడంపై శిక్షణ కూడా ఇవ్వాలి. అలాగే మందులు విక్రయించాలి. కానీ నగరంలో 50 శాతం మందుల దుకాణాల్లో ఫార్మసిస్టులు



లేరని అధికార వర్గాలే బహిరంగంగా ప్రకటిస్తున్నారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా షెడ్యూల్ హెచ్ హెచ్‌వన్ మందులను అమ్మడానికి వీలులేదు. ఆ మేరకు రికార్డులు కూడా నిర్వహించాలి. మందులను షాపుల్లో ఉంచరాదు. డ్రగ్ కంపెనీల ప్రతినిధులు ఇచ్చే శాంపిల్ మందులు ప్రభుత్వ ఆస్పత్రుల్లో సరఫరా చేసే మందులను అమ్మకూడదు. ప్రజారోగ్యాన్ని భద్రతను గాలికి వదిలేస్తున్నారు. మామూలు అందితే చాలు శాంపిల్స్ సేకరణ ధర నియంత్రణ మనకెందుకులే అన్న ధోరణిలో కొందరు అధికారులున్నారు. గ్రేటర్ పరిధిలో సుమారు 15వేల మెడికల్ దుకాణాలు ఉన్నాయి. ఉన్నవాటిలో కొన్ని రెన్యువల్ చేయకుండా మరికొన్ని లైసెన్స్ లేకుండా నిర్వహిస్తున్నారు. నిజానికి ప్రతి ఐదేళ్లకొకసారి నిబంధనల ప్రకారం మందుల షాపులు లైసెన్సులను రెన్యువల్ చేసుకోవాలి. రెన్యువల్ కొరకు డిసిఎకు దరఖాస్తు సుకోవాలి. కొంత మంది రెన్యువల్ కొరకు దరఖాస్తు చేస్తున్నప్పటికీ వాటికి అనుమతులు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నట్లు తెలుస్తుంది. వాస్తవానికి డ్రగ్ అండ్ కాస్మోటిక్స్ యాక్ట్ 1940 ప్రకారం లైసెన్స్ రెన్యువల్ జరిగేంతవరకు షాపులను తెరువకూడదు. కానీ దరఖాస్తు చేసుకున్నప్పుడు బిసిఏ వారు ఇచ్చే అక్నాలెడ్మెంట్ రిసిప్ట్‌పైనే దాదాపు మెడికల్ దుకాణాలు చెలామణి అవుతున్నాయి. నిజానికి ఫార్మాసిస్టులే మెడికల్ షాపులలో మందులను అమ్మాలి. కొన్ని మందుల షాపుల్లో కేవలం 10వ తరగతి ఇంటర్ చదివిన వారితోనే మందులను విక్రయింపచేస్తున్నారని ఆరోపణలు చాలానే ఉన్నాయి.పర్యవేక్షణకు వచ్చిన అధికారులు ఈ విషయం ఎంతమాత్రం పట్టించుకోవడం లేదని ఫిర్యాదులు వస్తూనే ఉన్నాయి.నాసిరకం మందుల వలన అమాయకమైన ప్రజల ప్రాణాలు పోతున్నాయని దినపత్రికల్లో చదువుతూనే ఉన్నాం.మరొకచోట అనుమతులు లేకుండానే రోగనిర్ధారణ కేంద్రాలు నిర్వహిస్తున్నారు.కనీస జాగ్రత్తలు పాటించకుండానే నమూనాలను సేకరిస్తున్నారు. అధిక శాతం లేబరేటరీల్లో పరీక్షించేది సాంకేతిక సహాయకులు మాత్రమే.రాష్ట్రంలో అడ్డగోలుగా వ్యవహరిస్తున్న సంబంధిత ఉన్నతాధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుఉంటున్నారు.పేషంట్స్ నుండి ఎక్కువ మొత్తంలో డబ్బు లాగాలనే ఉద్దేశ్యంతో వైద్యులు టెక్నీషియన్స్ కలిసి ఎక్కువ ప్రమాదాన్ని సూచించురిపోర్ట్స్ ఇవ్వడం చాలా దారుణమైన విషయమని సోషల్ మీడియాకోడైకూస్తుంది.రోగుల బాధ వర్ణనాతీతంగా తయారైంది.డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌లు వారివిద్యుక్త ధర్మాన్ని సక్రమంగా నిర్వహించాలి. ప్రభుత్వం 'కీలెరిగి వాత పెట్టాలి' అప్పుడే నకిలీ మందుల నుండి ప్రజానీకాన్ని రక్షించవచ్చు. ●

# ఉత్తర తెలంగాణ జననేత జగపతిరావు



ప్రొ॥ దేవీ ప్రసాద్ జువ్వాడి

ఉత్తర తెలంగాణ రాజకీయ తార రాలిపోయింది.కరీంనగర్ ముద్దుబిడ్డ కనుమరుగయ్యారు. గత శతాబ్దం చివరిమూడు దశాబ్దాల్లో ఉత్తర తెలంగాణప్రాంతంలో నిత్యం పోలీసులు, నక్సలైట్లతో యుద్ధ వాతావరణం నెలకొన్న సమయంలో జిల్లాల్లో 'డైనమిక్ లీడర్'గా పేరు పొందాడు వెలిచాల జగపతి రావు. మూడు దశాబ్దాలకు పైగా కరీంనగర్ రాజకీయాల్లో ఆణిముత్యంలా మెరిసిన అతనిది ఒక స్టయిల్ ఒక విలక్షణమైన శైలి. వారికి ఆ స్థాయి గౌరవం,వారి పనితీరును బట్టి వచ్చింది. కరీంనగర్ జిల్లా గుండి గ్రామంలో జన్మించిన వెలిచాల జగపతిరావు ఇంటి పేరు కన్నా ఊరు పేరుతోనే జిల్లాలో సుపరిచితుడు. తండ్రి కేశవరావు కవి పండితుడు. తండ్రి నుంచి వచ్చిన వారసత్వంగా కవిగానే కాకుండా జగపతిరావు రచయితగా, తెలంగాణ ఉద్యమకారుడిగా, రాజకీయ దురంధుడిగా తెలంగాణలో తనదైన ముద్ర వేశారు. అగ్రజుడు కొండలరావు సాహితీవేత్త, ప్రజ్ఞాశాలి. తెలుగు అకాడమీ డైరెక్టర్‌గా పనిచేశారు. కరీంనగర్‌లో స్కూల్ విద్య పూర్తి కాగానే హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ నుండి ఇంగ్లీషులో ఎం.ఏ పూర్తి చేశారు. మొదట్లో కలెక్టర్ కావాలనే కోరికతో యుపియస్సి పరీక్షలకు ప్రయత్నంచేసి తర్వాత కాంట్రాక్టు రంగంలో స్థిరపడ్డారు. చిన్న వయసులోనే స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొనడంతో ఆ ఉద్వేగం, ఆవేశం ఆయన పనితీరులో, వ్యవహారాల్లో, వ్యాపారాల్లో ప్రస్ఫుటంగా కనిపిస్తాయి. అదే వారి రాజకీయ జీవితానికి ప్రత్యేక భూమికను ఏర్పరచింది. ఓటమి, గెలుపునకు పునాది అంటారు. 1967లో రాజకీయాల్లో ప్రవేశించి కరీంనగర్ జిల్లా పరిషత్ చైర్మన్‌గా, కాంగ్రెస్ పార్లమెంటు అభ్యర్థిగా ఓడిపోయినప్పటికీ 1972లో జగిత్యాల నుండి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొందారు. 1975లో కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గం నుండి ఎమ్మెల్సీగా, 1989లో కరీంనగర్ నుండి స్వతంత్ర్య అభ్యర్థిగా గెలుపొందారు. కరీంనగర్ గడ్డ తన అడ్డాగా భావించి అక్కడి ప్రజల్లో తన మీద ఉన్న అభిమానం తన ఓటు బ్యాంకు అని గర్వపడేవారు. ముక్కుసూటిగా వ్యవహరిస్తూ తనను గెలిపించిన ప్రజల రుణం తీర్చుకునేందుకు ప్రత్యేక శ్రద్ధతో జిల్లాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. పట్టణంలో మంచి నీరు ఎద్దడికి శాశ్వత పరిష్కారం చూపి కరీంనగర్ అభివృద్ధికి బాటలు వేశారు. కరీంనగర్‌జిల్లా సహకార బ్యాంక్ చైర్మన్‌గా కూడా కొంతకాలం పనిచేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్‌గా రెండుసార్లు ఆయన అందించిన సేవలు వారి ప్రతిభకు తార్కాణంగా చెప్పవచ్చు. మార్క్‌ఫెడ్‌లో ఎంతో మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడంతోపాటు అనేక ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలలో వేలాది మందికి జీవనోపాధి కల్పించారు. ఆనాడు వారు దూరదృష్టితో రైతుల మార్కెటింగ్ సదుపాయం కోసంరాష్ట్ర వ్యాప్తంగా చేకూర్చిన స్థిరాస్తులు తెలుగు రాష్ట్రాలలో పలుజిల్లాల్లో ఈరోజు వేలకోట్లకు అభివృద్ధి చెందాయి. పలు యూనివర్సిటీల్లో సెనెట్ మెంబర్‌గా పనిచేసి, అగ్రికల్చర్ యూనివర్సిటీలో బోర్డు సభ్యుడిగా కూడా వ్యవసాయాభివృద్ధిలో తన పాత్ర పోషించారు. చట్టసభల్లో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని గొంతెత్తి తెలుపుతూప్రత్యేక



వెలిచాల జగపతిరావు

రాష్ట్ర పోరాటంలో ముందుండి చట్టసభల్లో తెలంగాణఅఖిల పార్టీల ఫోరంను ఏర్పరచి కన్వీనర్‌గా ప్రభుత్వ పక్షపాతాన్ని వివక్ష తను ఎత్తిచూపారు.అంతేకాకుండా వారు దశాబ్దాలుగా విద్య, వైద్యం, విద్యుత్, నీరు,నిధులు, ఉద్యోగాలపై తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని, వివక్షతను చూపుతూ వివిధపత్రికలలో రాసిన వ్యాసాలు, సమర్పించిన పత్రాలు, చేసిన ఉప న్యాసాలు తెలంగాణ ఉద్యమ భావజాల వ్యాప్తికి,రాష్ట్ర విభజనకు తోడ్పడ్డాయి. తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాల్లో పాలుపంచు కున్న జగపతిరావు ప్రాంత అభివృద్ధికాంక్షపరులలో ముందుండేవారు. మలిదశ ఉద్యమసమయంలో వారి ఇంట్లో ప్రతిరోజూ గంటలపాటు పత్రికా విలేఖరులతో, మేధావులతో చర్చలుజరుగుతుండేవి. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తరువాత కూడా రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడే అనేక అంశాలపై సూచ నలిస్తూ వ్యాసాలు రాయడమే కాకుండా పాలనలో తప్పులను కూడా నిర్మొహమాటంగా వ్యక్తపరిచేవారు. వారు కొంతకాలంపాటు కాంగ్రెస్ లెజెస్లేటివ్ ఫోరం కన్వీనర్‌గా, ఎపిసిసి ప్రధాన కార్యదర్శిగా కూడా పనిచేశారు. పదవి ఏదైనా బాధ్యతగా నిర్వర్తించి నలుగురికి సహాయపడటం అతని నైజం. ఆయనకు పదవులపై వ్యామోహం అంతగా లేదు.రాజకీయాలలో సంచలనాలు సృష్టించినా రాజకీయవాదిగా వారి ప్రయాణం ఎందరికో ఆదర్శం.ఎన్టీఆర్ 1983లో తెలుగుదేశం పార్టీలో చేరమని ఆహ్వానించి మొత్తంజిల్లాల్లో తనకు ఇష్టమున్న వారినే ఎమ్మెల్యేగా నిలబెట్టుకోమని పూర్తి స్వేచ్ఛఇచ్చినా,నమ్మిన సిద్ధాంతాల కొరకువచ్చిన అవకాశాలను తిరస్కరించారు. మొదట్లో జువ్వాడి చొక్కారావు అనుచరుడిగా గుర్తింపు తెచ్చుకున్నా తదనంతరం ఎన్నోవిషయాల్లో వారిని తీవ్రంగా ఎదురించిన సందర్భాలున్నాయి. తలుచుకున్నది చేసి తీరే మొండితనం,ఫలితం ఎలాంటిదైనా బాధ్యతవహించడం ఆయనలోని అరుదైన లక్షణాలు.ప్రత్యర్థి ఎంత బలవంతుడైనా లెక్కచేయక ఎదురించడం జగపతిరావుకే సాధ్యం.సుదీర్ఘ ప్రస్థానంలో తను నమ్మిన విలువలతో, తనదైన నిబద్ధతతో రాజకీయ రంగంలో విశిష్టంగా ఇమడలేక రాష్ట్రమంత్రివర్గంలో అవకాశం రానప్పటికీ అతనిది ముఖ్యమంత్రి స్థాయి అని జలగం వెంగళరావు అనేవారట. మాజీప్రధాని పివిగారికి కూడా జగపతిరావు సామర్థ్యం మీద గొప్ప నమ్మకం ఉండేది. జగపతిరావు విద్యా వంతుడు, మేధావి.వారు రచించిన పుస్తకాలు,వెలువరించిన కవితా సంకలనాలు వారి ప్రతిభాపాటవాలకు నిదర్శనాలు. ఎన్నో పుస్తకాలు చదివి వివిధఅంశాలపై పట్టుసాధించి అవసరం వచ్చినప్పుడు సందర్భానుసారంగా ఆ పుస్తకాల్లోని అంశాలను ప్రస్తావించి ఆకట్టుకోవడం ఆయన ప్రత్యేకత. అందుకే రాజకీయ సహచరులు ఆయనను వాకింగ్ ఎన్‌సైక్లోపీడియా అనేవారు.అతిథ్యంలో వారిది అందెవేసిన పేరు. ఇంటికివచ్చి అతిథులకు వివిధరకాల వంటలను కొసరికొసరి వడ్డిస్తూ తృప్తిపడేవారు.ఇంకా ఎన్నికలలో గెలిచేసత్తా ఉన్నా ప్రజాబలంఉన్నా స్వచ్ఛందంగా ఎన్నికల రాజకీయాల నుండి విరమించుకుని తనదైన రీతిలో విశ్రాంత జీవితాన్ని గడిపారు.కరీంనగర్‌లో తన ఇంటిలో రకరకాల మొక్క లను పెంచి బొటానిక్‌గార్డెన్‌గా తీర్చిదిద్ది ఆహ్లాదంగా గడుపుతుండే వారు. తన భార్య సరళాదేవి మరణానంతరం ఎక్కువసమయం కరీంనగర్‌లో గడిపారు. జగపతిరావు గారికి అపరిచితులు, సుపరిచితులు అందరూ ఆత్మీయులే. అదే వారిని ఎందరో అభిమానిం చేలాచేసింది. అన్నివర్గాల మన్ననలు పొందిన జగపతిరావు మరణం ప్రజలకు,బంధువులకు,స్నేహితులకు తీరనిలోటు. వారు మరణించినా అందరి హృదయాల్లో చిరంజీవిలై ఉంటారు.వారి జీవితం,వారితో అనుభవాలు సమాజం మీద ఉత్తరాన వీచిన ఒక పరిమళమైన గాలిలా అనిపిస్తుంది. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
శుక్రవారం 28 అక్టోబర్ 2022


## టీటీడీ ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కె కె రాజు



7లో

## ఉత్తరాంధ్ర ఇమేజ్‌ను దెబ్బతీసే కుట్ర

### మంత్రి గుడివాడ అమర్‌నాథ్

ప్రభాతవార్త, విశాఖపట్నం



ఉత్తరాంధ్ర బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసేందుకు టీడీపీ అధినేత చంద్రబాబు కుట్ర పన్నుతున్నారని, దీనికి ఉత్తరాంధ్ర నేతలు వత్తాసు పలుకుతున్నారని మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం సాయంత్రం ప్రభుత్వ అతిధిగృహంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అమరావతి రైతుల యాత్ర ఆగిపోవడంతో తట్టుకోలేక తెలుగుదేశం నేతలు కొత్త సినిమాకు తెర తీశారన్నారు. శుక్రవారం నుంచి అయిదు రోజుల పాటు వివిధ రూపాల్లో ఆందోళనలు చేపట్టేందుకు కుట్ర పన్నారని ఆరోపించారు. దీనికి ఉత్తరాంధ్రకు చెందిన టీడీపీ నాయకులు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. ఉత్తరాంధ్రాకు ఏం కావాలో చెప్పాల్సింది పోయి అమరావతి కోసం పాకులాడుతున్నారని దుయ్యపట్టారు. 1983 తరువాత 22 సంవత్సరాల పాటు అధికారంలో ఉన్న టీడీపీ నేతలు ఉత్తరాంధ్రకు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఉత్తరాంధ్రపై విషం చిమ్ముతూ అమరావతి వైపు పెట్టుబడులు వెళ్ళేలా చేస్తున్నారన్నారు. ఉత్తరాంధ్రలో గంజాయి తప్ప పంటలు పండవని టీడీపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. తాము అమరావతికి అడ్డు పడటం లేదన్నారు. అమరావతితో పాటు ఉత్తరాంధ్ర అభివృద్ధి చేయాలని కోరుతున్నామన్నారు. అది తప్పుకాదన్నారు. విశాఖ అభివృద్ధి చెందితే అమరావతికి పెట్టుబడులు రావన్న భయం చంద్రబాబుకు ఉందన్నారు. విశాఖకు అన్ని రకాల సదుపాయాలు ఉన్నాయన్నారు. త్యాగం అంటే రాజధానికోసం భూముల్చింది కాదని, పరిశ్రమల కోసం భూములివ్వడం అన్నారు. మీ కోసం మీరు భూములు ఇవ్వడం స్వార్ధం అని పేర్కొన్నారు. టీడీపీ హయాంలో విచ్చల విడిగా గంజాయి స్మగ్లింగ్, భూములు రికార్డుల ట్యాంపరింగ్ జరిగిందని ఇది అందరికీ తెలుసన్నారు. వెన్నుపోటు నేత నేడు ఉత్తరాంధ్రకు వెన్నుపోటు పొడిచేందుకు సిద్ధమవుతున్నారని ఆందోళనవ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్ష విశాఖ గర్జనలో కనిపించిందని గుర్తుచేశారు.

## పరిశుభ్రత విశాఖ నగరమే లక్ష్యం

- స్వచ్ఛ సర్వేక్షణ్-2023లో ప్రథమ ర్యాంక్‌కు అందరూ కృషిచేయాలి
- ఎన్ని అడ్డంకులొచ్చినా.. పరిపాలనా రాజధాని విశాఖనే
- ఎన్నికలకు ముందుగానే ఇక్కడ నుంచి పాలన
- ఉమ్మడి విశాఖ జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి

**అంతర్జాతీయ నగరంగా విశాఖ** 7లో

విశాఖపట్నం, అక్టోబర్ 27, ప్రభాతవార్త





'మహా' విశాఖను పరిశుభ్రత నగరంగా మార్చడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఉమ్మడి విశాఖ జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ సమన్వయకర్త, టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. స్వచ్ఛ సర్వేక్షణ్-2022లో జీవీఎంసీకి నాల్గో స్థానంలో అవార్డు గెలుచుకున్న నేపథ్యంలో గురువారం సిరిపురం సమీపంలోని వీఎంఆర్‌డీఏ చిల్డ్రన్స్ ఏరీనాలో జరిగిన 'స్వచ్ఛ విశాఖ పురస్కార్' కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా వైవీ సుబ్బారెడ్డి, మేయర్ గొలగాని హరి వెంకటకుమారి తదితరుల చేతులు మీదుగా మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతిప్రజ్వలన చేశారు. అనంతరం ఉమ్మడి విశాఖ జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ సమన్వయకర్త, టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ, విశాఖ అభివృద్ధిపై జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక దృష్టినిసారించారన్నారు. పరిపాలన రాజధానిని ఇక్కడకు తీసుకుని వస్తున్నారని ఆయన వివరించారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో విశాఖకు నాల్గో స్థానం రావడం ఆనందంగా వుందని, ఈ నాల్గో స్థానం రావడం జీవీఎంసీలోని అందరి ఉద్యోగుల సమిష్టి కృషితోనే సాకారం అయిందన్నారు. ఇందుకు మిగతా7లో

## కేజీహెచ్ సిఎస్ఆర్ బ్లాక్, పిల్లల వార్డులను తనిఖీ చేసిన కలెక్టర్ మల్లికార్జున



ప్రభాతవార్త, విశాఖపట్నం

జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి కేజీహెచ్‌లో వరుసగా రెండవ రోజు డాక్టర్ ఎ.మల్లికార్జున ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గురువారం సాయంత్రం కేజీహెచ్‌లోని పిల్లలవార్డుకు చేరుకుని పిల్లలకు వైద్య సిబ్బంది అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. పిల్లల తల్లులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి వైద్యసేవల తీరుపై వారి స్పందనను అడిగి తెలుసుకున్నారు. ఒకే బెడ్‌పై ఇద్దరు పిల్లలను ఉంచడం గమనించిన కలెక్టర్ వైద్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే అదనపు బెడ్స్, రూమ్‌ల కోసం ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. ఇటువంటివి పునరావృతం కారాదని అన్నారు. ప్రతి చిన్నారికి ప్రత్యేక బెడ్ కేటాయించాలని సూచించారు. చిన్నారులందరికీ మంచి వైద్యం అందించాలని వైద్యులకు చెప్పారు. అనంతరం ఆయన సిఎస్ఆర్ బ్లాక్‌కు చేరకున్నారు. హాజరు పట్టికను రప్పించుకుని పరిశీలించారు. కొంత మంది సిబ్బంది విధుల్లో లేకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుబాటులో లేని వైద్యులను తక్షణమే పిలిపించి, గైర్హాజరుకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. హెచ్ఓడిలు, యూనిట్ ఇంచార్జిలు, మెడికల్ నాన్ మెడికల్ సిబ్బంది తప్పక బయో మెట్రిక్ నమోదు చేయాలని ఆదేశించారు. అదనంగా ఏమైనా వైద్య పరికరాలు మిగతా7లో

### ఎకో ఫ్రెండ్లీ గణేష్‌తో సెల్ఫీ పోటీల్లో....

## పీలా హాన్విక్‌కు జీవీఎంసీ పురస్కారం



విశాఖపట్నం, అక్టోబర్ 27, ప్రభాతవార్త

'మట్టి వినాయకుడ్నే పూజిద్దాం... గణేషుడితో సెల్ఫీ దిగండి... బహుమతులు పట్టండి' అనే కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. జీవీఎంసీ నిర్వహించిన ఈ కార్యక్రమంలో నర్సరీ చదువుతున్న పీలా హాన్విక్ విజేతగా నిలిచాడు. ఈ మేరకు బుధవారం నగరంలో నిర్వహించిన మిగతా7లో

## ఆక్వా రైతులను ఆదుకోండి

### లంకవానిపాలెం సర్పంచ్ వేచలపు దొరబాబు వెల్లడి

కె.కోటపాడు, అక్టోబర్ 27, ప్రభాతవార్త



గత కొన్ని రోజులుగా ఆక్వా రైతులను కుదేలు చేస్తున్న నిలకడలేని ధరలు ముఖ్యమంత్రి ఆదేశాలతో 100కౌంట్ ధరను 240/-ప్రభుత్వం నిర్ణయించింది కాని వాస్తవ పరి స్థితిన రొయ్యను కొనుగోలు చేయటానికి ముందుకు రాని పరిస్థితి వుంది ఒక వేళ కొనుగోలు చేసిన 200రూపాయలు కి కొనగోలు చేస్తున్నారన్నారు. గత 7రోజులుగా ట్రేడర్లు, ప్రాసెసింగ్ కంపెనీ వాళ్ళు రొయ్యిలు కొనుగోలు చేయటం తగ్గించేసి రైతులను పూర్తిగా భయభ్రాంతులు గురిచేసి రైతులు పండించిన పంటను అమ్మలేక ఆత్మహత్యలే శరణ్య మని తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అలాగే ఫీడ్ రెట్లు ఇష్టానుసారంగా పెంచేసి ఫీడ కంపెనీలు రైతులను దోపిడీ చేస్తున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి రైతులకు అండగా వుంటాను అని ఒక కమిటీ వేశారు కానీ క్షేత్రస్థాయిలో ఆక్వా రైతులను ట్రేడర్లు ప్రాసెసింగ్ కంపెనీ వాళ్ళు అందరూ సిండికేట్ అయి రైతులను కోలుకోలేని విధంగా చేస్తున్నారని అన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడాల్లోనూ రాణించాలి

### ఆటల పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో కె.కోటపాడు జడ్పీటీసీ ఈర్లె అనురాధ


7లో

### జర్నలిస్టుల సమస్యలపై

## గళమెత్తిన గొంతు మూగబోయింది...

### 'వార్త' సీనియర్ జర్నలిస్టు రాము మృతి పట్ల విలపించిన తోటి జర్నలిస్టులు -ప్రజాప్రతినిధులతో పాటు పలువురు సంతాపం



ప్రభాతవార్త, విశాఖపట్నం

కొన్ని దశాబ్దాలుగా పాత్రికేయ వృత్తిలో కొనసాగుతూ, వృత్తి పట్ల అంకిత భావంతో మెలుగుతూ తోటి జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తున్న 'వార్త' సీనియర్ జర్నలిస్టు పసుపులేటి రాము బుధవారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందడం పట్ల పలువురు ప్రముఖులు శ్రద్ధాంజలి ఘటించారు. 40 ఏళ్ళుగా జర్నలిస్టు ఉద్యమ నాయకుడిగా అనేక సేవలందించిన రాము మృతి వార్త తెలుసుకున్న పలు జర్నలిస్టులు యూనియన్ నేతలు నర్సీపట్నంలోని ఆయన నివాసానికి చేరుకుని రాము భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు, లీడర్ దినపత్రిక సంపాదకులు, రైటర్స్ అకాడమీ ఛైర్మన్ విల్లూరి వెంకట రమణమూర్తి, వార్త దినపత్రిక ప్రతినిధులు, డిపిఆర్ఓ సాయిబాబా, ఏపీయూడబ్ల్యూజే పూర్వపు అధ్యక్షుడు డి సోమసుందర్, రాష్ట్ర కార్యదర్శి మండేల మిగతా7లో

## ఎంవిపి కాలనీలో భారీ చోరీ

- 30 తులాల బంగారం, 4 కేజీల వెండి అపహరణ
- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సంఘటన



(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)

విశాఖనగరంలోని దొంగల చేతివాటం ప్రదర్శించుకొంటూ పోతూనే ఉన్నారు. పోలీసుల నిఘా ఉన్నప్పటికీ అవలీలగా దొంగలు తమ పని తాము చేసుకొంటూ మిగతా7లో

### వైసీపీ ప్రభుత్వం ద్వారానే బీసీ సామాజిక వర్గ

## ప్రజల జీవన అభ్యున్నతి మెరుగవుతుంది

### డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు




అల్లిపురం, అక్టోబర్ 27, ప్రభాతవార్త

చరిత్రలో ఎన్నడూ లేని విధందగా బిసి వాటి ఉపకులాల అభ్యున్నతికి పాటు పడిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమని రాష్ట్ర జనాభాలో 50శాతం పైగా ఉన్న వెనుకబడిన కులాల అభ్యున్నతి కోసమే పార్టీ ఎల్లవేళల కృషి చేసి వారిని అన్ని విధాల సామాజిక సంక్షేమ పదకాలతో సమాజంలో మిగతా7లో

## ఆధార్ కార్డులను అనుసంధానం చేసుకోండి

### కశింకోట పంచాయితీ కార్యదర్శి నల్లాన రమేష్

కశింకోట, అక్టోబరు 27, ప్రభాతవార్త



మండల కేంద్రమైన కశింకోట మేజర్ పంచాయితీలో గల కశింకోట గ్రామంలో ఆధార్ కార్డులు అనుసంధానం చేసుకోవాలని కశింకోట మేజర్ పంచాయితీ కార్యదర్శి నల్లాన రమేష్ పిలుపునిచ్చారు. గురువారం పంచాయితీ కార్యాలయంలో వాలంటీర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. 2011 నుంచి 2016 సంవత్సరం వరకు ఆధార్‌కార్డులు పొందినవారు తప్పనిసరిగా ఆధార్‌కార్డులు అప్‌డేట్ చేసుకోవాలని కోరారు. ఆధార్‌కార్డులు అప్‌డేట్ చేసుకోవడం వలన ప్రభుత్వ పథకాలకు అర్హత ఉంటుందని తెలిపారు. సచివాలయ కార్యాలయంలో ఆధార్‌కార్డులు అనుసంధానం చేస్తున్నారని కశింకోట గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు. వాలంటీర్లు ప్రతీ ఇంటికి వెళ్లి అందరికీ తెలియజేయాలని రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు డాటా ఆపరేటర్లు పాల్గొన్నారు.

## టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్‌కు ముందస్తు నోటీసులు అరెస్టు

గాజువాక, అక్టోబర్27, ప్రభాతవార్త



టీడీపీ విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 10గంటలకు రుషికొండ తవ్వకాల పై నిరసనకి పిలుపునిచ్చారు. దీంతో ప్రభుత్వం ముందస్తు అరెస్టులు చేశారు. దీనిలో భాగంగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్‌ని దువ్వాడ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి ఆయన ఇంటి వద్దే గృహ నిర్బంధం చేశారు. నిరసన కార్యక్రమంలో పాల్గొనకుండా ఇటువంటి అరెస్టులు చేయడం దారుణమని ఆయన ఖండించారు.

## గుర్తింపు యూనియన్లంటూ కార్మికులను నట్టేట ముంచారు

గాజువాక, అక్టోబర్27, ప్రభాతవార్త



విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో గత గుర్తింపు సంఘం సీఐటీయూ, ప్రస్తుత గుర్తింపు సంఘం ఏఐటీయూసీ కార్మిక వర్గాన్ని నట్టేట ముంచాయని ఇంటక్ జాతీయ కార్యదర్శి మంత్రి రాజశేఖర్ అన్నారు. కార్మిక వర్గానికి ఇంటక్ గుర్తింపులో ఉన్నప్పుడు చేసిన కృషి కల్పించిన ఆర్థిక ప్రయోజనాలు నేటికీ అదే కొనసాగుతున్నాయని నూతనంగా ఏ ఒక్కటి చేయలేదని విమర్శించారు. త్రిప్తు సభ్యులను గెలిపించాలని విన్నవించారు. గెలుపు కోసం ప్రతి ఒక్కరూ నిరంతరంగా శ్రమించాలన్నారు. కార్యక్రమంలో నీరుకొండ రామచంద్రరావు, కారు రమణ, ఎస్‌ఏ నాయుడు, బీఎన్ రాజు, రాథోడ్, ఎల్‌వీ రమణయ్య, పోలీస్‌నాయుడు, గంగవరం గోపి, కారాడ వెంకటరావు, కొరిబిల్లి అప్పారావు, డి.అరవింద్‌కుమార్, వడ్లపూడి ఈశ్వరరావు, ఉరిటి యల్లారావు పాల్గొన్నారు.

## షిప్‌యార్డులో స్వచ్ఛభారత్

గాజువాక, అక్టోబర్27, ప్రభాతవార్త



రక్షణ మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల ప్రకారం హిందూస్థాన్ షిప్‌యార్డులో అక్టోబర్2 నుండి 31 వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పరిశ్రమ ఆవరణలో, ఉద్యోగులు నివసించే కాలనీలో ఉపయోగంలో లేని సామాగ్రిని తొలగించడంతో పాటు కాలనీలో పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా పరిశ్రమలో సుమారు 2500చదరపు గజాల విస్తీర్ణం గల కార్యాలయం గురువారం నాటికి అందుబాటులో వచ్చిందని షిప్‌యార్డు ఉన్నతాధికారులు తెలియజేశారు.

## గౌరీ పరమేశ్వరులకు ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే నాగిరెడ్డి



గాజువాక, అక్టోబర్27, ప్రభాతవార్త

జీవీఎంసీ 69వ వార్డు హరి జనజగ్గయ్యపాలెంలో ఏర్పాటు చేసిన శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవాల్లో గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి గురువారం హాజరయి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నసమారాధనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఏటా కార్తీక మాసంలో ఈ మహోత్సవాలు చేస్తారని అన్నారు. కార్యక్రమంలో రజక కార్పొరేషన్ డైరక్టర్ ఈగలపాటి యువశ్రీ, ఏపీ ఔట్‌సోర్సింగ్ డైరక్టర్, వార్డు వైసీపీ అధ్యక్షులు బోగాది సన్యాసిరావు, సంఘ ప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పారిశ్రామిక రక్షణ రంగాలలో స్వయం సంవృద్ధి దిశగా భారత్

### గీతం వర్క్‌షాప్‌లో ఎన్ఎస్‌టిఎల్ శాస్త్రవేత్త గణేష్‌కుమార్

రుషికొండ, అక్టోబర్ 27, ప్రభాతవార్త



పారిశ్రామిక రక్షణ రంగాలలో ఇతర దేశాలపై ఆధారపడకుండా స్వయం సంవృద్ధి దిశగా భారతదేశం ఎదుగుతోందని దీనికి పరిశ్రమలు, విద్యాలయాలు, రీసెర్చి అండ్ డెవలప్‌మెంట్ (ఆర్‌అండ్‌డి) సంయుక్తంగా పనిచేయడం ఉత్తమ ఫలితాలు ఇస్తుందని ఎన్ఎస్‌టిఎల్ అసోసియేట్ డైరెక్టర్ విశిష్ట శాస్త్రవేత్త పివిఎస్ గణేష్‌కుమార్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో ఫాల్ట్ డయాగ్నసిస్ ఆఫ్ రొటేటింగ్ మెషినరీ అనే అంశంపై జరిగిన వర్క్‌షాప్‌ను గురువారం ఆయన ముఖ్యఅతిథిగా ప్రారంభించారు. స్వదేశీపరిజ్ఞానాన్ని పెంచుకోవాలంటే శాస్త్రవేత్తలు, విద్యారంగ నిపుణులు, పరిశ్రమల నిపుణులు పరస్పరం కలసి చర్చించుకోవలసిన అవసరం ఉందన్నారు. కృత్రిమ మేధ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటి) పరిజ్ఞానంతో పరిశ్రమల నిర్వహణ రూపురేఖలు మారిపోతున్నాయని తెలిపారు. ఇండస్ట్రీ 4.0లో కిండిషన్ మానిటిరింగ్ మూల స్థంబంగా మారిందన్నారు. వాహనాలు జీవిత కాలం పెరగడానికి క్రమం తప్పక సర్వీసింగ్ చేయడం ఎంత ముఖ్యమో భారీ పరిశ్రమలలో యంత్రాల జీవిత కాలం పెంచడానికి కండిషన్ మానిటరింగ్ అంత ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. ఎన్ఎస్‌టిఎల్, హెచ్‌పిసిఎల్ వంటి పరిశ్రమలలో స్టీల్‌ప్లాంట్ వంటి ప్రాసెసింగ్ పరిశ్రమలలో కండిషన్ మానిటరింగ్ నిపుణులు, ఆన్‌లైన్ పర్యవేక్షణ ద్వారా యంత్రాల పనితీరును క్రమం తప్పక మెరుగు పరుస్తున్నారని ఆయన వెల్లడించారు. మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులు కండిషన్ మానిటరింగ్ సొసైటీ వంటి నిపుణుల విభాగాలలో సభ్యులుగా చేరడం ద్వారా భవిష్యత్‌లో నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. గీతం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి డా.వి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఐటి జబల్‌పూర్ నిపుణులు డా.ఎమ్ అమర్‌నాథ్, ఎన్ఎస్‌టిఎల్ టెక్నికల్ ఆఫీసర్ డా. టి.వెంకటరత్నం, ఎస్‌విడి మెషినరీ వైబ్రేషన్ సొల్యూషన్స్ సంస్థ శిక్షణాధికారి జి.సుబ్బారావు హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్ఎస్ సత్యనారాయణ, వర్క్‌షాప్ కోఆర్డినేటర్‌లు డా. ఎమ్ రామ్మోహనరావు, డా.ఆర్ భానుపవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం టీడీపీదే

### మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద్

అనకాపల్లి, ప్రభాతవార్త



టిడిపితోనే ఉత్తరాంధ్ర అభివృద్ధి సాధ్యం ఉత్తరాంధ్ర నిరుద్యోగ యువతకు వైకాపా ఏం చేసింది గాదు చిన్ని కుమారి లక్ష్మి గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు వేగవంతం చేయండి మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్ని కుమారిలక్ష్మి, ఉత్తరాంధ్రాను అభివృద్ధిని విస్మరించిన వైకాపా ప్రభుత్వానికి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు అడిగే నైతిక హక్కు లేదని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గం పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం టీడీపీ దే అని అన్నారు. ఉత్తరాంధ్ర యువత కోసం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి చేసిందేమిటో చెప్పాలని ప్రశ్నించారు. ఉన్నత విద్యావంతులైన కుమారి లక్ష్మిని గెలిపిస్తే సమస్యలపై పోరాడుతారని అన్నారు. చిన్నికుమారి లక్ష్మి మున్సిపల్ చైర్మన్‌గా కార్పొరేటర్ గా పనిచేసిన పాలనా అనుభవం ఉందని అన్నారు. అనకాపల్లి పట్టణం వేల్పులవీధి సీతారామకళ్యాణమండపంలో జరిగిన నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. చిన్నికుమారి అనకాపల్లి ఆడపడుచని వారిని గెలిపించాల్సిన భాద్యత అందరిపై ఉందన్నారు. ప్రతి గ్రాడ్యుయేట్ దగ్గరకి పార్టీ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి టీడీపీ అభ్యర్థి కోసం ప్రచారం చేయాలని సూచించారు. మీ దగ్గరకు వైకాపా 5నాయకులు ఓటు అడిగేందుకు వస్తే వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన జాబ్ క్యాలెంటర్ హామీ ఏమైందని ప్రతి ఒక్కరూ ప్రశ్నించాలని కోరారు. వైకాపాపాలనలో హెచ్ఎస్‌బిసి ఆదానిడేటా సెంటర్ వంటి ఐటి పరిశ్రమలు తరలిపోయాయని అన్నారు. ముందుగా వాటిపై ఉత్తరాంధ్రా ప్రజలకు సమాధానం చెప్పాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సాధికార కన్వీనర్ మళ్ళ సురేంద్ర, పార్టీ నాయకులు కార్యదర్శి కొట్ని బాలాజీ, పార్టీ నాయకులు బొద్దపు ప్రసాద్ కొణతాల శ్రీనివాసరావు, సిరసపల్లి సన్యాసిరావు, పోలారపు త్రినాథ్, కొణతాల రత్నకుమారి, సబ్బువరపు గణేష్, సిద్ధిరెడ్డి శ్రీనివాసరావు, ఎంపీటీసీలు బుద్ధిరెడ్డి అప్పుడు తోటాడ విజయ్, సేక్ దర్గా, కర్రి బాబీ, సంకర్ల పద్మత, అనకాపల్లి నియోజకవర్గం పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలను ఒరిగిపెట్టిందేమి లేదు

### మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీష్

అనకాపల్లి ప్రభాతవార్త



బీసీలను ఉద్ధరిస్తామని కార్పొరేషన్ పెట్టి రెండు సంవత్సరాలు అవుతున్న వాటివల్ల బీసీలకు ఒరిగేదేమీ లేదని అనకాపల్లి జిల్లా టీడీపీ అధ్యక్షులు బుద్ధ నాగజగదీష్ వైసీపీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. మొత్తం 139 బీసీ కులాలకు 56 కార్పొరేషన్లను సృష్టించి 728 చైర్మన్, డైరెక్టర్ల పదవులను, ఎవరి కులం పరిధిలో వారికి ఇచ్చారని మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించిగా చైర్మన్ డైరెక్టర్లో అన్ని జిల్లాలకు ప్రాతినిధ్యం కల్పించాలని చెబుతూ వాస్తవానికి చాలా జిల్లాలకు ప్రతినిధ్యం కల్పించలేదని నాగజగదీష్ తెలిపారు. కులాలు ఉట్టుక, జీవన్ శైలి, సామాజిక న్యాయం గురించి ఏమాత్రం తెలియనివారు కార్పొరేషన్‌లో డైరెక్టర్లుగా నియమించారని నాగజగదీష్ మండిపడ్డారు. బీసీ కులాల అభివృద్ధికి పాటుపడుతున్నామని ప్రకటన గుప్పిస్తున్న వైసీపీ ప్రభుత్వం ఆచరణలో బీసీ కులాల అభివృద్ధికి కనీసం చర్యలు తీసుకోవడం లేదని అత్యంత వెనుకబడిన కులాలు, సంచార జాతులను, ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి, సామాజిక రంగాల్లో అభివృద్ధి చేయవలసిన రాజ్యాంగ బాధ్యతను ఈ ప్రభుత్వం విస్మరిస్తుందని నాగజగదీష్ వ్యాఖ్యానించారు. బీసీ కార్పొరేషన్లను ఉత్సవ విగ్రహాలుగా మార్చారని నిధులు కేటాయించడం లేదని కార్పొరేషన్ చైర్మన్‌లకు డైరెక్టర్లకు జీతాలు మాత్రమే కేటాయిస్తున్నారని అట్టడుగున్న బలహీన వర్గాలకు కుల వృత్తులు చేసుకునే వారికి గతంలో బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో మంజూరు చేశారని వారి అభ్యున్నతికి అనేకమైన పథకాలను ప్రవేశపెట్టిన ఘనత చంద్రబాబునాయుడుకి దక్కుతుందని ఆదరణ స్కీంలో కులవృత్తుల వారికి అనేకమైన పరికరాలు ఏర్పాటు చేసి పంపిణీ చేసే సమయంలో ఎన్నికలు రావడంతో గొడౌన్‌లో మురుగు పోతున్నాయని కనీసం వాటిని పంపిణీ చేయాలనే ఆలోచన లేకుండా ప్రభుత్వ ధనాన్ని వృధా చేస్తున్నారని నాగజగదీష్ మండిపడ్డారు. కరోనా సమయంలో కులవృత్తులు చేసుకున్నవారు ఆర్థికంగా దెబ్బతిన్నారని చేతి వృత్తుల వారు కూడా ఆర్థికంగా చితికిపోయారని రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ రుణాలు ఇవ్వకపోగా కనీసం బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించడంలో కూడా ప్రభుత్వం ముందుకు రావడం లేదని ఘాటుగా విమర్శించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి కూడా బీసీ కులాలను అక్కున చేర్చుకుని వారికి విద్య ఉద్యోగ రాజకీయ సామాజిక రంగాల్లో ఎన్టీ రామారావు, చంద్రబాబు నాయుడు ప్రభుత్వం హయాంలోనే బీసీలకు నూటికి నూరు శాతం న్యాయం జరిగిందని ఘంటాపదంగా చెప్పారు.

## పూడిమడకలో బయటపడిన శివాలయం పునఃనిర్మాణం

### దర్శించుకున్న ధశరామ్ బ్రాండిక్స్ ఇండియా





అల్లిపురం, అక్టోబర్ 27, ప్రభాతవార్త

పూడిమడక గ్రామంలో వెలువడినటువంటి పురాతన శివలింగాన్ని ధశరామ్ బ్రాండిక్స్ ఇండియా దర్శించుకున్నారు. ఆ పురాతన శివలింగానికి విశేష పూజలు నిర్వహించారు. చాలాకాలం క్రితం వెలువడిన శివలింగ స్వయం భూసాగర ధ్యాన శివాలయంగా వెలసిన తిరిగి దాని పున:నిర్మాణం ప్రయత్నం చేసి ఆపివేయడం జరిగిన నేపథ్యంలో తనవంతు సహాకారంగా 2 లక్షల రూపాయలు అందజేయడం జరిగిందని తెలిపారు. ప్రాణేశ్వర పిరమిడ్స్ సొసైటీ వారి సౌజన్యంతో నిర్మాణం జరుగుతుందని, అక్కడ ఏర్పరిచిన పిరమిడ్ ధ్యాన మందిరం సందర్శించడం జరిగింది. ధ్యానం అనేది నేటీ ఆధునిక ప్రపంచంలో చాలా ముఖ్యమైనది పురాతనమైన ఆలయం బైటపడటం శివాలయం ఆలయ నిర్మాణంలో తనకు అవకాశం కల్పించారని అన్నారు. గ్రామపెద్దలు, సొసైటీ సభ్యులకు ప్రత్యేక ధన్యావాదాలు తెలియజేశారు. శివరాత్రికి పున:నిర్మాణం జరిగిపోవాలని సంకల్పంతో వున్నారని అన్నారు. సర్పంచ్ వెంకటరమణ, లక్ష్మి, ప్రాణేశ్వర పిరమిడ్ సొసైటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. హైందవధర్మ ప్రచారం చేయవలసిన అవసరం వుందని తెలిపారు. దేవాలయాల ప్రత్యేకతను రాబోయే తరాలకు తెలియజేయాలని కోరారు.

## తూర్పు నౌకాదళంను సందర్శించిన గీతం విద్యార్థులు



రుషికొండ, అక్టోబర్ 27, ప్రభాతవార్త

విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొంది ంచడంలో బాగంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం కెరీర్ గైడెన్స్ విభాగం గీతం యంగ్‌లీడర్స్ ప్రోగ్రామ్ నిర్వహిస్తోందని సహాయ డీన్ కమాండర్ గురుమూర్తి గంగాధరన్ తెలిపారు. ఇప్పటికే పలు కార్యక్రమాలను నిర్వహించిన తాము గీతం విద్యార్థులను తూర్పునౌకాదళం సందర్శించి అక్కడి వివిధ విభాగాధిపతులతో ముఖాముఖి అయ్యేలా గురువారం ప్రత్యే కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ ప్రొఫెసర్ సి విజయశేఖర్ అకార్యక్రమాన్ని గీతంలో జెండా ఊపి ప్రారంభించారని తెలిపారు. మొత్తం 40మంది గీతం విద్యార్థులు, ఫ్యాకల్టీ సభ్యులు తూర్పు నౌకాదళంలోని యుద్ధనౌకలు జలాంతర్గాములు డాక్‌యార్డ్ తదితరాలను సందర్శించి అక్కడి అధికారులతో ఆయా విభాగాల పనితీరును అడిగి తెలుసుకున్నారని నౌకాదళం ఆధునాతన సామర్థ్యాలను, వారి జీవన శైలిని అత్యవసర సమయంలో కనబరచాల్సిన నాయకత్వ లక్షణాలను విద్యార్థులకు వివరించినట్లు తెలిపారు. దేశ రక్షణ దళాలలో యువత చేరడానికి ఆసక్తి పెంచడంలో ఈ కార్యక్రమం ఉపయోగపడిందని తెలిపారు.

## గ్యాస్ వాడకం పట్ల విద్యార్థులకు అవగాహన

పాయకరావుపేట, అక్టోబర్ 27 ప్రభాతవార్త




పాయకరావుపేట శ్రీసాయి ఇండేన్‌గ్యాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు గ్యాస్‌వాడకం పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇండేన్‌గ్యాస్ సర్వీస్ ప్రొప్రయిటర్ గారా ప్రసాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, శ్రీప్రకాష్ జూనియర్ కళాశాలలకు చెందిన విద్యార్థులకు గ్యాస్ వినియోగం ఇందుకు సంభందించి వాడకం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు అలాగే గ్యాస్ లీక్ అవుతున్న సమయంలో ఎటువంటి జాగ్రత్తలను పాటించాలన్న ముఖ్యాంశాలను విద్యార్థులకు గారా ప్రసాద్ విపులంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్యాస్ కంపెనీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.నర్సాపురంలో వైద్యపరీక్షలు



పాయకరావుపేట రూరల్, అక్టోబర్ 27 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలం శ్రీరామపురం పిహెచ్‌సి పరిధి ఎస్‌నర్సాపురం గ్రామం సచివాలయం వద్ద ఫ్యామిలీ కాన్సెప్టు క్లినిక్ కార్యక్రమంలో భాగంగా గర్భిణీస్త్రీలు బాలింతలను బిపి, షుగర్, థైరాయిడ్, క్యాన్సర్, పక్షవాతం, గుండెజబ్బులు, తదితర వ్యాధులతో బాధ పడుతున్న రోగులు అందరికీ పిహెచ్‌సి వైద్యాధికారిణి కావ్య, 104 వైద్యాధికారి బత్తుల రత్నశేఖర్ సంయుక్తంగా పరీక్షించి రక్తపరీక్షలు చేసి మందులు పంపిణీచేశారు. ఇంటింటికీ డాక్టర్లు ఆరోగ్యసిబ్బంది బృందం వెళ్ళి మంచంపై ఉండి దీర్ఘకాలిక వ్యాధులు బారిన పడిన వారిని గుర్తించి సూచనలు సలహాలు అందించి మందులు అందజేసి దానితో పాటు సూచనలు సలహాలు అందించారని హెల్త్ సూఫర్వైజర్ డిసూర్యనారాయణ తెలిపారు. కాంట్రాక్టు హెల్త్ అసిస్టెంట్ మలేరియా ఇంచార్జి నోడల్ అధికారి పిఎన్‌వివిఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ఇకనుంచి మనగ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్టుక్లినిక్ ప్రతినెలా నిర్వహిస్తామని ప్రతిఒక్కరూ మీయొక్క అనారోగ్య సమస్యలు ఉంటే ఈ ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్టు క్లినిక్‌ను తప్పకుండా వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి ఎన్‌దుర్గారాణి, 104 వాహన ఫైలెట్ ఎంబి కృష్ణంరాజు, డీఈవోడి శివలక్ష్మి, ఆశా కార్యకర్తలు, గ్రామ వాలంట్రీలు, సచివాలయం సిబ్బంది, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## బిసి కాలనీలో పారిశుధ్యం పనులు

గొలుగొండ, అక్టోబర్ 27, ప్రభాతవార్త



మేజర్ పంచాయితీ ఎఎల్‌పురం బిసి కాలనీలో పారిశుద్యం పనులను సర్పంచ్ లోచుల సుజాత ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. వర్షాలు తగ్గుముఖం పట్టడంలో వీధువెంట పేరుకొని ఉన్న వ్యర్థాలను జేసీబి సాయంతో తొలగింపు చేపట్టారు. కాలనీలో ఉన్న వీధి కాల్వల్లో ఉన్న చెత్త వ్యర్థాలను తీయించి మురుగు నీరు ప్రవాహానికి అనువుగా ఏర్పాట్లు చేస్తున్నారు. కాలనీలో చిన్న పాటి వర్షానికే కాల్వలు నిండి వీధుల్లోకి నీరు చేరుతుంది. ఈ సమస్యకు శాశ్వత పరిష్కార కోసం ప్రయత్నిస్తున్నట్టు తెలిపారు. పంచాయితీలో అన్ని వీధులను శుభ్రం చేసేందుకు సిబ్బందిని సూచనలు చేశామన్నారు. ప్రజలు నిర్ధేశించిన ప్రదేశాల్లో మాత్రమే చెత్తను వేయాలని, వ్యర్థాలను కాల్వల్లో వేయవద్దని ప్రజలకు సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాస్, సచివాలయం కార్యదర్శి రాజేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## గడప గడపకు నిధులతో బోరుబావుల నిర్మాణం



గొలుగొండ, అక్టోబర్ 27, ప్రభాతవార్త

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తి చేసుకున్న గ్రామ పంచాయితీలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించిందని గొలుగొండ సర్పంచ్ కసిపల్లి అప్పారావు తెలిపారు. గొలుగొండ పంచాయితీకి 20 లక్షలు నిధులు మంజూరు కావడంలో వాటిని పంచాయితీ అవసరాలకు అనుగుణంగా ఖర్చు చేసేందుకు నిధులు వెచ్చిస్తున్నట్టు తెలిపారు. ఈ నిధుల నుంచి పంచాయితీలో రెండు బోరుబావులు ఏర్పాటు శ్రీకారం చుట్టారు. గురువారం గ్రామంలో ఒక బోరు, కాలనీలో ఒక్క బోరు తవ్వే పనులు ప్రారంభించామని అన్నారు. తాగునీరు కష్టాలు తీర్చేవిధంగా ఈ రెండు బోరుబావులు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు గండెం ఈశ్వరరావు, మాజీ సర్పంచ్ కుత్సం సత్యవేణి, వార్డు మెంబర్ ఈగల వరహాలమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ అసిస్టెంట్ అధికారి రాము తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు అండగా ఉంటా

### బంగారమ్మపేట గడప గడప కార్యక్రమంలో ఎమ్మెల్యే బాబూరావు

నక్కపల్లి, అక్టోబర్27,ప్రభాతవార్త



మత్స్యకారుల సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తానని పాయకరావుపేట శాసన సభ్యులు గొల్లబాబూరావు అన్నారు. గడప గడప కార్యక్రమంలో భాగంగా మండలంలోని బంగారమ్మపేట గ్రామంలో గురువారం పర్యటించారు. గడప గడపకు వెళ్లి ప్రభుత్వ పథకాలు వివరిస్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల కట్టుకునేందుకు ఇళ్ల స్థలాలు లేవని, కట్టుకున్న వాటికి బిల్లులు రావడం లేదని, అనుకూలమైన స్థలాల్లో ఇళ్లస్థలాలు ఇవ్వడం లేదని, మత్స్యకార సొసైటీకి సంబంధించి భూములు వేరు గ్రామానికి చెందిన వారు ఆక్రమణకు గురిచేశారని, ఇలా పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలో కమ్యూనిటీ హాలు నిర్మించాలని, దానికి విద్యుత్ కనెక్షన్ ఉండాలని ఎమ్మెల్యేను కోరారు. స్పందించిన శాసన సభ్యులు సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే గొల్లబాబూరావుకి మత్స్యకారులు, మహిళలు సర్పంచ్ గోసల అప్పలనర్స, రమణ, సొసైటీ నాయకులు కొవిరి రమణ, సత్యనారాయణ, కొండబాబులతో పాటు పలువురు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, వైకాపా నాయకులు తదితరులు ఉన్నారు.






గడప గడప కార్యక్రమంలో భాగంగా మండలంలోని బంగారమ్మపేట గ్రామానికి వచ్చిన పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబూరావుకు మత్స్యకారులు ఘనంగా స్వాగతం పలికి, ఘనంగా సత్కరించిన దృశ్యం. పలువురు వైకాపా పార్టీ నాయకులు, సర్పంచ్ గోసల రమణ, అప్పలనర్స, కొవిరి రమణ, కొండబాబు, సత్యనారాయణలు ఉన్న దృశ్యం. (నక్కపల్లి -ప్రభాతవార్త)

# తినడం నుంచి తాగడం వరకు అన్నీ కల్తీమయం

## ఈరకమైన అక్రమార్కులు చేస్తున్న కల్తీల పట్ల అప్రమత్తతో మెలగాలి

## అక్రమార్కులను ప్రభుత్వానికి అప్పగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది

ప్రభాతవార్త, విశాఖపట్నం

తినడం నుంచి తాగడం వరకు అన్నీ కల్తీమయం అయిపోతున్నాయని పలువురు అందోళన వ్యక్తంచేస్తున్నారు. కల్తీ అక్రమార్కులు డబ్బుఅశతో ప్రజలు అరోగ్యాన్ని గబ్బుపట్టిస్తున్నారని వీరు అరోపిస్తున్నారు. ఈ రకమైన అక్రమార్కులు పట్ల , వారు చేస్తున్న కల్తీలపట్ల అప్రమత్తతో మెలగాల్సిన అవరం ఎంతైనా ఉందని వీరు హెచ్చరిస్తున్నారు. తద్వారా అరోగ్యాలను రక్షించుకోవాలని వీరు సూచిస్తున్నారు. ఈనేపథ్యంలో ఏఏ అహారపదార్థాలు ఏరకంగా కల్తీ జరుగుతున్నాయి,వాటిని కొంతవరకైనా ఎలా గుర్తించవచ్చు అనే వివరాలను ప్రభాతవార్త పాఠకులకు అందిస్తున్నాం. ముందుగా కల్తీ వలన జరిగే నష్టాన్ని పరిశీలిద్దాం.

కల్తీవలన జరిగే నష్టం: కల్తీ అహారపదార్థాలను గుర్తించలేక తిని అనునిత్యం ఎంతోమంది అనారోగ్యాన్ని 'కొని' తెచ్చుకుంటున్నారు.జేబులు గుల్ల చేసుకుని ఇబ్బందులు పాలవుతున్నారు. అధునిక నగర జీవనం నేటి యువతర జీవనప్రమాణాలను ప్రమాదస్థితిలోకి తీసుకెళ్తుంది. వయసులో ఉన్నపుడు ఏమి తెలియకపోయినా నడివయసుకు వచ్చేసరికి క్యాన్సరులాంటి ప్రాణాంతక వ్యాధులు బయటపెడుతూ వారిని మానసికంగా, శారీరకంగా, అర్థికంగా కృంగదీస్తున్నాయి. సమయపాలన లేని అహార నియమాలు తినే అహారంలో కల్తీ జీవనశైలి మార్పులు క్యాన్సరుకు దారితీస్తున్నాయి. ఇటీవల కాలంలో నమోదవుతున్న ప్రాణాంతక వ్యాధులు నిపుణులకు సైతం అందోళన కలిగిస్తున్నాయి. మధ్యవయసులోనే అన్నవాహిక క్యాన్సరు, జీర్ణాశయం,పెద్దపేగు,గర్భాశయ క్యాన్సర్ కేసులు ఎక్కువగా నమోదవుతున్నట్టు ఇటీవల సర్వేలో వెల్లడయింది. సమయపాలన లేని అహారపు అలవాట్లు కొంపముంచుతున్నాయి. అర్ధరాత్రి దాటిన తరువాత కూడా రెస్టారెంట్లు, హోటళ్ళలో బిరియానీలు తినడంతో మొదట జీర్ణాశయ, అల్సర్ వ్యాధులు వస్తాయి. అనంతరం ఈవ్యాధులు క్యాన్సరుకు దారి తీస్తున్నాయి. ఇటీవల నగరంలో నమోదవుతున్న వ్యాధులను చూస్తుంటే అందోళన కలిగిస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. నాలుగు పదుల వయసులోనే జీర్ణాశయ పెద్దపేగు, లివర్ క్యాన్సర్ కల్తీ అహారపదార్థాల వల్ల సోకుతున్నట్లు వైద్యులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా ప్రజలు కల్తీ అహారపదార్థాల పట్ల అప్రమత్తం కాకుంటే రానున్న రోజుల్లో పెనుప్రమాదం పొంచివున్నట్లు హెచ్చరిస్తున్నారు. ఇటీవల వైద్యులను సంప్రదిస్తున్న వారిలో గ్యాస్ట్రిక్ సమస్యలు, అల్సర్ తదితర కేసులు ఎక్కువగా వస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. ఇందుకు కల్తీ అహారమే ప్రధాన కారణంగా చెబుతున్నారు.

కొంపముంచుతున్న కల్తీ అహారం: నాన్‌విజ్ వంటకాలు అకర్షణీయంగా కనిపించేందుకు హోటల్ యజమానులు రసాయనాలు కలిపిన కారపు పొడులు ఎక్కువగా వాడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా ముక్కలైన జంతువుల కొవ్వులనుంచి తయారుచేసిన కల్తీనూనెలు ఎక్కువగా వినియోగించి వంటలు చేస్తుండడంతో జీర్ణకోశ వ్యాధులు వస్తున్నట్లు వైద్యులు అనుమానిస్తున్నారు. గతంలో పలుసార్లు ఆహారనియంత్రణశాఖ నిర్వహించిన ఆకస్మికదాడుల్లో ఇటువంటి అక్రమాలను గుర్తించిన విషయాన్ని వీరు గుర్తుచేస్తున్నారు. అయినా అక్రమకల్తీదారులపై తూతూమంత్రంగానే చర్యలు తీసుకున్నారని, ఫలితంగా ఇంకా చాలావరకు ఇటువంటి అక్రమాలు జరుగుతూనే ఉన్నాయని పలువురు అందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈనేపథ్యంలో బయట రెస్టారెంట్లలోను, ఫాస్టుఫుడ్ సెంటర్లలోను ఆహారంతినడం తగ్గించడం ఎంతోశ్రేయమని వైద్యులు సూచిస్తున్నారు. ఇటువంటి కల్తీ అహారపదార్థాలు తినడంవల్ల క్యాన్సరు, ఉదరకోశ వ్యాధులు అధికంగా వచ్చే ప్రమాదమున్నదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. మహిళల్లో గర్భస్రావాలు, పిల్లలో ఎదుగుదల లోపించడం, వృద్ధులలో నిద్రలేమి. అలసటవంటి అనారోగ్యాలు వస్తాయని, జీవనప్రమాణాలను సైతం కల్తీ ప్రభావపడుతుందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. కల్తీవ్యాపారులు ఉగ్రవాదులకన్నా ప్రమాదకరమని న్యాయస్థానాలు ఆగ్రహంవ్యక్తంచేసిన కల్తీనిరోధానికి ప్రభుత్వాలు ద్రుఢమైన నిర్ణయాలు తీసుకోవాలి. కల్తీదారులపై ఉక్కుపాదం మోపాలి. కల్తీవ్యాపారుల ధనదాహానికి ప్రజలు బలవుతూ, అనారోగ్యాలను కొనితెచ్చుకుంటున్నారని పలువురు అందోళన వ్యక్తంచేస్తున్నారు. కాబట్టి ప్రజలు కల్తీ అహారపదార్థాలపట్ల అప్రమత్తంగా వ్యవహరిస్తే రోగాలబారిన పడకుండా జాగ్రత్తపడవచ్చని వినియోగదారుల హక్కుల పరిరక్షణసమితి హెచ్చరిస్తోంది.

కల్తీ జరిగేది ఇలా: సాధారణంగా ఆహారపదార్థాలు కల్తీ ఇలా జరుగుతుందని పలువురు అంచనావేస్తున్నారు. ఈరకమైన కల్తీ అహారపదార్థాలు నిత్యం అమ్మకాలు సాగించే దుకాణాదారులకన్నా, సంతలలోనూ, గ్రామాలలో వాహనాలపై తిరుగుతూ వ్యాపారాలుఎక్కువగా సాగించే అవకాశముంటుందని వీరు అభిప్రాయపడుతున్నారు. అదేవిధంగా జనాలతో రద్దీగా ఉండే పండగ సమయాలలో ఎక్కువగా ఉంటుందని వీరు అంచనావేస్తున్నారు. ఒక్కొక్క అహారపదార్థాన్ని పరిశీలిద్దాం.

కారంపొడి: సాధారణంగా మిరపపంట రైతుకు వ్యయప్రయాసలతోకూడిన పంట. గట్టిగా వర్షాలు పడినా, వర్షాలు పడకపోయినా పెట్టుబడి డబ్బులుకూడా రావు. దీనితో ఈపంటసాగు అంతంతమాత్రంగానే రాణిస్తోంది. చాలామంది రైతులు ప్రత్యామ్నాయ పంటలవైపు మొగ్గుచూపుతున్నారు. ఈ పరిస్థితుల్లో కారంకు మంచి గిరాకీ ఏర్పడుతుంది. దీంతో చాలామంది అక్రమార్కులు కారంపొడిలో ఎక్కువగా రంపపుపొట్టు, రంగు వర్ణాల కాంగోరెడ్ అనే కెమికల్‌ను కలుపుతున్నారని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈకెమికల్ పెట్రోలియం బైప్రాడక్టు. ఈ రకం కల్తీకి పాల్పడుతుండడంవలన వ్యాపారులకు డబ్బులు, కొనుగోలుదారులకు క్యాన్సరు వంటి జబ్బులు ఎక్కువగా వస్తున్నాయని కల్తీనిరోధకశాఖ, వైద్యశాఖ అధికారులు అభిప్రాయపడుతున్నారు.

దీనిని ఎలా గుర్తించాలి: కారంపొడిని టీస్పూన్‌లో కొద్దిగా తీసుకుని, దానిలో బాత్‌రూం క్లీనర్‌వేసే యాసిడ్(హైడ్రోక్లోరిక్ హెచ్‌సిఎల్) కొద్దిగా పోయాలి.దీంతో కారంపొడి మొత్తం గులాబీరంగులోకి మారిపోతుంది. కానిపక్షంలో తెలుపు రంగులో కొన్ని నీళ్లుపోస్తే ఎరుపువర్ణంలో వచ్చే అది నిజమైన కారంపొడి. ఒకవేళ రాకుండా రంగులమారితే కల్తీచేసిన కారంగా అనుమానించవచ్చు.

పసుపు పొడి: పసుపు వంటకూడా అధికశ్రమ, ఖర్చుతో కూడిన వ్యవసాయసాగు. దీనితో దీనిని కూడా కల్తీ అక్రమార్కులు వారికి అనుకూలంగా మార్చుకుని, డబ్బులు సంపాదిస్తున్నారు. ఆకర పొడులకు మెటానిల్ ఎల్లో అనే రంగు కలిపి పసుపురంగులోకి మారుస్తున్నారు. దీన్ని ప్యాకెట్లలో పెట్టి పసుపు మార్కెట్లోకి విక్రయిస్తున్నారు.ఇదికూడా పెట్రోలియం బైప్రాడక్టు. ఈరకమైన కల్తీపసుపును వాడడంవలన పక్షవాతంవచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వైద్యనిపుణులు చెబుతున్నారు.

ఎలాగుర్తించాలి: ఈరకమైన పసుపు ఎక్కువగా వాడితే పక్షవాతం రావచ్చని వైద్యులు అభిప్రాయపడుతున్నారు. పసుపుపొడిని కొద్దిగా ఒక టీస్పూన్‌లోకి తీసుకుని, దానికి బాత్‌రూం క్లీనర్ యాసిడ్‌ను కలిపితే అదిగులాబీ రంగులోకి మారుతుంది. దీనిలో నీళ్లు పోస్తే గులాబీరంగుపోయి తిరిగి పసుపురంగుకు వస్తే అదినిజమైన పసుపుపొడి.

కొబ్బరినూనె: కొబ్బరినూనెలో పెట్రోలియం క్రూడాయిల్ నుంచి వచ్చే మినరల్ అయిల్‌ను కలుపుతున్నారు. బేబీ అయిల్‌లోనూ దీన్ని ఎక్కువగా వినియోగిస్తున్నారనే విమర్శలున్నాయి. ఈరకంగా కొబ్బరినూనెను కల్తీచేసిన అయిల్ వాడడంవల్ల చర్మరోగాలు, చిన్నపిల్లల్లో క్యాన్సరు వస్తున్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఈనేపథ్యంలో సాధ్యమైనంతవరకు బేబీ అయిల్స్‌ను వాడకపోవడమే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.

దీనిని ఎలాగుర్తించాలి: కొబ్బరినూనె 18డిగ్రీల ఉష్ణోగ్రత నుంచే గడ్డకట్టడం మొదలవుతుంది. కాసేపు ఫ్రిడ్జ్‌లో పెట్టిచూడాలి. కొబ్బరినూనె గడ్డకడితే అది నిజమైన కొబ్బరినూనెగా భావించవచ్చు. అయితే ఈవిధంగా మిగిలిన వంటనూనెలను గుర్తించడం కష్టం. వాటిని ల్యాబ్ పరీక్షలద్వారానే గుర్తించాలి.

పాలు: పాలల్లోకూడా అనేకరకాలుగా కల్తీచేస్తున్నారు. కొందరు షాంపూను గిన్నెలోపోసి, దానిలో కొంతనూనె చేసి బాగా కలిపితే దానినుంచి తెల్లటి పాలవంటి నురగ వస్తుంది. దానికి పాలపౌడర్లు కలిపి పాలను తయారుచేస్తున్నారనే విషయం కొన్ని పరిశీలనలో తేలింది. ఇంకొందరు యూరియాను ఉపయోగించి పాలు తయారుచేస్తున్నారు. ఈరకంగా తయారుచేసిన పాలను ఉపయోగించడంవలన కాలేయం, జీర్ణవ్యవస్థపై తీవ్రప్రభావం చూపుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

దీనిని ఎలా గుర్తించాలి: వేడిపాలను గ్లాస్‌లో తీసుకుని దానిలో నిమ్మరసం పిండితే పాలు విరిగిపోవాలి. లేదంటే అవి కల్తీ పాలేనని నిర్ధారించుకోవచ్చు. లేదా మరోపద్ధతిలో కూడా గుర్తించవచ్చు. చిన్నపాత్రలో కాచి చల్లార్చిన పాలను తీసుకుని 4లేక 5 చుక్కల అయోడిన్ కలపాలి. అపాలరంగు నీలంరంగులోకి మారితే కల్తీ జరిగినట్లు గుర్తించవచ్చు.

వంటనూనెలు : తక్కువధర నూనెను ఎక్కువ ధర నూనె ప్యాకెట్లలో కలుపుతారని విమర్శలు వినవస్తున్నాయి. అర్జిమోన్ అనే నూనెను ఈకల్తీకి ఎక్కువగా వాడుతారనే అనుమానాలు ఉన్నాయి. అర్జిమోన్ అనేది ఆవనూనెలో వచ్చే కలుపుమొక్క. ఈగింజలు సైతం ఆవాలుమాదిరిగా ఉంటాయి. అవి విషతుల్యమైనవి. ఆగ్‌మార్క్ అనుమతి ప్రకారం నిర్ణీత నిష్పత్తిలో ఒకరకం నూనెలో, ఇంకోరకం (అర్జిమోన్ అయిల్‌కాకుండా ఇతరనూనెలను)కలపడం మంచిదనేది కేంద్రప్రభుత్వం ఒకరకంలో అనుమతిఇచ్చినట్లు కొందరు చెబుతున్నారు.

# టీటీడీ ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కె కె రాజు

అల్లిపురం, అక్టోబర్ 27, ప్రభాతవార్త

విశాఖపట్నం విచ్చేసిన విశాఖ, అనకాపల్లి , అల్లూరి జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్, టీటీడీ ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డిని విశాఖపట్నం రైల్వేస్టేషన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికిన విశాఖ ఉత్తర నియోజవకర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కె కె రాజు.

# పరిశుభ్రత విశాఖ నగరమే లక్ష్యం

5వ పేజీ తరువాయి

కృషిచేసిన ఉద్యోగులందరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి అభినం దించారు. విశాఖ పరిపాలనా రాజధానిగా కావడం, విశాఖ అభి వృద్ధి చెందడం కొన్ని రాజకీయ శక్తులకు ఇష్టంలేదని, ఎవరు అడ్డువచ్చినా.. విశాఖ పరిపాలన రాజధాని అవుతుందన్నారు. రానున్న రోజుల్లో మరింతగా విశాఖను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఆయన స్పష్టంచేశారు. పర్యావరణాన్ని కాపడాల్సిన బాధ్యత అందరిపై వుందన్నారు. పర్యావరణ హితం కోసమే ప్లాస్టిక్ బ్యాన్‌కి ముఖ్యమంత్రి పిలుపునిచ్చారని ఆయన గుర్తుచేశారు. వచ్చే ఏడాది స్వచ్ఛ సర్వేక్షణ్ పోటీల్లో విశాఖకు మొదటి స్థానం వచ్చేందుకు జీవీఎంసీ ఉద్యోగులతో పాటు నగర ప్రజలు కూడా కృషిచేయాలని ఆయన కోరారు. మేయర్ హరి వెంకటకుమారి మాట్లాడుతూ, పారిశుధ్య కార్మికులు తల్లిదండ్రులు లాంటివారని, అమ్మ మను ఎన్ని సేవలు చేస్తుందో, అదే విధంగా మన నగరాన్ని వారు పరిశుభ్రంగా వుంచుతున్నారన్నారు. ఢిల్లీ వెళ్లి అవార్డులు అందుకుంటున్నామంటే.. అందుకు కారకులు పారిశుధ్య కార్మికులేనని వివరించారు. తాము అందుకున్న అవార్డు వారి సొంతమే అని ఆమె కొనియాడారు. వారందర్నీ ఏకతాటిపై నడిపించిన జీవీఎంసీ కమిషనర్, జీవీఎంసీ యంత్రాంగం కృషి అభినందనీయమన్నారు. జిల్లా కలెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ, పరిశుభ్రత నగరంగా విశాఖపట్నం ప్రధమ స్థానంలో నిలుస్తోందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు మాట్లాడుతూ, స్వచ్ఛ సర్వేక్షణ్-2022లో విశాఖకు నాల్గో ర్యాంకు రావడం గర్వకారణమని, మరింత మెరుగైన ర్యాంకు సాధనకు కృషిచేస్తామన్నారు. ఈ ఘనత సాధించేందుకు విశాఖ నగర ప్రజలతో పాటు ప్రజాప్రతినిధులు, వివిధ సంస్థలు, ఎన్జీఓలు, అంబాసిడర్ల కృషి వుందన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వచ్ఛ విశాఖ పురస్కార్ బహుమతులను, ప్రశంసపత్రాలను జీవీఎంసీ ఉద్యోగులకు వైవీ సుబ్బారెడ్డి, మేయర్ గొలగాని తదితరులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు ఎంవీవీ సత్యనారాయణ, సత్యవతి, ఎమ్మెల్సీ రవీంద్రబాబు, ఎమ్మెల్యేలు తిప్పల నాగిరెడ్డి, వాసుపల్లి గణేష్‌కుమార్, జిల్లా కలెక్టర్ మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు, నెడ్ క్యాప్ ఛైర్మన్ కెకె రాజు, డిప్యూటీ మేయర్లు శ్రీధర్, సతీష్, జీవీఎంసీ వైఎస్సార్‌సీపీ ఫ్లోర్ లీడర్ బానాల శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నాయకులు చొక్కాకుల వెంకటరావు, పలువురు కార్పొరేటర్లు, జీవీఎంసీ ఉన్నతాధికారులు, సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ నగరంగా విశాఖ

అంతర్జాతీయ నగరంగా విశాఖను తీర్చిదిద్దేందుకు అన్ని ప్రయత్నాలు జరుగుతున్నట్టు ఉమ్మడి విశాఖ జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ సమన్వయకర్త, టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి వెల్లడించారు. వీఎంఆర్‌డిఎ చిల్డ్రన్స్ ఏరీనా వద్ద విలేకర్లతో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం కొన్ని పరిపాలనాపరమైన ఆటంకాలు ఉన్నాయని, అన్ని సమస్యలు పరిష్కారం కాగానే విశాఖ నుండి పరిపాలన ప్రారంభమవుతుందన్నారు. ఎన్నికలకు ముందుగానే ఇక్కడ పాలన ప్రారంభించే అవకాశాలున్నాయని ఆయన స్పష్టంచేశారు. ఈ ప్రాంత ప్రజలు రాజధానిని బలంగా కోరుకుంటున్నారనడానికి, ఇటీవల ఇక్కడ జరిగిన గర్జన విజయవంతమే నిదర్శనమని ఆయన స్పష్టంచేశారు. విశాఖను అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ముందుగా, వీఎంఆర్‌డిఎ చిల్డ్రన్స్ ఏరీనాలో వికేంద్రీకరణకు సంబంధించి జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనాన్ని గురువారం సుబ్బారెడ్డి ప్రారంభించారు.

# కేజీహెచ్ సిఎస్ఆర్ బ్లాక్, పిల్లల వార్డులను తనిఖీ చేసిన కలెక్టర్ మల్లికార్జున

5వ పేజీ తరువాయి

అవసరమైతే ప్రతిపాదనలు పంపాలని వైద్యులకు చెప్పారు. వైద్యులు, సిబ్బంది సమయ వేళలు పాటించి చిత్తశుద్ధితో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట పిల్లల వార్డు ప్రధాన వైద్యాధికారి, కేజిహెచ్ ఆర్‌ఎంవో, ఇతర వైద్యాధికారులు, సిబ్బంది ఉన్నారు.

# ఎకో ఫ్రెండ్లీ గణేష్‌తో సెల్ఫీ పోటీల్లో....

5వ పేజీ తరువాయి

స్వచ్ఛ సర్వేక్షణ్ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఎకో ఫ్రెండ్లీ గణేష్‌తో సెల్ఫీ పోటీల్లో విజేత అయిన హన్విక్‌ను అన్ని వర్గాలూ అభినందించాయి. తాటిచెట్లపాలెంకు చెందిన హన్విక్‌కు ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు చేతులమీదుగా అవార్డును అందించారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడాల్లోనూ రాణించాలి



విశాఖపట్నం, అక్టోబర్ 27, ప్రభాతవార్త

చదువుతో పాటు క్రీడాల్లోనూ విద్యార్థులు రాణించాల్సిన ఆవకశ్యత ఎంతైనా వుందని కె.కోటపాడు జడ్పీటీసీ ఈర్లె అనురాధ పేర్కొన్నారు. గురువారం కె.కోటపాడు, ఏ.కోడూరు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల, బాలికలకు జిల్లా స్థాయి ఆటల పోటీలను ఆమె, మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు రెడ్డి జగన్మోహన్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈర్లె అనురాధ మాట్లాడుతూ, క్రీడల్లో మంచి ప్రతిభను చూపే వారికి ఉద్యోగావకాశాలతో పాటు ఉన్నత విద్యలోనూ ప్రత్యేక ప్రాధాన్యతను ప్రభుత్వాలు కల్పిస్తున్నాయన్నారు. క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయన్నారు. అనంతరం అనురాధ, రెడ్డి జగన్మోహన్‌లు క్రీడా పోటీలను నిర్వహించే కోర్టులను ప్రారంభించారు. అండర్ 14, 17 కేటగిరిల్లో బాల, బాలికలకు వివిధ అంశాల్లో ఆటల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎన్ రాధాకృష్ణ మాట్లాడుతూ గురువారం బాలికలకు క్రీడాపోటీలను నిర్వహిస్తున్నామని, శుక్రవారం బాలురకు క్రీడాపోటీలను నిర్వహించనున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో లంకవానిపాలెం సర్పంచ్ వేచలపు దొరబాబు, మండల వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షులు గొర్రుపోటు వెంకటరావు, అవుగడ్డ సొంబాబు, జడ్పీ ఉన్నత పాఠశాల ఫిజకల్ డైరెక్టర్ యార్క్ ప్రసాద్, ఉపాధ్యాయులు అమృతరావు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై ...

5వ పేజీ తరువాయి

శ్రీరామ్మూర్తి, జిల్లా యూనియన్ పూర్వపు కార్యదర్శి మల్లవరపు శ్రీనివాసరావు, నర్సీపట్నం మున్సిపల్ ఛైర్మన్ జి.ఆదిలక్ష్మి, పలువురు ప్రముఖులు, అధికారులు, నాయకులు, పలు జర్నలిస్టు యూనియన్ నాయకులు పలువురు శ్రద్ధాంజలి ఘటించిన వారిలో ఉన్నారు. ఈనాడు పాత్రికేయుడిగా ప్రస్థానం మొదలు పెట్టిన రాము ఆర్టీసీలో కండక్టర్ ఉద్యోగంలో చేరి కొంతకాలం పని చేశారు. ఆర్టీసీలో కార్మికసంఘ నేతగా ఎదిగిన రాము అనంతరం ఆర్టీసీ ఉద్యోగానికి రాజీనామా చేసి యూనియన్ నేతగా ఎదిగారు. 1995లో వార్త విలేఖరిగా తిరిగి రాము తన రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించి ఏపీయూడబ్ల్యూజే యూనియన్ జిల్లా నేతగా ఎదిగి యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా కొనసాగుతున్నారు. రాము అంతిమ యాత్రలో పాల్గొనేందుకు జిల్లా నలుమూలల నుంచి పెద్దఎత్తున పాత్రికేయులు తరలివచ్చారు.

# వైసీపీ ప్రభుత్వం ద్వారానే బీసీ సామాజిక వర్గ

5వ పేజీ తరువాయి

ఉన్నత స్థాయిలో నిలబెట్టిందని సీఎం జగన్ కృషివల్ల బీసీలకు అన్ని విధాల ప్రత్యేక గుర్తింపు లభించిందని విజయవాడ లోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగని బిసిల ఆత్మగౌరవ సభలో ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పలువురు మంత్రులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇసుక ర్యాంపులో అక్రమాలు జరుగుతున్నాయి

## - విచారణ చేయండి - బాధ్యులపై చర్యలు తీసుకోవాలి -

## పేదలకు ఇసుక సరఫరా చేయాలి : టీడీపీ నేత కొప్పిశెట్టి



నక్కపల్లి,అక్టోబర్27,ప్రభాతవార్త:

పాయకరావుపేట నియోజకవర్గ కేంద్రానికి సంబంధించి నక్కపల్లిలో ఉన్న ఇసుక డిపో అక్రమాలకు నిలయంగా మారిందని , సామాన్యులకు ఇసుక దొరకడం లేదని అక్రమ బిల్లులతో ఇసుక తరలి ంచుకుపోతున్నారని విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఉద్యమం తప్పదని టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. ఇసుక అక్రమాలపై పత్రికల్లో వచ్చిన కథనాలపై స్పందించిన వెంకటేష్ తహశీల్దార్ సుబ్రహ్మణ్య శాస్త్రిని కలసి విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఒకే నెంబరుతో బుధవారం ఇసుకతో పట్టుబడిన లారీలు ఏమైయ్యాయని, ఆన్‌లైన్‌లో కూడా తెలియకుండా ఇసుక ఎలా తీసుకువెలుతున్నారని, తూర్పుగోదావరికి ఎందుకు తీసుకు వెలుతున్నారని దీనిపై ఎందుకు చర్య తీసుకోలేదు, వాహనాలు ఎందుకు సీజ్‌చేయ లేదు, పోలీసులకు ఎందుకు తెలియజేయలేదని తహశీల్దార్ ముందు ప్రశ్నించారు. అనంతరం స్థానిక విలేఖరులతో వెంకటేష్ మాట్లాడుతూ, నక్కపల్లి ఇసుక డిపోలో రోజురోజుకి అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని, గతంలో కూడా ఈ అక్రమాలపై ఫిర్యాదుచేశామని, విచారణ చేపట్టలేదని, మళ్ళీ పరిస్థితి మొదటికి వచ్చిందని సామాన్యులు ఇసుక కోసం మూడురోజుల నుండి ఎదురుచూస్తున్నారని, ఈ మాయాజాలం ఏంటో అర్థం కావడం లేదని వెంకటేష్ అన్నారు. ఒకే నెంబరుతో మూడు లారీలు ఉండటం మరీ దారుణమని, తహశీల్దార్‌ను అడిగితే మైనింగ్ ఏడికి తెలియజేశామని చెబుతున్నారని, అసలు పట్టుబడిన మూడు లారీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఈ ఇసుక అక్రమాలపై పూర్తిస్థాయిలో విచారణచేసి ఇన్‌చార్జిపై చర్య తీసుకోవాలని దీని వెనుక ఉన్న సూత్రదారులెవరో, పాత్ర దారులెవరో తెలియజేయాలని, లేకపోతే ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఆయనతోపాటు టీడీపీ నాయకులు అద్దూరి లోవరాజు, ఆకేటి సత్యనారాయణ, కోసూరి శ్రీను, అల్లాడ తాతారావు, సన్యాసిరావు తదితరులు ఉన్నారు.

# పసుపులేటి రాము మృతి పట్ల పలువురు సంతాపం

నక్కపల్లి,అక్టోబర్27,ప్రభాతవార్త

సీనియర్ పాత్రికేయులు, ఏపియుడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి రాము మృతిపట్ల పలువురు పాత్రికేయులు, ప్రజాప్రతినిధులు సంతాపం వ్యక్తం చేశారు. మంచి మిత్రున్ని, స్నేహితున్ని కోల్పోయామని, పసుపులేని రాము మృతి పాత్రికేయ లోకానికే కాదు, మనందరికీ తీరనిలోటని, జర్నలిజం వృత్తికే గౌరవం తెచ్చిన వ్యక్తని, తను మా మధ్యన లేడని ఆలోచిస్తేనే తట్టుకోలేకపోతున్నామని రాష్ట్ర కాపుకార్పోరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, వీసం రామకృష్ణ అన్నారు. ఆయనతో పాటు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. జిల్లా గ్రంధాలయం సంస్థ మాజీ ఛైర్మన్ తోట నగేష్, టీడీపీ నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్ , లాలం కాశీనాయుడు, కల్లేపల్లి బాబ్జీరాజు, యువనాయకుడు మేడేటి శంకర్, పాయకరావుపేట ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఆచంట రామకృష్ణ, బి. శ్రీనివాసకుమార్, ఎలక్ట్రానిక్ మీడియా నాయకులు రాణా, సేనాపతి లోవరాజు, జిల్లా ఉపాధ్యక్షులు ముద్దా రాజు,జిల్లా సహాయ కార్యదర్శి గెట్టం వెంకటరమణ, అశోక్, సత్యనారాయణ, నాగేశ్వర్రావు, నవర రమణాచార్యులు, గౌరవ అధ్యక్షులు వెలగా లోవరాజు, బి.సత్యనారాయణ, సీనియర్‌పాత్రికేయులు శ్యాముల్, జి.వి.డి ప్రసాద్, కోరాడ చంద్రరావులు ఉన్నారు.

# ఎంవిపి కాలనీలో భారీ చోరీ

5వ పేజీ తరువాయి

పోలీసులకు సవాల్ విసురుతున్నారు. పెందుర్తిలో మంగళవారం అర్ధరాత్రి దొంగలు పేట్రేగిన సంఘటన మరువకముందే ఎంవిపిలో భారీ దొంగతనం సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే పంచాయితీరాజ్ శాఖలో విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ తన కుటుంబంతో కలిసి రాజమండ్రి వెళ్లారు. తిరిగి ఈనెల 25న ఇంటికి వచ్చారు. వచ్చేసరికి అలజడి కనిపించడంతో పోలీసులకు సమాచారమిచ్చారు. తాము ఊరు వెళ్తున్నామని జాగ్రత్త పడి మంచంలోని సొరుగులో 30 తులాల బంగారం, నాలుగు కేజీల వెండి దాచామని, అది కనిపించడం లేదని బోరుమని విలపించడంతో ద్వారకా సబ్ డివిజన్ క్రైం పోలీసులు కేసు నమోదు చేశారు. తలుపులు వేసుకొని బాధితులు ఊరెళ్లినప్పటికీ ఇంటి గోడకు అనుకుని ఉన్న చెట్టు ఎక్కి దొంగలు చాకచక్యంగా ఇంట్లోకి వెళ్లగలిగారని పోలీసులు ప్రాథమికంగా గుర్తించగలిగారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఇన్‌స్పెక్టర్ బివి రమణమూర్తి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# కీళ్లనొప్పులతో జాగ్రత్త

ప్రభాతవార్త, విశాఖపట్నం

కీలెరిగి వాతపెట్టమన్నారు. ఎందుకంటే మన ప్రతికదలికకూ కీలే కీలకం. జాయింట్లు మృధువుగా, సజావుగా, సున్నితంగా కదులుతుంటేనే మనిషి జీవితం హాయిగా, సుఖంగా, సౌకర్యవంతంగా సాగుతుంటుంది. అవి చేతి వేళ్ళు జాయింట్లుకావచ్చు, మణికట్టు జాయింట్లు కావచ్చు, భుజం జాయింట్లుకవచ్చు, చివరికి పాదాల వేళ్ళ జాయింట్లు కవచ్చు.దేనికైనా, ఏకదలికకైనా ఈకీళ్ళే కీలకం. మరి మన శరీరంలో ఈకీళ్ళు ఉగ్రరూపందాల్చి సమస్యలను సృష్టించడం మొదలుపెడితే? కాలు, కదపాలన్నా కష్టం, చేయి మెదపాలన్నా కష్టం, సంకెళ్ళు వేసినట్లు, జీవితం అడుగడుగునా సమస్యల్లా తయారవుతుంది. అందుకే జాయింట్లకు అంతప్రాధాన్యం. అటువంటి ఈకీళ్ళకు వచ్చే అతిపెద్ద సమస్యే అర్థ్రైటిస్! అంటే కీలు లోపలంతి వాచిపోయి, కదపాలంటే తీవ్రమైన నొప్పి, బాధతో, జాయింటులో ఓ విపత్తు తలెత్తటమన్నమాట. ఇది కీలు అరిగి పోయి రావచ్చు, దాన్ని అస్టియో అర్థ్రైటిస్ అంటారు. ఇపుడు ఎక్కువమంది అనుభవిస్తున్న మోకాళ్ళ నొప్పులబాధ ఇదే. ఇక ఒంట్లో ఏదైనా ఇన్ఫెక్షన్ తలెత్తి అది కీలుకు చేరటం వల్ల కీళ్ళనొప్పిరావచ్చు. దీనిని ఇన్ఫెక్టివ్‌అర్థ్రైటిస్ అంటారు. సొరియాసిస్ వంటి చర్మవ్యాధుల్లో కూడా కీళ్ళనొప్పి పలకరించవచ్చు. దానిని సొరియాటిక్ అర్థ్రైటిస్ అంటారు. అలాగే మూత్రనాళ ఇన్ఫెక్షన్‌లు, నీళ్ళ విరేచనాలు వంటి ఇన్ఫెక్షన్ల తర్వాత కీళ్ళ వాపురావచ్చు. దానిని రియాక్టివ్ అర్థ్రైటిస్ అంటారు. చికెన్‌గున్యా వంటి వైరస్‌వ్యాధుల్లో కూడా కీళ్ళ వాపులు రావచ్చు. వీటిని వైరల్ రియాక్టివ్ అర్థ్రైటిస్ అంటారు. ఇలా కీళ్ళ వాపుల్లో ఎన్నోరకాలున్నాయి. అయితే ఇవన్నీకూడా ఏదోఒక ప్రత్యేమైన, స్పష్టమైన కారణంతో వచ్చే కీళ్ళ నొప్పులు. వీటికి భిన్నంగా స్పష్టమైన కారణమేదీ తెలియకుండానే అరంభమయ్యే అతి పెద్ద సమస్య రుమటాయిడ్ అర్థ్రైటిస్(కీళ్ళవాతం). ఇది ఎవరికి, ఎందుకు వస్తుందో స్పష్టమైన కారణం ఇప్పటి వరకూ ఎవరూ కనుగోలేకపోయారు. కాని ప్రతివందమందిలో ఒకరిని ఇది పట్టిపీడిస్తోంది. ఒకసారి దీనిబారిన పడ్డారంటే, కీళ్ళు ఎర్రగా వాచిపోతాయి. ఉదయం లేస్తూనే జాయింట్లు సహకరించవు. తీవ్రమైన నొప్పితో జీవితం నరకప్రాయ మవుతుంది. పైగా వేళ్ళు, మణికట్టువంటి చిన్న జాయింట్లను ఎక్కువగా పట్టిపీడించే ఈకీళ్ళవాతం, దీర్ఘకాలం ఉండిపోయే సమస్యే. దీన్ని నిర్లక్ష్యంచేస్తే శరీరంలో గుండె, ఊపిరితిత్తులు, కళ్ళ వంటి ఇతరత్రా అవయవాలు ప్రభావితమై పరిస్థితి మరింత విషమిస్తుంది. అదృష్టవశాత్తూ దీన్ని పూర్తి నియంత్రణలోకి తీసుకునివచ్చి తారిగి హాయిగా జీవితం గడిపేలా తీడ్పాటునిచ్చే అత్యాధునిక చికిత్సా విధానాలు ఇప్పుడు అందుబాటులో ఉన్నాయి. రోజురోజుకీ కీళ్ళనొప్పులతో ప్రభుత్వ, ప్రయివేటు అసుపత్రులను అశ్రయిస్నురు.

# మత్స్యకార సొసైటీ అధ్యక్షుడిగా నక్కా రమణ

గొలుగొండ, అక్టోబర్ 27, ప్రభాతవార్త

స్వదేశీ మత్స్యకార సొసైటీకి నిర్వహించిన ఎన్నికల్లో వైసిపి బలపర్చిన అభ్యర్థి నక్కా రమణ అధ్యక్షుడుగా భారీ మెజార్టీతో ఎన్నికయ్యారు. గొలుగొండ యూపిస్కూల్లో నిర్వహించి సొసైటీ ఎన్నికల్లో వైసిపి, టిడిపి పోటీపడ్డాయి. అధికార పార్టీ విజయం సాధించింది. సొసైటీలో సభ్యులు 192 కాగా వాటిలో 180 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీటిలో వైసిపికి 129 మంది మద్దతు ఇవ్వగా, టిడిపికి 51 మంది మద్దతుగా నిలిచారు. దీంతో వైసిపి బలపర్చిన అభ్యర్థిగా నక్కా రమణ భారీ మెజార్టీతో గెలిచినట్టు అధికారులు ప్రకటించారు. ఎన్నికలకు రిటర్నింగ్ అధికారిగా ఆశాజ్యోతి, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్లంబర్ బలవన్మరణం

(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)



నగరంలోని నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం ఓ ప్లంబర్ బలవన్మరణం చేసుకున్న సంఘటన జరిగింది. పోలీసుల సమాచారం మేరకు చేవేంద్ర పాండురంగ విఠల్ (45) తన తల్లితో కలిసి అక్కయ్యపాలెం, అబీద్ నగర్‌లో నివాసం ఉంటున్నాడు. ప్లంబింగ్ పనులు చేసుకుంటూ మద్యానికి బానిసయ్యాడు. ఈమేరకు తన తల్లి ఈనెల 27న కోయంబత్తూర్‌లో ఉన్న కుమార్తె ఇంటికి వెళ్ళింది. ఆ సమయంలో చేవేంద్ర పాండురంగ విఠల్ ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని బలవన్మరణం చేసుకొన్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కెజిహెచ్‌కు తరలించారు. పెళ్ళికాలేదనే మనస్తాపంతో పాటుగా మద్యానికి బానిసవ్వడంతో తన తమ్ముడు బలవన్మరణం చేసుకొని ఉండొచ్చని విఠల్ అన్నయ్య చంద్రశేఖర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫోర్త్ టౌన్ సిఐ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు హెచ్‌సి సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ముకుందపురంలో ఫ్యామిలీ ఫిజీషియన్ సేవలు

మాడుగుల అక్టోబర్ 27 ప్రభాతవార్త



మాడుగుల మండలం, వడ్డది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల ముకుందపురం గ్రామంలో గురువారం ఫ్యామిలీ ఫిజీషియన్ సేవలు అందించారు. 104 వైద్యాధికారి డాక్టర్ సిహెచ్వి శకుంతల ఆధ్వర్యంలో సిబ్బంది రోగులకు వివిధ పరీక్ష నిర్వహించారు. ముఖ్యంగా రక్తహీనత గలవారికి, కిషోర్ బాలికలకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. అలాగే రక్తపోటు చక్కెర వ్యాధి వడ్డీ వివిధ అనారోగ్యాల గురించి ప్రజలకు వివరిస్తూ కావాల్సినవారికి మందులు అందజేశారు. అవసరమైన వారికి ఐఎఫ్ఐ మాత్రలు కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బందితోపాటు గ్రామ సర్పంచ్ కర్రి గణేష్, ఎంపిటిసి దండి నాగరత్నం తదితరులు పాల్గొన్నారు.

## టీడిపి బృందాన్ని పోలీసుల గృహనిర్బంధం

పాడేరు, అక్టోబర్27,ప్రభాతవార్త



విశాఖ రుషికొండ భూములను వ్యవహారంపై తెలుగుదేశం చేపట్టిన ఆందోళన కార్యక్రమానికి వెళుతున్న తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్తో పాటు బాకురు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, అండిభ సర్పంచ్ తామర్ల సత్యనారయణ, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ సాగర సుబ్బారావు టీడీపీ నాయకులు త్రినాథ్, మురళి, అరకు నియోజకవర్గ ఐటీడీపీ కో కన్వీనర్ శివ సాగర్, రాజు తదితరులను పాడేరు పోలీసులు అడ్డగించి ఎట్టి పరిస్థితుల్లో వెళ్ళడానికి వీలులేదంటూ గృహ నిర్బంధంలో ఉంచారు. రేపటి వరకు(శుక్రవారం) ఎక్కడ వెళ్లకూడదని హుకుం జారీచేశారు. మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పాడేరు క్యాంపు కార్యాలయంలో పోలీసులను కాపలాగా ఉంచారు. మాజీ మంత్రి వారి బృందాన్ని పాడేరు సిఐ సుధాకర్, ఎస్ఈ లక్ష్మణరావు సిబ్బందితో గృహ నిర్బం ధం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కిడారి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై మాట్లాడితే ప్రజల గొంతు నొక్కే ప్రయత్నం రాష్ట్ర వైసిపి ప్రభుత్వం చేస్తుందని ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజు అతి దగ్గరలోనే ఉందని ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెబుతారాని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ వైసిపి ప్రభుత్వపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం కారణంగానే వృద్ధురాలు మృతి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి సభ్యులు లోకనాథం



ఆనందపురం అక్టోబర్ 27, ప్రభాతవార్త

ఆనందపురం పంచాయితీ పొడుగుపాలెం గ్రామానికి చెందిన శినగం ఎల్లమ్మ రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే జెసిబితో తొక్కించి మృతికి కారణమయ్యారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి సభ్యులు కె.లోకనాథం పేర్కొన్నారు. అనందపురం తహశీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం ఎల్లమ్మ మృతికి కారుకులైన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని నిరసన తెలియజేస్తూ తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మద్దతు తెలుపుతూ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి సభ్యులు కే.లోకనాథ్, సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి జగ్గు నాయుడు, సిపిఎం జీ.పిఎంసి 78వ వార్డు కార్పొరేటర్ బి.గంగారావు, భీమిలి డివిజన్ కార్యదర్శి ఆర్ఎస్ఎన్ మూర్తి నాయకులు రవ్వ నరసింగరావు, కే.నాగరాణి పాల్గొని న్యాయం చేయాలని తహశీల్దార్ కార్యాలయం వద్ద నినాదాలు చేశారు. ఈ సందర్భంగా లోకనాథం మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళు వారసత్వంగా ఉంటున్న స్థలములు పశువులు పాకలు కట్టుకొని జీవనం సాగిస్తున్న కుటుంబాలపై రెవెన్యూ అధికారులు దౌర్జన్యం చేసి హత్యకు పాల్పడడం దారుణం అన్నారు. రాజకీయ కక్షలు నేపథ్యంలో పేదవారిపై సెంటు భూములను కూడా వదలకుండా హత్యకు ప్రేరేపించిన స్థానిక సర్పంచ్ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, రెవెన్యూ అధికా రులు జోక్యం చేసుకోవడం దారుణమన్నారు. ఎల్లమ్మ మృతికి కారకులైన స్థానిక సర్పంచ్ చం దక లక్ష్మి కాంట్రాక్టర్ ఆకుల రమణ జెసిబి డ్రైవర్ నడిపూరి సురేష్ వీఆర్వో అప్పలరెడ్డి, సంఘ టన స్థలానికి వెళ్లిన సచివాలయ సిబ్బందిపై తగిన చర్యలు తీసుకొని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

## సరళమైన బోధనను అందించాలి: ఎంపీపీ శారదా ప్రియాంక

ఆనందపురం అక్టోబర్ 27, ప్రభాతవార్త



విద్యార్థులకు సరళమైన రీతిలో బోధనను అందించడానికి ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు ఎంతగానో దోహదపడతాయని ఆనందపురం ఎంపిపి డాక్టర్ మజ్జీ శారద ప్రియాంక తెలిపారు. గురువారం చందక ప్రాథమిక పాఠశాలలో టిఎల్ఎల్ ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు తెలుగు, గణితం చక్కగా బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. మండల విద్యాశాఖ అధికారి పద్మావతి మాట్లాడుతూ ఉపాధ్యాయులు శిక్షణ తరగతుల్లో తెలుసుకున్న మెలకువతో విద్యను అందించాలన్నారు. శిక్షణా కార్యక్రమాన్ని ఉపయోగించుకొని పాఠశాలలో మంచి మార్పు తీసుకొస్తారని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటునమోదు కొరకు దర ఖాస్తు ఫారాలను ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగాధర్ వైఎస్ఆర్సిపి మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు పాల్గొన్నారు.

## ఎన్ఎన్ఎస్ఆర్ఐటిలో రక్తదాన శిబిరం

ఆనందపురం, అక్టోబర్ 27, ప్రభాతవార్త



మండలంలోని సోంట్యాంగ వద్ద గల నడింపల్లి సత్యనారాయణ రాజు ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన కార్యక్రమంలో 110 మంది కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు రక్తదానం చేశారని డైరెక్టర్ మురగదాస్ తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం మరొకరికి ప్రాణదానమవుతుందన్నారు. 18 నుండి 60 సంవత్సరాల ప్రతి ఒక్కరు రక్తదానం చేయవచ్చన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వలన కొత్త రక్తంలో ఆరోగ్యంగా ఉత్సాహంగా ఉండవచ్చు అన్నారు. రక్తదానం చేయడం వలన ప్రమాదాల్లో ఉండే బాధితులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలలో గాయపడిన వారికి గర్భిణీ స్త్రీలకు తలసేమియా పిల్లలకు ఎంతో ఉపయోగ పడు తుందన్నారు. రక్తదానానికి యువకులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్ర టరీ ప్రసాదరాజు, ట్రెజరర్ కనకరాజు, డీన్ డాక్టర్ శర్మ పాల్గొన్నారు.

## నేడు తగరపువలస తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

తగరపువలస, అక్టోబర్ 27 ప్రభాతవార్త

విశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోలాకి శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు నేడు విశాఖ జోన్ 3లో 33/11 కెవి చిట్టివలస సబ్ స్టేషన్లో 11కెవి దాకమర్రి వాటర్ వర్క్స్ ఫీడర్, 11కెవి చిట్టివలస ఫీడర్ 11కెవి తగరపువలస ఫీడర్, 11కెవి తాటితూరు వాటర్ వర్క్స్ ఫీడర్లపై నిర్వహణ చేపట్టాలనీ ప్రతిపాదన వచ్చినట్లు చిట్టివలస ఎపిఈపిడిసిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సింహాచలం నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. అందువలన నేడు చిట్టివలస, తగరపువలస అవంతి కాలేజ్, దాకమర్రి, మజ్జిపేట, లక్ష్మీపురం, నగరపాలెం, తాటితూరు, బాలాజీనగర్ తదితర ప్రాంతాల్లో ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు బి.సింహాచలం నాయుడు తెలిపారు. ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.


## పసుపులేటి రాము మృతి బాధాకరం

తగరపువలస,అక్టోబర్ 27ప్రభాతవార్త



నర్సీపట్నం వార్తా పత్రికలో ఎన్నో ఏళ్లుగా పనిచేసిన పసుపులేటి రాము మృతి చెందడం బాధాకరమని జిల్లా జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు పి.రంగధామారావు అన్నారు. పసుపులేటి రాము జర్నలిస్ట్గానే కాకుండా ఎపిడబ్ల్యుజె యూనియన్ నాయకులుగా జర్నలిస్టుల సమస్యలుపై పోరాడినట్లు తెలిపారు. అందరితో స్నేహభావంగా ఉండేవారనీ, ఆయన మృతి తీరనీ లోటని చెప్పారు. రాము కుటుంబ సభ్యులకు భగవంతుడు ఆత్మస్థైర్యం ఇవ్వాలని అన్నారు.

## ఇసుక లారీ సీజ్



చోడవరం అక్టోబర్ 27 ప్రభాతవార్త

చోడవరం మండలం గోవాడ గ్రామ జంక్షన్ వద్ద ఏపీ 05 డబ్ల్యూ7819 నెంబర్ గల లారీని తనిఖీ చేయగా లారీలో ఇసుక ఉన్నందున దాన్ని సీజ్ చేసి దానిపై కేసు నమోదు చేయడం జరిగింది. వెంకన్నపాలెంలో చోరీ వెంకన్నపాలెం చెందిన చదరం ప్రమీలరాణి రామకోటి ప్రసాద్ అంగన్వాడి టీచర్ ఇంట్లో గురువారం సుమారు 11 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు వారి ఇంటి యొక్క వెనకవైపు ఉన్న కిటికీలోనుంచి ఇంటిలోనికి ప్రవేశించి ఇంటి బీరువాలో ఉన్న లాకరును పగలగొట్టి దానిలో సుమారు రూ.30 వేలు, మూడు తులాల బంగారం, రెండున్నర కేజీల వెండి చోరీకి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఈ చోరీ జరిగిందని ఈ మేరకు అందిన ఫిర్యాదుకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎడ్లవీధిలో ఫ్యామిలీ ఫిజీషియన్ సేవలు

చోడవరం అక్టోబర్ 27 ప్రభాతవార్త



ఫ్యామిలీ ఫిజీషియన్ సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం చోడవరం ఎడ్లవీధి సచివాలయం పరిధిలో ఫ్యామిలీ ఫిజీషియన్ సేవలు అందజేశారు. 104 వైద్యాధికారి డాక్టర్ ప్రదీప్ ఆధ్వర్యంలో రోగులకు సేవలు అందించారు. రోగులకు వివిధ రకాల అనారోగ్యాలకు సంబంధించి మందులు అందజేశారు. రక్తహీనత రక్తపోటు చక్కరవ్యాధి వంటి వాటికోసం కల్పించి జాగ్రత్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.జయలలిత ఎంపీహెచ్వో సుదీప్ ఆరోగ్య కార్యకర్త హేమ, ఆశ జ్యోతి సంతోష్ కనకమ్మ శంకర్రావు వార్డు సభ్యులు ఓరుగంటి నాగమణి, వైసిపి నాయకులు ఓరుగంటి నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

## వంజంగి మేఘాల కొండ వద్ద చెక్ గేటు ఏర్పాటు

పాడేరు, అక్టోబర్27, ప్రభాతవార్త



ప్రముఖ పర్యాటక కేంద్రం వంజంగి మేఘాల కొండను సందర్శించడానికి వచ్చిన పర్యాటకులు రాత్రి వేళల్లో వెళ్ళడానికి పోలీసులు వాహనాలకు, పర్యాటకులకు అనుమతులు రద్దు చేశారు. వంజంగి మేఘాల కొండను సందర్శించడానికి వచ్చేవాహనాలను కొండ సమీపం వరకూ వెళ్ళకుండా ఉండేందుకు వంజంగి పాఠశాల సమీపంలో గురువారం చెక్ గేటును ఏర్పాటు చేశారు. ఈ గేటువద్ద పోలీసులు నియమించిన వాలంటీర్లు మేఘాల కొండను సందర్శించడానికి వచ్చిన వాహనాలను తనిఖీలు చేసి విడిచి పెట్టనున్నారు. మేఘాల కొండను తిలకించడానికి వచ్చే పర్యాటకులు నిషేధిత ప్లాస్టిక్ వస్తువులను, మద్యం బాటిల్స్ నిషేధం ఉన్నందున ఈ చెక్ గేటువద్ద తనిఖీలు చేసి కొండపైకి పంపనున్నారు.

## అంబులెన్స్‌లో గర్భిణీ ప్రసవం

జి.మాడుగుల, అక్టోబర్ 27 ప్రభాతవార్త



జి.మాడుగుల మండలం బోయితిలి పంచాయితీ మద్దిగరువుకు చెందిన గర్భిణీ స్వాతిని 108లో తరలిస్తుండగా మార్గమధ్యలో ప్రసవమైంది. మద్దిగరువు గ్రామానికి చెందిన గర్భిణీ స్వాతికి గురువారం ఉదయం పురిటి నొప్పులు మొదలయ్యాయి. వెంటనే కుటుంబ సభ్యులు 108కు సమాచారం అందజేశారు. గ్రామానికి చేరుకున్న అంబులెన్స్ గర్భిణీ పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో ప్రసవ నొప్పులు ఎక్కువ అయ్యాయి. బొక్కెళ్ళు గ్రామ సమీపంలో 108 వాహనాన్ని నిలిపి ఈఎంటి శ్రీను ప్రసవం చేయించారు. పండంటి మగ బిడ్డకు స్వాతి జన్మనిచ్చింది. తల్లిబిడ్డలను పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. తల్లి బిడ్డలు ఇద్దరు క్షేమంగా ఉన్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు.

## స్వర్గీయ పసుపులేటి రాముకు చింతపల్లి ప్రెస్ క్లబ్ ఘన నివాళి

### ఎలక్ట్రానిక్ మీడియా ఏపీయూడబ్ల్యూజే ఉమ్మడి విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి వనరాజు

చింతపల్లి అక్టోబర్ 27 ప్రభాతవార్త



సీనియర్ జర్నలిస్ట్, సుదీర్ఘ కాలంగా వార్త దినపత్రికకు నర్సీపట్నం పాత్రికేయునిగా ఉంటూ ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షునిగా పాత్రికేయుల సమస్యలపై నిర్విరామంగా కృషి చేస్తున్న పాత్రికేయ దిగ్గజం పసుపులేటి రాము హఠాన్మరణం రాష్ట్రవ్యాప్తంగా పాత్రికేయ లోకానికి తీరని లోటని ఎలక్ట్రానిక్ మీడియా ఏపీయూడబ్ల్యూజే అసోసియేషన్ ఉమ్మడి విశాఖ జిల్లా కార్యదర్శి సబ్బితి వనరాజు అన్నారు. గురువారం చింతపల్లి ప్రెస్‌క్లబ్ ఆధ్వ ర్యంలో తోటి పాత్రికేయులతో కలిసి స్వర్గీయ పసుపులేటి రాము చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ బస్ కండక్టర్‌గా ప్రస్థానం ప్రారంభించిన పసుపులేటి రాము సహచర కండక్టర్‌గా ఉన్న పసుపులేటి బాలరాజులు ఏక కాలంలో ఉద్యోగానికి రాజీనామా చేసి బాలరాజు నాడు చింతపల్లి శాసన సభ్యునిగా పోటీ చేసిన సమయంలో బాలరాజు ముఖ్య అనుచరినిగా ముద్రపడిన రాము తదనంతరం ఈనాడు పత్రిక ద్వారా పాత్రికేయునిగా చేరి అనతి కాలంలోనే నూతనంగా వచ్చిన వార్తా పత్రికలో చేరిన ఆయన ఆ రంగంలో విశేష సేవలు అందించడంతోపాటు, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్‌లో పాత్రికేయుల పక్షాన నిలిచి పోరాడుతూ రాష్ట్రస్థాయిలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఎదిగారన్నారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండే గొప్ప మనసున్న పసుపులేటి రాము పాత్రికేయుల సంక్షేమం కొరకు అహర్నిశలు శ్రమించారన్నారు. ఎవరు ఊహించని విధంగా బుధవారం నర్సీపట్నంలోని ఆయన స్వగృహంలో గుండెపోటుతో మరణించడం విచారకరం అన్నారు. ఆయ న లేని లోటు పాత్రికేయ రంగానికే గాక ముఖ్యంగా ఏపీయూడబ్ల్యూజే అసోసియేషన్‌కు కూడా తీరని లోటని, ఆయన మరణం పాత్రికేయ లోకాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. ఈ సంద ర్భంగా రాము చిత్రపటానికి చింతపల్లి పాత్రికేయ బృందం సభ్యులు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు జి యేసురత్నం, షేక్ ఖాసింపల్లి, సతీష్, గబ్బడి నాగేశ్వరరావు, వెయ్యల శ్రీనివాసరావు, పాంగి సురేష్, సిహెచ్ శ్రీనివాసరావు, దాసరి తాతబాబు, సుబ్రహ్మణ్యం, పవన్‌కుమార్, కోటిబాబు, లోవరాజు పాల్గొన్నారు.

## స్త్రీ రత్న -2022 పురస్కారం

విశాఖపట్నం, అక్టోబర్ 27 ప్రభాతవార్త




డా.మీనాక్షి అనంతరం రజ్మాతాజ్ ఈవెంట్ సంస్థ ద్వారా నిర్వహిం చిన ఉత్సవాలు ఆమె ప్రతిభాపాటవాలను గుర్తించి హైదరాబాద్ వైభవంగా నిర్వహించిన ఒక వేడుకలో డా.మీనాక్షి అవంతరాంను ప్రతిష్టాత్మకమైన స్త్రీ రత్న -2022 పురస్కారంతో సత్కరించారు. ఆమెతోపాటు సుగంధిక సంస్థకు చెందిన అల్కాజాజును వివాహ వేదిక అలంకరణలు రూపకల్పనలో కనబరిచిన ప్రతిభ ఇదే వేదికపై స్త్రీ శక్తి-2022 పురస్కారం అందించారు.

## చింతపల్లి పోలీస్‌సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా రమేష్

చింతపల్లి అక్టోబర్27 ప్రభాతవార్త



చింతపల్లి పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా కె రమేష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకూ ఇన్‌చార్జి సిఐగా వ్యవహరించిన సన్యాసి నాయుడు నుంచి కే.రమేష్ బాధ్యతలు చేపట్టారు. స్పెషల్ బ్రాంచ్ సిఐగా విశాఖ సిటీలో విధులు నిర్వహించిన ఆయనను ఆ శాఖ ఉన్నతాధికారులు చింతపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీ చేయడంతో ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, చింతపల్లి సబ్ డివిజన్ పరిధిలో ఏఎస్‌పి ప్రతాప్ శివకిషోర్ ఆధ్వర్యంలో చిం తపల్లి సర్కిల్ పరిధిలో లా అండ్ ఆర్డర్ పటిష్టతకు కృషి చేస్తానన్నారు. అదే విధంగా గంజాయి నిర్మూలన, పెండింగ్ కేసుల పరిశీలనను చేపట్టి కేసుల సత్వర పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని, అదే క్రమంలో ఏజెన్సీలో విధులు నిర్వహించాలన్న తన చిరకాల కోరిక చింతపల్లి సీఐగా బదిలీ కావడంతో నెరవేరిందన్నారు. స్థానిక ప్రజలతో మమేకమవుతూ ఫ్రెండ్లీ పోలీసులు మరింత ముందుకు తీసుకు వెళ్లేందుకు కృషి చేస్తానని, ఇటువంటి కార్యక్రమాలు దిగ్విజయంగా పూర్తి చేసేందుకు ప్రజలతోపాటు పాత్రికేయుల సహకారం కూడా అవసరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై షరీఫ్ మొహమ్మద్ అలీ, సిబ్బంది పాల్గొన్నారు.

## గర్భిణులకు ప్రత్యేక సేవలు అందించాలి

పీఎం పాలెం, అక్టోబర్ 27 ప్రభాతవార్త



డా.విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి దుర్గాభాయి ప్రాంగణం నందు అల్లూరి సీతారామ రాజు జిల్లా ఆశా కార్యకర్తల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య కార్యకమాలన్ని అమలు చేయాలని కార్యక్రమాలు, ఇమ్యునైజేషన్ కార్యక్రమాలు, గర్భిణి స్త్రీ 4 చెకప్‌లు, హైరిస్క్ స్త్రీలను గుర్తించి వారికి ప్రత్యేకమైనటువంటి శ్రద్ధ తీసుకుని ప్రత్యేక సేవలు అందించాలని, రక్త హీనత గల గర్భిణీలను గుర్తించి వారికి ఐరన్ ఫోలిక్ మాత్రలు అందచేయాలని, జననీ సురక్ష యోజన పథకం, ప్రభుత్వ ఆసుపత్రి యందు కాన్పు చేయించుకునేలా ప్రోత్సహించాలని, 102 తల్లీ బిడ్డ వాహనం సేవలు వినియోగించేలా అవగాహన కల్పించాలని, సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ వ్యాదులపై ప్రత్యేక అవగాహన కలగజేశారు. ఈ శిక్షణా కార్యక్రమంలో డా.ఎస్.జీవన రాణి, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి, పి.ఒ.డి.టి.టి. కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భాషాపండితులు, పిఈటిల పోస్టులకు స్కూల్ అసిస్టెంట్స్‌గా అప్‌గ్రేడ్ చేయాలి

### ఏపి గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్.సూర్యనారాయణ

ముంచంగిపుట్టు, అక్టోబర్ 27 ప్రభాతవార్త



గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో ఉన్న భాషాపండితులను, పిఈటిలను స్కూల్ అసిస్టెంట్స్‌గా అప్‌గ్రేడ్ చేయాలని ఏపీ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రేగం సూర్యనారాయణ డిమాండ్ చేశారు. ఏపీ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల సంఘం వార్షిక సభ్యత్వ నమోదులో భాగంగా రాష్ట్ర జిల్లా ప్రతినిధులు గురువారం మండల కేంద్రంతోపాటు లబ్బూరు, పనసపుట్టు, లక్ష్మీపురం, పెదగూడ, బంగారుమెట్ట, కిలగాడ గ్రామాల్లో ఉన్న ఆశ్రమ పాఠశాలలను సందర్శించారు. ఉపాధ్యాయుల చేత సభ్యత్వం నమోదు చేయించారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏపీ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రేగం సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రతీ ఉపాధ్యాయుడు సంఘం సభ్యత్వం పొందాలని అన్నారు. గిరిజన ప్రాంతంలోని నాణ్యమైన విద్యా బోధనకు అందరు కలిసి కృషి చేద్దామని అన్నారు. డిగ్రీ అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఓటర్‌గా నమోదు కావాలని అన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ శాఖకు కేటాయించిన రెండు ఏజెన్సీ డిఈవో పోస్టులు, మూడు డిప్యూటీ డిఈవో పోస్టులు ఆశ్రమ పాఠశాల సీనియర్ ప్రధానోపాధ్యాయులకు ప్రమోషన్స్ ద్వారా భర్తీ చేయాలని, అలాగే రెండవ ఎంఈవో పోస్టులను సైతం ట్రైబల్ వెల్ఫేర్ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలన్నారు. ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్య సంక్షేమం కొరకు ప్రతీ పాఠశాలకు ఆరోగ్య కార్యకర్తను నియమించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులు సంఘం రాష్ట్ర, జిల్లా మండల ప్రతినిధులు కె.రామారావు, పి.కృష్ణారావు, ఎం.అప్పారావు, కె.నీలకంఠం, కె.నాగేశ్వరరావు, ఎస్.పూర్ణచంద్రరావు, భగత్‌రావమ్, ఐ.బాబురావు, భావరాజు, హెచ్‌ఎంలు, మాణిక్యాలరావు, లక్ష్మణుడు, లక్ష్మి పాల్గొన్నారు.

## అందరినీ ఆకట్టుకునే కథాశం

విశాఖపట్నం, అక్టోబర్ 27 ప్రభాతవార్త

తండ్రి ప్రేమకోసం తపన పడే కూతురు, కూతురిని దూరంగా పెట్టి తండ్రి సన్నివేశాలతో అందరినీ ఆకట్టుకునేవిధంగా విభిన్న కథాశంతో అమ్మాయి గారు అనే సరికొత్త ధారావాహిక సీరియల్ ఈ నెల 31న జీ తెలుగులో ప్రారంభం కానున్నదని జీ నిర్వాహకులు తెలిపారు. నేటితరం తండ్రీకూతురు అనగానే అందరికీ గుర్తుకు వచ్చే సూపర్‌స్టార్ మహేష్‌బాబు, కుమార్తె సితార లాంచ్ ప్రోగ్రాంలో డైలాగ్స్ చెప్పారు.

## మహా కాలభైరవ స్వామి దర్శనం ... పవిత్రం

విశాఖపట్నం, అక్టోబర్ 27 ప్రభాతవార్త

సింహాచలంలో భైరవకోనలో కాలభైరవస్వామి దర్శనం సర్వ పాప నాశినిగా భక్తులు భావిస్తారు. కాలభైరవా నమోస్తుతే... కాశీ విశ్వేశ్వరా నమో స్తుతే... ఈ కాలభైరవ స్వామి పుట్టుకకు సంబంధించిన ఆసక్తికరమైన కథ శివపురాణం ద్వారా తెలియవచ్చినది.

### కాలభైరవ ఆవిర్భావం...

ఒకసారి శివుడు బ్రహ్మలు మాట్లాడుకుంటున్నారు. ఆ మాటలు కాస్తా వాదోపవాదాలుగా మారాయి. బ్రహ్మ దేవుడు నేను సృష్టికర్తను... పరబ్రహ్మ స్వరూపుడను.. నేను చెప్పినట్లుగానే మీరంతా నడుచుకోవాలి... అన్నాడు. దానికి శివుడు సమ్మతించలేదు. దాంతో వారి మధ్య వాదం పెరిగింది. బ్రహ్మదేవుడు శివుని తూలనాడడం ప్రారంభించాడు. శివుడి కోపం పట్టలేక హూంకరించాడు. ఆ హూంకారం నుంచి ఒక భయంకరమైన రూపం ఆవిర్భవించింది. మహోన్నత కాయముతో మూడు నేత్రాలతో, త్రిశూలము, గద, ఢమరుకం వంటి ఆయుధాలను చేతులతో ధరించి కనిపించిన ఆ మహోన్నత రూపమే శ్రీ కాలభైరవుడు. హూంకారంతో జన్మించిన కాలభైరవుడు తన జననానికి కారణం చెప్పమిన శివుడ్ని కోరాడు. శివుని ఆజ్ఞ మేరకు కాలభైరవుడు బ్రహ్మదేవుని ఐదు శిరస్సులలో మధ్యన ఉన్న ఐదవ శిరస్సును ఖండించాడు. దీనితో బ్రహ్మదేవుని గర్వం అణిగిపోయింది. తిరిగి కాలభైరవుడు శివుని చెంత నిలిచాడు. నీవు బ్రహ్మదేవుని శిరస్సును ఖండించడం వల్ల నీకు బ్రహ్మహత్యాపాతకం సోకింది. కనుక నీవు బ్రహ్మ కపాలాన్ని చేతిలో ధరించి తీర్థయాత్రలు చేయు... అని శివుడు సలహా ఇచ్చాడు. నీవు బ్రహ్మదేవుని శిరస్సును ఖండించడం వల్ల నీకు బ్రహ్మ హత్యాపాతకం సోకింది. కనుక నీవు బ్రహ్మ కపాలాన్ని చేతిలో ధరించి తీర్థయాత్రలు చేయి అని శివుడి సలహా ఇచ్చాడు.

### కాలభైరవుడు కాశీ క్షేత్రపాలకుడు..

కాలభైరవుడు బ్రహ్మ హత్యాపతకాన్ని తొలగించుకోవడం కోసం బ్రహ్మ కపాలాన్ని చేతిలో ధరించి క్షేత్ర పర్యటన ప్రారంభించాడు. ఎన్ని క్షేత్రాలు పర్యటించినా తనకు సోకిన పాతకం విడవనందున మహా విష్ణువు వద్దకు వెళ్లి ఆయన్ను ప్రార్థించుతాడు. అందుకు కాలభైరవా నీవు శివుని పుత్రుడివి. కనుక శివునితో సమానం. బ్రహ్మదేవుని గర్వం అణచడానికి జన్మించిన వాడవు. నీవు ఎన్ని యాత్రలు చేసినా ఉపయోగం ఉండదు. నీవు కాశీ క్షేత్రానికి వెళ్లు, కాశీక్షేత్రంలో అడుగు పెట్టినంతనే నీ బ్రహ్మహత్యా పాతకం భస్యమైపోతుంది. అని సలహా మహావిష్ణువు ఇచ్చాడు. దీంతో కాలభైరవువుడు కాశీ చేరుకున్నాడు. ఆయన బ్రహ్మహత్యాదోషం పోయింది. బ్రహ్మ కపాలాన్ని కాశీలో పూడ్చి పెట్టాడు. బ్రహ్మ కపాలం పూడ్చి పెట్టిన చోట ఏర్పడిన తీర్థమే నేటి కాశీలోని కపాల మోక్ష తీర్థం. తర్వాత కాలభైరవుని చూసి శివుడు కాలభైరవా... నీవు ఇక్కడే కొలువుదీరి క్షేత్రపాలకుడిగా బాధ్యతలు చేపట్టు. ముందుగా నీకే పూజలు జరుగుతాయి. నీ తరువాతనే నాకు పూజలు జరుగుతాయి అని శివుడు పలికాడుప. దీనితో కాలభైరవుడు కాశీ క్షేరంలో కొలువు దీరి క్షేత్రపాలకునిగా పూజలందుకొంటున్నాడు.

### కాలభైరవ ఆరాధన

కాశీ క్షేత్రాన్ని దర్శించినవారు శ్రీ కాలభైరవ స్వామిని దర్శించడంతో పాటుగా కాశీ నుంచి వచ్చిన వారు కాశీ సమారాధన చేయడం ఆచారం అయింది. కాశీ క్షేత్రానికి వెళ్లి వచ్చిన వారు కాశీ విశ్వేశ్వరస్వామి వారిని పూజించడంతోపాటు మ ఇనప వడలతో మాలను తయారు చేసే పూజానంతరం ఒక శునకమును కాలభైరవస్వామిగా భావించి పసుపు కుంకుమలు పెట్టి ఆ మాలను దాని మెడలో వేసే నమస్కారం చేస్తారు. ఈ ఏడాది డిసెంబర్ 15వ తేదీన కాలభైరవాష్టమి నాడు శ్రీ కాలభైరవస్వామి విగ్రహం లేదా చిత్రపటాన్ని ఏర్పాటు చేసుకొని గణపతిని పూజించిన తరువాత షోడశోపచారాలతోను, అష్టోత్తరాలతోను శ్రీ కాలభైరవ స్వామిని పూజిస్తారు. మినపవడలను నైవేద్యంగా సమర్పిస్తారు. ఒకపూట ఉపవాసం చేస్తారు.

### భైరవుని రూపాలు...

కాలభైరవ, అసితాంగ భైరవ, సంహార భైరవ, రురు భైరవ, క్రోధ భైరవ, కపాల భైరవ, రుద్ర భైరవ, ఉన్మత్త భైరవ, ఇవే కాక భీష్మ భైరవ, స్వర్ణాకర్షణ భైరవ, శంబర భైరవ, మహా భైరవ, చండ భైరవ అనే రూపాలు కూడా ఉన్నాయి. స్వర్ణాకర్షణ భైరవునిపై సహస్రనామాలు కూడా ఉండడం విశేషం.. ఉత్తర ప్రదేశ్‌లోని వారణాసీలో ఉన్న కాలభైరవ ఆలయం చాలా ప్రసిద్ధి చెందింది.

# హత్య కేసులో ఇద్దరు నిందితులు అరెస్ట్

**-ఆరుగురిపై ఫిర్యాదు**




**సంతకవిటి/రాజాం అక్టోబర్ 27 ప్రభాతవార్త :** మండలంలో బుధవారం ఎస్ఆర్ అగ్రహారం గ్రామంలో జరిగిన అల్లబోయిన గోవింద రావు హత్య కేసుకు సంబంధించి ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు రాజాం రూరల్ సిఐ నవీన్ కుమార్, సంతకవిటి ఎస్సై జనార్ధనరావులు తెలిపారు. గత పది సంవత్సరాలుగా హత్యకు గురైన గోవిందరావుకు బాధితురాలు పల్లా లలితలకు అక్రమ సంబంధం కొనసాగుతుంది. అలయితే తమ విచారణలో లలిత భర్త లక్ష్మణ్ ఎలక్ట్రీషియన్ పనులు మూడు నెలల క్రితం నేర్చుకున్నాడని, తానే ప్లాన్ ప్రకారం తన అన్న పరశురాం కుమార్తె రజస్వల కార్యక్రమానికి వస్తాడని తెలిసి ఇంటి వెనుక భాగంలో విద్యుత్ వైర్లుతో గోవిందరావును చంపేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని నిందితుడు లక్ష్మణ్ తమ విచారణలో వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. అందుకు అక్రమ సంబంధం కొనసాగిస్తున్న మహిళ లలిత సహకరించిందని వెల్లడించారు. నేరుగా దాడి చేసి గోవిందరావుని చంపలేమని గమనించే ఈ విధంగా విద్యుత్ షాక్‌తో చంపేశామని నిందితులు వెల్లడించినట్లు పోలీసులు విచారణలో వారు తెలిపారు. వీరిని హత్య జరిగిన రోజున అదుపులోకి తీసుకుని హత్యకు గల కారణాలపై విచారణ జరిపి గురువారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# శరవేగంగా జగనన్న కాలనీలు



**గార, అక్టోబర్ 27 ప్రభాతవార్త :** మండలంలోని 25 పంచాయతీల్లో ఇళ్ల స్థలం లేని నిరుపేదలకు ముఖ్య మంత్రి జగన్ ఉచితంగా ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగింది. ఆ తర్వాత వారికి ప్రభుత్వం తరపున కాలనీలు మంజూరు కూడా చేశారు. ఆ తర్వాత లబ్ధిదారులు తమకు ఇచ్చే స్థలంలో ఇళ్ల నిర్మించుకుం టున్నారు. ఆ ఇళ్ల నిర్మాణపు పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. అయితే ప్రభుత్వం అందించే 1.8 లక్షలతో ఇల్లు కట్టడం కష్టం. సిమెంట్, ఇనుముతో పాటు ఇసుక, ఇటుక ధరలు బాగా పెరగడంతో లబ్ధిదారులకు ఇబ్బంది కలుగుతుంది. కావున ప్రభుత్వం మరి కొంత ఆర్థిక సహాయం అందించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

# జిల్లా క్రిస్టియన్ జేఏసీ అధ్యక్షుడిగా 'రాడ'




**ఆమదాలవలస, అక్టోబర్ 27 ప్రభాతవార్త :** ఆమదాలవలస మండలంలోని గాజుల కొల్లివలస చర్చి ఫాస్టర్ రాడ విజయ్ కుమార్ శ్రీకాకుళం జిల్లా క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ (జెఎసి) అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విశాఖపట్నంలోని గాజువాక యేసుక్రీస్తు ప్రార్థనా మందిరంలో జరిగిన కార్యక్ర మంలో జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రాడ విజయ్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా గంటా ఏసియా, కార్యదర్శిగా ఎచ్చెర్ల ప్రభాకర్, కోశాధికారిగా హర్షకుమార్, గౌరవ అధ్యక్షుడిగా శామ్యూల్ అరుణ్‌కుమార్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా టి.జార్జ్ ముల్లర్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో క్రైస్తవ సమస్యల పట్ల చిత్తశుద్ధితో వాటిని పరిష్కార దిశగా ముందుకు తీసుకుని వెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారిగా యజ్జల బాలరాజు వ్యవహరించారు. ఉత్తరాంధ్ర మూడు జిల్లాలు నాయకులు, ఫాస్టర్లు పాల్గొన్నారు.

# వైఎస్సార్ బీమా పరిహారం పంపిణీ



**ఇచ్ఛాపురం, అక్టోబర్ 27 ప్రభాతవార్త :** మున్సిపాలిటీ పరిధి 23వ వార్డు బెల్లు పడ కాలనీకి చెందిన డబ్బీరు రామకృష్ణ కుటుంబానికి వైఎస్సార్ బీమా పరిహారం పంపిణీ చేశారు. మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్, కౌన్సిలర్ గువ్వాడ దిలీప్ కుమార్ చేతుల మీదుగా పది వేల రూపా యల తక్షణ పరిహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు అర్ధమయ్యేలా బోధన చేపట్టాలి



**- ఐటిడిఎ పిఒ బి.నవ్య**

**సీతంపేట, అక్టోబర్ 27 ప్రభాతవార్త :** పాఠశాలల్లో విద్యార్థులకు అర్ధమయ్యే రీతిలో బోధన చేపట్టాలని ఐటిడిఎ పిఒ బి.నవ్య అన్నారు. గురువారం ఐటిడిఎ పరిధి లో గల అన్ని పాఠశాలల హెచ్ఎంలు, ప్రిన్సి పాళ్లు, వసతిగృహ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిఒ మాట్లాడుతూ మారిన పరిస్థితులకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానంతో బోధన చేపడితే విద్యార్థులకు సులువుగా అర్థమవుతుందన్నారు. పాఠశాలలో జరుగుతున్న బోధనపై హెచ్ఎంలు పర్యవేక్షణ చేయాలన్నారు. వెనుకబడిన విద్యార్థులపై దృష్టిసారించాలన్నారు. విద్యార్థులకు అన్ని రంగాల్లో విజయం సాధించిన వ్యక్తులతో ప్రేరణ కలిగించే తరగతులు నిర్వహించాలని సూచించారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు, ఎటిడబ్ల్యుఒలు విధిగా రాత్రిపూట బస చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలు తీసుకుంటున్నదీ లేనిది అడిగి తెలుసుకున్నారు. పరిసరాలు, మరుగుదొడ్లు శుభ్రంగా వుండేలా చూసుకోవాలన్నారు. డిజిటల్ తరగతులు, అటల్ టింకరింగ్ ల్యాబ్‌ను బోధనకు వినియోగించాలని, ప్రతి పాఠశాలలో ఫిర్యాదుల విభాగం ఏర్పాటు చేయాలని పిఒ ఆదేశించారు. నాడు నేడు పనులను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు పిఒ నవ్య స్పష్టం చేశారు. కార్యక్రమంలో డిడి బి.నగేష్, ఇఇ మురళి, జిసిసి డిఎం సంధ్యారాణి, ఎడ్యుకేషన్ ఓఎస్డీ యుగంధర్, ఎటిడబ్ల్యుఒలు శ్రీనివాసరావు, నాగవేణి, మంగవేణి, పిఎంఆర్‌సి సిబ్బంది, పలువురు హెచ్‌ఎంలు, హెచ్‌డబ్ల్యుఒలు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ



**మెళియాపుట్టి, అక్టోబర్ 27 ప్రభాతవార్త :** మెళియాపుట్టి మండలంలో కేరసింగి పంచాయతీ పరిధిలో గల గొడ్డ గ్రామంలో కొత్తూరు వెలుగు అసోసియేషన్ ద్వారా ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ గొడ్డ, ఇళ్లయపురం, కొత్త పేట, నెలబొంతు, గోవిందాపురం, డబారు, అనంతగిరి, పొగడవిల్లి, ఆంజనేయపురం గ్రామాల్లో యువతి, యువకులకు కొత్తూరు వెలుగు అసోసియేషన్‌లో సీతంపేట మండలం రిసోర్సు పర్సన్ పి.నాగేశ్వరరావు ఘనజీవామృతం, ద్రవజీవామృతం, నిమాస్త్రం తయారు చేయు విధానం, వాటిని వినియోగించే విధానం గూర్చి శిక్షణకు హాజరైన వారిచే తయారు చేయించి ఉపయోగించే పద్ధతుల కోసం చెప్పడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో గొడ్డ సచివాలయం సెక్రటరీ ఎస్.వనజాక్షి, పంచాయతీ వార్డు మెంబర్లు, వాలంటీర్లు, ఆదివాసీ మహిళా రైతులు పాల్గొన్నారు.

# జెట్టి ఏర్పాటు కోసం సీఎంను కోరిన ఎంపీపీ ప్రతినిధి




**సంతబొమ్మాళి, అక్టోబర్ 27 ప్రభాతవార్త :** మత్స్యకారులు ఎక్కువగా ఉన్న సంతబొమ్మాళి మండలంలో జెట్టి ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కోరినట్లు ఎంపిపి ప్రతినిధి మేరుగు అప్పారావు అన్నారు. ముందురోజు అమరావతిలో టెక్కలి నియోజకవర్గంకు సంబంధించిన ముఖ్య నాయకులతో జరిగిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎంపిపి ప్రతినిధి అనంతరం మండల సమస్యలు సిఎం దృష్టికి తీసుకు వెళ్లానని చెప్పారు. మండలంలోని జగన్నాథపురం తీరం వద్ద 350 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని ఆ ప్రాంతంలో జెట్టి నిర్మాణం చేపడితే మండలం నుంచి మత్స్యకార వలసలు నివారణ జరుగుతుందని ఆయన సిఎంకు వివరించామని చెప్పారు. ఈమేరకు సిఎం సానుకూలంగా స్పందించి శ్రీకాకుళం జిల్లాలో మంచినీళ్లపేట, బుడగట్లపేటలలో రెండు జెట్టిలు నిర్మాణానికి ఇదివరకే చర్యలు చేపట్టామని అవి పూర్తయితే సంతబొమ్మాళి మండలంలో కూడా ఏర్పాటు కోసం చర్యలు తీసుకుంటానని సిఎం హామీ ఇచ్చారని చెప్పారు. అలాగే జగనన్న ప్రభుత్వం ఆరంభంలో నిర్మాణం జరిపిన కాలనీ ఇళ్ల బిల్లుల కోసం కూడా సిఎం దృష్టిలో పెట్టానని, లింక్ రహదారులు, త్రాగునీరు పథకం, సిమెంట్ రోడ్లు నిర్మాణం తదితర 11 అంశాలకు సంబంధించిన వినతిపత్రం సిఎంకు అందించి మండల అభివృద్ధికి సహకరించాలని కోరినట్లు ఎంపీపీ ప్రతినిధి తెలిపారు.

## 15వ ఆర్థిక సంఘం నిధులు

# పంచాయతీల అభివృద్ధికే ఉపయోగించాలి



**కొత్తూరు, అక్టోబర్ 27 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం పంచాయతీల అభివృద్ధికి నేరుగా విడుదల చేసిన 15వ ఆర్థికసంఘం నిధులు వేరే పనులకు మళ్లించకుండా కేవలం పంచాయతీల అభివృద్ధికే ఉపయోగించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని మండలానికి చెందిన పలువురు సర్పంచ్‌లు అన్నారు. గురువారం మండల కేంద్రం కొత్తూరులో జరిగిన సర్పంచ్‌ల సమావేశంలో వారంతా మాట్లాడుతూ పంచాయతీలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని ఎంతో మంది మేధావులు ఆర్థికవేత్తల అభిప్రాయంగా గుర్తు చేశారు. ఇదివరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయతీల అభివృద్ధికి నిధులు జారీ చేస్తూ వివిధ రకాల పనులు చేపట్టేవారు. గతంలో 12, 13, 14వ ఆర్థిక సంఘం నిధులు విడుదలైనప్పటికీ సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలు ఇతర పనుల కోసం ఆయా నిధులు మళ్లిస్తున్నట్లు కేంద్రం వద్ద నివేదికలు ఉన్న నేపథ్యంలో 15వ ఆర్థిక సంఘం నిధులను కేంద్రం నేరుగా ఆయా పంచాయతీల అకౌంట్‌లకు జమ చేయుటకు సిద్ధంగా ఉందన్నారు. కేంద్రం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులతో పంచాయతీల అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మండలంలోని పలువురు సర్పంచ్‌లు స్థానిక ఎంపిడిఓ ద్వారా జిల్లా పంచాయతీ అభివృద్ధి అధికారికి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో పలువురు సర్పంచ్‌లు, సర్పంచ్ ప్రతినిధులు హాజరయ్యారు.

# చల్లవానిపేటలో ఆధార్ మొబైల్ క్యాంపు



**జలుమూరు, అక్టోబర్ 27 ప్రభాతవార్త :** చల్లవానిపేట సచివాలయంలో ఆధార్ మొబైల్ క్యాంపును పిఎసిఎస్ అధ్యక్షులు పి.రాజప్పలనాయుడు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఈ క్యాంపు ద్వారా 26, 27 తేదీల్లో ఆధార్ సేవలను స్థానికులు ఈ రెండు రోజులు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ప్రతినిధి విజయకుమార్, వైస్ ప్రెసిడెంట్ ప్రతినిధి చిన్నాల మురళీ, పంచాయతీ సెక్రటరీ, సిబ్బంది పాల్గొన్నారు.

# నగరపంచాయతీలో పారిశుధ్యాన్ని మెరుగుపర్చుకోండి

**- మున్సిపల్ శాఖ రీజనల్ డైరెక్టర్ నాగరాజు**




**పాలకొండ, అక్టోబర్ 27 ప్రభాతవార్త :** పాలకొండ నగరపంచాయతీలో పారిశుధ్యాన్ని మరింత మెరుగుపర్చుకోవాలని, ప్రతి రోజు సేకరిస్తున్న చెత్తను తరలించడమే కాకుండా దోమల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని విశాఖపట్నం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ రీజనల్ డైరెక్టర్ జి.నాగరాజు మున్సిపల్ కమిషనర్, సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం ఆయన పాలకొండ నగరపంచాయతీ కార్యాలయాన్ని, పట్టణ పురవీధులను పర్యటించారు. పట్టణంలో పారిశుధ్య చర్యలు ఏవిధంగా చేపడుతున్నారని, దోమల నివారణకు ఫాగింగ్ యంత్రం పనిచేస్తుందానని మున్సిపల్ కమిషనర్ రవిసుధాకర్‌ను ప్రశ్నించారు. సిబ్బందితో సమావేశమై వారి పనితీరు, ఇంజనీరింగ్ పనుల విషయాలపై అడిగి తెలుసుకున్నారు. పాలకొండ మండలం టిడి పారాపురం వద్ద ఏర్పాటు చేసిన డంపింగ్‌యార్డు, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్‌ను పరిశీలించి ఇంజనీరింగ్ సిబ్బందికి సూచనలు సలహాలు అందించారు. ఎగువ ప్రాంతంలో కొండ వుండడంతో అక్కడ నుండి వచ్చే నీరు డంపింగ్‌లోకి రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కొండ దిగువ ప్రాంతంలో రైండువైపులా ప్రహరీ గోడ నిర్మించాలని ఆదేశించారు. ఈ ప్రాంతంలో ప్లీనర్ వుండే విధంగా ఎత్తైన మొక్కలు పెంపకం వేయించాలని ఆర్‌డి తెలిపారు. అనంతరం ఇఇ దక్షిణామూర్తితో మాట్లాడి వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్‌ను విరివిగా సందర్శించాలని వీలైనంత త్వరంగా పనులు ప్రారంభించాలన్నారు. అనంతరం శానిటరీ సెక్రటరీలతో, సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి పట్టణంలో అపారిశుద్యం లేకుండా చూడాలన్నారు. ఓపెన్ డ్రైన్‌లలో స్ప్రేయింగ్ చేయించాలని, స్వచ్ఛమైన మంచినీరు కుళాయిల ద్వారా సరఫరా కావాలన్నారు. వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. తరువాత సచివాలయాల అడ్మిన్ సెక్రటరీలతో సమీక్ష నిర్వహించి ప్రాపర్టీ ట్యాక్స్ వసూలుపై దృష్టిసారించాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలందించి సచివాలయాల వ్యవస్థను తీసుకొచ్చిన ప్రభుత్వానికి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ సందర్శనలో కమిషనర్ రవిసుధాకర్, వైస్ చైర్మన్ రౌతు హనుమంతరావు, నగరపంచాయతీ అధికారులు, సచివాలయాల అడ్మిన్ సెక్రటరీలు పాల్గొన్నారు.

# పోస్టల్ స్టాంప్‌పై చిత్రలేఖన పోటీలు



**ఇచ్ఛాపురం, అక్టోబర్ 27 ప్రభాతవార్త :** స్థానిక జ్ఞానభారతి ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో పోస్టల్ స్టాంప్‌పై చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. సిబిఎస్ఇ సీనియర్ సెకండరీ విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. 8 నుంచి 10 తరగతుల విద్యార్థులు 130 మంది పాల్గొన్నారు. పోస్టల్‌శాఖకు చెందిన సోంపేట మెయిల్ ఓవర్‌సీస్ ఎస్.దీనబంధు, ఎస్.బుయ్యు, డేవిడ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు. సెక్రటరీ జోహర్‌ఖాన్ పర్యవేక్షణలో ట్రస్టీ రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐబి పండా, ఎఓ ప్రేమ్‌ఖాన్, మేనేజర్ ప్రమోద్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
శుక్రవారం, 28 అక్టోబర్ 2022

# రాష్ట్రాభివృద్ధి ముఖ్యమంత్రి జగనన్నతోనే సాధ్యం




**- ఎమ్మెల్యే రెడ్డి శాంతి**

కొత్తూరు, అక్టోబర్ 27 ప్రభాతవార్త : రానున్నది జగనన్న రాజ్యమేనని ముఖ్యమంత్రి జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. గురువారం కొత్తూరులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కొత్తూరుకు చెందిన అల్లువీధి నుంచి కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామ వలంటీర్లతో కలిసి ఇంటింటా తిరుగుతూ గడిచిన మూడున్నర సంవత్సరాల కాలంలో వైకాపా ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలు గురించి లబ్ధిదారులకు వివరించడంతో పాటుగా వారిని అడిగి తెలుసుకున్నారు. అలాగే అర్హులుగా ఉంటూ ఎవరికైనా పథకాలు అందకపోతే తక్షణమే గ్రామ సచివాలయాన్ని సంప్రదించాలని ఆమె సూచించారు. వీటితో పాటు ప్రభుత్వ పథకాల అమలు తీరు గురించి పలువురి అభిప్రాయాన్ని నేరుగా అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి వెంట కొత్తూరు పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, ఎఎంసి చైర్మన్ గోగుల మాధవి, కొత్తూరు సర్పంచ్ పడాల కృష్ణవేణి, కొత్తూరు జెడ్పీటిసి కామక భాగ్యవతి, కొత్తూరు మండల వైకాపా అధ్యక్షులు సారిపల్లి ప్రసాదరావు, పారాపురం ఎంపిటిసి వి.లక్ష్మినారాయణ, కొత్తూరు 2 ఎంపిటిసి గండివలస రత్నకుమారి, ఆనందరావు మెట్టూరు బిట్ వన్ వైకాపా యువనేత బూర్లె శ్రీనివాసరావు, బలద సర్పంచ్ సారిపల్లి భారతి, మెట్టూరు బిట్ 1 సర్పంచ్ ఎ.శంకర రావు, మెట్టూరు బిట్3 సర్పంచ్ వై.ధర్మారావు, గురండి సర్పంచ్ బోర సింహాద్రినాయుడు, మహర్తాపురం సర్పంచ్ ఎన్.బాలకృష్ణ, గూనభద్ర సర్పంచ్ ఎన్.వైకుంఠరావు, స్థానిక వైకాపా కీలకనేతలు గోగుల వరప్రసాదరావునాయుడు, పడాల లక్ష్మణరావు, మొజ్జాడ చక్రపాణి, లోతుగెడ్డ తిరుపతిరావు, విద్యాకమిటీ చైర్‌పర్సన్ వడమ శ్రీనివాసరావు, ఎన్ని రామన్నపేట మాజీ సర్పంచ్ తిర్లంగి కృష్ణమోహన్, ఒంద్రుజోల సర్పంచ్ ప్రతినిధి గంధ వరపు నాగేంద్ర, జె.రామకృష్ణ, వై.గోవిందరావు, గూడబండి సింహాచలం, ఎంపిడిఓ బి.చిన్నమ్ముడు, ఐకెపి ఎపిఎం త్రినాథమ్మ, కార్యకర్తలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలగ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి



**కోటబొమ్మాళి, అక్టోబర్ 27 ప్రభాతవార్త :** తెలగ కులస్తులను బిసి జాబితాలో చేర్పించే దిశగా సహకరించాలని, అలాగే తెలగ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని మండలంలోని కురుడు పంచాయతీ చౌదరి కొత్తూరు గ్రామానికి చెందిన జిల్లా తెలగ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఉత్తరాంధ్ర తెలగ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రొక్కం సూర్యప్రకాష్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కోరారు. బుధవారం విజయవాడలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో టెక్కలి నియోజకవర్గం ముఖ్య కార్యకర్తలతో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రొక్కం సీఎంతో మాట్లాడుతూ జిల్లాలో ఉన్న తెలగ కులస్తుల స్థితిగతులను వివరించారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అనంతరం దుశ్శాలువతో సిఎంను సత్కరించారు.

**ముఖ్యమంత్రిని కలిసిన రాజశేఖర్:**



మండలంలోని చిన్నసాన ఎంపిటిసి సభ్యులు నంబాళ్ల రాజశేఖర్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని తన క్యాంపు కార్యాలయంలో కలిసారు. టెక్కలి నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం సిఎంను కలిసి నియోజకవర్గం గురించి వివరించారు.

# వైఎస్సార్ బీమా తక్షణ సాయం అందించిన సర్పంచ్ ప్రతినిధి



**సంతబొమ్మాళి, అక్టోబర్ 27 ప్రభాతవారత్ర :** మండలంలో నౌపడ గ్రామానికి చెందిన వాలంటీర్ కనిరెడ్డి భార్గవ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడంతో కుటుంబానికి వైఎస్సార్ బీమా తక్షణ సాయంగా సర్పంచ్ ప్రతినిధి పిలక రవికుమార్‌రెడ్డి రూ.10వేలు గురువారం అందించారు. ఈ మేరకు నౌపడ సచివాలయం1 సిబ్బందితో కలిసి మృతుడి ఇంటికి వెళ్లారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి భార్య గౌరీదేవికి ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రతినిధి లోపింటి రాములు, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసరావు, ఉమాపతి, వెల్ఫేర్ అసిస్టెంట్ గవరయ్య, శ్రీరాములు, మృతుడు తండ్రి కనిరెడ్డి భాస్కర్‌రెడ్డి వాలంటీర్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు ఐరన్ పోలిక్ టాబ్లెట్లు పంపిణీ



**వంగర, అక్టోబర్ 27 ప్రభాతవార్త :** పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం విద్యార్థులు ఆరోగ్యం మెరుగు కోసం అందించిన ఐరన్ పోలిక్ టాబ్లెట్‌లు పంపిణీ చేస్తున్న పనితీరు పట్ల వంగర మండలం అరసాడ పాఠశాలలో జరుగుతున్న తీరును ఎంఇఓ వై.దుర్గారావు గురువారం పరిశీలించారు. ఈ టాబ్లెట్లు వల్ల పిల్లలకు ఏ విధంగా పోష కాలు అందుతాయి అన్న వాటి పట్ల వివరించారు. అనంతరం ఆరోగ్య సిబ్బంది కూడా విద్యా ర్థులకు అందిస్తున్న ఈ టాబ్లెట్లు ఉపయోగాలు తెలియజేయాలని, ప్రతి ఒక్కవిద్యార్థి వేసుకునేలా చూడాలని ఆరోగ్య సిబ్బంది పాఠశాల యాజమాన్యానికి సూచించారు.

# బాలుడిని కుటుంబ సభ్యులకు అప్పగించిన పోలీసులు



**సంతబొమ్మాళి, అక్టోబర్ 27 ప్రభాతవార్త :** పలాసకు చెందిన బాలుడు అఖిల్ టెక్కలిలో గురువారం తప్పిపోగా బాలుడు ఏడుస్తుండడంతో గమనించిన టెక్కలి పోలీ సులు బాలుడిని టెక్కలి స్టేషన్‌కు తీసుకు వెళ్లి వివరాలు అడగగా బాలుడు నౌపడ గ్రామమని చెప్పడంతో బాలుడు అఖిల్‌ను నౌపడ పోలీస్‌స్టేషన్‌కు అప్పగించారు. దీంతో నౌపడ పోలీసులు వివరాలు తెలుసుకుని పలాసకు చెందిన శ్రీను కుమారుడుగా గుర్తించి నౌపడ ఎస్సీ వీధిలో ఉంటున్న బాలుడు అమ్మమ్మకు కానిస్టేబుల్ రాజు అప్పగిం చారు. దీంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సుజలస్రవంతికి భూములు ఇవ్వం!



బొండపల్లి, అక్టోబర్ 27 ప్రభాతవార్త : బాబు జగజ్జీవన్‌రామ్ ఉత్తరాంధ్ర సుజలస్రవంతి కాలువనకు సంబందించి ఎటువంటి భూమి ఇవ్వబోమని బొండపల్లి చెందిన ఆయకట్టు బాదిత రైతులు స్పెషల్ డిప్యుటీ కె.పద్మలతకు స్పష్టం చేశారు. గురువారం మండలం లోని బొండపల్లి గ్రామ సచివాలయ ఆవరణలో భూ నిర్వాసిత రైతుల సమావేశాన్ని రెవెన్యూ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ డిప్యుటీ కలెక్టర్ మాట్లా డుతూ పద్మలత రైతులను ఉద్దేశించి మాట్లాడుతుండగా బొండపల్లి గ్రామానికి చెందిన అందరూ రైతులు అడ్డుతగిలారు. అసలు మా భూములు గుండా సుజలస్రవంతి కాలువకు తమ బూములు ఇచ్చేది లేదని తేల్చిచెప్పారు. అసలు పొలాల్లో సర్వేరాళ్ళు వేసిన విషయం గాని, తమభూములు గుండా సుజలస్రవంతి కాలువ వేస్తున్నట్లు ఏ ఒక్క రైతుకు అధికారులు తెలియపరచలేదని రైతులు ప్రశ్నించారు. రైతులకు కనీస సమాచారం లేకుండా సర్వేరాళ్ళు వేయడం ఎంతవరకు సమంజసమని రైతులు ప్రశ్నించారు. ఈ సమావేశంలో తహాశీల్దార్ శ్రీనివాసమిశ్రా, వైస్ ఎంపిపి ఈశ్వరరావు, సర్పంచ్ బి.ఈశ్వర రావు, ఎంపిటిసి సభ్యులు బి.శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీ సభ్యులు బండారు బాలాజీ, చలుమూరి సత్యం, బండారు సత్యం, వర్రి సన్యాసిరావు, బండారు పాపారావు, కర్రి కృష్ణారావు, కొయ్యాన రామారావు, బోడసింగి సింహచలం, బోదంకి అప్పలనాయుడుతో పాటు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## నాటుసారా, బెల్ట్‌షాపులు ఏర్పాటుపై గట్టి నిఘా!



శృంగవరపుకోట, అక్టోబర్ 27 ప్రభాతవార్త : ఎస్.కోట ఎక్సైజ్ పరిధిలో ఉన్న ఎస్.కోట, జామి మండలాల్లో నాటు సారా అమ్మకాలు తయారీ అలాగే మద్యం బెల్ట్‌షాపులు ఏర్పాటుపై గట్టి నిఘా ఏర్పాటు చేశామని ఎస్.కోట ఎక్సైజ్ సిఐ ఎస్.దర్మారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఈ ఏడాది జనవరి నుంచి అక్టోబర వరకు వంద కేసులు నమోదు చేశామన్నారు. నాటుసారా తయారీకి సంబందించి సుమారు 10,800 లీటర్ల సామాగ్రిని ద్వంసం చేశామన్నారు. 3398 కేజీల గంజాయి సీజ్ చేశామన్నారు. అలాగే 342 లీటర్లు ఐడి, 45.12 లీటర్లు ఐఎంఎల్ సీజ్ చేశామన్నారు. అలాగే ఒక మోటారు సైకిళ్ళను సీజ్ చేశామన్నారు. ఈ కేసులకు సంబందించి మొత్తం 44 మంది నిందితులను అరెస్టు చేశామన్నారు. అలాగే మద్యం నాటుసారా గంజాయి వంటి మత్తు పదార్థాలకు బారిన పడకుండా సర్కిల్ పరిధిలో ఉనన ప్రతీ గ్రామంలో పరివర్తన కార్యక్రమాలను ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించామన్నారు. ఇప్పటికే 90 శాతం వరకు నాటుసారా బెల్ట్‌షాపులు ఏర్పాటును అరికట్టమన్నారు. అంతేకాకుండా ప్రతీ గ్రామాలలో వీటిపై గట్టినిఘా ఉంచామని, ఎప్పటికప్పుడు దాడులు కూడా నిర్వహిస్తున్నామన్నారు. ఎవరైనా నాటుసారా తయారీ అమ్మకాలు, బెల్ట్‌షాపులు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్‌ఫోర్స్‌మెంటు సిఐ దర్మారావు తెలిపారు.

## అంబరాన్ని తాకిన అయ్యప్ప అంబలం పూజ



వేపాడ, అక్టోబర్ 27 ప్రభాతవార్త : అయ్యప్ప నామస్మరణతో చిన గుడిపాల గ్రామం మార్మోగిపోయింది. ప్రజా ప్రతినిధులు పరిసర గ్రామాల ప్రజలతో ఆ పరిసర ప్రాంతమంతా కిటకిటలాడింది. మండలంలోని చిన గుడిపాలలో బుధవారం అర్ధరాత్రి వరకు నిర్వహించిన అయ్యప్ప అంబలం పూజ అంబరాన్ని అంటింది. గ్రామ సర్పంచ్ బోజంకి రామునాయుడుస్వామి సారథ్యంలో పీఠం స్వాముల సహకారంతో ఏర్పాటు చేసిన ఈ అంబలం పూజలో వపాడ మండలంలోని అయ్యప్ప స్వాములతో పాటు ఎల్.కోట, దేవరాపల్లి, కె.కోటపాడు మండలాలకు చెందిన అయ్యప్ప దీక్షాదారులు, పలు గ్రామాలకు చెందిన సాధారణ భక్తులు వెలాదిగా పాల్గొన్నారు. పలు గ్రామాలకు చెందిన అయ్యప్ప గురుస్వాములు ఈ సందర్భంగా ఆలపించిన భక్తిపాటలు అందరినీ విశేషంగా అలరించాయి. స్థానిక ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, డిసిసిబి చైర్మన్ వేచలపు వెంకట చిన రామునాయుడు, ఎంపిపి, జడ్పీటీసీలు దొగ్గసత్య వంతుడు, ఎస్.అప్పారావు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వైసిపి నాయకులు కార్యకర్తలు అబిమానులు అదిక సంఖ్యలో తరలి వచ్చి అయ్యప్ప అంబలం పూజను తిలకించారు. పూజా కార్యక్రమాలు ముగిసిన అనంతరం భక్తులందరికీ అల్పాహారం సమకూర్చారు.

## రుచికరమైన భోజనం అందించాలి!



రామభద్రపురం, అక్టోబర్ 27 ప్రభాతవార్త : మండల కేంద్రంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం అంది స్తున్న మద్యాహ్న భోజనాన్ని పంచా యతీ ఇఒ సుప్రియ, వైస్‌చైర్మన్ చింతల రామకృష్ణ పరిశీలించారు. మెనూ సక్ర మంగా అందిస్తున్నట్లు చూసి తెలుసుకు న్నారు. తాగునీరు బాగానే అందుతుందా అని పిల్లలను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసు కున్నారు. నిర్వాకులకు సిబ్బందికి సకాలంలో బిల్లులు గౌరవ వేతనం అందుందా అని అడిగారు. విద్యార్థులకు రుచి, శుచి బోజనం అందించాలని సూచించారు.

## చిన్న శ్రీనును సత్కరించిన గరివిడి వైకాపా నేతలు



గరివిడి, అక్టోబర్ 27 ప్రభాతవార్త : రెడ్‌క్రాస్ సంస్థ అవార్డుకి ఎంపికైన జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుకి గరివిడి మండల వైకాపా నాయకులు గురువారం దుశ్శాలువతో ఘనంగా సత్కరిం చారు. జడ్పీ కార్యాలయంలో గరివిడి మండల ఎంపిపి మీసాల విజయలక్ష్మి భర్త మాజీ ఎ.ఎం.సి చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, సొసైటీ అద్యక్షులు లెంక శ్రీరాములునాయుడు, యడ్ల అప్పారావు, ఎలకల అప్పలనాయుడు, వైస్ ఎంపిపి జి.వి.శ్రీరాములనాయుడు తదితరులు చిన్న శ్రీనుని సత్కరించి సేవల్ని కొనియాడారు. జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుని జెఆర్‌సి కనస్ట్రక్షన్స్ అదినేత, వైకాపా నేత జగదీశ్వరరావు, తదితరులు కలిసి శుభకాంక్షలు తెలిపారు.

## శివాలయానికి వెండి నాగాభరణం వితరణ



నెల్లిమర్ల, అక్టోబరు 27 ప్రభాతవార్త : స్థానిక వేణుగోపాలపురం డైట్ కాలనీలోని ఆలయంలోని శివునికి జరజాపుపేట దాట్ల హోమ్స్‌లో నివసిస్తున్న న్యాయవాది కొత్తూరు లిల్లీ అలియాస్ కళ్యాణి సుమారు 650 గ్రాముల వెండితో తయారు చేసిన వెండి నాగాభరణాన్ని శ్రీరామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు తిరుమలరాజు జగన్నాధరాజు గుర వారం ఆ ఆలయ అర్చకునికి అందజేశారు. అనంతరం ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆకిరి రామచంద్రరావు దంపతులు, పిల్లల వాసుదేవరావు దంపతులు పాల్గొన్నారు.

## తుమ్రావల్లి క్యారంగి పంచాయతీల్లో గడపగడపకు కార్యక్రమం



పాచిపెంట, అక్టోబర్ 27 ప్రభాతవార్త : మండలంలో ఏజెన్సీ గిరిజన పంచాయతీలైన తుమ్మరావుపల్లి, క్యారంగి పంచాయతీల్లో డిప్యుటీ సిఎం రాజన్నదొర ఆధ్వర్యంలో గురువారం గడపగడప కార్యక్రమం జరిగింది. ప్రతి ఇంటికి వెళ్ళి సంక్షేమ ఫలాలను వివరాలను ప్రజలకు తెలియజేశారు. ఈయన వెంట జడ్పీవైస్ చైర్మన్ కొర్రజన్ని సింహచలం, మండలపరిషత్ ఉపాద్యక్షులు రవీంద్ర, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు టి.గౌరీశ్వరరావు, ఎంపిడిఒ లక్ష్మికాంత్, కేరింగి సర్పంచ్ లచ్చయ్య, కొటికిపెంట సర్పంచ్ అప్పలనాయుడు, గిరిజన సర్పంచ్‌లు కార్యకర్తలు సచివాలయ సిబ్బంది సిఆర్పీఎఫ్ పోలీసులు పలువురు పాల్గొన్నారు.

## ఇ-క్రాప్ట్ నమోదులో లోపాలు ఉంటే చర్యలు తప్పవు



గరుగుబిల్లి, అక్టోబర్ 27 ప్రభాతవార్త : ఈ ఏడాది ఖరీఫ్ చేయడానికి సంబందించి ఇటీవల చేపట్టిన ఇ-క్రాప్ నమోదుకు సంబందించి ఏమైనా లోపాలుంటే చర్యలు తప్పవని పార్వతీపురం రెవెన్యూ డివిజనల్ అధికారిణి కె.హేమలత అన్నారు. గరుగుబిల్లి మండల పరిధిలోని తోటపల్లికి అరటి పంట ఇక్రాప్ నమోదును గురువారం ఆమె పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ గతంలో ఇక్రాప్ నమోదుకు సంబందించి కొంత మేర తప్పిదాలు జరిగాయన్నారు. రైతులు చేసిన పంటల వివరాలను మాత్రమే నమోదు చేయాలన్నారు.

## వరి పంటను క్షేత్రపరిశీలన చేసిన ఎఒ



బాడంగి, అక్టోబర్ 27 ప్రభాతవార్త : మండల వ్యవసాయాధికారి కె.శిరీష క్షేత్రపరిశీలన చేసి వరి పంటలో ప్రస్తుతం ఉన్న మానిపండు తెగులు, పాముపొడ తెగులు ఉన్నాయని వాటి నివారణకు సేంద్రీన విదానంలో కషా యాలతో వాటిని అదుపు చేయాలని కోరారు. డాక్టర్ వైఎస్సార్ పొలంబడి ప్లాట్స్ అయిన వెన్నల జయలక్ష్మి పొలంలో దాన్య కాషాయం తయారు చేసి పొలంలో వరి పంట మీద పిచికారి చేయించారు. ఈ కార్యక్రమంలో విఎఎ జయలక్ష్మి, ఐసిఆర్‌పి పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికపై అవగాహన సదస్సు



కొత్తవలస, అక్టోబర్ 27 ప్రభాతవార్త : కొత్తవలస మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశం, ఎమ్మెల్సీ ఎలక్షన్‌పై అవగాహన సదస్సు ఎస్.కోట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోళ్ళ బాలాజీ అప్పల రాంప్రసాద్, ఆధ్వర్యంలో మండల పార్టీ అద్యక్షులు గొరపల్లి రాము అద్యక్ష తన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టిడిపి తెలుగుదేశంపార్టీ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీగా ప్రతిపాదించిన గాదు చిన్న కుమారిలక్ష్మి మాట్లాడుతూ వచ్చే ఏడాది మార్చిలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎన్నికల కోసం పట్టభద్రులందరూ తమ ఓటును నమోదు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం నిరుద్యోగులకు సరైన ఉద్యోగం అవకాశాలు కల్పించడంలో విఫలమైందని విమర్శించారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ పొలమరశెట్టి శ్రీను, విశాఖ టిడిపి పార్లమెంటు కమిటీ ఉపాద్యక్షులు పొలమర శెట్టి జగ్గరావుకి సన్మానం అబినందలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పట్టభద్రుల, టిడిపి కొత్తవలస మండల పార్టీ అద్యక్షులు గొరపల్లిరాము, మండల ప్రదాన కార్యదర్శి కనకల శివ, టిడిపి మండల మాజీ ప్రదాన కార్యదర్శి నక్కరాజు చినరాము, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమం కోసమే ప్రభుత్వ పథకాలు



బొబ్బిలి, అక్టోబర్ 27 ప్రభాతవార్త : పేద ప్రజల సంక్షేమం కొరకే ప్రభు త్వ సంక్షేమ పథకాలు అని శంబంగి వెంకట చినప్పలనాయుడు అన్నారు. గురువారం స్థానిక 7వవార్డు, 13వ వార్డులలో గడపగడపకు మన ప్రభు త్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతీ ఇంటికి తిరుగుతూ మీకు ప్రభుత్వం పెట్టిన సంఓఏమ పథకాలు అందుతున్నాయా లేవాలని అడిగి తెలుసు కొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ విద్యాదీవెన, ఆరోగ్యశ్రీ, అమ్మఒడి వంటి పథకాలు అందుతున్నాయంటే మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి పరిపాలన ధక్షతకు నిధర్శినం అన్నారు. ప్రజల అవసరాలకు తగ్గట్టుగ అందజేస్తున్న మన ప్రభ్వుం మన యొక్క సపోర్టుఎల్లావేళలు ఉండాలని అన్నారు. ఈకార్యక్రమంలో శంబంగి సోదరుడు శంబంగి వేణుగోపాలనాయుడు, మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణ, చెలికాని మురళీకృష్ణ, గొలగాని రమాదేవి, మున్సిపల్ కమీషనర్ ఎస్ శ్రీనివాసరావు సిబ్బంది పాల్గొన్నారు.

## మూడు రాజధానులు వద్దు.. అమరావతి ముద్దు



కురుపాం, అక్టోబర్ 27 ప్రభాతవార్త : మూడు రాజధానులు వద్దు అమరావతి ముద్దు అంటూ తెలుగుదేశం నాయకులు కరపత్రాలు గురువారం పంపిణీ చేశారు. కురుపాంలో మండల తెలుగుదేశం పార్టీ ఆద్వర్యంలో పురవీదిలలో, వారపు సంతలో పలు ప్రభుత్వ కార్యాలయాలలో అమరావతి రాజదాని ఉండాలని నినాదాలు చేసుకుంటూ కరపత్రాలు ప్రతి ఒక్కరికీ అందించి వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ కలిశెట్టి కొండయ్య, రాష్ట్ర తెలుగు యువత కన్వీనర్ కోలా రంజిత్‌కుమార్, రాష్ట్ర మీడియా అదికార ప్రతినిధి సుకేష్‌చంద్రపండా, మండల నాయకులు శ్రీనివాసరావు, రమేష్, చంటి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీని ఎమ్మెల్యే చేయడమే మా ఆకాంక్ష



విజయనగరం (ప్రభాత వార్త) : బీసీలు అధికంగా ఉన్న విజయనగరం నియోజకవర్గంలో బీసీ కులానికి చెందిన వ్యక్తిని ఎమ్మెల్యే చేయడమే మా ఆకాంక్ష, ధ్యేయమని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పిల్లా విజయ్‌కుమార్, యువజన విభాగం రాష్ట్ర నాయకులు అవనాపు విజయ్ స్పష్టం చేశారు. అవనాపు స్వగృహంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బీసీలు సంఖ్యను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ ప్రజా ప్రతినిధులతో విజయవాడలో ఆత్మీయ సభను ఏర్పాటు చేయడంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో బీసీలు సదస్సును ఏర్పాటు చేసేందుకు సీఎం జగన్ నిర్ణయించడం శుభ పరిణామమన్నారు. బీసీలు అధిక సంఖ్యలో ఉన్న విజయనగరం నియోజకవర్గ స్థానాన్ని బీసీలకు కేటాయిస్తే తప్పకుండా గెలుస్తారని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్లు గాడు అప్పారావు, పొట్నూరు వెంకట్రావు, వైఎస్ఆర్ పార్టీ నాయకులు రౌతు శ్రీనివాసరావు (చంటి), కంది అప్పారావు, నాయకలు జాకీర్, రజక సంఘం నాయకులు గుమ్మడి సూర్యనారాయణ, రజక సంఘం నాయకులు రామేశ్వరం అప్పారావు పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years
శుక్రవారం, 28 అక్టోబర్ 2022

## ప్రాధాన్యత భవన నిర్మాణాలపై దృష్టి



పార్వతీపురం, అక్టోబర్ 27 ప్రభాతవార్త : ప్రాధాన్యత భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివ్వేది జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. జగనన్న భూహక్కు, ప్రాధాన్యత భవనాలు, ఉపాధిహామీ పనులు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో ఆయన గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పారిశుద్ధ్యం, శానిటేషన్ పనులపై దృష్టిసారించాలన్నారు. ఉన్నతాదికారులు గ్రామ సచివాలయాలను తరుచూ తనిఖీ చేయాలన్నారు. సచివాలయాలలో ఉన్న రెవెన్యూ సర్వే, పంచాయతీరాజ్ సహాయకులు ఆర్ఒఆర్ ప్రక్రియ తక్షణమే ప్రారంభించాలన్నారు. గ్రామాలలో సర్వే నిర్వహించి చెరువులు, రోడ్లు, ప్రభుత్వ భూములను గుర్తించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్ కోన శశిధర్ ఆదేశించారు. సర్వే బృందాలలో గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయి రెవెన్యూ సర్వే, పంచాయతీరాజ్ అధికారులు ఉంటారన్నారు. ప్రాధాన్యత భవన నిర్మాణాలపై దృష్టి సారించాలన్నారు. ఇన్‌చార్జి లెక్టర్ ఒ.ఆనంద్ మాట్లాడుతూ జిల్లాలో భవనాలన్నీ నిర్మాణాలు ప్రారంభించినట్లు చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి బి.జగన్నాథరావు, డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ పి.కిరణ్ కుమార్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజనీరింగ్ అధికారి, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్, గ్రామ, వార్డు సచివాలయాల సమన్వయ అధికారి, జిల్లా గ్రామ పంచాయతీ అదికారి, తదితరులు పాల్గొన్నారు.

## ఓవర్ హెడ్ ట్యాంకులను పరిశీలించిన హెల్త్ ఆఫీసర్

### - వార్తకు స్పందన



విజయనగరం కార్పొరేషన్ (ప్రభాత వార్త) : నగరంలోని మంచినీటి సరఫరా జరుగు తున్న ఓవర్‌హెడ్ ట్యాంకులను గురువారం నగర పాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ డా.కె.వి.ఎస్. సత్య నారాయణ తనిఖీ చేశారు. 'అపారిశుద్ధ్యం విలయతాండవం-ప్రబలుతున్న అంటువ్యాధులు' అనే శీర్షికతో గురువారం వార్తలో వచ్చిన వార్తకు ఆయన స్పందించారు. కొత్తపేట, గాజులరేగ వాటర్ ట్యాంకులను పరిశీలించి, క్లోరినేషన్ ప్రక్రియ పకడ్బందీగా జరపాలని ఇంజనీరింగ్ సిబ్బందికి నిర్దేశించారు. వార్డు ఎనిమిటి సెక్రటరీలు, శానిటేషన్ సెక్రటరీలను క్లోరినేషన్ టెస్టింగ్ సమాచారాన్ని అడిగి తెలుసు కున్నారు. రోజువారీ క్లోరినేషన్ పరీక్షలు, క్లోరినేషన్ శాతం నమోదు రిజిస్ట్రర్‌ను తనిఖీ చేశారు. అదేవిధంగా నగరంలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు లావేటి బాలకృష్ణ, కర్రోతు రవిశేఖరనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## హత్యకేసు నిందితుడు అరెస్టు




విజయనగరం (ప్రభాత వార్త) : పట్టణంలోని కె.ఎల్.పురానికి చెందిన టి.నవీన్ హత్యకేసు సంబంధించి నిందితుడు బ్రాహ్మజీని అరెస్టు చేసినట్లు ఇన్‌ఛార్జి డిఎస్‌పి కె.త్రినాధ తెలిపారు. ద్వారపూడి రైల్వేట్రాక్ సమీపంలో తన కుమారుడు చనిపోయాడని మృతిడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. దీనిపై దర్యాప్తు నిర్వహించేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసామని ఈమేరకు బొద్దూరు బ్రహ్మజీ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టామన్నారు. విచారణలో నిందితుడు బ్రహ్మజీ నవీన్‌ను హత్య చేసినట్లు అంగీకరించాడని తెలిపారు. ఈ సమావేశంలో వన్‌టౌన్ సిఐ వెంకటరావు, ఎస్‌ఐలు అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇ-క్రాప్‌లో తప్పులు తడకలు ఉండరాదు!



గజపతినగరం, అక్టోబర్ 27 ప్రభాతవార్త : పంటల ఇ-క్రాప్‌లో తప్పులు తడకలు ఉండరాదని బొబ్బిలి రెవెన్యూ డివిజనల్ అధికారి శేషశైలజ అన్నారు. గురువారం గజపతినగరం పంచాయతీ శివారు ఎం.వెంకటాపురం గ్రామంలో జరిగిన ఇక్రాప్ విదానాన్ని ఆర్డీఒ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముగ్గురు రైతులు పంటల నమోదులో తప్పులు దొర్లినట్లు గుర్తించారు. ఈ మేరకు వాటిని రద్దు చేశారు. మళ్లీ సక్రమంగా నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ మరడాన అరుణకుమారి, మండల సర్వేయర్ భవాని, గ్రామ రెవెన్యూ అధికారి శ్రీరామమూర్తి, గ్రామ వ్యవసాయ సహాయకురాలు వాసవి తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలు



మెరకముడిదాం, అక్టోబర్ 27 ప్రభాతవార్త : తమ ప్రభుత్వ పాలనలో అర్హులైన ప్రతి ఒక్క లబ్దిదారునికి పార్టీలకతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథక ఫలాలు అందుతున్నాయని జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండలంలో యాడిక గ్రామంలో గడపగడప కార్యక్రమం జరిగింది. ఈ సందరర్భంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయా? లేదా? అని ప్రజలను నాయకులు అడిగి తెలుసుకున్నారు. తమ ప్రభుత్వ పేదల పక్షపాతిగా రైతుల పక్షపాతిగా ఉండటం చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్నాయని అన్నారు. అమరావతి రైతుల పాదయాత్ర ముగింపు ప్రతిపక్షాలకు ఓ చక్కని గుణపాఠమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు తాడ్డి కృష్ణవేణి, మండల నాయకులు తాడ్డి వేణుగోపాలరావు, కోట్ల విశ్వేశ్వరరావు, శిరివూరి రమణ రాజు, బొత్స మోహనరావు, కోట్ల మోతీలాల్ ఎంపిడిఒ రామకృష్ణ, తహాశీల్దార్ రత్న కుమార్, సర్పంచ్ బొత్స పార్వతి, ఎంపిటిసి చిరంజీవినాయుడు, సర్పంచ్‌లు ఎంపిటిసిలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గొడవర్తి దీప్తికి ఆంధ్రా యూనివర్సిటీ డాక్టరేట్

అల్లిపురం, అక్టోబర్ 27 ప్రభాతవార్త




ఆంధ్రవిశ్వవిద్యాలయం నుంచి కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగ పరిశోధకురాలు గొడవర్తి దీప్తి వర్సిటీ డాక్టరేట్ లభించింది. కంప్యూటర్ సైన్స్ అండ సిస్టమ్స్ ఇంజనీరింగ్ అసోసియేట్ ప్రొఫెసర్ ఏ మేరి సౌజన్య పర్యవేక్షణలో ట్రాన్స్ఫర్ లెర్నింగ్ అండ్ ఇంప్రూవ్డ్ డీప్ లెర్నింగ్ టెక్నిక్స్ ఫర్ ఎఫిషియంట్ ఎక్స్ట్రాక్షన్ ఆఫ్ ఆన్సర్స్ ఇన్ క్వశ్చన్ ఆన్సరింగ్ సిస్టమ్స్ అనే అంశంపై పరిశోధన చేసినందుకుగాను దీప్తిగొడవర్తికి డాక్టరేట్ లభించింది. ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య పివిజిడి ప్రసాద్‌రెడ్డి తన కార్యాలయంలో గొడవర్తి దీప్తి డాక్టరేట్ ఉత్తర్వులు అందజేసి అభినందించారు.

## ప్రతిభకు ప్రోత్సాహం ప్రశంసనీయం

**-వైజాగ్ జర్నలిస్ట్ ఫోరం అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు**

**-పాత్రికేయుల సమస్యలకు త్వరలోనే పరిష్కారం**

అల్లిపురం, అక్టోబర్ 27, ప్రభాతవార్త



వైజాగ్ జర్నలిస్టుల ఫోరం ఈ నెల 30న ఏయూ వైవి ఎస్ మూర్తి ఆడిటోరియం వేదికగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ప్రతిభకు ప్రోత్సాహం కార్యక్రమం ప్రశంసనీయమని ఉత్తరాంధ్ర జిల్లాల వైకాపా సమన్వయకర్త టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి కొనియాడారు. గురువారం ఇక్కడ వుడా బాలల ప్రాం గణంలో విజేఎఫ్ ప్రతిభకు ప్రోత్సాహం గోడ పత్రికను సబ్బారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ అవార్డు గ్రహీతలందరికీ తన శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. పాత్రికేయుల పిల్లలకు 150మందికి ఉపకారవేతనాలు పంపిణీ చేయడం అభినందనీయ మన్నారు. జర్నలిస్టుల పెండింగ్ సమస్యలను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరలో పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఇప్పటికే ఆ దిశగా ముఖ్యమంత్రి ముందుకు సాగుతు న్నట్లు చెప్పారు. త్వరలోనేఏ అన్ని సమస్యలకు సానుకూల పరిష్కారం లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మీడియా అవార్డుల కమిటీ చైర్మన్ ఆర్ నాగరాజు పట్నాయక్‌లు జర్నలిస్టులు అవార్డులు, ఉపకారవేతనాలు సంస్కృతిక కార్యక్ర మాలు జర్నలిస్టులకు సంబంధించిన పెండింగ్ అంశాలను సుబ్బారెడ్డి కి విపుల ముగా వివరించారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ మల్లికార్జున ఎంపీలు సత్యవతి, ఎంవీవీ సత్యనారాయణ, గ్రేటర్ కమి షనర్ రాజుబాబు, నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు, ఎమ్మెల్యేలు, డిప్యూటీ మేయర్‌లు జియ్యాని శ్రీధర్ కటుమూరి సతీస్, ఫ్లోర్ లీడర్ బానాల శ్రీనివాసరావు, కార్పొరేటర్‌లు కేబుల్ మూర్తి, కందుల నాగ రాజు, ఇతర ఉన్నతాధికారులు, ఫోరమ్ కార్యవర్గ సభ్యులు ఎంఎస ఆర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసంపత్ వినాయగర్ దేవాలయం హుండీ లెక్కింపు

అల్లిపురం, అక్టోబర్ 27, ప్రభాతవార్త



శ్రీ సంపత్ వినాయగర్ దేవా లయం యొక్క హుండీ లెక్కింపు కార్యక్రమం గురవారం నాడు నిర్వహించారు. 26 రోజులకు గాను 17లక్షల 53వేల 034 రూపాయలు, గాను, బంగారం 9గ్రాముల 550మిల్లిగ్రాములు గాను, వెండి 138గ్రాములుగా ను, యుఎస్ఏ డాలర్స్-26, సింగపూర్ డాలర్‌లు-02, ఆస్ట్రేలియా 100 డాలర్లుగాను, కత్తర్ రియాల్స్-51, సౌధి రియాల్స్-5, మాల్‌డీవ్స్ రియాల్స్-5, చెక్కుస్ -111 వచ్చినట్లు ఆలయ ఫౌండర్ ఫ్యామిలి మెంబర్ అయిన టిఆర్ చోళన్ తెలిపారు. ఈ హుండీ లెక్కింపునకు శివజ్యోతి, శ్రీ వెంకటేశ్వర సేవా సంఘం సభ్యులు దేవాదాయ ధర్మాదాయ శాఖ తనిఖీ దారులుగా వి వసంతకుమార్ వచ్చారు.దేవాలయం సిబ్బంది జి గోవిందరెడ్డి, డిఎస్ ప్రసాద్, ఈ అప్పలరాజు, భక్తులు, బ్యాంక్ ఆఫ్ ఇండియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముడసర్లోవ పార్కును సందర్శించిన మేయర్

**పర్యాటకులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయండి**

ఆరిలోవ, అక్టోబర్ 27, ప్రభాతవార్త



వందేళ్ల చరిత్రగల ముడసర్లోవ పార్కును అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో పార్కులో పిల్లల ఆట పరికరాలు, మొబైల్ టాయిలెట్స్, పారిశుద్ధ్యం నిర్వహణ, ఎక్కడికక్కడే తాగునీరు ఏర్పాటు చేసినట్లు నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి అన్నారు. ఈమేరకు గురువారం పార్కులో జరుగుతున్న అభివృద్ధి పనులను మేయర్ పరిశీలించారు. కార్తీకమాసం సందర్భంగా ముడసర్లోవ పార్కులో పిక్నిక్ సందడి మొదలవుతున్న తరుణంలో సందర్శికులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా మౌలిక సదుపాయాలతో ఆహ్లాదకరమైన వాతావరణం అందిం చాలన్నారు. చిన్నారుల ఆట పరికరాలు ఏర్పాటుకు 23 లక్షలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, అదేవిధంగా 2 కోట్ల రూపాయిలతో త్వరలో రాక్ పార్కు అభివృద్ధికి శ్రీకారం చుట్టునున్నట్లు తెలిపారు.



**పార్కులో విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయండి... మేయర్‌కు కార్పొరేటర్ వినతి**

పార్కులో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసిన విద్యుత్ లైట్లు మాత్రం లేవని, ఎన్నిసార్లు విద్యుత్ అధికారులకు పిర్యాధి చేసిన పట్టించుకోలేదని, ముఖ్యంగా పార్కులో విద్యుత్ లైట్లు లేకపోవడంతో పాములు బెడద ఎక్కువుతుందని మేయర్‌కు తెలియజేశారు. దీనికి మేయర్ సానూకూలంగా స్పందించి పార్కులో విద్యుత్ లైట్లు ఏర్పాటుకు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీవీయంసీ ఈఈ ప్రసాద్, ఏఈ సురేష్, స్ట్రీట్ లైట్స్ ఏఈ స్రవంతి, వార్డు అధ్యక్షులు కెల్ల సత్యనారాయణ, వైకాపా నాయకులు బి.వెంకటరెడ్డి, పిల్లి వీర్రాజు, కనకరాజు, రొంగళి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ డాక్టర్ కార్యక్రమం విజయవంతం

పరవాడ, అక్టోబర్ 27, ప్రభాతవార్త



కుటుంభ డాక్టర్ కార్యక్రమం విజయ వంతంగా నిర్వహింప బడుతోందని భరిణికం సర్పంచ్ పెదిశెట్టి పూజ శేఖర్ అన్నారు. గురువారం పరవాడ పిహెచ్‌సి వైద్య సిబ్బంది సహాయంతో ఫ్యామిలి ఫిజీషియన్ శిభిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 75 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులు ఉచితంగా ఆందజేసారు. భరిణికం గ్రామంలో ప్రజలు ఫ్యామిలి ఫిజీషియన్ ను ఉపయెగించుకోవాలని సర్పంచ్ పూజ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూజ శేఖర్‌తో పాటు కార్యదర్శి జానకేశ్వరబాబు, డాక్టర్ సిహెచ్ షాలోమ్, వైద్య సిబ్బంది నాయుడు, లోవ కుమారి, వరలక్ష్మి, ఆంగనవాడి టీచర్ రామలక్ష్మి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశాఖ పశ్చిమ నియోజకవర్గం శుక్రవారం షెడ్యూల్ వివరాలు

**-సిసి లైన్స్, డ్రైనేజీ నిర్మాణం కొరకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొననున్న ఆడారి ఆనంద్‌కుమార్**







అల్లిపురం, అక్టోబర్ 27, ప్రభాతవార్త

56వ వార్డు నందు విశాఖ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి ముఖ్యఅతిధిగా గవర కంచరపాలెం నందు 20 లక్షల రూపాయలు విలువైన సిసి లైన్స్, డ్రైనేజీ నిర్మాణం కొరకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నారు. మధ్యాహ్నాం 57వ వార్డు నందు ముర్రు వాణి నానాజీ ఆధ్వర్యంలో జీవీఎంసీ మేయర్ గొలగాని హరివెంకటకుమారి ఆధ్వర్యంలో తుమ్మడ పాలెం ఆశవానిపాలెం, భవాని గార్డెన్స్, సుభాష్ నగర్, గణేష్‌నగర్ నందు సుమారు 70లక్ష రూపాయలు విలువైన సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం కొరకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్న కార్యక్రమాలు సాయంత్రం కార్పొరేటర్ స్థాయి సంఘ సభ్యులు పివి సురేష్ ఆధ్వర్యంలో 60వ వార్డు వుడా కాలనీ సచివాలయం నందు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలోనూ పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం పరిధిలో గల కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, స్టేట్ జిల్లా, సిటీ సంఘాల సభ్యులు, అనుబంధ సంఘాల సభ్యులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు, మహిళలు, యువత తదితరులు హాజరవుతారని తెలిపారు.

## వైసీపీ భూ కుంభకోణాలను బయటపెడుతున్నందుకే జనసేన అక్రమ అరెస్టులు

**కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్**

అల్లిపురం, అక్టోబర్ 27, ప్రభాతవార్త



విశాఖ వైసీపీ నాయకుల భూ కుంభకోణాలను బయటపెడుతున్నందుకే జనసేన నాయకులపై కుక్రట పన్ని, అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించారని ఆపార్టీ కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ఆరోపించారు. ఈ మేరకు గురువారం ఒక హోటల్ నందు విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ విశాఖలోని భూ కుంభకోణాలపై సిట్టింగ్ జడ్జిచే విచారణ చేసి, సిట్ నివేదిక బయటపెట్టాలని డిమాండ్ చేశారు. పవన్‌కళ్యాణ్ పర్యటన ముందుగానే ఖరారు అయిందని షెడ్యూల్ పోలీసులకు ఇవ్వడం జరిగిందని భద్రత కల్పించడంలో ప్రభుత్వం వైఫల్యం పొంది తమ నాయకుని ప్రజల ఆదరణ చూడలేక తప్పుడు కేసులు పెట్టారని మండి పడ్డారు. విశాఖ గర్జన తుస్సుమనడంతో ఓర్వలేని వైసీపీ నాయకులు పవన్ ని జనవాణి జరగకుండా అడ్డంకులు సృష్టించారన్నారు. స్వేచ్ఛగా సంచరించే హక్కు రాజ్యాంగం కల్పించిందని అయితే నవోటల్ హోటల్‌లోతమ నాయకుడిని నిర్బంధ్ధఇంచి చూడడానికి వచ్చిన జనసేనికులను ఆన్యాయంగా లరెస్టు చేశారని తెలిపారు. మహిళలను అర్ధరాత్రి ఆదుపులోకి తీసుకోవడం స్టేషన్లో ఉంచడం చేయరాదని సుప్రీం కోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ వైసీపీ ప్రభుత్వం తుంగలోకి తొక్కి జనసే వీర మహిళలను ఆరెస్ట్ చేశారని, ఇదేనా మహిళలకు ఇచ్చే గౌరవం అంటూ ఆయన ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై వైసీపీ భూ దోపిడిపై ప్రశ్నిస్తే అరెస్టులు, అక్రమ కేసులు వేధింపులు, భయభ్రాంతులకు గురిచేస్తున్నారని చెప్పారు. సంఘటనలో లేని తనపై ఆదనంగా రెండు కేసులు పెట్టారాన్నారు. రుషికొండ, దసపల్లా హయగ్రీవ భూముల కుంభకోణాలను బయట పెట్టినందుకవ వైసీపీ నేతులు ప్రభుత్వం కక్ష సాదింపు చర్యలుకు పాల్పడుతున్నారు. జీవీఎంసీకి రావలసిన వందల కోట్ల రూపాలయను వైసీపీ కార్పొరేటర్లు దోచుకుంటున్నారని, మొండిబకాయల పన్నులను వసూలు చేయడం లేదని తెలిపారు. పైగా పన్నుల భారంతో విశాఖ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. పరిపాలన రాజధాని పేరుతో వైసీపీ నేతలు విశాఖలో భూ దోపిడీకి పాల్పడుతున్నారన్నారు. జిల్లా కలెక్టర్ జీవీఎంసీ కమిషనర్ దసపల్లా, రుషికొండ, హయగ్రీవ భూములను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. పవన్‌కళ్యాణ్‌ని చూసి వైసీపీ నేతలు భయపడుతున్నారని అందుకునే నిర్బందాన్ని ప్రమెగించారన్నారు. అక్రమ అరెస్టులు, కేసులకు, నిర్భంధానికి లొంగే ప్రసక్తే లేదని ప్రజా సమస్యలపై వైకాపా భూదోపిడిపై చట్టపరమైన పోరాటం చేస్తామని చిత్తశుద్ధి ఉంటే జనసైనికులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరారు. త్వరలోనే జనవాణి కార్యక్రమాన్ని పెట్టి సమస్యలపై ప్రజల నుండి ఫిర్యాధులు తీసుకుని పవన్‌కళ్యాణ్ సమస్యల పరిష్కారానికి పోరాడుతారని ఆయన తెలిపారు. జనసేనలోకి చేరి కేవలం నెల రోజులు అయిన తనను కూడా 9మంది నాయకుల్లో కలిపి అరెస్టు చేశారన్నారు. అర్ధరాత్రి సమయంలో తన ఇంటికి ఏసీపీ, ఇద్దరు ఎస్ఐలు, కానిస్టేబుల్ వచ్చి సుప్రీకోర్టు ఆదేశాలను బేఖాతర్ చేస్తూ ఆదుపులోకి తీసుకొని దిశా పోలీస్ స్టేషన్లో నిర్బందించి తర్వాత జైలుకు పంపారన్నారు. జనసేన నాయకులు ఆర్‌కృష్ణ పోతున వెంకట ప్రసాద్, శ్రీనివాస్ పట్నాయక్, పార్టీ రాష్ట్ర రీజనల్ కోఆర్డినేటర్ నాగలక్ష్మి, కళ పాల్గొన్నారు.

## సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రతి ఒక్క గుండెలో కొలువై ఉన్నారు

**-49వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో కె కె రాజు**

అల్లిపురం, అక్టోబర్ 27, ప్రభాతవార్త



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 49వ వార్డు మురళీ నగర్-4 సచివాలయం సత్యానగర్-1, సూర్యనగర్ ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు డిప్యూటీ ఫ్లోర్ లీడర్, 49వ వార్డు కార్పొరేటర్ అల్లు శంకరరావు తో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు ఈసందర్భంగా కె కె రాజు మాట్లా డుతూ సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఒక్క గుండె లో వైయస్ జగన్మోహన్‌రెడ్డి కొలవై ఉన్నారని గత ప్రభుత్వంలో అదికారం కోసం పథకాలు ప్రవేశపెట్టి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని కానీ వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట కోసం ఎన్ని అంఆంతరాలు వచ్చినా ఎదుర్కొని ఈ సంక్షేమ పథకాలను అమలుపరిచారని తెలిపారు. గత ప్రభుత్వం వదిలి వెళ్ళిన అప్పులు, కరోనా మహమ్మారి, ప్రకృతి భీభత్సంను, సైతం తట్టుకొని ప్రజలకు మేలు చేస్తున్న వైయస్ జగన్మోహన్‌రెడ్డి లాంటి మంచి మనసు దూరదృష్టి మరెవ్వరికీ లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్, యాత కార్పొరేషన్ చైర్మన్ పిల్లి సుజాత, డైరెక్టర్లు యన్ రవికుమార్, ఐ రవికుమార్ రాయుడు, శ్రీను, 49వ వార్డు నాయకులు ఢిల్లీ రావు, రవికుమార్, ఆదిరెడ్డి శ్రీను, చంద్రశేఖర్, సరస్వతమ్మ, శ్యామల శకుంతల పావని, శివరామప్రసాద్, సుధాకర్, పిల్లి నాగరాజు, బిశంకర్, నరసింగ్, పాండు, అప్పారావు, కమలకుమారి, వెంకటరావు, సూరిబాబు, శ్రీను, చిన్నారపు, కిషోర్, సీనియర్ నాయకులు అంబటి శైలేష్, చిరంజీవి వసంతల అపాప్పరావు, షేఖ్ బాబ్జి, కర్రిరాము, రామారెడ్డి చిన్నా, గురువౌజి, మల్లిక్ సూర్య, చందురెడ్డి సచివాలయం సిబ్బంది, వాలంటీరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**అనకాపల్లి జిల్లా రాంబిల్లి, వేల్చూరు, గొరపూడి ప్రాంతాలలో**

## గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం

**యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు**

యలమంచిలి, అక్టోబర్ 27, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం గురువారం రాం బిల్లిమండలం వేల్చూరు గొరపూడి అప్పన్నపాలెం, సంతపాలెం, వేల్చూరు గ్రామంలో యలమంచిలి నియోజకవర్గం ఎమ్మెల్యే యు వి రమణమూర్తి రాజు (కన్నబాబు), మాజీ డిసిసిబి చైర్మన్ యు సుకుమార్‌వర్మ (తేజ) గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రతి ఇంటికీ తిరుగుతూ జగనన్న మూడేళ్ల పాలనలో వారి కుటుంబాలకి అందిన లబ్ది గురించి వివరించారు. గ్రామ ప్రజలు ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాల ద్వారా సంతృప్తిగా ఉన్నామని తెలియజేశారు. గ్రామంలో కొంతమంది ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన పలు సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవలని ఆధికారులను ఆదేశించారు. ఈసమయంలో అటుగా ప్రభుత్వ పాఠశాలలకు వెళు_న్న విద్యార్థులను స్కూల్లో భోజన సదుపాయం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వెనుక ముందు ఎవరూ లేక అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధుడుకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమం అనంతరం వాలంటీర్లకు సచివాలయం సిబ్బందికి ఏర్పాటు చేసిన సమావేశంలో వాలంటీర్ల పనితీరును అభినందిస్తూ ఎమ్మెల్యే కన్నబాబురాజు సొంతనిధులతో వాటర్ ఫ్రూఫ్ బాగ్స్‌ను యువనాయకులు తేజ చేతుల మీదుగా వాలంటీర్లకు అందజేశారు. ఈకార్యక్రమంలో యలమంచిలి నియోజకవర్గం ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## విజిటర్స్ మానిటరింగ్ సిస్టం ప్రారంభించిన జిల్లా ఎస్పీ ఎంఎస్ గౌతమిశాలి

**-సీజ్ చేసిన బాణసంచాను త్వరితగతిన ధ్వంసం చేయాలి**




అనకాపల్లి, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో నెలవారి నేరా సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్తాల ఎస్పీ ఎంఎస్ గౌతమి శాలి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తీవ్రమైన సాధారణ పెండింగ్ కేలసుల దర్యాప్తును సమీక్షించి, త్వరితగతిన దార్యాప్తు చేసి పెండింగ్ కేసులు తగ్గించాలని అధికారులకు సూచనలు ఇచ్చారు. జిల్లా నందు హోటల్స్, లాడ్జిస్ వివిధ రకాల పనుల నిమిత్తం ఇతర రాష్ట్రా జిల్లా తదితర ప్రాంతాల నుంచి వచ్చే వ్యక్తులు వివరాలను విజిటర్స్ మోనిటరింగ్ సిస్టం యాప్‌లో నమోదు చేయటం ద్వారా అసాంఘిక వ్యక్తుల కదలికలను గమనించేందుకు నేరానలు అరికట్టేందుకు, వారిపై నిఘా పెటేటందుకు విజటర్స్ మోనిటరింగ్ సిస్టం గురువారం ప్రారంభించారు. బాలబాలికలు, మహిళలకు సంబంధించిన కేసులలో పోలీస్ స్టేషన్ పరిధి సంబంధం లేకుండా జీరో ఎఫ్.ఐ ఆర్ నమోదు చేసి తక్షణమే సంబంధిత పోలీసు స్టేషన్ కు ఫోన్ ద్వారా తెలియజేసి, 24గంటలలో ఆ పోలీస్ స్టేషన్‌కు కేసును ట్రాన్స్ఫర్ చేసి సంబంధిత అధికారి బాధితులకు న్యాయం జరిగే విధంగా అప్రమత్తం చేయాలన్నారు.సీజ్ చేసి బాణసంచాను కోర్టు అనుమతి తో పోలీసు స్టేషన్లో ఉంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున త్వరితగతిన బాణసంచాను ధ్వంసం చేయాలన్నారు. గంజాయి, ఇసుక, జూదం గ్రావెల్, పిడిఎస్ రైస్ తదితర కేసులు నమోదు సమయంలో సంబంధిత శాఖల సమన్వయంతో ఎన్ఫోర్స్మెంట్ విస్తృతంగా చేయాలన్నారు. పోలీసు స్టేషన్‌పరిధిలో గల అన్ని దత్తత గ్రామాల కానిస్టేబుళ్ల తరచూ గ్రామాల్లో సందర్శించి ఏ విధమైన తగాదాలు జరుగుతున్నాయో ముందస్తుగా సమాచారం సేకరించాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పాత వివాదాలు శాశ్వతంగా పరిష్కారం అయ్యేవిధంగా క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి వారం మహిళా సంరక్షణ కార్యదర్శులుతో విధిగా సంబంధిత పోలీసు అధికారులు సమావేశం నిర్వహించాలని ప్రజలను చైతన్య పరిచే విధంగా లోన్ యాప్, సైబర్ నేరాలు, దిశ యాప్, ఫోక్సో చట్టం, మహిళల భద్రతకు రక్షణగా నిలిచే చట్టాలు పట్ల అవగాహన కల్పించాలన్నారు. ప్రతిభ కనబర్చిన అధికారులకు ప్రశంసా పత్రాలను అందజేసిన జిల్లా ఎస్పీ సెప్టెంబర్ 2022, యూ.ఐ పెండింగ్ కేసులు తగ్గించినందుకుగాను ఎస్‌హెచ్‌ఓ అనకాపల్లి టౌన్ మోహన్‌రావు, ఎస్‌హెచ్ ఓ అనకాపల్లి ట్రాఫిక్ ఎస్ హెచ్ ఓ శ్రీను, ఎస్సై అనకాపల్లి రూరల్ పిఎస్ నర్సింగ్‌రావు, ఎస్సై కశింకోట పిఎస్ ఆదినారాయణరెడ్డి, అనకాపల్లి రూరల్ సర్కిల్ ఇనె స్పెక్టర్ రవికుమార్ బహిరంగంగా మద్యం సేవిస్తున్న వారిపై కేసలు ఎక్కువ నమోదు చేసిన ఎస్‌హెచ్‌ఓ అనకాపల్లి టౌన్ మోహన్‌రావు, ఎస్‌హెచ్‌ఓ పరవాడ ఈశ్వరరావు, ఎస్‌హెచ్‌ఓ నర్సీపట్నం టౌన్ గణేష్, డ్రంక్ డ్రైవ్ ఎక్కువ కేసలు నమోదు చేసిన ఎస్‌హెచ్‌ఓ అనకాపల్లి ట్రాఫిక శ్రీను పరవాడ పిఎస్ఎస్సైలు సురేష్, మల్లేశ్వరరావు, తేజేశ్వరరావులను జిల్లా ఎస్పీ ఎంఎస్ గౌతమిశాలి అభినందించి ప్రశంసాపత్రాలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (క్రైమ్స్) బి లక్ష్మీనారాయణ, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ బి సునీల్, ఇన్స్పెక్టర్లు నరసింహారావు, చంద్రశేఖర్, లక్ష్మణమూర్తి, అప్పలనాయుడు, ఎస్సైలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## కీటక జనిత వ్యాధులపై అవగాహన



పాడేరు, అక్టోబర్27,(ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు మండలం మినుములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.వి.ప్రవీణ్ కుమార్, జిల్లా మలేరియా కార్యాలయం సబ్ యూనిట్ అధికారి ధనుంజయ్ ఆధ్వర్యంలో గురువారం పాడేరు మండలం సుంద్రుపుట్టు గ్రామంలో కీటక జనిత వ్యాధులపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నీరు నిల్వ ఉండే ప్రదేశాల్లో మంచినీటి కుండీలు, కొబ్బరి బోండాలు, టైర్లు, ప్లాస్టిక్ వస్తువులు లోపల నీరు చేరుకుని ఇందులో ఉండటం మూలంగా దోమలు స్థావరంగా ఏర్పరచు ఏర్పాటుచేసుకుని తన సంతానాన్ని వృద్ధి చేసుకుంటాయి. ఈ క్రమంలో ఆ దోమలు మానవునికి కుట్టడం మూ లంగా ప్రాణాంతకమైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, ఫైలేరియా, మెదడు వాపు వ్యాధి, కాలా జ్వరము మొదలగునవి వ్యాపించి మనిషి యొక్క ప్రాణానికి ప్రమాదం చేకూరుస్తాయి. కావున ప్రజలందరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని ఎవరికైనా అనారోగ్యం సంభవిస్తే స్థానికంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్లి చికిత్స పొందాలని లేదా స్థానికంగా ఉన్నా అంగన్వాడీలను సంప్రదించాలని ప్రైవేటు ఆస్ప త్రికి వెళ్లి డబ్బులు చెల్లించక లేక కష్టాలు పడవద్దని ఆయన ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిబ్బంది సీతారామరాజు, స్థానిక ఆశా వర్కర్లు అంగన్‌వాడీలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్న వలనే అవ్వ - తాతల ముఖాల్లో చిరునవ్వులు

### పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

పాడేరు, అక్టోబర్27, ప్రభాతవార్త



తాను గ్రామాల్లోకి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నప్పుడు అవ్వతాతల ముఖాలు వెలిగిపోవడం చూస్తున్నానని ఓ మనవడిగా జగమోహన్ చేయాల్సిన దాని కంటే ఎక్కువగానే తమకు చేయూతనిస్తున్నారని వారే స్వయంగా చెబుతుంటే ఎంతో ఆనందాన్నిస్తుందని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. పాడేరు మండలం కొత్తాబు, కురిడిమెట్ట, వంపూరు, చీడిమెట్ట, ద్వేవరపల్లి, గబ్బంగి, దాలెంపుట్టు గ్రామాల్లో గురువారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి 230 గడపలను సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రజా సమస్యలు తెలుసుకునే అదృష్టాన్ని కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహాన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే శాసన సభ్యులు స్వయంగా గడప గడపకూ వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకోవడం అరుదని భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకోవడం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేసి ఈ ఆలోచనకు ప్రజల నుంచి నీరాజనాలు అందుతున్నాయని ఇటువంటి సీఎంని తామెప్పుడూ చూడలేదని వారు చెబుతున్నట్టుగా భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో తాము గుర్తించిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్నామని, కొన్ని ఆర్థిక పరమైనవి, దీర్ఘకాలంలో పరిష్కారం లభించేవాటిని మాత్రం పరిష్కరించాలని కలెక్టర్‌కు నివేదిస్తున్నట్టు ఆమె చెప్పారు. గ్రామ సచివాలయం వ్యవస్థ ఏర్పాటుతోనే ప్రజలకు ఉత్తమ పాలన అందుతుందని, కానీ ఇప్పుడు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ద్వారా ఎమ్మెల్యే, ఆయా మండల అధికారులంతా ప్రజల దగ్గరే ఉంటున్నారని అటువంటి పరిస్థితుల్లో సమస్యలు మరింతగా పరిష్కారానికి అవకాశం ఉంటుంది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గొల్లోరి నీలకంఠం, ఎంపీటీసీ దూసూరు సన్యాసిరావు, సీదరి రాంబాబు, వంతల రాంబాబు, కుర్రబోయిన సన్నిబాబు, వనుగు బసవన్నదొర, ఎంపీటీసీలు లకే రామకృష్ణ పాత్రుడు, చిట్టెమ్మ, కుంతూరు నరసింహమూర్తి, సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ సీదరి మంగన్న దొర, సిరగం దశమూర్తి, లకే రామసత్యవతి, ఊర్వశి రాణి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సరస్వతి, కూడా సుశీల తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిపై దాడి చేసిన దుండగులకు కఠినంగా శిక్షించాలి

### ఎఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ కె.రాజశేఖర్

పాడేరు, అక్టోబర్27, ప్రభాతవార్త



పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హెచ్‌ఈసి మొదటి సంవత్సరం చదువుతున్న ఎస్.శ్రీను అనే విద్యార్థిపై ఆయుధాలతో మంగళవారం బయట వ్యక్తులు దాడి చేశారు. ఈ విషయం తెలుసుకున్న ఎఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ కె.రాజశేఖర్ గురువారం కళాశాల విద్యార్థి బాధితుడు శ్రీను వద్దకు వెళ్లి విషయం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కె.రాజశేఖర్ విలేకరులతో మాట్లాడుతూ కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే ఈ సంఘటన జరిగిందన్నారు. తరగతులు జరిగే సమయంలో విద్యార్థులు ఏమి చేస్తున్నారో పసిగట్టలేని పరిస్థితిలో కళాశాల యాజమాన్యం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థినీ, విద్యార్థులకు మరుగుదొడ్లు, వాష్ రూంలు లేక ఆరుబయట వెళ్లాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం, ఐటిడిఏ అధికారులు గిరిజన విద్యార్థిని, విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం చూపుతున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి దాడి చేసిన వ్యక్తిని శిక్షించి శ్రీను అనే వ్యక్తిని న్యాయం చేయాలని పోలీస్ డిపార్ట్మెంట్ వారికి కోరుతున్నామన్నారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి, ఐటిడిఏ అధికారులకు డిమాండ్ చేస్తున్నామన్నారు. విద్యార్థుల సమస్య పరిష్కారం కోసం అన్ని వేళలా ఎఐఎస్ఎఫ్ తోడుగా ఉంటుదన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐద్వా నాయకుల అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం

### అల్లూరి జిల్లా గిరిజన మహిళా సంఘం

పాడేరు, అక్టోబర్27, ప్రభాతవార్త

మహిళల రక్షణ కోసం నిరంతరం పోరాడుతున్న ఐద్వా నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని అల్లూరి జిల్లా గిరిజన మహిళా సంఘం తీవ్రంగా ఖండిస్తుంది. మహిళలపై రోజురోజుకీ హత్యలు అత్యాచారాలు పెరుగుతున్న తరుణంలో వీటిని అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. మహిళల రక్షణ కోసం పోరాడుతున్న ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి పూర్ణిమ జయప్రద సిహెచ్ వరలక్ష్మిను నరసాపురం స్వర్ణాంధ్ర కాలేజీలో ఆడపిల్లలకు జరుగుతున్న హత్యలు అత్యాచారాల గురించి అవగాహన సదస్సు పెడదామని వెళుతున్న రాష్ట్ర నాయకులను రోడ్డు మధ్యలో నర్సాపురం టౌన్ ఎస్సై నడిరోడ్డు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లో బంధించి ఉంచడానికి అల్లూరి జిల్లా గిరిజన మహిళా సంఘం తీవ్రంగా ఖండిస్తుందని ప్రజాస్వామ్య దేశంలో పిల్లలపై జరుగుతున్న అత్యాచారాలను హత్యలను ఎలా మనం దాన్ని అధిగమించాలని అవగాహన కల్పించడం కూడా ఈ ప్రజాస్వామ్య దేశంలో తప్ప ఇలాంటి అచ్చులు అత్యాచారాలు చేసే వారిని జైల్లో పెట్టకుండా విడుదల చేసి దండలు వేసి ఊరేగిస్తారు కానీ అమ్మ పిల్లలకు అవగాహన కల్పించే వారిని మటుకు జైల్లో పెట్టి దండిస్తారని ఇలాంటి ప్రభుత్వాలు ఉన్నంతవరకు స్త్రీలకు పిల్లలకు న్యాయం జరగదని అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని అలాగే నిర్భయ దిశ చట్టాలను ప్రతిష్టంగా అమలు చేయాలని లేకపోతే మహిళలందరూ కలిసి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించడం జరిగిందని అల్లూరి జిల్లా కార్యదర్శి ఎస్ హైమావతి గౌరవ అధ్యక్షులు జయ అధ్యక్షురాలు కౌసల్య జిల్లా కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు.

## గ్రామ స్థాయిలో పంట నమోదు వెరిఫికేషన్

ముంచంగిపుట్టు, అక్టోబర్ 27 ప్రభాతవార్త



ముచింగిపుట్టు మండలంలో కిల గడా, కుజబంగి, కుమడ, దారెల పంచాయితీలకు సంబంధించిన గ్రామాలలో పంట నమోదు చేసిన రైతుల పొలంలో పంట నమోదు వెరిఫికేషన్ అనేది చేపట్టడం జరి గింది. ఇందులో భాగంగా ప్రతీ రైతు గ్రామ స్థాయిలో పంట నమోదు అనేది వ్యవసాయ సహాయకులు ద్వారా చేసుకోవడం జరిగింది. దీనిలో మండల స్థాయిలో వేసిన పంట, సర్వే నెంబర్ వెరిఫై చేసి జిల్లా స్థాయికి రిపోర్ట్ సబ్మిట్ చేయాలని జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేసి యున్నారు. మండలంలో ప్రధానమైన పంటలు ఎకరాలలో వరి-8379, రాగులు-4762, సామలు-748, పసుపు -1375, కందులు-208 సాగు చేస్తున్నారు. రైతులు ఇంకా ఎవరైనా పంట నమోదు చేసూ కాకపోతే సచివాలయంలో రైతుల జాబితా ప్రచురణ చేసిన తరువాత గ్రామ, మండల స్థాయిలో తెలియజేయాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో గ్రామ స్థాయి రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## పారిశుధ్య రిక్షాలు పంపిణీ

మాడుగుల, అక్టోబర్ 27 ప్రభాతవార్త



స్వచ్ఛ సంకల్ప కార్యక్రమంలో భాగంగా నాలుగు మండలానికి 18 పారిశుధ్య రిక్షాలను ప్రభుత్వం మంజూరు చేసింది. వాటిని గురువారం ఎంపీపీ వి.రామధర్మజ అవసరమైన వివిధ గ్రామాలకు పారిశుధ్య పనుల నిమిత్తం పంపిణీ చేశారు. వీటి ద్వారా గ్రామంలో తడి పొడి చెత్త సేకరణ జరుగుతుందని ఆయా పంచాయితీలు ఈ రిక్షాలను సద్వినియోగపరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ మీనా కుమారి జెడ్పిటిసి కే రమణమ్మ గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి, పట్టణ వైసీపీ అధ్యక్షుడు బి.శ్రీనివాసరావు సర్పంచులు కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓటర్ నమోదు పత్రాల పరిశీలన వేగవంతం

ముంచంగిపుట్టు, అక్టోబర్ 27 ప్రభాతవార్త



మండల కేంద్రంలో స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు పత్రాల పరిశీలన వేగవంతం చేస్తూ మండల ఎంపిడిఓ కే.కిరణ్ కుమార్ ముంచంగిపుట్టు మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతల సమక్షంలో అందజేయడం జరిగింది. వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి సీతం రాజు సుధాకర్‌కి మద్దతుగా ప్రతి ఒక్క వైఎస్సార్ కుటుంబ సభ్యులు కృషి చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ, భాగ్యవతి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్, ఎంపీటీసీ, లక్ష్మణరావు, సుబ్బలక్ష్మి, పార్టీ నేతలు, గాసిరామ్, దామోదరం, అప్పారావు, పద్మా రెడ్డి, దేవ, సాధురం, పులిరాజు, పెదబాబు, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య పోస్టులు, సిబ్బందిని వెంటనే భర్తీ చేయాలి

### గిరిజన సంఘం డిమాండ్

ముంచంగిపుట్టు, అక్టోబర్ 27 ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో చికిత్స పొందుతున్న గిరిజన రోగులను పరమర్శించి అందుతున్న వైద్య సేవలు రోగుల నుండి తెలుసుకున్న అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ముంచంగిపుట్టు 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో 6గురు డాక్టర్లు ఉండాల్సి ఉందని కాని ఇద్దరి డాక్టర్లతో నడుస్తుందని 10మంది స్టాఫ్ నర్సులకు 6గురితో హాస్పిటల్ రోగులకు ఏవిధంగా వైద్య సేవలు అందుతాయని ప్రభుత్వాన్ని గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గతంలో హాస్పిటల్ అభివృద్ధి నిధులు ఏడాదికి 12 లక్షలు విడుదల చేసే వారని ఇప్పుడు ఆరు లక్షలు వరకు నిధులు కోత విధించడాన్ని గిరిజన సంఘం తీవ్రంగా ఖండిస్తుందని గతంలో 450 రకాల మందులు హాస్పిటల్‌కు వచ్చేవని ఇప్పుడు కేవలం 130 రకాల మందులు మాత్రమే వస్తున్నాయని ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని ముంచంగిపుట్టు హాస్పిటల్‌లో వైద్యులు, వైద్య సిబ్బంది వెంటనే నియమించాలని హాస్పిటల్‌లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని గిరిజన సంఘం డిమాండ్ చేస్తుందని తెలిపారు. హాస్పిటల్ అభివృద్ధికి నిధులు కోత విధించడాన్ని తీవ్రంగా వ్యతరేకిస్తూ హాస్పిటల్ అభివృద్ధికి సరిపడా నిధులు మంజూరు చెయ్యాలని డిమాండ్ చేశారు. హాస్పిటల్‌లో రోజుకు 200 పైగా రోగులు వస్తున్నారని ఇద్దరు డాక్టర్లతో హాస్పిటల్ ఎలా నడుపు తున్నరని రక్తహీనతో బాధపడుతున్న రోగులకు ప్రభుత్వం ప్రత్యేకంగా చూసి పౌష్టిక ఆహారం అందించాలని డిమాండ్ చేశారు. ముంచంగిపుట్టు గిరిజన సంఘం అధ్యక్ష కార్యదర్శి ఏం.ఏం.శ్రీను సి. ఐ.టి.యు కార్యదర్శి కె.భీమరాజు, లక్ష్మీపురం సర్పంచ్ కె.త్రినాథ్ గిరిజన సంఘం నాయకులు కె.దొంబ్రు, కె.లైకొన్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ నగర్ తదితర ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మాధవధార, అక్టోబర్ 27 ప్రభాతవార్త

ఏపీఈపీడీసీఎల్ శాంతినగర్ 11 కెవి విద్యుత్ ఫీడర్‌లో మరమ్మత్తులు చేపట్టిన కారణంగా 28 అక్టోబర్‌న ఉదయం 9గం. నుంచి మధ్యాహ్నం 2గం.వరకు అంబేద్కర్ నగర్, శాంతినగర్, నేతాజీ నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.కె.నాయుడు తెలిపారు.

## హెల్మెట్ వినియోగంపై అవగాహన

మాధవధార, అక్టోబర్ 27 ప్రభాతవార్త



గాజువాక, ఆనంద పురంలో పిలియన్ రైడర్లకు గురువారం హెల్మెట్ ధరించడం తప్పనిసరి విని యోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జయప్రకాష్ విశాఖపట్నం, గాజువాకకు చెందిన ఆర్టీఓ, గాజువాక, ఎంవీఎస్. ఎంవిఎన్‌లు పాల్గొన్నారు.

## మైనర్లకు వాహనాలను ఇవ్వరాదు : కంచరపాలెం ట్రాఫిక్ సిఐ మల్ల అప్పారావు



మాధవధార, అక్టోబర్ 27 ప్రభాతవార్త

మైనర్లకు డ్రైవింగ్ చేయడానికి వాహనాలను ఇవ్వరాదని కంచరపాలెం ట్రాఫిక్ సిఐ మల్ల అప్పారావు తెలిపారు. బుధవారం స్టేషన్లో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన, నెంబర్ ప్లేట్ సరైన విధంగా లేకపోయినా, తగిన చర్యలు తీసుకోబడును. మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే వారి తల్లిదండ్రులకు సిపి ఆఫీసులో ప్రతి శనివారం కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని తెలిపారు. అదే విధంగా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన, మద్యం సేవించి వాహనాలు నడిపిన, అటువంటి వాహనాలు తనిఖీలో పట్టుబడినప్పుడు సీజ్ చేసి అధిక పెనాల్టీ వసూలు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికి స్టేషన్ పరిధిలో 160 వాహనాలను సీజ్ చేసినట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు. బి.ఆర్.టి.ఎస్ రోడ్లో ద్విచక్ర వాహనా ప్రయాణం నిషేధించడం దానివల్ల ప్రమాదాలు తగ్గు మొహం పట్టాయని తెలిపారు. వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అధిక వేగంతో వాహనం నడిపిన ఎడల ప్రమాదం గురై ఆ కుటుంబం ఇబ్బందులపాలు అవుతుందన్నారు. డ్రైవింగ్ లైసెన్స్, సి-బుక్, పొల్యూషన్, హెల్మెట్, ఇన్సూరెన్స్ పత్రాలను తప్పనిసరిగా డ్రైవింగ్ చేసేటప్పుడు వెంట తీసుకొని రావాలని తెలిపారు. ప్రమాదాల నివారణ కోసం ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం తరచూ నిర్వహిస్తున్నామని తెలిపారు.

## జిల్లా స్థాయి పోటీలకు క్రీడాకారులు ఎంపిక

యలమంచిలి, అక్టోబర్ 27 ప్రభాతవార్త



యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో కొత్తపేట జిల్లా పరిషత్ పాఠశాలలో రెండవ రోజు నియోజకవర్గం నుండి ఖోఖో అండర్ 14-అండర్ -17 బాలురు, బాలికల విభాగాలలో నిర్వహించిన పోటీలలో జిల్లా స్థాయి పోటీలకు క్రీడాకారులకు ఎంపిక చేశారు. జిల్లా స్థాయి అండర్ 14, అండర్ 17 విభాగాలలో బాలురు బాలికలు టీంకు 12 మంది చొప్పున 48 మందిని ఎంపిక చేశారు. అలాగే షటిల్ బాడ్మింటన్ ఆయా విభాగాలలో ఇద్దరు చొప్పున, యోగాలో ఐదుగురు చొప్పున, షాట్ పుట్ విభాగంలో ఇద్దరు చొప్పున జిల్లా టీంలుగా గురువారం నాడు ఎంపిక చేశారు. అలాగే శుక్రవారం ప్రభుత్వ కాలేజి మైదానంలో అథ్లెటిక్స్ నిర్వహించనున్నట్లు పిడి మూర్తి మీడియాకి తెలియ జేశారు. నాలుగు మండలాల వ్యాయామ ఉపాధ్యాయులు ఎంపికకి సంబంధించి ఆటల పోటీలు నిర్వహించారు.

## 30న ఉచిత మెగా వైద్య శిబిరం

మాధవధార, అక్టోబర్ 27 ప్రభాతవార్త

తాటిచెట్లపాలెంలో ది వరల్డ్ టీచర్ ట్రస్టు (జగద్గురుపీఠం) నూతన భవనం మాస్టర్ ఇ.కె. సంస్కృతి సదన్‌లో 30న ఆదివారం ఉదయం 9గం.ల నుండి 12గం.వరకు సెవెన్ హిల్స్ హాస్పిటల్స్ సౌజన్యంతో ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ నిర్వాహకులు చింతలపాటి సత్యదేవ్ తెలిపారు. సెవెన్ హిల్స్ హాస్పిటల్స్ జనరల్ ఫిజీషియన్ డా.బి.నాగేశ్వరరావు, గైనకాలజిస్ట్ డా.రేఖాశర్మ, చిన్నపిల్లల డా.రజనీ ముఖర్జీ (పీడియాట్రీషియన్) తదితర ప్రముఖ వైద్యుల పర్యవేక్షణలో సేవలనందిస్తారన్నారు. హైటు, వెయిట్, ఆక్సీజన్ లెవెల్స్, రక్తపోటు, అలాగే మధుమేహం, రక్తపరీక్షలు గావించి ప్రాథమిక ఆరోగ్య పరీక్షలను నిర్వహించి తదుపరి వైద్యం కొరకు సలహాలను వైద్యులు అందిస్తారు. ఆరోగ్యశ్రీ పరిధిలోనికి వచ్చే వ్యాధులకు సంబంధిం చిన శస్త్ర చికిత్సలు అవసరమైనవారికి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా వైద్య సహాయం అందిస్తామని సెవెన్ హిల్స్ హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ మింది లోకేశ్ తెలిపారు. చిన్నారుల నుండి వృద్ధుల వరకు ప్రత్యేకంగా స్త్రీలు మెగా ఉచిత వైద్యశిబిరంలో పాల్గొని ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా సంస్థ నిర్వాహకులు కోరారు.

## ఎమ్మెల్సీ ఓటు నమోదు చేయించుకోవాలి

యలమంచిలి, అక్టోబర్ 27 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో మున్సిపాలిటీ పరిధిలో యలమంచిలి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ఉపాధ్యాయులను కలిసి ఎమ్మెల్సీ ఓటు నమోదు చేయించుకోవాలని, తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి గాడి చిన్ని కుమారి లక్ష్మి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని టిడిపి నాయకులు కోరారు. కౌన్సిలర్ మధ్య రామకృష్ణ, యలమంచిలి తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గొర్ల నానాజీ, వాణిజ్య అధ్యక్షులు ఆడారి ఆదిమూర్తి, తెలుగు రైతు సంఘ అధ్యక్షుడు కొటారు సాంబశివరావు, జిల్లా కార్య నిర్వహక కార్యదర్శి రాజన్న సూర్య నాగేశ్వరరావు, పవన్ సెక్రెటరీ ఆడారి రమణ బాబు, క్లస్టర్ బుద్ధపు రమణ, జూనియర్ నాగేశ్వరరావు సేనపతి శంకర్ తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టళ్లలో సమస్యలు వెంటనే పరిష్కరించాలి : ఏఐఎస్ఎఫ్

యలమంచిలి, అక్టోబర్ 27 ప్రభాతవార్త



యలమంచిలి ఏబిసి డబ్ల్యూ కార్యాలయం వద్ద గురువారం సంక్షేమ హాస్టల్లో సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేశారు. ఈ సంద ర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఫణీంద్ర కుమార్ మాట్లాడుతూ పాయకరావుపేట, యలమంచిలి డివిజన్ పరిధిలో ఉన్న 10 సంక్షేమ హాస్టల్లలో విద్యార్థులకు సరైన భోజనం పెట్టడంలో కానీ, మౌలిక సదుపాయా లు కల్పించడంలో కానీ,మరుగుదొడ్ల పరిశుభ్రత పాటించడంలో కానీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ఈ సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని కానీ అధికారు లు ఎవరూ సరైన రీతులో స్పందించడం లేదని, ఈ సమస్యలను పరిష్కరించాలని స్థానిక హెచ్ డబ్ల్యూఓ ఏబిసిడబ్ల్యూకి పలుమార్లు విన్నవించుకున్న ఎక్కడ సమస్యలు అక్కడే ఉన్నాయని వాపో యారు. అదేవిధంగా నక్కపల్లి, గొడ్డిచర్ల సంక్షేమ వసతి గృహాలు శిధిలావస్థలో ఉన్నాయని వీటిని పునర్నిర్మించాలని అనేకసార్లు చెప్పినా అధికారులు పట్టించుకోని పరిస్థితి నెలకొంది. కాబట్టి ఇప్పటికైనా ఉన్నంత అధికారులు స్పందించి సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం మౌలిక సదుపాయాలు మరుగుదొడ్ల పరిశుభ్రత పాటించే విధంగా స్థానిక అధికారు లపై చర్యలు తీసుకొని శిధిలావస్థలో ఉన్న సంక్షేమ వసతి గృహాలను నిర్మించాలని డిమాండ్ చేస్తున్నామని లేని పక్షంలో ఈ ఉద్యమాన్ని ఉద్రిక్తం చేస్తామన్నారు. ఎస్ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రమణ, జిల్లా సహాయ కార్యదర్శి బాబ్జి, యలమంచిలి డివిజన్ కార్యదర్శి బాలాజీ, డివిజన్ నాయకులు సంతోష్, సురేష్, బాలు, వెంకటలక్ష్మి, కావ్య, భవాని విద్యార్థులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారికి జైలు శిక్ష

యలమంచిలి, అక్టోబర్ 27 ప్రభాతవార్త

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో భాగంగా యలమంచిలి ట్రాఫిక్ ఎస్ఐ ఈశ్వరరావు అందించిన వివరాలు ప్రకారం యలమంచిలి ట్రాఫిక్ పిఎస్ లిమిట్ పరిధిలో 17మందిని మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిని అదుపులోకి తీసుకొని గురువారం వారినీ కోర్టులో హాజరుపరచగా వారిలో 13 మందికి జైలు శిక్ష విధించడం అయినదని, నలుగురికి పదివేలు చొప్పున ఫైన్ విధించినట్లు ట్రాఫిక్ ఎస్ఐ ఈశ్వరరావు తెలిపారు ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్న మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నారని మద్యం సేవించి వాహనాలు నడిపితే వారితో పాటు ఎదురుగా వస్తున్న వాహనాలు ప్రమాదాలు జరుగుతున్నాయని అందువలన డ్రంక్ అండ్ డ్రైవ్ రోజు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## మణప్పురం ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచి ప్రారంభం



తగరపువలస, అక్టోబర్ 27ప్రభాతవార్త

తగరపువలసలో మణప్పురం అసిస్టెంట్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచిను తగరపువలస వ్యవసాయ సహకారసంఘం అధ్యక్షుడు అక్రమాని రాము నాయుడు ప్రారంభించారు. అతి తక్కువ సమయంలోనే బంగారంపై మణప్పురం బ్యాంకు అందిస్తుందనీ చెప్పారు. అలాంటి బ్యాంకు తగరపువలసలో ప్రారంభించడం మంచి విషయమనీ అన్నారు. మణప్పురం ఛీప్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డేవిడ్ రోమీ జోస్ మాట్లాడుతూ కస్టమర్ ఎవరైనా ఫోన్ చేసిన వెంటనే మా ఉద్యోగి వెంటనే వారి దగ్గరకు వెళ్లి బంగారం తూకం వేసి అక్కడికక్కడే రుణం అందించే సౌకర్యం మా బ్యాంకు చేస్తుందనీ తెలిపారు. గృహాల మరమ్మతులుకు, గృహాలు నిర్మాణంనకు, స్థలాలపై కూడా రుణం అందించనున్నామనీ చెప్పారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ కోన శంకర్రావు, అసిస్టెంట్ బ్యాంకు మేనేజర్ కలమటి గంగులు, లోవ రాజు, మణికంఠ నాగరాజు, కొత్త రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా వీధి నాటకాలు

భీమునిపట్నం, అక్టోబర్ 27, ప్రభాతవార్త



సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని వారం రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్ర మంలో భాగంగా గురు వారం 3వ రోజు వీధి నాట కాలు అనే అంశంపై చాత్రోపాధ్యాయులు వేషధారణ ద్వారనుక్కడ నాటకపై స్థానిక సామాజిక భవనంనందు ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శిక్షణ సంస్థ ప్రధానాచార్యులు యు.నాయుడు ప్రారంభించారు. జాతీయ సమైఖ్య తలో వీధి నాటకాల పాత్ర, మన దేశం యొక్క గొప్పతనాన్ని ఉపాధ్యాయులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఎల్ సుధాకర్, అధ్యాపకులు నాగేశ్వరరావు, రవి, త్రినాధ రావు, సోమయాజులు, అల్లా ఉద్దీన్, మాధవి హరిణి, మహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటెనిషిప్ సెంటర్స్‌ను పర్యవేక్షించిన ప్రిన్సిపాల్స్

అరకులోయ, అక్టోబర్ 27 ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ డిగ్రీ, మహిళా డిగ్రీ కళాశాలల ఆధ్వర్యంలో తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు ఇంటెన్‌షిప్‌లో భాగంగా అరకువేలి పరిధిలో ఉన్న అనేక ప్రాంతాల్లో హాజరవుతూ ఉన్నారు. ఈ రోజు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.భరత్‌కుమార్ నాయక్, డా.సి.హెచ్. రామకృష్ణలు గిరిగ్రామదర్శిని, ట్రైబల్ మ్యూజియంలను సందర్శించి విద్యార్థులు తమ తమ విధులను ఏ విధంగా నిర్వర్తిస్తున్నారో ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ కె.పద్మలత, మెంటార్‌లు పి.నాగబాబు, వై.విజయలక్ష్మి, మ్యూజియం సూపర్‌వైజర్ గణపతి తదితరులు పాల్గొన్నారు.



# వర్సిటీ ఛాన్సలర్ నుంచి గవర్నర్‌కు విముక్తి?




## కేరళ సర్కార్ కొత్త యోచన

**తిరువనంతపురం, అక్టోబరు 27:** రాష్ట్రంలోని యూనివర్సిటీలకు ఛాన్సలర్‌గా గవర్నర్‌నియామకాన్ని రద్దుచేసేందుకు అవసరమైన న్యాయపరమైన అంశాలన్నింటినీ ఇపుడు కేరళలోని పినరయి విజయన్ సర్కారు కసరత్తులుచేస్తోంది. పశ్చిమబెంగాల్ ప్రభుత్వం గత జూన్‌లోనే ముఖ్యమంత్రిని రాష్ట్రంలోని అన్ని వర్సిటీలకు ఛాన్సలర్‌గా నియమించే బిల్లుపై ఇపుడు అధ్యయనంచేస్తోంది. కేరళలో గవర్నర్ మహ్మద్ ఆరిఫ్‌ఖాన్, పినరయి విజయన్ సర్కారుమధ్య రేగిన చిచ్చు రానురాను పతాక స్థాయికి చేరుతోంది. ఆరిఫ్‌మహ్మద్‌ఖాన్ రాష్ట్రంలోని 11 వర్సిటీలవైస్‌ఛాన్సలర్‌లకు లేఖలురాస్తూ వారి నియామకాలను ఎందుకు పున:పరిశీలన చేయరాదో వివరించాలనికోరారు. ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను పరిగణనలోనికి తీసుకుని డా.ఎంఎస్ రాజశ్రీని ఎపిజె అబ్దుల్‌కలామ్ టెక్నలాజికల్ వర్సిటీకి విసిగా చేసిన నియామకాన్ని ఉదహరించారు. గవర్నర్ చర్యలకు ఆగ్రహం వహిస్తున్న పినరయిసర్కారు రాష్ట్రంలోని అన్ని వర్సిటీలకు ముఖ్యమంత్రిని ఛాన్సలర్‌గా నియమించేవిధంగా ఆర్డినెన్స్‌ను తీసుకువచ్చేందుకు కృషిచేస్తోంది. అంతేకాకుండా న్యాయశాఖ ఇతర వివిధ రంగాల నిపుణులతో ఇందుకు సంబంధించి చర్చలు జరుపుతున్నది. దీనిపై బెంగాల్‌లోని ముఖ్య మంత్రి మమతా బెనర్జీ ప్రభుత్వం తెచ్చిన బిల్లును కూడా పరిశీలిస్తోంది. తమిళనాడు, మహారాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఇదే బాటలో వెళుతున్నాయి. ఆమ్ ఆద్మీ ప్రభుత్వం పంజాబ్‌లో కూడా ఇలాంటి బిల్లునే తెచ్చి గవర్నర్‌ను ఛాన్సలర్‌గా ఉంచాలన్న బిల్లును మారుస్తోంది. ఇందుకు సంబంధించి కేరళలోని న్యాయశాఖ ఎంఎంపుంఛీ కమిషన్ రూపొందించిన కేంద్ర రాష్ట్ర సంబంధాల సిఫారసులను కూడా పరిశీలిస్తోంది. రాష్ట్రాల్లో గవర్నర్లు ఎంతమాత్రం ప్రభుత్వాలకు భారం కాకూడదని, అధికారాలు, హోదాతో ప్రభుత్వానికి సమస్యలు తీసుకురాకూడదని సూచించింది. కేరళ రాష్ట్ర వర్సిటీ లా రిఫామ్స్ కమిషన్ తన నివేదికను గత జూన్‌లోనే అందచేసింది. గవర్నర్‌ను ఎక్స్ ఆఫీషియో ఛాన్సలర్‌గా కొనసాగించవచ్చని నివే దికలో సూచించింది. అయితే ఇదేమీ తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం లేదని కూడా సూచించింది. దీనిపైనే ఇపుడు పినరయి సర్కారు కసరత్తులుచేసి గవర్నర్‌ను ఛాన్సలర్‌గా మార్చి ముఖ్యమంత్రికి ఆబాధ్యతలు అప్పగించేందుకు యోచిస్తోంది.

## యుపి మంత్రి గులాబ్‌దేవి రాజీనామాకు డిమాండ్

**సంభాల్, అక్టోబరు 27:** సమాజ్‌వాదిపార్టీ ఎంపి షఫీక్ ఉర్ రెహామాన్ బార్క్ యుపి మాధ్యమిక విద్యాశాఖమంత్రి గులాబ్‌దేవి వెంటనే రాజీనామాచేయాలని డిమాండ్‌చేసారు. మంత్రి తన వ్యాఖ్యల్లో ప్రధానిమోడీని ఆదేవుడిప్రతి రూపంగా పోల్చడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసారు. తనకు రాజకీయంగా పదోన్నతికోసమే ఆమె ఈ వ్యాఖ్యలుచేసారని బార్క్ ఆరోపించారు. చందౌసి నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అయిన గులాబ్‌దేవి బుధవారం మాట్లాడుతూ ప్రధానిమోడీ ఆ దేవుడి ప్రతిరూపమని, ఆయన కోరుకున్నంతకాలం ఆ పదవిలో కొనసాగుతారని వ్యాఖ్యానించారు. మోడీజి ఒక అవతారపురుషుడని, ఆయనకు అత్యంత విశేషమైన ప్రతిభ ఉందని ఎవ్వరూ ఆయనకు పోటీ రారని, ఆయన కోరుకుంటే జీవితాంతం ఆయన ప్రధానిగా కొనసాగుతారని వ్యాఖ్యలుచేసారు. ఈ వ్యాఖ్యలపై స్పందించిన సంభల్ ఎంపి బార్క్ వెంటనే మంత్రి రాజీనామాచేయాలని డిమాండ్‌చేసారు. రాజీనామాచేసి ప్రధానమంత్రిని ఆరాధించు కోవచ్చని చెప్పారు. ఆమె హోదాను పెంచుకునేందుకు మాత్రమే ఇలాంటి వ్యాఖ్యలు ఉపకరిస్తాయన్నారు. బార్క్ పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలోనికే చందౌసి అసెంబ్లీ నియోజకవర్గం వస్తుంది. అలాగే ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కరెన్సీ నోట్లపై లక్ష్మీదేవి, గణేశ చిత్రాలను ముద్రించాలన్న సూచనను కూడా తప్పుబట్టారు. దేవుళ్ల ఫోటోలను కరెన్సీ నోట్లపై ప్రచురించడం కేవలం రాజకీయాలేనని అన్నారు. ఒక అవతారపురుషుండు రాజకీయాల్లోకి వచ్చి ఏంచేస్తారని ఆయన ప్రశ్నించారు. కేజ్రీవాల్‌ముందురోజు తన ప్రసంగాల్లో కరెన్సీ నోట్లపై లక్ష్మీదేవి, గణేశునిచిత్రాలు ముద్రిస్తే ఆర్థిక పరంగా దేశం ఎంతో ప్రగతిపథంలోకి వెళుతుందని ప్రధానికి సూచించిన సంగతి తెలిసిందే.



## కేదార్‌నాథ్ మందిరానికి 230 కిలోల బంగారు తాపడం

**కేదార్‌నాథ్, అక్టోబరు 27:** కేదార్‌నాథ్ ఆలయం మొత్తం బంగారు తాపడాలతో నిండిపోతోంది. 11వ జ్యోతిర్లింగ ఆలయం గోడలు మొత్తం ఇపుడు బంగారం పూతపూసిన ప్లేట్లతో నిర్మితమవుతున్నాయి. ఇందుకోసం పురావస్తుశాఖ అధికారులు ఇద్దరు ఐఐటి రూర్కీ ఇంజనీర్ల బృందంతో కలిసి ఈ గోడలకు బంగారుతాపడం పనులను పర్యవేక్షిస్తున్నారు. వీటికోసం నిర్మించిన పసిడి షీట్లను ఢిల్లీనుంచి ప్రత్యేక వాహనంలో ఇప్పటికే రప్పించారు. గోడలతోపాటు ఆలయ జలేరి అంటే శివలింగానికి వెళ్లే చిన్న కారిడార్,సీలింగ్ మొత్తం పూత పూసేందుకు 550 లేయర్ల బంగారు షీట్లను తీసుకువచ్చారు. 230 కిలోల విలువైన బంగారుషీల్డులు అమర్చేందుకు ప్రారంభించిన తొలిదశ పనులు బుధవారంతో పూర్తి అయ్యాయి. ఈపనులన్నింటినీ బదరికేదార్ టెంపుల్‌కమిటీ అధికారుల సమక్షంలోనే జరిగాయి. కేంద్ర ప్రభుత్వం తరపున ఆరుగురుసభ్యులున్న బృందం ఎఎస్‌ఐ అదనపు డైరెక్టర్ జనరల్ జాన్విజ్‌శర్మ దేవాలయ ఆవరణను సమగ్రపరిశీలనచేసారని కమిటీ ఛైర్మన్ అజయేంద్ర అజయ్ వెల్లడించారు. ఒక లేయర్ బంగారు షీట్‌ను అమర్చే పనులు నిపుణుల నివేదిక తర్వాత పూర్తిచేస్తారన్నారు. కేంద్ర భవన పరిశోధక సంస్థ, పురావస్తుశాఖ నిపుణులు ఈ పవిత్ర మందిరాన్ని సమగ్రపరిశీలనచేసారని ఆలయ కమిటీఛైర్మన్ తెలిపారు. 19 మంది కార్మికులతో నిపుణుల సమక్షంలో మూడురోజులపాటు పనులుచేసారు. శీతాకాలంలో ఈ మందిరం మూసివేతకు ముందే ఈపనులు పూర్తిచేసినట్లు తెలిపారు. మహారాష్ట్రకు చెందిన ఒక దాత ఈ బంగారుషీట్లను దానం చేసారు. బంగారు తాపడానికి ముందు వెండి షీట్లు అమర్చారు. ఇపుడు వాటన్నింటినీ నిర్మూలించి దేవాలయ గోదాములో భద్రపరిచారు. ముందుగా రాగి షీట్లను ఏర్పాటుచేసి బంగారుషీట్ల అంచనాలను తీసుకున్నారు. మొత్తం 550 బంగారు షీట్లను దేవాలయ గోడలకు అమర్చారు. చివరిగా రాగి షీట్లను కూడా తొలగించి వాటిని కూడా మహారాష్ట్రకు తరలించారు. వారం క్రితమే బంగారుషీట్లను ఢిల్లీనుంచి తీసుకువచ్చారు. కేదార్‌నాథ్ మందిరాలను గురువారం ఉదయం 8.30 గంటలనుంచే మూసివేసారు. కకేదార్‌నాథ్ దేవుని పంచముః డోలీని ఉఃమర్‌లోని శ్రీ ఓంకారేశ్వర్ దేవాలయానికి తరలిస్తారు. ఎనిమిదవ శతాబ్దంలో ఆదిశంకరాచార్య ఈ దేవాలయాన్ని నిర్మించారని ప్రముఖులు చెపుతుంటారు. పాండవులు ప్రతిష్టించిన శివ మందిరం స్థానంలోనే శంకరాచార్య ఈ దేవాలయం నిర్మించారనిచెపుతారు. దేవాలయం సమీపంలోనే ఉన్న ఆదిశంకరాచార్య సమాధి ప్రాంతం కూడా కొండచరియలు విరిగిపడి దెబ్బతిన్నది. తర్వాత ఆ సమాధిని కూడా పునరుద్ధరించారు.

# ఆస్ట్రాజెనెకా వ్యాక్సిన్‌కు 30శాతం ముప్పు




## అధ్యయనంలో తేలిన కీలక అంశాలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 27:** ఆస్ట్రాజెనెకా కొవిడ్ వ్యాక్సిన్ వినియోగంవల్ల 30శాతం తీవ్రస్థాయి రక్తం గడ్డకట్టే లక్షణాలు ఎదురవుతాయని ఫైజర్ వ్యాక్సిన్‌కంటే ఆస్ట్రాజెనెకాకే ఎక్కువ అవకాశాలున్నాయని అధ్యయనంలో తేలింది. అనేక దేశాలు ఇప్పటికే వారి వ్యాక్సిన్ సలహాలను మార్చుకున్నాయి. కొన్ని కేసుల్లో థ్రాంబోసిస్, థ్రోమ్‌బోసైటోపేనియా సింద్రోమ్(టిటిఎస్) కూడా వచ్చే అవకాశాలున్నాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఆస్ట్రాజెనెకా, జాన్సన్ అండ్ జన్సన్ వ్యాక్సిన్‌లలో ఈప్రభావం ఎక్కువ ఉంటుందని కూడా తేలింది. ఈ టిటిఎస్ వల్ల ప్రాణాలకు ముప్పు కలిగించే రక్తం గడ్డకట్టే గుణాలను కలిగి ఉంటుందని, తక్కువస్థాయి రక్తం ప్లేట్లెట్లు,రక్తంలో చిన్న లేదా సూక్ష్మస్థాయి ప్రమాదకర రేణువులు వల్ల కొంతప్రమాదం ఉంటుందని తేల్చింది. బిఎంజె జర్నల్‌లో కొత్త అధ్యయన నివేదికను పొందుపరిచారు. ఫ్రాన్స్, జర్మనీ, నెదర్లాండ్స్, స్పెయిన్; యునైటెడ్ కింగ్‌డమ్, అమెరికాల్లో సుమారు పది మిలియన్ల వయోజనుల ఆరోగ్య గణాంకాలపై విశ్లేషణ లోతుగా నిర్వహించారు. 2020 నుంచి 2021 మధ్యస్తంలో కనీసం ఒక్క వ్యాక్సిన్‌డోసును అయినా వీరంతా తీసు కున్న వారే. జర్మన, యుకెల్లో 1.3 మిలియన్ జనాభాతో ఈ సమస్యలు మ్యాచ్ అయ్యాయి. మరో 2.1 మిలియన్ జనాభా ఫైజర్‌డోసును తీసుకున్నట్లు తేలింది. మొత్తం 862 థ్రోంబో సైటోపేనియా లక్షణాలు కనిపించాయి. ఆస్ట్రాజెనెకా వ్యాక్సిన్ తీసుకున్న 28 రోజులకు వెలుగులోకి వచ్చాయి. అదే ఫైజర్ వ్యాక్సిన్‌కు 520 మందిలో ఈ లక్షణాలు వెలుగులోకి వచ్చాయి. దీన్నిబట్టిచూస్తే ఫైజర్ వ్యాక్సిన్‌కంటే ఆస్ట్రాజెనెకా వ్యాక్సిన్‌కు రక్తం గడ్డకట్టే ముప్పు 30శాతం ఎక్కువ ఉందని పరిశోధనల్లో తేల్చారు. అయితే ఈ లక్షణాలు అత్యంత అరుదుగా కనిపించాయి. జర్మనీ, యుకెల్లో వేసిన వ్యాక్సినేషన్ డోసుల్లో కేవలం 0.04శాతం మాత్రమే ఈ లక్షణాలున్నట్లు గుర్తించి నట్లు నిపుణులు చెపుతున్నారు. ఎక్కువ కంపెనీలు వయోవృద్ధులకు ఈ అడినోవైరస్ కొవిడ్ వ్యాక్సిన్‌లను ఇవ్వడంలేదు. యూరోపియన్ దేశాల్లో ఎంఆర్‌ఎన్‌ఎ వ్యాక్సిన్‌లు మాత్రమే ఇస్తున్నారు. ఆస్ట్రాజెనెకా వ్యాక్సిన్‌ను ఎప్పుడూ యుఎస్‌లో ధృవీకరించలేదు. అలాగే జాన్‌స్సెన్ వ్యాక్సిన్ కూడా పరిమితంగానే వినియోగించాలని ఆదేశించింది. ఇపుడు ఆస్ట్రాజెనెకా, జాన్సన్ అండ్ జాన్సన్ వ్యాక్సిన్లు ప్రపంచ ఆరోగ్యసంస్థ ఆధ్వర్యంలోని కోవాక్స్ గ్లోబల్ వ్యాక్సిన్ పంపిణీ పథకంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. అల్పాదాయ దేశాలకు ఈ కంపెనీలు కోవాక్స్‌ద్వారా వ్యాక్సిన్‌ను అందిస్తున్నాయి.

## ఎన్నికల గుజరాత్‌లో 900 మంది అధికారుల బదలీ కేంద్ర ఎన్నికల సంఘం ఫైర్

**అహ్మాదాబాద్, అక్టోబరు 27:** ఈ ఏడాదిచివరిలో గుజరాత్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్న తరుణంలో సర్కారు పోలీస్ శాఖలో ఏకంగా 900 మంది అధికారులను బదలీలుచేసారు. మరో 51 మందిని కూడా బదలీచేయాలని నిర్ణయించారు. ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని గతవారమే కొందరి బదలీలపై నిలదీసింది. స్పందించి వెంటనే వివరణ ఇవ్వాలనికోరింది. గడువులోపు వివరణ ఇవ్వాలనికోరినా ఇప్పటికీ రాష్ట్రం ఇవ్వలేదు. మరోసారి ఈ బదలీలపై రిమైండర్ జారీచేసింది. బదలీచేసిన అధికారుల్లో ఆరుగురు సీనియర్ ఐపిఎస్ అధికారులు కూడా ఉన్నారు. ఎన్నికలసంఘం నియమనిబంధనలకు విరుద్ధంగా ఈ బదలీలుజరిగాయని ప్రభుత్వ వర్గాల్లోనే వినిపిస్తోంది. ఈ బదలీలకు సంబంధించి సమగ్రకారణాలతో నివేదికలు ఎందుకివ్వలేదని ఎన్నికల సంఘం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సంజాయిషీకోరింది. ఇతర అధికారులందరినీ వారి హెడ్‌క్వార్టర్లలోనే కొనసాగించాలని ఈ బదలీలపై తక్షణ నివేదిక గురువారం సాయంత్రం నాలుగుగంటల్లోపు అందచేయాలని ఆదేశించింది. ఆరుగురు ఐపిఎస్ అధికారులతోపాటు మరో 51 మంది అధికారులను కూడా బదలీచేసేందుకు నిర్ణయించారు. వీరిలో అదనపు కమిషనర్ ప్రేమ్‌వీర్‌సింగ్, ఎజి చౌహాన్ ట్రాఫిక్, డిసిపిలు హర్షద్‌పటేల్, ముఖేష్ పటేల్, అహ్మాదాబాద్ ట్రాఫిక్ డిసిపి భక్తి ఠక్కర్;సూరత్ క్రైమ్ డిసిపి రూపాల్ సోలంకిలు ఉన్నారు.

## భారత్‌లో రెండురోజులపాటు భద్రతామండలి సిటిసి సమావేశాలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 27:** ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి కౌంటర్ టెర్రిజమ్‌కమిటీ సమావేశానికి భారత్ ఆతిథ్యమిస్తోంది. ఈనెల 28,29 తేదీల్లో ముంబయి, ఢిల్లీల్లో ఈ సమావేశంజరుగుతుంది. భద్రతా మండలి సిటిసి సమావేశం భారత్‌లోజరగడం 2001 తర్వాత ఇదే ప్రథమం. ఈ కౌంటర్ టెర్రిజమ్ కమిటీకి 2022లో సమితిలో భారత శాశ్వత రాయభారి అధ్యక్షునిగా వ్యవహరిస్తారు. క్రిప్టోకరెన్సీ మార్గాల్లో ఉగ్రసంస్థలు నిధుల సమీకరణ చేయడం, కొత్త తరం ఉగ్రవాదానికి డ్రోన్ల వినియోగం వంటి వాటిపై ఈ సదస్సులో చర్చలుజరుపుతారు. పశ్చిమదేశాల విదేశాంగ కార్యదర్శి సంజయ్‌వర్మ మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సిటిసి సమావేశం భారత్‌లో రెండురోజులపాటు జరుగుతుందని, ఉగ్రవాద సంస్థలు,ఉగ్రవాదులు అనుసరిస్తున్న కొత్త టెక్నాలజీ విధానాలను కట్టడిచేయడంపై ఈ సమావేశంలో చర్చలు జరుగుతాయన్నారు. విదేశాంగమంత్రి జైశంకర్‌తో పాటు భద్రతా మండలి సభ్యదేశాలు ప్రస్తుతం 15 మందితోపాటు మరో ఐదుగురు కూడా ఈ సమావేశంలోపాల్గొంటారు. ముందు ముంబయిలోని తాజ్‌మహల్ హోటల్‌లో జరిగే సమావేశంలో ఉగ్రదాడుల్లో మృతిచెందిన వారికి సంతాప సూచకంగా నివాళి అర్పిస్తారు. ఆ తర్వాత 29వ తేదీ సమగ్ర సమావేశం ఢిల్లీలో జరుగుతుంది. బ్రిటన్ విదేశాంగమంత్రి జేమ్స్ క్లవర్సీ, గాబన్, ఘనా విదేశాంగమంత్రులు కూడా వస్తారు.



యుఎఇ, అల్బేనియా జూనియర్ విదేశాంగ మంత్రులు సిటిసి విభాగానికి సమితిలో అండర్ సెక్రటరీజనరల్ వ్లాదిమిర్ వోరోన్‌కోవ్ అధ్యక్షతన ప్రతినిధిబృందం ఈ సమావేశాలకు హాజరవుతున్నారు. భద్రతా మండలికి గాబన్ విదేశాంగ మంత్రి ఈసారి అధ్యక్షుడుగా ఉన్నారు. ఉగ్రవాదులు ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ విధానాలను ఎలా వినియోగిస్తున్నదీ, వాటిని ఎలా కట్టడచేయాలి, ఆన్‌లైన్ ఫైనాన్స్ విధానాలతో ఉగ్ర నిధుల సమీకరణ అంశాలను కట్టడిచేయడం, మానవరహిత డ్రోన్ల సాయంతో ఉగ్రదాడుల కట్టడి వంటి అంశాలపై చర్చలుజరుగుతాయని విదేశాంగ శాఖ ప్రకటించింది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 1108, మృతులు ఇద్దరు దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,46,880

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్27:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1108 కేసులు నమోదయ్యాయి. ఇద్దరు మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,46,880కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,97,072 మంది కోలుకోగా 22,549మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,987కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.77 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,29,894కి చేరగా,79,79,019మంది వరకు కోలుకున్నారు.1,48,379మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,20,596కి చేరింది.అందులో 67,45,609మంది కోలుకున్నారు.71,361మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,68,193కి చేరింది.అందులో 40,25,944మంది కోలుకున్నారు.40,296మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,91,226కి చేరింది.అందులో 35,50,645మంది కోలుకున్నారు.38,048మంది మరణించారు.

# భారత్‌పై పాకిస్థాన్ భారీ కుట్ర నివేదికలో షాకింగ్ విషయాలు




ఇస్లామాబాద్, అక్టోబరు 27: పాకిస్థాన్ తన వక్రబుద్ధిని మార్చుకోవడం లేదు. భారత్‌పై కుట్ర పన్నేందుకు ఎప్పుడూ ఏదో ఒక పంథాతో తెరపైకి వస్తూనే ఉంది. ఈ క్రమంలో భారత్ ధీటుగా సమాధానం ఇస్తున్నా, దాయాది దేశం ప్రవర్తనలో మాత్రం మార్పు రావడం లేదు. నిత్యం కవ్వింపు చర్యలకు పాల్పడుతూనే ఉంది. అయితే ఈ చర్యలు ఆ దేశానికి చేటు కలిగిస్తున్నాయి. తాజాగా పాకిస్థాన్ టర్కీ దేశంలో చేతులు కలిపి భారత్, అమెరికా దేశాలపై చేసని కుట్ర వెలుగులోకి వచ్చింది. దీనికి టర్కీ సహాయం చేసినట్లు నివేదికలో వెల్లడైంది. దీనికోసం పాకిస్థాన్, టర్కీ మధ్య ద్వైపాక్షిక ఒప్పందం కూడా కుదిరినట్లు వెల్లడించింది. ఇండియా, అమెరికా దేశాలపై దాడుల కోసం సైబర్ ఆర్మీని ఏర్పాటు చేసిందని తెలిపింది. పాకిస్థాన్ చేసిన కుట్రకు టర్కీ రహస్యంగా సాయం చేసిందని పేర్కొంది. ఆ దేశాలపై సైబర్ దాడులకు పాల్పడేందుకు ఉద్దేశించిన ఒప్పందం 2018లోనే కుదిరిందని నోర్డిక్ మానిటర్ నివేదికలో తెలిపింది. అలాగే ఆగ్నేయాసియా దేశాల్లోని ముస్లిములను ప్రభావితం చేసేందుకు ఈ ఆర్మీని వినియోగించుకోవాలని భారీ ఆపరేషన్ చేపట్టినట్లు తెలిపింది. ఈ ప్రణాళికను పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ ఆమోదించారని పేర్కొంది. ఇమ్రాన్ ఖాన్ ప్రభుత్వంలో ఉన్న క్రమంలో టర్కీ అంతర్గత వ్యవహారాల మంత్రి సులేమాన్ సోయ్లు 2018తో భేటీ అయ్యారని తెలిపింది. ఇమ్రాన్ ఖాన్‌తో భేటీ సందర్భంగా భారత్, అమెరికాను ఎదుర్కోవడానికి సైబర్ ఆర్మీ ఏర్పాటుకు ఒప్పందం కుదిరిందని తెలిపింది. పాకిస్థాన్‌ను 2018 డిసెంబర్ 17న సందర్శించిన టర్కీ అంతర్గత మంత్రి సులేమాన్ సోయ్లు అప్పటి అంతర్గత వ్యవహారాల మంత్రి షెహ్ర్యార్ ఖాన్ ఆఫ్రిది మధ్య జరిగిన చర్చల్లో సైబర్ ఆర్మీని ఏర్పాటు చేయాలే ప్రతిపాదన మొదటిసారిగా చర్చకు వచ్చినట్లు తెలిపింది. దీనికి ఇమ్రాన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని పేర్కొంది. అయితే ఈ రెండు దేశాల మధ్య జరిగిన సమావేశాలను రహస్యంగా ఉంచారని, చివరకు ఇస్లామాబాద్‌లోని ఉన్నతస్థాయి అధికారుల్లో చాలామందికి తెలియదని నోర్డిక్ మానిటర్ తెలిపింది. తమ దేశాధ్యక్షుడు రిసెప్ తెయ్యిప్ ఎర్డోగాన్ తరపున టర్కీ మంత్రి సులేమాన్ సైబర్ స్పేస్‌లో బాట్ ఆర్మీని నిర్వహించాడని, ముఖ్యంగా ఇండియా, అమెరికా దేశాలను టార్గెట్ చేశాడని పేర్కొంది. సులేమాన్ మంత్రిగా బాధ్యతలు చేపట్టక ముందు ఎర్డోగాన్ నేతృత్వంలోని పాలక పార్టీని విమర్శించే పలువురు ప్రముఖ సామాజిక, రాజకీయ నేతలను అవమానపరచేందుకు ఏకంగా ఆరు వేల మందితో ఓ ట్విట్టర్ టీమ్‌నే ఏర్పాటు చేసినట్లు పేర్కొంది. 6వేల ట్రోల్ ఆర్మీ చేతిలో ప్రత్యర్థుల ఇ-మెయిల్స్, సోషల్ మీడియా ఖాతాలు, సెల్‌ఫోన్ డేటా ఉండేదని, వారిని బ్లాక్ మెయిల్ చేసేందుకు వీటిని వినియోగించుకునేవాడని పేర్కొంది.



## ఆజంఖాన్‌కు మూడేళ్ల జైలు వెంటనే బెయిలు విద్వేష ప్రసంగం కేసు

**లక్నో, అక్టోబరు27:** విద్వేషపూరిత ప్రసంగం కేసులో సమాజ్‌వాదీ పార్టీ నేత ఆజంఖాన్‌కు భారీ షాక్ తగిలింది. ఖాన్‌ను దోషిగా తేలుస్తూ రాంపూర్‌లోని ప్రత్యేక కోర్టు మూడేళ్ల జైలుశిక్ష విధించింది. 2019లో ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, అప్పటి కలెక్టర్ ఆంజనేయకుమార్‌సింగ్‌పై ఖాన్ విద్వేషపూరిత వ్యాఖ్యలు చేశారు. దానికి సంబంధించి ఖాన్‌పై పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. దానిపై విచారించిన కోర్టు ఆజంఖాన్‌ను దోషిగా తేల్చి, శిక్ష ఖరారు చేసింది. మూడేళ్ల జైలుశిక్ష పడటంతో ఖాన్ శాసన సభ్యత్వాన్ని కోల్పోక తప్పదు.

## పిఒకెలో పాకిస్థాన్ హింసపై రాజ్‌నాథ్ ఆగ్రహం శౌర్యదివస్‌లో పాల్గొన్న రక్షణ మంత్రి



**న్యూఢిల్లీ, అక్టోబరు27:** పాక్ ఆక్రమిత కాశ్మీర్(పిఒకె) విషయంలో రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ చేసిన వ్యాఖ్యలు దాయాది దేశానికి పరోక్ష హెచ్చరికలు పంపినట్టయింది. గురువారం శ్రీనగర్‌లో నిర్వ హించిన శౌర్య దివస్ ఉత్సవాల్లో రాజ్‌నాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ మాట్లాడుతూ.. జమ్మూకాశ్మీర్, లడఖ్‌లలో అభివృద్ధి ప్రస్థానం మొదలైందని, ఆ ప్రక్రియ గిల్గిట్, బాల్టిస్థాన్‌ను చేరు కున్నపుడే మన లక్ష్యం నెరవేరుతుందన్నారు. పిఒకెలోని ప్రజలపై పాకిస్థాన్ సాగిస్తున్న దాడుల గురించి రాజ్‌నాథ్ ప్రస్తావించారు. అందుకు తగిన పర్యవసానాలను ఆ దేశం అనుభవించక తప్పదని రాజ్‌నాథ్ హెచ్చరించారు. ఉగ్రవాదులకు మతం లేదని, వారు భారత్‌ను ఏకైక లక్ష్యంగా చేసుకొని దాడులకు పాల్పడుతున్నారని రాజ్‌నాథ్ అన్నారు. జమ్మూకాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే అధికరణం 370ని రద్దు చేసిన 2019 ఆగస్టు 5న ఆ ప్రాంత ప్రజల పట్ల అప్పటివరకూ కొనసాగిన వివక్ష తొలగిపోయిందని రాజ్‌నాథ్ అన్నారు. అది ప్రధాని మోడీ నాయకత్వంలోనే సాధ్యమైందని రాజ్‌నాథ్ కొనియాడారు. 1947 అక్టోబర్ 27న భారత వాయుసేన శ్రీనగర్‌లో దిగి, పాకిస్థాన్ ముష్కరులపై దాడులు ప్రారంభించిన సందర్భాన్ని పురస్కరించుకొని ప్రతిఏటా శౌర్య దివస్‌ను జరుపుకోవడం ఆనవాయితీ.

## ప్రపంచదేశాల్లో 63.43కోట్లకు పెరిగిన కరోనా కేసులు 65.88 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, అక్టోబరు 27:** ప్రపంచదేశాల్లో కరోనా చాపకిందనీరులా వ్యాపిస్తోంది. గురువారం నాటిక ఇప్రపంచ వ్యాప్తంగా మొత్తం 63.43 కోట్లమందికి కరోనాసోకి వారిలో 65.88 లక్షలమంది చనిపోయారు. మరో 36,266 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 61.33 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.44 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.39 కోట్లమందికి కరోనాసోకి 19.39 లక్షలమందిచనిపోయారు. మరో 7777 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 22.63 కోట్లకుపైగా నమోదుకాగా మరో 56.14 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.76 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.50 లక్షలమంది చనిపోయారు. మరో 7850 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 11.30కోట్లవరకూ ఉన్నాయి. మరో 30.33 లక్షలమంది ఇప్పటికీ కరోనాతో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.32 కోట్లమందికి కరోనాసోకి వారిలో 14.86 లక్షలమంది చనిపోయారు. మరో 9497 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 18.69 కోట్లకుపైగా నమోదుకాగా మరో 48.05 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.44 కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.32 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 6.27 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,16,043 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా కరోనా కేసులుపెరిగాయి. వాటిలో 2,57,795 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,08,411 మంది ఇప్పటికీమృత్యువుతో పోరాడుతున్నట్లు తేలింది. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.25 కోట్లమందికి కరోనాసోకి వారిలో 21,492 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 1.23కోట్లకుపైగా నమోదుకాగా మరో 2,18,291 మంది ఇప్పటికీ విషమపరిస్థితుల్లో కొనసాగుతున్నట్లు తేలింది.

## నంబర్10 డౌనింగ్‌స్ట్రీట్ నివాసానికి రిషిసునాక్ కుటుంబం



**లండన్, అక్టోబరు 27:** బ్రిటన్‌లోని బిలియనీర్ కొత్తప్రధానమంత్రి రిషి సునక్ తన కుటుంబంతోసహా ఒక చిన్నపాటి ఆదునీకరించిన డౌనింగ్ స్ట్రీట్ ఫ్లాట్‌లోకి మారుతున్నారు. ప్రస్తుతం బ్రిటన్‌లో ప్రధానమంత్రులు నివసించే 10డౌనింగ్‌స్ట్రీట్ ఫ్లాట్ అత్యంత కీలకమైన ప్రాంతం. అయితే ప్రస్తుతంప్రధాని ఎంచుకున్న ఫ్లాట్ గత ప్రధానుల నివాసంతోపోలిస్తే చిన్నది కావడం విశేషం. లండన్‌తోపాటు వివిధ ప్రాంతాల్లో లగ్జరీ నివాసాలు ఆస్తులు ఉన్నప్పటికీ ప్రధాని బాధ్యతలు చేపట్టిన రిషిసునక్ ఆధునీకరించిన చిన్నఫ్లాట్‌కే వెళ్లాలని నిర్ణయించుకున్నారు. కాలిఫోర్నియాలో పెంట్‌హౌస్, లండన్‌లోని కెన్సింగ్టన్ జిల్లాలో ఒక అపార్టుమెంటు, యార్క్‌షైర్ నియోజకవర్గంలో ఒక భవంతి కూడా ఉంది. అయితే ప్రధాని కార్యదర్శి మాత్రం ఆయన డౌనింగ్ స్ట్రీట్‌లోకి వెళుతున్నారని చెప్పారు. రిషిసునక్ కుటుంబం నంబర్10 ఫ్లాట్‌లోకి వెళుతున్నట్లు అదికార మహిళా ప్రతినిధి తెలిపారు. అయితే మళ్లీ ఆధునీకరించేందుకు వారికేమయినా ఆలోచన ఉందా లేదా అనేది తనకు తెలియదన్నారు. పదోనంబర్‌ఫ్లాట్ డౌనింగ్ స్ట్రీట్‌లో అత్యంత కీలకమైన ప్రాంతం అయితే ప్రధాని నివాసం పరంగా కొంత చిన్నది. సాంప్రదాయంగా చూస్తే బ్రిటన్ నాయకులందరూ కూడా 10 డౌనింగ్‌స్ట్రీట్ ఎగువ ఫ్లాట్‌లలోనివసించారు. ప్రధాన భవనం ప్రధాని నివాసం కార్యాలయంగా వినియోగించేవారు. ఫ్లాట్‌నెంబర్ 11లో ఆర్థికమంత్రులు నివసించేవారు. టోనీ బ్లెయిర్, గార్డన్‌బ్రౌన్‌లు ప్రధాని, ఛాన్సలర్లుగా ఉన్న కాలంలో బ్లెయిర్ కుటుంబం పెరుగుతున్నందున వారికి కేటాయించారు. వాస్తవానికి నంబర్10 ఫ్లాట్‌లో రిషిసునక్ కొద్దికాలమే ఉన్నారు. జాన్సన్ హయాంలో ఆయన ఆర్థిక మంత్రిగా పనిచేసిన సంగతి తెలిసిందే.

## భారత్‌కు వీరాభిమానిని
### చైనా విదేశాంగ శాఖ ఉన్నతాధికారి లి జిమింగ్

ఢాకా, అక్టోబరు 27: భారత్‌తో ఉద్రికత్తలు కొనసాగుతున్న తరుణంలో చైనా ఉన్నతాధికారి ఒకరు విచిత్రమైన వ్యాఖ్యలు చేశారు.అంటూ చైనా విదేశాంగ శాఖ ఉన్నతాధికారి లి జిమింగ్ బంగ్లాదేశ్‌లో చైనా దౌత్యవేత్తగా ఉన్న లి జిమింగ్ వెల్లడించారు. అలాగే తమకు భారత్‌తో ఎటువంటి వ్యూహాత్మక శత్రుత్వం లేదని ఆయన తెలిపారు. భారత్‌ను చైనాకు వ్యూహాత్మక శత్రువుగా లేక పోటీదారుగా మేము ఎన్నడూ చూడలేదు. వ్యక్తిగతంగా నేను భారత్‌కు పెద్ద అభిమానిని. ఇరు దేశాల మధ్య నెలకొన్న విభేదాల పరిష్కారానికి మేం మరింత సన్నిహితంగా పనిచేస్తాం. అలాగే బంగాళాఖాతం వద్ద భారీగా ఆయుధ మోహరింపులను చైనా కోరుకోవడం లేదు' అంటూ నర్మగర్భ వ్యాఖ్యలు చేశారు. అలాగే రష్యా-ఉక్రెయిన్ యుద్ధం గురించి పరోక్షంగా స్పందించారు. దక్షిణాసియా దేశాలు ఐరోపాలోని దేశాల వలే వ్యవహరించకూడదని చైనా కోరుకుంటోందన్నారు. ప్రాంతీయంగా నెలకొన్న సమస్యలను ఆసియా విధానంలో పరిష్కరించుకోవాలని విశ్వసిస్తున్నాం. ఐరోపా, దక్షిణ అమెరికా విధానాల్లో కాదు అని చైనా వైఖరిని వెల్లడించారు. భారత్ విదేశాంగ మంత్రి ఎస్ జై శంకర్, ఢిల్లీలోని చైనా దౌత్యవేత్త సన్ విడాంగ్ మధ్య జరిగిన సంభాషణ నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు వచ్చాయి. భారత్, చైనా మధ్య సాధారన సంబంధాలు ఏర్పడాలంటే సరిహద్దు వద్ద ప్రశాంత వాతావరణం అవసరమని జై శంకర్ స్పష్టం చేసిన విషయం విదితమే. 2020 జూన్‌లో తూర్పు లడఖ్ సరిహద్దుల్లోని గల్వాన్ లోయలో భారత్, చైనా జవాన్ల మధ్య తీవ్ర ఉద్రికత్తలు చోటు చేసుకున్న విషయం విదితమే.

## సూపర్‌స్టార్ గొప్పమనసు: బుర్రిపాలెంలో డిజిటల్ క్లాసులు



సూపర్‌స్టార్ మహేష్‌బాబు ప్రస్తుతం వరుస హిట్స్ తో కెరీర్‌లోస్టార్‌గా దూసుకుపోతున్న సంగతి తెలిసిందే..ప్రస్తుతం ఆయన త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో చేస్తున్న ఎస్ఎస్ఎంబి 28 మూవీ సెట్స్‌పై ఉంది.. ఈ మూవీని వచ్చేఏడాద ఏప్రిల్ 28న విడుదల చేయటానికి మేకర్స్ సన్నాహాలుచేస్తున్నారు. ఇదిలా ఉంటే సూపర్‌స్టార్ మహేష్‌బాబుకు గొప్పమనసు ఉందనే విషయం తెలిసిందే . ఎందరో చిన్నారులకు అవసరమైన గుండె చికిత్సలను ఆయన చేయిస్తూ తన మానవతాదృకృధాన్ని ఎప్పటికపుడు చాటుకూంటూనే ఉన్నారు.తండ్రి కృష్ణ మాదిరిగానే తన సంపాదనలో కొంత భాగాన్ని సేవాకార్యక్రమాలను వినియోగి స్తున్నారు.. ఇప్పటికే నెలకొల్పిన మహేష్‌బాబు ఫౌండేషన్ ద్వారా అనేక మంది చిన్నారులకు గుండె శస్త్రచికిత్సలు చేయిస్తున్నారు. తాజాగా ఆయన దత్తత తీసుకున్న తండ్రి స్వగ్రామం గుంటూరు జిల్లా తెనాలికి సమీపంలోని బుర్రిపా లెంలోని పాఠశాలలో డిజిటల్ శిక్షణా తరగతులు ప్రారంభించారు.. ఇందుకు సహకరించిన స్కూల్ ప్రిన్సిపాల్, టీచర్లు, యాజమా న్యంకు మహేష్ ఫౌండేషన్ ప్రత్యే కంగా సోషల్ మీడియా ద్వారా కృతజ్ఞతలు తెలిపింది..



## గ్రాండ్‌గా 'యశోద' ప్రమోషన్స్



సమంత ప్రధాన పాత్రలో నటించిన యాక్షన్ థ్రిల్లర్ 'యశోద' . ఇటీవల విడుదలైన టీజర్‌కు అనూహ్య స్పందన వచ్చిన సంగతి తెలిసిందే.. దీంతో సినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ట్రైలర్ కోసం ఆడియెన్స్ వెయిట్ చేస్తున్నారు. కాగా వారి ఆసక్తి పెంచేలా పాన్ ఇండియా హీరోలతో ట్రైలర్ విడుదలకు ప్లాన్‌చేస్తున్నారు. నవంబర్ 14న ఈసినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. యశోద ట్రైలర్‌ను ఆక్టోబర్ 27న విడుదల చేశారు.. తెలుగులో హీరో విజయ్ దేవరకొండ, తమిళంలో సూర్య, కన్నడలో రక్షిత్‌శెట్టి, మలయాళంలో దుల్కర్ సల్మాన్, హిందీలో వరుణ్ ధావన్ విడుదల చేశారు.. శ్రీదేవి మూవీస్ పతాకంపై నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మించారు.. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో యశోద విడుదల కానుంది.. చిత్ర నిర్మాణంలో ఖర్చుకు వెనుకాడనట్టి ప్రమోషన్స్ కూడ రొటీన్‌కు భిన్నంగా పాన్‌ఇండియా ఇమేజ్‌కు ఏమాత్రం తగ్గకుండా వినూత్నంగా దర్శకులు హరి, హరీష్ నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్వహిస్తున్నారు.. సమంత, వరలక్ష్మి శరత్‌కుమార్, ఉన్ని ముకుందనన, రావురమేష్ , మురళీ శర్మ, సంపత్‌రాజ్, శత్రు, మధురిమ, కల్పికా గణేష్, దివ్య శ్రీపాద , ప్రియాంకా శర్మ తదితరులు నటిస్తున్నారు. మణిశర్మ సంగీతం అందిస్తున్నారు.

## ఎన్టీఆర్ పురస్కారానికి ఎల్.విజయలక్ష్మి ఎంపిక



బాలనటిగా 'సిపాయి కూతురు'చిత్రంలో తెలుగు ఇండస్ట్రీకి పరిచయమై ఆ తర్వాత జగదేకవీరుని కథ , ఆరాధన, గుండమ్మకథ, నర్తనశాల, పూజాఫలం, బొబ్బిలియుద్ధం, రాముడు-భీముడు, భక్తప్రహ్లాద వంటి సినిమాల్లో నటించి



ప్రేక్షకులను ఉర్రూతలూగించి ఎన్నో అద్భుతాలు సృష్టించిన అలనాటి అందాల తార ఎల్.విజయలక్ష్మి.. 50ఏళ్ల క్రితం పెళ్లిచేసుకుని సినిమా ఇండస్ట్రీకి దూరంగా ఉన్నారు. అప్పట్లో సీనియర్ ఎన్టీఆర్‌తో సుమారు 15 సినిమాలకు పైగా నటించారు.. అప్పట్లో ఆమె సినిమాల్లో ఆమె నాట్యం ఇప్పటికీ పలువురి ఆదరణ పొందుతూనే ఉంటుంది.. 50 ఏళ్ల తర్వాత మళ్లీ తొలి సారిగా ఆంధ్రాప్యారిస్, కళలకు కాణాచి తెనాలిలో జరుగుతున్న నటుడు ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో ఆమె హాజరుకావటానికి రావటం విశేషం. తెనాలిలో జరిగే ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా రోజుకొక సినిమా చొప్పు ఎన్టీఆర్ నటించిన అన్నిసినిమాలు ఏడాది పాటు ఇక్కడి పెమ్మసాని థియేటర్ (రామకృష్ణా)లో ప్రదర్శిస్తున్న సంగతి తెలిసిందే.. ఇక్కడ జరిగే కార్యక్రమానికి ప్రతి నెలా ఎన్టీఆర్ కుటుంబం నుంచి ఒకరు పాలొంటారు. ప్రతి నెలా ఎన్టీఆర్‌తో పనిచేసిన ఒక లెజెండరీ పర్సన్కఉ ఈ అవార్డు, గోల్డ్‌మెడల్ ప్రదానం చేస్తున్నారు.. ఈనెల ఎన్టీఆర్ పురస్కారానికి అలనాటి తార, ఎల్.విజయలక్ష్మి ఎంపికయ్యారు.. ఈసందర్భంగా అమెరికాలో స్థిరపడిన ఎల్.విజయలక్ష్మి ప్రత్యేకంగా ఈ అవార్డు స్వీకరించేందుకు ఇన్నేళ్ల తర్వాత అందునా తెనాలికి రావటం కొసమెరుపు.. అయితే ఎల్.విజయలక్ష్మి తెనాలి రావటం పట్ల ప్రేక్షకాభిమానులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు. ఆ మరుసటి రోజు అక్కడి థియేటర్‌లో జగదేకవీరుని కథ, రాముడు-భీముడు సినిమాల్లో తనకు నచ్చిన ఒక సినిమాను ప్రేక్షకాభిమానులతో కలిసి చూడబోతున్నారు. ఇదిలా ఉండగా ఈకార్యక్రమానికి గౌరవాధ్యక్షునిగా నందమూరి బాలకృష్ణ, అధ్యక్షునిగా ఆలపాటి రాజేంద్రప్రసాద్, కార్యనిర్వాహక అధ్యక్షునిగా బుర్రా సాయిమాధవ్ వ్యవహరిస్తున్నారు.

## మైసూర్‌లో కీలక షెడ్యూల్ కంప్లీట్



అక్కినేని నాగచైతన్య, వెంకట్ ప్రభు క్రేజీ కాంబినేషన్‌లో ఎన్‌సి 22గా తెరకెక్కుతున్న చిత్రం ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటోంది.. తాజాగా ఈచిత్రం తారాగణాన్ని మేకర్స్ ప్రకటించారు కూడ..ప్రతిభ కలిగిన సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంపై అభిమానుల్లో అంచనాలు పెరిగాయి.. తాజా సమాచారం ప్రకారం రీసెంట్‌గా సెట్స్ పైకి వెళ్లిన ఈచిత్రం మైసూరులో కీలక షెడ్యూల్‌ను కంప్లీట్ చేసుకుంది.. ఈ షెడ్యూల్‌లో నాగచైతన్యకు సంబంధించిన కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. మైసూరులోని అందమైన లొకేషన్లలో ఈ షెడ్యూల్‌ను పూర్తిచేశారు. ఈచిత్రంలోనాగచైతన్య పూర్తిగా భిన్నమైన గెటప్‌లో కన్పించనున్నారు. నాగచైతన్య కెరీర్‌లో అత్యంత భారీ చిత్రంగా ఎన్‌సి22 తెరకెక్కుతోంది.. శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ పతాకంపై శ్రీనివాసచిట్టూరి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఇళయరాజా, యువన్ శంకర్ రాజా సంగీతం అందించటం విశేషం..అబ్బూరి మాటలు అందిస్తున్నారు.. పవన్‌కుమార్ ఈప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును సమర్పిస్తున్నారు.




## ఇది శాంపిల్ మాత్రమే...'వీరసింహారెడ్డి'పై థమన్ కామెంట్



టాలీవుడ్ స్టార్ హీరో నందమూరి బాలకృష్ణ హీరోగా శ్రుతిహాసన్ హీరోయిన్‌గా తెరకెక్కుతున్న తాజా చిత్రం వీరసింహారెడ్డి.. గోపీచంద్ మలినేని తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీని ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తోంది. ఎస్‌థమన్ సంగీతం అందిస్తు న్నారు. ప్రారంభం నుంచి అందరిలో మంచి అంచనాలు ఏర్పరచిన ఈ మూవీ 2023 సంక్రాంతి కానుకగా విడుదల కానున్న సంగతి తెలిసిందే. ఇటీవల రిలీజ్ చేసిన ఫస్ట్‌లుక్ పోస్టర్, టీజర్ మూవీపై ఇప్పటివరకు ఉన్న అంచనాలను అమాంతం పెంచేశాయని చెప్పాలి.. ఈ మూవీ టీజర్ బ్యాగ్రౌండ్ స్కోర్‌ను కట్‌చేసి మ్యూజిక్ డైరెక్టర్ థమన్ బీజీఎం అదిరిపోయిందని ఆయన్ని ట్యాగ్ చేస్తూ బాలకృష్ణ ఫ్యాన్ ఒకరు ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. అనంతరం ఆ పోస్ట్‌పై స్వయంగా థమన్ స్పందించారు. ఇది జస్ట్ శాంపిల్ మాత్రమే అని, రేపుథియేటర్లు మూవీ దెబ్బకు షేక్ అవ్వటం ఖాయం అని, కొన్ని సీన్స్ చూశాను. వామ్మో అంటూ పోస్ట్‌చేశారు.. ఎదురుచూస్తున్నారు.



## నెవ్వర్ బిఫోర్ లుక్‌లో.. కొత్త చిత్రం



యంగ్ హీరో నైట్రో స్టార్ సుధీర్‌బాబు హీరోగా పలు ఆసక్తికరమైన ప్రాజెక్టులు చేసుకుంటూ కెరీర్‌లో దూసుకుపోతున్నారు. ఇపుడు తన కెరీర్‌లో 18వ సినిమానుమేకర్స్ తాజాగా అనౌన్స్ చేశారు. ఈచిత్రానికి జ్ఞానసాగర్ దర్శకత్వం వహిస్తున్నారు.. ఈ చిత్రంలో సుధీర్‌బాబు మంచి నెవర్ బిఫోర్ లుక్‌లో కన్పించనున్నట్టు ఆసక్తికరమైన అప్‌డేట్ ఇచ్చారు.. అక్టోబర్ 31న నుంచి మాస్ సంభవం అంటూ మరో ఇంట్రెస్టింగ్ అంశం రివీల్ చేశారు. ఈ అనౌన్స్‌మెంట్‌పై రిలీజ్




చేసిన పోస్టర్ కూడ ఆసక్తిగా ఉందని చెప్పాలి.. ఒక పోస్ట్ కార్డుపై కొన్ని డిటెయిల్స్ పక్కన గన్స్ పాతకాలపునోటు ఇవన్నీచూస్తుంటే ఈచిత్రం ఒక పీరియాడిక్ డ్రామాగా అన్పిస్తోంది. ఇక ఈచిత్రానికి సుమంత్ జి.నాయుడు నిర్మాణం వహిస్తున్నారు. ఈచిత్రంపై మరిన్ని అప్‌డేట్స్ త్వరలో ఇవ్వనున్నామని మేకర్స్ తెలిపారు.

## డిసెంబర్ 23న '18 పేజీస్'



ఇటీవలే కార్తికేయ-2 సినిమాతో హిట్ అందుకున్న నిఖిల్ సిద్ధార్థ , అనుపమ పరమేశ్వరన్ మరోసారి '18 పేజీస్' సినిమాకు జతకట్టారు. ఈ నాస్టాలిజిక్ రొమాన్స్‌ను పుష్ప దర్శకుడు సుకుమార్ రాశారు. ఇదేకాకుండా గతంలోకుమారి 21 ఎఫ్ చిత్రానికి కూడ కథను అందించారు.. ఆయన శిష్యుడు పల్నాటి సూర్య ప్రతాప్ దర్శకత్వం వహించారు.. ఈ 18పేజీస్‌ను సుకుమార్ రైటింగ్స్‌తో కలిసి జిఎ2 పిక్చర్స్‌పై బన్నీవాసు నిర్మించారు.. ప్రస్తుతం ఈసినిమా తుది దశకు చేరుకుంది. కొంచెం విరామం తర్వాత నిఖిల్ 18 పేజీస్ సెట్‌కి తిరిగి వచ్చారు.. మరియు 18 పేజీస్ చివరి షెడ్యూల్ ఇటీవల ప్రారంభమైంది.. చిత్రీకరణ అద్భుతంగా సాగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా ఈసినిమాను డిసెంబర్ 23న విడుదల చేయటానికి ప్లాన్ చేస్తున్నారు. ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పిస్తున్నారు.

## 'రామ్ సేతు'లో నటించానంటే .. నమ్మలేకపోతున్నా: జయశ్రీ రాచకొండ

నేను వారం రోజులు షూటింగ్ చేసినా.. నేను చేసిన సీన్స్ అన్నీ కథు అత్యంత కీలమైనవేనని తెలిసినా..ఎడిటింగ్‌లో ఎగిరిపోతాయేమోననే శంక వెంటాడుతూ ఉండేది.. ట్రైలర్‌లో మెరిసినపుడు తెగ మురిసిపోయినా..నా అదృష్టం మీద నాకు





అనుమానం కలుగుతూనే ఉండేది.. కానీ ఇపుడు సినిమా చూసినవాళ్లు పంపిస్తున్న స్క్రీన్‌షాట్స్, కాంప్లిమెంట్స్‌తో ఉక్కిరి బిక్కిరి అయిపోతున్నాను.. అని చెబుతున్నారు లాయర్ టర్న్‌డ్ లీడింగ్ యాక్ట్రెస్ జయశ్రీ రాచకొండ... హిందీలో అసాధారణ విజయం సాధించిన కార్తికేయ-2 లో నటించి మెప్పించిన జయశ్రీ.. అక్షయ్‌కుమార్ తాజా చిత్రం రామ్‌సేతు లోజడ్జి పాత్రలో నటించారు.. ఆ పాత్రను షేర్ చేసుకో వటం ఇప్పటికీ ఓ కలగానే ఉందని చెప్పారామె.. ఈచిత్రం దీపావళికి తనకు లభించిన అత్యంత విలువైన కానుకగా పేర్కొన్నారు. జయశ్రీ నటిస్తున్న లీగల్లీ వీర్, మిస్టర్ వర్క్‌ఫ్రమ్ హోం' మనసున ఉన్నది చెప్పాలని ఉంది.. బ్రేకింగ్ న్యూస్ సల్మాన్‌ఖాన్ బావమరిది ఆయుష్ శర్మ దర్శకత్వం వహిస్తున్న డాక్టర్ రెహానా తదితరల చిత్రాలు వివిధ దశల్లో ఉన్నాయి. అంతేకాదు ఈమె పలు యాడ్స్ ఫిల్మ్స్‌లో కూడా నటిస్తూ సాగుతున్నారు.

## ఎస్వీ కృష్ణారెడ్డి కమ్‌బ్యాక్ అని గట్టిగా చెప్పవచ్చు: శేఖర్ కమ్ముల

స్టార్ డైరెక్టర్ ఎస్వీకృష్ణారెడ్డి తాజాగా తెరకెక్కిస్తున్న చిత్రం 'ఆర్గానిక్ మామ-హైబ్రిడ్ అల్లుడు'.. నటకిరిటీ డాక్టర్ రాజేంద్రప్రసాద్, మీనా ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు. కె.అచ్చిరెడ్డి సమర్పిస్తున్నారు. అమ్ము క్రియేషన్స్ , ప్రఖ్యాత బ్యానర్ కల్పన చిత్ర పతాకంపై శ్రీమతి కోనేరు కల్పన నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో బిగ్‌బాస్ ఫేం సోహెల్, మృణాళిని జంటగా నటిస్తున్నారు. ఇతర ముఖ్యపాత్రల్లో సినీ పరిశ్రమలోని ప్రముఖ నటులు అందరూ నటిస్తున్నారు.. ఎపుడూ తన చిత్రాలకు కథ, స్క్రీన్‌ప్లే, సంగీతం, దర్శకత్వం వహించే ఎస్వీకృష్ణారెడ్డి ఈచిత్రానికి మాటలు రాయటం విశేషం.. షూటింగ్ శరవేగంగా పూర్తిచేసుకుంది.. ఈచిత్రం ట్రైలర్, టీజర్ లాంచ్ ను హైదరాబాద్‌లో ప్రసాద్ ల్యాబ్స్‌లో నిర్వహించారు. ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ముల ట్రైలర్, టీజర్లను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. కృష్ణారెడ్డిగారి సినిమాలంటే ఒక రిలీఫ్ అన్నారు. అన్నివర్గాలప్రేక్షకులకు కావాల్సిన అంశాలన్నీ ఉంటాయన్నారు.. చాలా సంతోషంగా ఉందన్నారు. ట్రైలర్ చూసిన తర్వాత కృష్ణారెడ్డిగారు కమ్‌బ్యాక్ అని గట్టిగా చెప్పవచ్చు అన్నారు. ఆయన మరిన్ని సినిమాలు చేయాలని కోరుకుంటున్నానని అన్నారు. ప్రముఖ నిర్మాత



సి.కల్యాణ్ మాట్లాడుతూ, ఈసినిమా అందరికీ హిట్ ఇస్తుందని ఆశిస్తున్నానని అన్నారు. ఎస్వీకృష్ణారెడ్డి మాట్లాడుతూ, ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రావటానికి రెడీ అయ్యిందన్నారు. ఇప్పటిదాకా 40 సినిమాలు చేశానని, ఈసినిమా నిర్మాత కల్పనగారి డెడికేషన్, ప్లానింగ్ చూసిన తర్వాత ఈప్రొడక్షన్ హౌస్ నా కెరీర్‌లో ది బెస్ట్ అని చెబుతున్నానని అన్నారు. ఈసినిమా విషయంలో అచ్చిరెడ్డిగారికి, నిర్మాత కల్పనగారికి థాంక్స్ చెప్పాలన్నారు. ఇంత మంది మనుషులు నాచుట్టూ ఉంటే నా నుంచి ఒక పెద్దహిట్ ఎందుకు రాకుండా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో చ్రిర సమర్పకుడు, ప్రముఖ నిర్మాత కె.అచ్చిరెడ్డి, హీరో సోహెల్, నటుడు ఆలీ, తుమ్మలపల్లి రామసత్యనారాయణ, దర్శకుడు, పంపిణీదారుడు ముత్యాల రాందాస్, నటి హేమ, నిర్మాతల మండలి కార్యదర్శి ప్రసన్నకుమార్ మాట్లాడారు. ఈచిత్రంలోసునీల్, కృష్ణభగవాన్, సన, ప్రవీణ్, సప్తగిరి, అజయ్‌ఘోష్, రాజా రవీంద్ర, సురేఖవాణి, పృధ్వీ, చలాకీ చంటి, సూర్య, తదితరుల నటిస్తున్నారు.

## 'రుద్రవీణ' ప్రీరిలీజ్ ఈవెంట్



రాగుల గౌరమ్మ సమర్పణలో సాయి విల సినిమాస్ పతాకంపై శ్రీరామ్, ఎల్సా, శుభశ్రీ హీరోహీరోయిన్లుగా మధుసూదన్‌రెడ్డి దర్శకత్వంలో రాగుల లక్ష్మణ్, రాగుల శ్రీను సంయుక్తంగా నిర్మించిన చిత్రం రుద్రవీణ.. ఈచిత్రం నుంచి వచ్చిన ట్రైలర్, టీజర్, పాటలకు మంచి స్పందన వచ్చింది.. అన్ని కార్యక్రమాలుపూర్తిచేసుకుని ఈనెల 28న ఈచిత్రం ప్రేక్షకులముందుకు రాబోతోంది. ఈసందర్భంగా హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. నిర్మాత రాగుల లక్ష్మణ్ మాట్లాడుతూ, ఇందులో ముగ్గురు అమ్మాయిలు చాలా కష్టపడి చేశారన్నారు. రఘు కుంచె అద్భుతమైన నటన కనబర్చారన్నారు. హీరోకు ఈసినిమాతో మంచి పేరొస్తుందని అన్నారు. కొత్తగా మనం ఎపుడూ చూడని కథ ఇందులో ఉంటుందని, సినిమా చాలా బాగా వచ్చిందన్నారు.. ఈనెల 28న ప్రేక్షకులముందుకు వస్తోందని అందరూ ఆదరించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో మరో నిర్మాత రాగుల శ్రీను, నటుడు, సంగీత దర్శకుడు రఘు కుంచె, చిత్ర దర్శకుడు మధుసూదన్‌రెడ్డి, హీరో శ్రీరామ్ నిమ్మల, హీరోయిన్స్ ఎల్సా, శుభశ్రీ, జగదీష్, గెటప్ శ్రీను, శ్రీని ఇన్ఫ్రా శ్రీను, తదితరులు మాట్లాడారు.

# ఓటుకు నోటుతో పేదల బతుకులకు చేటు

## రౌడీయిజానికి చరమ గీతం - గోపాలన్న బాటలో నడుస్తా

## ఆడబిడ్డలకు రక్షణ కల్పిస్తా: బొజ్జల సుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 27 ప్రభాతవార్త:** ఎన్నికల్లో ఓటుకు దాసోహం అని ఓటు చేస్తే ఐదేళ్ళ పాటు పేదల బతుకులకు చేటు వస్తుందని అభివృద్ధి కుంటుపడుతుందని శ్రీకాళహస్తి తెలుగుదేశం ఇన్‌చార్జి బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. గురువారం శ్రీకాళహస్తి ప్రెస్‌క్లబ్ ఏర్పాటు చేసిన ' మీట్‌ద ప్రెస్' కార్యక్రమానికి సుధీర్‌రెడ్డి అతిధిగా విచ్చేసి తమ ప్రణాళికలను, ఆశయాలను వివరించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని సుమారు 35 సంవత్సరాల పాటు పరిపాలించి పలుమార్లు మంత్రిగా వ్యవహరించిన బొజ్జల గోపాల



కృష్ణారెడ్డి 2019 ఎన్నికల్లో తన తనయుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డిని పోటీ చేయించారు. ఆయన ఈ ఎన్నికల్లో పరాజయం పొందారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం క్రియాశీల రాజకీయాల్లో ఉంటున్న ఆయన మీట్‌ద ప్రెస్‌లో పలు అంశాలకు సంబంధించి చర్చించారు. మీరు నియోజకవర్గంలో అందుబాటులో ఉండటం లేదన్న కార్యకర్తల అసంతృప్తిపై ప్రశ్నించగా గడచిన మూడేళ్ళలో ఎన్నో సంఘటనలు తన కుటుంబంలో చోటు చేసుకున్నాయన్నారు. అంతేకాక ఎన్నికలంటే ఆషామాషి కాదని కరెన్సితోముడిపడి ఉంటుందన్నారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రాన్ని 35 సంవత్సరాలు పరిపాలించిన బొజ్జలగోపాలకృష్ణారెడ్డి హయాంలో క్షేత్రం పవిత్రను పరిగణలోకి తీసుకొని రౌడీయిజాన్ని దరిదాపుల్లో చేరనీయలేదన్నారు. అంతేకాక ఎటువంటి పరిస్థితిలో కూడా పోలీసులకు పెత్తనం కల్పించలేదన్నారు. నేడు పుణ్యక్షేత్రంలో మూడున్నర ఏళ్ళ పాలనలో 8హత్యలు చోటుచేసుకున్నాయి. పోలీసులు రాజకీయ నాయకుల తాబేదార్లుగా మారారు. ఆడబిడ్డలకు రక్షణ కరువైందన్నారు. తాము అధికారంలో ఉన్నపుడు ఇలాంటి వాతావరణం లేదన్నారు. తన తండ్రి నడచినబాటలోనే నడిచి ' ప్రజలకు సుపరిపాలన అందిస్తామని' సుధీర్‌రెడ్డి వివరించారు. అభివృద్ధియే అజెండాగా, నియోజకవర్గంలో నీతి నిజాయితేయే లక్ష్యంగా ప్రజలకు అండగా ఉన్న బొజ్జల కుటుంబం నుంచి వచ్చిన తాను ఆయన అడుగుజాడల్లోనే నడిచి మంచి పేరు తెస్తానని తెలిపారు. ప్రస్తుత పరిపాలనలో ' సచివాలయ వ్యవస్థ గూఢచారి' వ్యవస్థగా మారిందన్నారు. ఇక రెవెన్యూ వ్యవస్తపరిశీలిస్తే రాజకీయ నాయకులకు దళారులుగా మారారని భూకబ్జాలకు, దందాలకు అండగా నిలిచి సామాన్యులు అక్కడ అడుగుపెట్టలేని దుస్థితి కల్పిస్తున్నారని ధ్వజమెత్తారు. తాము అధికారంలోకి వస్తే మూత పడ్డ స్కిట్ఇ ంజనీరింగ్ కళాశాలను పున:ప్రారంభించుటకు ప్రయత్నిస్తామన్నారు. గతంలోనే జెయన్‌టియుకుఅ ప్పగించుటకు ఫైల్ నడిచిందన్నారు. ఇక నిజాయితికి సంబంధించి మాట్లాడుతున్న నియోజకవర్గ నాయకుడు 30 సంవత్సరాల్లో సాధించని ప్రగతి మూడేళ్ళలో సాధించామని చెబుతున్నారని అయితే మున్సిపల్ పరిధిలో ఒక్క రోడ్డు మరమ్మత్తులు చేసారా? ఇక ఏ వీధిలో అయినా వెలగని లైట్లను వెలిగిస్తున్నారా? ఎన్నికల నామినేషన్ అఫిడివిట్లోతన ఆస్తి కార్లు, బంగళాలు, నగదు కలుపుకొని కోటిన్నర చూపిన నాయకుడు కోట్లుఎలా విరాళాలు అందిస్తున్నారని ఇవన్ని ఎక్కడ నుంచి వచ్చిందని ప్రశ్నించారు.

# శ్రీకాళహస్తి ఆలయంలోకి సెల్‌ఫోన్లు నిషేధం

## కార్తీకమాసంలో సంస్కరణలు

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 27 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా లోని ప్రముఖ శైవక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తీక మాసం పలు సంస్కరణలు చేపట్టినట్లు గురువారం ఆలయ



ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు శ్రీనివాసులు వారి సహాచరులు పత్రికా విలేకరుల సమావేశంలో తెలిపారు. ముఖ్యంగా ఈ మాసం అంతా భద్రతా దృష్ట్యా సంస్కరణలు, నిబంధనలను తప్పక ఆచరించాలని తాము అధికారులతో కూడా సమావేశం జరిపి సూచించినట్లు వివరించారు. ఎవ్వరినైనా సరే, చివరకు ఆలయ సిబ్బంది కూడా నిబంధనలను పాటించి ఆలయ పవిత్రతను కాపాడాలని కోరారు. అయితే ఈ మాసంలో ఆలయానికి మహిళా భక్తుల రద్దీ విపరీతంగా ఉంటుందని శివాలయంలో దీపం వెలిగిస్తే మంచిదనే భావం ఉందన్నారు. దీనికి అనుగుణంగా మహిళలు దీపాలు వెలిగించుకోనుటకు బిక్షాల గోపురం-రంగుల గోపురం మధ్య ప్రత్యేకంగా స్థలం కేటాయించినట్లు తెలిపారు. ఆలయంలో వాతావరణ కాలుష్యాన్ని కాపాడటానికి ముందుజాగ్రత్తగా దీపాలు నిషేధించామన్నారు. అయితే భక్తుల మనోభావాలను పరిగణలోకి తీసుకొని ఆలయానికి సమీపంలోనే ప్రాంగణం పక్కనే దీపాలు వెలుగించుకొను వెసులుబాటు కల్పించామన్నారు. శ్రీకాళహస్తీశ్వరా లయంలో కంచుగడప దాటి సెల్‌ఫోన్లు నిషేధించినట్లు చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు. అయితే భక్తుల సెల్‌ఫోన్లు భద్రపరచుకొనుటకు ప్రత్యేకంగా సెల్‌ఫోన్ల కౌంటర్ ఏర్పాటుచేసి ఉన్నామని వివరించారు. అందుకే ఆలయంలోని నిషేధించినట్లు తెలిపారు. ఇక ఆలయంలో పవిత్రను, పవిత్రభావాన్ని కాపాడటానికి అందరితో చర్చించిన మీదట కీలక ,నిర్ణయం తీసుకున్నామన్నారు. ఆలయ ఉద్యోగులు దేవాదాయశాఖ సూచించిన మేరకు యూనిఫారం ధరించి విధులకు హాజరు కావాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇక ఇక్కడకు వచ్చే భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించి స్వామి అమ్మవార్లను దర్శించుకోవాలని కాబట్టి భక్తులు దేవస్థానం నిర్ణయంతో సహాకరించాలని కోరారు. ఈ నిబంధనలను త్వరలో ఖచ్చితంగా అమలు చేయనున్నట్లు వివరించారు. శ్రీకాళహస్తీశ్వ రాలయంలో సాధారణ రోజుల్లో కొందరు విఐపిలకు, ప్రోటోకాల్ నాయకులకు అంతరాలయ దర్శనం ఏర్పాటుచేస్తున్నామని అయితే కార్తీక మాసం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది అంతేకాక ఎన్నో ప్రధాన ఉత్సవాలు, ఉన్నాయి కాబట్టి అంతరాలయ దర్శనాలను పూర్తిగా రద్దు చేసామన్నారు. ఇక అభిషేకాల సమయంలో అంతరాలయంలో కూర్చొబెట్టి వీక్షించే అవకాశం ఉందని ఈ నేపథ్యంలో సంప్రదాయ దుస్తులు ధరిస్తేనే అనుమతిస్తామన్నారు. అంతేకాక ప్రోటోకాల్, విఐపిలు కూడా ఆలయానికి సంప్రదాయ దుస్తులతో హాజరు కావాలని కోరారు. ఆలయానికి సంబంధించిన పవిత్రను ప్రతి ఒక్కరు కాపాడటానికి సహాకరించాలని కోరారు. ఈ సమావేశంలో ధర్మకర్తల మండలి సభ్యులు సాదన మునస్వామి, కొండూరు సునీత, రమాప్రభ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర ఇమేజ్‌ను దెబ్బతీసే కుట్ర

## మంత్రి గుడివాడ అమర్‌నాథ్



**ప్రభాతవార్త, విశాఖపట్నం :** ఉత్తరాంధ్ర బ్రాం డ్ ఇమే జ్‌ను దెబ్బ తీసేందుకు టీడీ పీ అధినేత చంద్రబాబు కుట్ర పన్నుతున్నారని, దీనికి ఉత్తరాంధ్ర నేతలు వత్తాసు పలుకుతున్నారని మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం సాయంత్రం ప్రభుత్వ అతిధిగృహంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అమరావతి రైతుల యాత్ర ఆగిపోవడంతో తట్టుకోలేక తెలుగుదేశం నేతలు కొత్త సినిమాకు తెర తీశారన్నారు. శుక్రవారం నుంచి అయిదు రోజుల పాటు వివిధ రూపాల్లో ఆందోళనలు చేపట్టేందుకు కుట్ర పన్నారని ఆరోపించారు. దీనికి ఉత్తరాంధ్రకు చెందిన టీడీపీ నాయకులు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. ఉత్తరాంధ్రాకు ఏం కావాలో చెప్పాల్సింది పోయి అమరావతి కోసం పాకులాడుతున్నారని దుయ్యబట్టారు. 1983 తరువాత 22 సంవత్సరాల పాటు అధికారంలో ఉన్న టీడీపీ నేతలు ఉత్తరాంధ్రకు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఉత్తరాంధ్రపై విషం చిమ్ముతూ అమరావతి వైపు పెట్టుబడులు వెళ్ళేలా చేస్తున్నారన్నారు. ఉత్తరాంధ్రలో గంజాయి తప్ప పంటలు పండవని టీడీపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. తాము అమరావతికి అడ్డుపడటం లేదన్నారు. అమరావతితో పాటు ఉత్తరాంధ్ర అభివృద్ధి చేయాలని కోరుతున్నామన్నారు. అది తప్పుకాదన్నారు. విశాఖ అభివృద్ధి చెందితే అమరావతికి పెట్టుబడులు రావన్న భయం చంద్రబాబుకు ఉందన్నారు. విశాఖకు అన్ని రకాల సదుపాయాలు ఉన్నాయన్నారు. త్యాగం అంటే రాజధానికోసం భూముల్చింది కాదని, పరిశ్రమల కోసం భూములివ్వడం అన్నారు. మీ కోసం మీరు భూములు ఇవ్వడం స్వార్థం అని పేర్కొన్నారు. టీడీపీ హయాంలో విచ్చల విడిగా గంజాయి స్మగ్లింగ్, భూములు రికార్డుల ట్యాంపరింగ్ జరిగిందని ఇది అందరికీ తెలుసన్నారు. వెన్ను పోటు నేత నేడు ఉత్తరాంధ్రకు వెన్నుపోటు పొడిచేందుకు సిద్ధమవుతున్నారని ఆందోళనవ్యక్తం చేశారు.

# విజయవాడ - హైదరాబాద్ రహదారిపై

## హఠాత్తుగా కాలిపోయిన కారు

**జగ్గయ్యపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండల పరిధిలోగల విజయవాడ-హైదరాబాద్ రహదారి (ఎన్‌హెచ్-65)పై ప్రయాణిస్తున్న కారులో గురువారం సాయంత్రం హఠాత్తుగా మంటలు చెలరేగి కారు కాలిపోయింది. కారులో ప్రయాణిస్తున్న ఇరువురు యువకులు రెప్పపాటులో ప్రాణాలతో బయటపడ్డారు. చిల్లకల్లు ఎస్ఐ సిహెచ్ చినబాబు తెలిపిన వివరాల ప్రకారం తెలంగాణాలోని ఖమ్మం నుండి ఆంధ్రాలోని చీరాల పట్టణానికి ఇరువురు యువకులు ప్రయాణిస్తుండగా ఈప్రమాదం జరిగింది.

ఆరు నెలల క్రితమే కొన్న కొత్తకారులో ఉన్నట్టుండి ఒక్కసారిగా పొగలు వ్యాపించి నిప్పంటుకుంది. వెంటనే కారును నిలిపివేసి ఇరువురు యువకులు బయటపడ్డారు. రోడ్డుపైనే కారు కాలిపోతుండా ఎవ్వరూ ఏమి చెయ్యలేని పరిస్థితి నెలకుంది. సమాచారం అందుకున్న అనంతరం జగ్గయ్యపేట నుండి వచ్చిన అగ్నిమాపక వాహనం నిప్పును ఆర్పివేసింది. అప్పటికే కారు పూర్తిగా కాలిపోయింది. జరిగిన సంఘటనపై చిల్లకల్లు పోలీసు అధికారులు దర్యాప్తు జరుపుతున్నారు.



# గాజుల అలంకరణలో జగన్మాత వైభవం

## ఇంద్రకీలాద్రిపై భక్తుల రద్దీ





**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 27, ప్రభాతువార్త:** సకల లోకాలనేలే జగన్మాత బెజవాడ దుర్గమ్మ ఆలయంలో గురువారం జరిగిన గాజుల అలంకరణతో దుర్గమ్మ దేదీప్యమాన ప్రకాశంతో భక్తులను అనుగ్రహించింది. దుర్గమ్మ ను దర్శించడానికి భక్తులు విశేషసంఖ్యలో రావడంతో ఎటువంటి రద్దీ ఏర్పడకుండా త్వరగా దర్శనమయ్యేలా ఇఒ డి భ్రమరాంబ చర్యలు తీసుకున్నారు. అలాగే పవిత్ర కార్తీకమాసం సందర్భంగా శ్రీ స్వామి అమ్మవార్లకు ప్రదోషకాల పూజలను నిర్వహించారు. కార్తీకమాసం సందర ్భంగా సాయం సంధ్యా కాలం నిర్వహించిన సహస్ర దీపాలంకరణ సేవలో శ్రీ గంగా సమేత దుర్గామల్లేశ్వర స్వామివార్లు భక్తులను అనుగ్రహించారు. సంధ్యాకాంతి దీపాల వెలుగుల్లో స్వామి అమ్మవార్లు భక్తుల సేవలందుకున్నారు. కార్తీకమాసం ప్రత్యేక పూజలో భాగంగా సహస్ర లింగార్చన, సాయంకాలం సహస్ర దీపాలంకరణ, తదితర పూజలను నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజలను కార్తీక మాసాంతం వరకు నిర్వహిస్తారు.

**- దుర్గమ్మ సేవలో ప్రముఖులు :** దుర్గమ్మను రాష్ట్ర మంత్రి ఆర్‌కె రోజా గురువారం దర్శించుకున్నారు. మంత్రికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలను అందించి, వేదాశీర్వచనం పలికారు.



# నవంబర్ 8 నుండి 10 వరకు ఘనంగా ఉర్స్ నఖీబుల్ ఔలియా

**వేమూరు, అక్టోబరు 27, ప్రభాతవార్త:** బఫైజె గూహాని - సర్కార్ కాబా ముహమ్మద్ తాజుద్దీన్ తాజుల్ ఔలియా నాగ్‌పూరి అలైహిర్రహ్మా, బజిలే నూరాని - షహెన్ షాహె హజ్రత్ బాబా ఖాదర్‌షా ఖాదర్ ఔలియా అలై హిర్రహ్మా, పహెలాతీన్ రోజా ఉర్స్ నఖీబుల్ ఔలియా అలైహిర్రహ్మా ఖలీఫయె సర్కార్ తాజ్ వఖాదర్ ఔలియా హజ్రత్ సూఫీ ఖ్వాజా బాబా ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షాహ్ తాజ్ ఖాదరీ బగ్దాదీ అలైహిర్రహ్మా బాబె బగ్దాద్ అస్తాన అతాయె ముహమ్మద్ తాజ్ ఖాదరియా, చీమలపాడు, ఎ కొండూరు మండలం ఎన్‌టిఆర్ జిల్లాలో అయామ్ ఉర్స్ నవంబర్ 12, 13, 14 రబి ఉస్సాని 1444 హిజ్రి ముతాభిఖ్ నవంబర్ 8న గుసుల్ షరీఫ్, 9న సందల్ షరీఫ్, 10న చరాగా, శుద్దిస్నానం, గంధ మహోత్సవం, దీపారాధన కార్యక్రమాలను అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు పీర్‌జాదహ్ ముహమ్మద్ ఖ్వాజా మొహియుద్దీన్ షాహ్ తాజ్‌ఖాదరీ, సజ్జాద నషీన్ దర్బార్‌వ దర్గా షరీఫ్ హజ్రత్ సూఫీ ఖ్వాజా ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షాహ్‌తాజ్ ఖాదరీ బాబా అలైహిర్రహ్మా, ఎఎంటికె దర్బార్ షరీఫ్ చీమలపాడు గురువారం ప్రెస్‌మీట్‌లో తెలిపారు. భారతదేశం నలుమూలల నుండి కుల మతాలకతీతంగా విచ్చేస్తున్న బాబా వారి భక్తులకు భారీఎత్తున లంగర్ షరీఫ్ ఇంకా ఇతర ఏర్పాట్లు పూర్తిచేసినట్లు వీరు తెలిపారు.

# భేషజాలకు పోవద్దు.. అందరితో కలిసిమెలిసి నడవండి

## కుప్పం, మంగళగిరి సహా 111 నియోజకవర్గాల్లో ముగిసిన సమీక్షలు

**మంగళగిరి, అక్టోబర్ 27, ప్రభాతవార్త :** తెదేపా నేతలు ఎవరూ భేషజాలకు పోవద్దని..గ్రామస్థాయి వరకు అందర్ని కలుపుకొని వెళ్ళాలని తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు నియోజకవర్గాల ఇన్‌చార్జిలకు గట్టిగా సూచించారు. సీఎం జగన్‌రెడ్డి క్యారెక్టర్ ఏంటో తెలియాలి అంటే ఈ ప్రభుత్వం కుప్పంలో చేస్తున్న అరాచకాన్ని ఒక కేస్ స్టడీగా తీసుకోవచ్చని టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. పార్టీ నియోజకవర్గాల ఇన్‌చార్జీలతో రివ్యూల్లో భాగంగా గురువారం కుప్పం నేతలతో సమీక్ష నిర్వహించారు. 11మంది క్లస్టర్ ఇన్‌చార్జీలు, మండల పార్టీ అధ్యక్షులతో పాటు మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, నియోజకవర్గ ఇన్‌చార్జి పిఎస్ మునిరత్నం, మనోహర్, త్రిలోక్‌తోపాటు పలువురు నేతలు హాజరయ్యారు. సభ్యత్వ నమోదు, బాదుడే బాదుడు నిర్వహణ, ఓటర్ వెరిఫికేషన్ సహా పార్టీ



కార్యక్రమాలపై అధినేత రివ్యూ చేశారు. కుప్పంలో ప్రజలు అభిమానంతో తనను గెలిపిస్తూ వస్తున్నారని...పులివెందుల మాదిరిగదా భయపెట్టి ఓట్లు వేయించుకోవడం లేదని చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో ఒకే సింబర్‌పై అన్ని సార్లు గెలిచిన నియోజకవర్గాలు కుప్పం, హిందూపురం అని చంద్రబాబు గుర్తుచేశారు. కుప్పంలో నేతలను, కార్యకర్తలను కేసులు దాడులు, కుల విద్వేషాలతో నైతికంగా దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని దీన్ని స్థానిక నాయకత్వం సమర్థంగా తిప్పి కొట్టాలని నేతలకు సూచించారు. ఈ సందర్భంగా సమీక్షకు వచ్చిన నేతలు స్థానికంగా జరుగుతున్న పరిణామాలను అధినేత నారా చంద్రబాబు దృష్టికి తెచ్చారు. పార్టీ నేతలపై పెట్టిన అక్రమ కేసులు అరెస్టులు తమను భయపెట్టలేదని పైగా అంతా ఇప్పుడు మరింత ఐక్యంగా పోరాడుతున్నామని చెప్పారు. ఈ తరహా ప్రభుత్వ పోకడలతో ప్రజల్లో అధికార పార్టీపై తీవ్ర వ్యతిరేకత వచ్చిందని వివరించారు. మంగళగిరి నియోజకవర్గంపై ఇన్‌చార్జీ నారా లోకేష్‌తో పార్టీ అధినేత సమీక్ష జరిపారు. పార్టీ కార్యక్రమాలు, కమిటీల నియామకం స్థానిక నేతల పనితీరు వంటి అంశాలపై తన వద్దనున్న నివేదికల ఆధారంగా రివ్యూ చేశారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత 1983, 1985ఎన్నికల్లో మంగళగిరిలో టిడిపి గెలిచిందని, 1989నుంచి 2009వరకు జరిగిన 5ఎన్నికల్లో పొత్తుల్లో భాగంగా మిత్రపక్షాలకు టిక్కెట్లు ఇవ్వాల్సి వచ్చిందని చంద్రబాబు అన్నారు. పొత్తుల్లో రెండు దశాబ్ధాల పాటు మంగళగిరి సీటు వేరు పార్టీలకు ఇచ్చుకుంటూ వచ్చిన కారణంగా నియోజకవర్గంలో అప్పట్లో పార్టీ బలోపేతం కాలేదని చెప్పారు. 2019 ఎన్నికల తర్వాత పార్టీ యాక్టివిటీ పెంచడం, కార్యకర్తల సంక్షేమం చూడడం, ఇతర కార్యక్రమాల కారణంగా మంచి మార్పు కనిపిస్తుందని చంద్రబాబు అన్నారు. అయితే దీన్ని మరింత ముందుకు తీసుకెళ్ళాలని తిరుగులేని విజయంతో మంగళగిరిలో కొత్తచరిత్ర రాయాలని ఇన్‌చార్జీ లోకేష్‌కు పార్టీ అధినేత సూచించారు. గురువారం 4నియోజకవర్గాల ఇన్‌చార్జీలతో ముఖాముఖీ భేటీలు జరిగాయి. కరూ ్నలు ఇన్‌చార్జీ టిజి భరత్, ఇచ్ఛాపురం ఇన్‌చార్జీ బెందాళం అశోక్ రివ్యూలకు హాజరయ్యారు. ఇప్పటికి మొత్తం 111 నియోజకవర్గాల ఇన్‌చార్జీలతో ముఖాముః సమీక్షలు ముగిశాయి.

## ఆలిండియా షూటింగ్ బాల్‌పోటీలకు ఎంపికైన కెజిబివి విద్యార్థిని

**ఎ కొండూరు, అక్టోబరు 27, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం మండల కేంద్రమైన ఎ కొండూరులోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం విద్యార్థిని 29, 30 తేదీల్లో మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో జరిగిన ఆలిండియా షూటింగ్ బాల్ పోటీ లకు ఎంపికై ప్రతిభ కనపర్చినట్లు కెజిబివి ప్రిన్సిపాల్ ఎస్‌కె మీరున్నిసాబేగం గురు వారం ప్రెస్‌మీట్‌లో తెలిపారు. ఎ కొండూరు మండలం రే పూడి తండాకు చెంది న భూక్యా త్రివేణి అనే గిరిజన విద్యార్థినికి ఈ పోటీల్లో తర్ఫీదు ఇచ్చిన పిఇటిలు సిహెచ్ రాఘవేంద్రమ్మ, అపర్ణలను ప్రిన్సిపాల్ మీరునున్నిసా బేగం విద్యార్థిని తల్లిదండ్రులు అభినందించారు. మారుమూల గిరిజన తండా గ్రామంలో ఒక పేద గిరిజన



తండా గ్రామంలో ఒక పేద గిరిజన కుటుంబంలో పుట్టి విద్యతో పాటు, క్రీడల్లో నైపుణ్యం చూపించడం స్థానిక కెజిబివి కళాశాలకు, రేపూడి తండా మండల ప్రాంత గిరిజన ప్రాంతాలకు గర్వకారణం అని జడ్పీటిసి మెంబర్ వైసిపి మండల కన్వీనర్ భూక్యా గనియానాయక్ పేర్కొన్నారు. ఈ విద్యార్థిని ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలు అవరోధించాలని గనియా ఆకాంక్షించారు.

# ఇక రవాణా వ్యవస్థ పటిష్టం

>> కీలకమైన బెంగుళూరు- విజయవాడ ఎక్స్‌ప్రెస్‌హైవేతో సహా రూ.7500కోట్ల విలువైన ప్రాజెక్టులకు ఆమోదం తెలిపారన్నారు. రాష్ట్రంలో జాతీయరహదారుల నిర్మాణానికి సంబంధించి అధికారులు నిత్యం కేంద్ర ఉపరితల రవాణాశాఖతోను, జాతీయ రహదారుల అభివృద్ధిసంస్థలతోను అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. పోర్టుల అభివృద్ధి, రహదారుల అభివృద్ధి, పారిశ్రామికరణ దిశలో ప్రభుత్వం చేపట్టిన కార్యచరణ నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేయాలన్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత పనులకు అనుమతి, నిధుల విడుదల తదితరంశాలు విషయంలో అధికారులు సంబంధిత కేంద్ర మంత్రిత్వశాఖతో సమన్వయం చేసుకోవాలన్నారు. గత ప్రభుత్వ హయంలో రాష్ట్రంలో రహదారుల నిర్మాణం పూర్తిగా నిర్లక్ష్యం చేయబడిందన్నారు. తమ ప్రభుత్వ హయంలో జాతీయరహదారుల నిర్మాణం కేంద్ర సహకారంతో సహకారంతో వేగవంతంగా జరుగుతుందన్నారు. 2013-14లో రోజుకు 12కిలో మీటర్లు మాత్రమే రహదారుల నిర్మాణం జరిగిందన్నారు. ప్రస్తుతం ప్రతి రోజూ 30కిలోమీటర్లు రహదారుల నిర్మాణం జరుగుతోందన్నారు. ప్రాజెక్టుల కోసం భిన్న మార్గాల్లో నిధులు సేకరించడంతో పాటుగా, టీపీటీ(టోల్-నిర్వాహణ-బదిలీ) పద్దతిలో ప్రాజెక్టులు చేపడుతున్నట్లు వివరించారు. టిఒటి ప్రక్రియలో తొలుత 682కిలో మీటర్లుకు సంబంధించి 30ఏళ్లకుగాను రూ.10కోట్లు ఆదాయం లభించడం జరిగిందన్నారు. వీటిల్లో మన రాష్ట్రంలో 442 కిలో మీటర్ల రహదారులు ఉన్నాయన్నారు. గ్రీన్‌ఫిల్డ్ ఎక్స్‌ప్రెస్ రోడ్డుల్లో 375కిలో మీటర్లు పొడవైన ఆరు రహదారులనున్నాయన్నారు. ప్రధాని నరేంద్రమోడీ దేశవ్యాప్తంగా 7600ల కిలోమీటర్లు గ్రీన్‌ఫిల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేలను రూ.3.3లక్షల కోట్లుతో చేపట్టారన్నారు. అందులో మన రాష్ట్రంలో రోడ్లు ఉన్నాయన్నారు. రహదారుల కనెక్టివిటి వల్ల ఆర్ధికరంగం శరవేగంగా అభివృద్ధి చేందుతుందన్నారు. రాష్ట్రంలో 6880కిలో మీటర్లు మేరకు జాతీయ రహదారుల విస్తరణ పెరిగిందన్నారు. రాష్ట్రంలో రూ.15,592కోట్లు విలువైన రహదారుల ప్రాజెక్టులు పూర్తయ్యాయన్నారు. 1411 కిలో మీటర్లుకు సంబంధించి ఈ రోడ్డు ప్రాజెక్టులను ఇటీవల కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో కలిసి జాతికి అంకితమిచ్చామన్నారు. గిరిజన ప్రాంతాల్లో నాలుగులైన్ల రహదారి కనెక్టవిటీ కోసం రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనకు కేంద్ర ఆమోదం లభించిందని వివరించాంవిశాఖపట్టణం నుంచి విజయనగరం జిల్లా బోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వరకు బీచ్ రోడ్డును అభివృద్ది చేయనున్నట్లు తెలిపారు. కార్యనిర్వహక రాజధానిగా అభివృద్ధి చేయాలనుకుంటున్న క్రమంలో ఈ రహదారి నిర్మాణం అవసరమన్నారు, రాష్ట్రంలో జాతీయ రహదారుల అభివృద్ధి, నూతనంగా అనుసంధాన రోడ్లు నిర్మాణం తదితరంశాలపై సిఎం జగన్మోహనరెడ్డి అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. రాజమండ్రి - రంపచోడవం- కొయ్యూరు,-అరకు- బౌదారా- విజయనగరం రహదారుల అనుసంధానం చేస్తూ నిర్మించేందుకు కేంద్రం అనుమతించిందన్నారు,.తూర్పు గోదావరి, విశాఖపట్టణం, విజయనగరం జిల్లాలోని సుదూర గిరిజన ప్రాంతాలను కలిపే సుమారు 380కిలో రెండు లైనుల రహదారి నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపిందన్నారు. మైదుకూరు-బద్వేలు-నెల్లూరు, మదనపల్లె-పీలేరు-తిరుపతి, అనంతపురం-గుంటూరు, కర్నూలు-దోర్నాల, అనంతపురం-మైదుకూరు రహదారులకు రాష్ట్ర పంపిన ప్రతిపాదనలపై కేంద్రం సుముఖతను వ్యక్తం చేసింది, ఈ దారుల నిర్మాణానికి మంజూరు నిచ్చిందన్నారు. అనంతపురంలో రహదారి విస్తరణ, ఎన్‌హెచ్-42కు అనుసంధానం, పట్టణంలో ఆర్వోబీతో సహా నాలుగు వరుసల రహదారి కోసం గత ఆర్థిక సంవత్సరంలో జాతీయ రహదారుల వార్షిక ప్రణాళికలో ఇప్పటికే కేంద్రం రూ.90కోట్లు కేటాయించిందన్నారు. అయితే రూ.220కోట్లు మంజూరు చేయాలన్న రాష్ట్రప్రతిపాదనలను కేంద్రానికి పంపినట్లు వివరించారు, ఉభయగోదావరి జిల్లాలకు మంచి అనుసంధానంగా నిలిచే ఎన్‌హెచ్-216 నరసాపురం బైపాస్ నిర్మాణంలో భాగంగా వశిష్టగోదావరిపై వంతెన నిర్మాణం చేయాల్సివుందన్నారు. ఇందుకు అవసరమైన నిధులు, ఇతరంశాలపై కేంద్ర సహకారాన్ని కోరుతూ ప్రతిపాదనను పంపినట్లు వివరించారు. ఎన్‌హెచ్-67లో భాగంగా కావలి, ఉదయగిరి, సీతారామపురం మధ్య ఉన్న రెండు వరుసల రహదారిని అభివృద్ధి చేయాల్సివుందన్నారు. ఇందుకోసం దాదాపుగా రూ.450కోట్లు వ్యయం అవుతుందని అంచనా వేసినట్లు తెలిపారు. 2020-21 జాతీయ రహదారుల వార్షిక ప్రణాళికలో ఆ మేరకు అదనంగా నిధులు మంజూరు చేయాల్సివుందన్నారు. ఈ రహదారి వల్ల నెల్లూరు, వైఎస్సా ఆర్ కడప జిల్లా, ప్రకాశం, చిత్తూరు జిల్లాల మధ్య కనెక్టివిటీ ఏర్పడుతుందన్నారు. రాష్ట్రంలో కీలకమైన 25 రహదారుల అనుసంధానికి సంబంధించి మొత్తంగా ఎనిమిది ప్రతిపాదనలను రాష్ట్రం నుంచి పంపామన్నారు. వీటికి కేంద్రం అనుమతి లభిస్తే రాష్ట్రంలో దాదాపు అన్ని ప్రాంతాలకు నడుమ కనెక్టివిటి పెరుగుతుందన్నారు.

28-10Pg10exHMNWJQEK:Layout 1 10/28/22 12:13 AM Page 1







# ఇకపై బిసిసిఐ పే ఈక్విటీ పాలసీ

## పురుష క్రికెటర్లతో సమానంగా మహిళా క్రికెటర్లకు చెల్లింపు

**న్యూఢిల్లీ:** క్రికెట్‌లో ఇక పురుష క్రికెటర్లతో సమానంగా మహిళా క్రికెటర్లకు మ్యాచ్‌ఫీజులు చెల్లించాలని క్రికెట్ అత్యున్నత నిర్ణాయక మండలి బిసిసిఐ నిర్ణయించింది. బిసిసిఐ గౌరవ కార్యదర్శి జైషా మాట్లాడుతూ కాంట్రాక్టులో ఉన్న భారత మహిళా క్రికెటర్లకు పే ఈక్విటీ పాలసీని అమలుచేస్తున్నట్లు చెప్పారు. దీనితో ఇపుడు పురుషులు, మహిళా క్రికెటర్లకు మ్యాచ్‌ఫీజు ఒకేవిధంగా ఉంటుంది. బిసిసిఐ వివక్షను రూపుమాపడంతో మొదటి అడుగు వేసినట్లు జైషా ప్రకటించారు. బిసిసిఐ మహిళాక్రికెటర్లకు పురుషులతోసమానంగా మ్యాచ్‌ఫీజు ఇకనుంచి చెల్లిస్తామని తెలిపారు. టెస్ట్‌క్రికెట్‌మ్యాచ్‌కోసం రుసుములు వరుసగా రూ.15 లక్షలు, వన్డే ఇంటర్నేషనల్ మ్యాచ్‌కి రూ.ఆరు లక్షలు, టి20 మ్యాచ్‌కి రూ.3 లక్షలుచెల్లిస్తామని తెలిపారు. బిసిసిఐ నిర్ణయాన్ని భారత మాజీ క్రికెటర్ హార్భజన్‌సింగ్‌ప్రశంసించారు. బిసిసిఐ ఇతర క్రీడాసంస్థలకు ఒక ప్రమాణం నిర్దేశించిందని, ఇది ఆటలో మహిళల భాగస్వామ్యం పెంచేందుకు దోహదంచేస్తుందనినిజంగా ఇదొక చరిత్రాత్మక మైలురాయి అని అన్నారు. మాజీ కెప్టెన్ మిథాలిరాజ్ బిసిసిఐ నిర్ణయంపై హర్షం ప్రకటించారు. ఇదొక మంచి రోజని దేశంలో మహిళల క్రికెట్ ప్రోత్సాహానికి ఇదొక చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. వచ్చే ఏడాది మహిళల ఐపిఎల్‌తోపాటు పే ఈక్విటీపాలసీ భారత్‌లోమహిళా క్రికెట్ కొత్తశకానికి నాందిపలికినట్లయిందని అన్నారు. 2020లో ప్రపంచకప్‌లో ఫైనల్‌కు చేరిన భారత మహిళా టీమ్ బర్మింగ్‌హామ్ వేదికగా జరిగిన కామన్వెల్త్‌క్రీడల్లో రజతపతకంతో మెరిసారు. ఇక ఆసియాకప్ టోర్నీని కైవసంచేసుకున్నారు.



## మ్యాచ్ మధ్యలో స్టాండ్స్‌లో గర్ల్‌ఫ్రెండ్‌కు ప్రపోజ్ చేసిన యువకుడు

### ఐసిసి ఇన్‌స్టాలో వైరల్

**పెర్త్:** పార్కులోనో ఎవ్వరూ లేకుండాచూసి రహస్యప్రదేశాల్లోనూ అబ్బాయిలు అమ్మాయిలకు ప్రపోజ్‌చేసే రోజులుపోయాయి. ఇపుడు క్రికెట్ స్టేడియంలు వేదిక అయ్యాయి. నెదర్లాండ్స్ భారత్ మ్యాచ్‌జరుగుతుండగా ఒక వ్యక్తి స్టాండ్‌లో తన గర్ల్‌ఫ్రెండ్‌కు ప్రపోజ్‌చేసాడు. ఆ యువకుడి ప్రపోజ్‌కు అమ్మాయికూడా ఓకే చెప్పేసింది. ఈ వీడియోను ఐసిసి ఇన్‌స్టాగ్రామ్‌లో అప్‌లోడ్‌చేసింది. నెదర్లాండ్స్ బ్యాటింగ్‌లో ఇన్నింగ్స్ ఏడవ ఓవర్‌లో ఈఘటన జరిగింది. నెదర్లాండ్స్ 28/2 స్కోరుతో ఉన్నపుడే ఆ యువకుడు అమ్మాయికి ప్రపోజ్‌చేసాడు. ఐపిఎల్ 2021లో చెన్నై సూపర్‌కింగ్స్ పేసర్ దీపక్ చాహర్ కూడా తన స్నేహితురాలికి క్రికెట్ గ్యాలరీ స్టాండ్స్‌లోనే ప్రపోజ్‌చేసిన సంగతి తెలిసిందే. అప్పట్లో ఆ ప్రపోజ్ నెట్టింట వైరల్‌గా మారింది. ఇపుడు ఈ యువకుడు స్టాండ్స్‌లోచేసిన ప్రపోజ్‌కూడా ఏకంగా ఐసిసి తన ఇన్‌స్టాలో అప్‌లోడ్‌చేసి నెట్టింట వైరల్‌చేసింది.

# గాయంతో శ్రీలంక స్టార్‌పేసర్ దూరం

**పెర్త్:** టి20 ప్రపంచకప్‌లో శ్రీలంక జట్టును గాయాలు వీడటంలేదు. ఇప్పటికే ముగ్గురు టాప్ ఆటగాళ్ల గాయాలతో జట్టును వీడగా తాజాగా లంక స్టార్‌పేసర్ బినురా ఫెర్నాండో కూడా జట్టును వీడాల్సి వచ్చింది. తొడ కండరాల గాయంతో టి20 ప్రపంచకప్‌నుంచి వైదొలిగాడు. ఆతనిస్థానంలో 27 ఏళ్ల ఆసిత ఫెర్నాండోను ఎంపికచేసినట్లు లంక క్రికెట్‌బోర్డు వెల్లడించింది. ఐర్లాండ్‌తో తొలిమ్యాచ్‌లో గెలిచిన లంకకు తర్వాత ఆస్ట్రేలియా చేతిలో పరాజయమే ఎదురైంది. ఆసీస్‌తో మ్యాచ్‌లో బౌలింగ్‌చేసిన బినురా ఫెర్నాండో తన తొలి ఓవర్‌లోనే గాయపడ్డాడు. ఓవర్‌ఐదో బంతి వేస్తుండగా తొడ కండరాలుపట్టేయడంతో మ్యాచ్‌నుంచి పక్కకు తప్పుకున్నాడు. అప్పటినుంచి గాయంనుంచి కోలుకుని ఫెర్నాండో తాజాగా టి20 ప్రపంచకప్ మొత్తానికే దూరం అయినట్లు బోర్డు ప్రకటించింది. ఇప్పటికే దనుష్క గుణతిలక, దుష్మంత చమీరా, దిల్షాన్ మధుషనకలు గాయాలతో జట్టును వీడారు. గ్రూప్‌వన్‌లో ఉన్న శ్రీలంక ఒక గెలుపు, ఒక ఓటమితో పాయింట్లపట్టికలో రెండోస్థానంలో ఉంది. శనివారం సిడ్నీలో కివీస్‌తో తలపడుతోంది.

# నెదర్లాండ్స్‌పై భారత్ గెలుపు

## 56 పరుగుల తేడాతో డచ్‌జట్టు ఓటమి







**సిడ్నీ:** టి20 ప్రపంచకప్‌లో భాగంగా నెదర్లాండ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ 56 పరుగుల తేడాతో విజయం సాధించింది. ముందు బ్యాటింగ్‌చేసిన భారత్ 20 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 179 పరుగులుచేసింది. బదులుగా డచ్ నెదర్లాండ్స్ జట్టు 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 123 పరుగులకే ఆలౌట్ అయింది. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన నెదర్లాండ్స్‌ను భువీ భయపెట్టాడు. తొలి ఓవర్ మెయిడిన్ వేసిన భువీ మూడో ఓవర్‌కూడా మెయిడిన్‌వేయడంతోపాటు విక్రమ్‌జిత్‌సింగ్ వికెట్‌తీసాడు. తొమ్మిది బంతుల్లో ఒకే ఒక్క పరుగుచేసిన విక్రమ్‌ను ఔట్ చేసాడు. వేగంగా ఆడిన ఓడౌడ్ 16 పరుగులతో అక్షర్‌పటేల్ బౌల్డ్‌చేసాడు. దీనితో నెదర్లాండ్స్ 20 పరుగులకే ఓపెనర్లు వికెట్లు నష్టపోయింది. తర్వాత బౌలర్లు వరుసగా నెదర్లాండ్స్ వికెట్లు తీసారు. భారత బౌలర్లలో భువీ మూడు ఓవర్లలో తొమ్మిదిపరుగులిచ్చి రెండు వికెట్లు తీస్తే అర్షదీప్, అక్షర్‌పటేల్, అశ్విన్‌లు కూడా తలో రెండు వికెట్లు తీసారు. నెదర్లాండ్స్ జట్టులో టాప్ స్కోరరుగా నిలిచిన ప్రింగ్లే 20ను మహ్మద్ షమీ పెవిలియన్‌చేర్చాడు. అంతకుముందు టాస్ గెలిచిన రోహిత్‌శర్మ ముందుగా బ్యాటింగ్‌చేయడానికి మొగ్గు చూపించారు.

కెఎల్‌రాహుల్ మరోసారి విఫలం కాగా రోహిత్‌శర్మ అర్ధసెంచరీతో టచ్‌లోకి వచ్చాడు. విరాట్‌కోహ్లీ అర్ధశతకంతో కీలక ఇన్నింగ్స్ ఆడగా దూకుడుగా ఆడిన సూర్య చివరి బంతికి సిక్స్‌బాది అర్ధసెంచరీపూర్తిచేసుకున్నాడు. దీనితోభారతజట్టు రెండు వికెట్లనష్టానికి 179 పరుగులుచేసింది. కోహ్లీ సూర్య మూడు వికెట్‌కు అజేయంగా 48 బంతుల్లో 95 పరుగులు జోడించారు. 25 బంతుల్లో 51పరుగులతో నాటౌట్‌గా నిలిచిన సూర్యకుమార్‌యాదవ్‌కు ప్లేయర్ ఆఫ్‌దిమ్యాచ్ అవార్డు లభించింది. ఈ విజయంతో గ్రూప్టులో భారత్ పాయింట్లపట్టికలో అగ్రస్థానంలో ఉంది.

# బంగ్లాదేశ్‌ను చిత్తుచేసిన దక్షిణాఫ్రికా

## 104 పరుగుల తేడాతో భారీ విజయం




**సిడ్నీ:** టి20 ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికా జట్టు బోణీచేసింది. సిడ్నీ వేదికగా బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో బంగ్లాను ఓడించింది. 206పరుగుల భారీ టార్గెట్‌తో బరిలోకి దిగిన బంగ్లాదేశ్ కేవలం 16.3 ఓవర్లలో 101 పరుగులకే ఆలౌట్ అయింది. దీనితో దక్షిణాఫ్రికా 104 పరుగుల తేడాతో విజయం సాధించింది. బంగ్లా బ్యాటర్లలో లిటన్ దాస్ 31 బంతుల్లో 34పరుగులు, సౌమ్యసర్కార్ 15 పరుగులుచేసి పర్వాలేదనిపించారు. మిగిలిన బ్యాటర్లు విఫలం అయ్యారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో అన్రిచ్‌నోర్జే, నాలుగు వికెట్లతో దుమ్మురేపాడు. షంసీ మరో మూడు వికెట్లతో సత్తాచూపించాడు. 206 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లాకు మంచి స్టార్ట్ లభించింది. కగిసో రబాడా వేసిన ఓవర్‌లోనే ఏకంగా 17 పరుగులు చేసారు బంగ్లా ఓపెనర్లు. తర్వాతనుంచి దక్షిణాఫ్రికా బౌలర్ల షో ప్రారంభించారు. అన్రిచ్‌నోర్జే ఖాతాలోనే తొలిమూడు వికెట్లు పడిపోయాయి. 39 పరుగులకే మూడు వికెట్లునష్టపోయింది. తర్వాతకూడా ఏదశలోను టార్గెట్‌దిశగా బంగ్లా ఇన్నింగ్స్ సాగలేదు. సఫారీ బౌలర్లు వరుసవిరామాల్లో వికెట్లు తీస్తూ బంగ్లా బ్యాటర్లపై ఒత్తిడిపెంచారు. అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్‌చేసిన దక్షిణాఫ్రికా బ్యాటర్లు రెచ్చిపోయారు. 20 ఓవర్లలో ఐదు వికెట్లు నష్టానికి 205 పరుగులుచేసారు. రిల్లీ రూసో 56 బంతుల్లో 109 పరుగులు, ఏడుఫోర్లు ఎనిమిది సిక్స్‌లుసాధించాడు. క్వింటన్ డీకాక్ 38 బంతుల్లో 63పరుగులుచేసాడు. ఇద్దరే 168 పరుగులుచేసారు. బువమా రెండు, ట్రిస్టన్ స్టబ్స్ ఏడు, మార్కరమ్ 10 పరుగులేచేసి నిరాశపరిచారు. బంగ్లా బౌలర్లలో షకీబ్ రెండు వికెట్లుతీస్తే టస్కిన్ , ఆసిఫ్ హుస్సేన్ హసన్ మహ్మద్ తలా ఒక వికెట్ తీసారు. ఇప్పటివరకూ ఈమెగా టోర్నీలో ఇదే అత్యధికస్కోరు.

# ఐదేళ్ల సగటుకంటే పెరిగిన చమురు ధరలు

**వాషింగ్టన్, అక్టోబరు 27:** రాబోయే రెండేళ్లలో అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు తగ్గుముఖం పడతాయని ప్రపంచబ్యాంకు అంచనా వేసింది. అయితే గత ఐదేళ్ల సగటు ధరతో పోలిస్తే మాత్రం అధికంగానే ఉంటాయని తెలిపింది. చాలా దేశాల కరెన్సీల విలువ క్షీణించిన నేపథ్యంలో ధరలు తగ్గినప్పటికీ, దిగుమతులు భారంగా మారే అవకాశం ఉందని పేర్కొంది. ఫలితంగా ఆహార, ఇంధన సంక్షోభం తలెత్తొచ్చని చెప్పింది. ప్రపంచ దేశాల ఆర్థికవ్యవస్థలు మందగించడం కూడా చమురు ధరలు దిగిరావడానికి దోహదం చేస్తుందని తెలిపింది. 2023లో చమురు ధరలు 11శాతం, 2024లో 12శాతం తగ్గే అవకాశం ఉందని ప్రపంచబ్యాంకు ఓ నివేదికలో తెలిపింది. ఈ లెక్కన



బ్రెంట్ చమురు బ్యారెల్ ధర 2023లో 92 డాలర్ల వద్ద, 2024లో 18 డాలర్ల వద్ద చలించే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. గత ఐదేళ్ల సగటు ధర 60 డాలర్లతో పోలిస్తే ఇది ఎక్కువేనని తెలిపింది. సహజవాయువు, బొగ్గు ధరలు కూడా వచ్చే యేడాదిలో తగ్గుతాయని పేర్కొంది. అయినప్పటికీ, గత ఐదేళ్ల సగటుతో పోలిస్తే మాత్రం ధరలు రెండింతలకు పైగా ఉంటాయని చెప్పింది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 27:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిసాయి. ఉదయమే సానుకూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు, మధ్యాహ్నం ఒక దశలో స్వల్ప నష్టాల్లోకి జారుకున్నాయి. కానీ తిరిగి కొనుగోళ్ల మద్దతుతో చివరి అర గంటలో పుంజుకొని లాభాల్లో ట్రేడింగ్‌ను ముగించాయి. ఆసియా సూచీలు లాభాల్లో ముగియడం దేశీయ మార్కెట్లకు కలిసొచ్చింది. మరోవైపు ఆర్థిక



మాంద్యం భయాలు బలపడుతున్న నేపథ్యంలో ప్రపంచ వ్యాప్తంగా సెంట్రల్ బ్యాంకులు రేట్లను పెంచడంపై కొంత నెమ్మదించే అవకాశం ఉందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. సెన్సెక్స్ ఉదయం 59,792.32 పాయింట్ల వద్ద ప్రారంభమై, చివరికి 212.88 పాయింట్లు పెరిగి 59,756.84 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 80.60 పాయింట్లు పెరిగి 17,736.95 పాయింట్ల వద్ద స్థిరపడింది. టాటా స్టీల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, సన్‌ఫార్మా, భారతీ ఎయిర్‌టెల్, టైటాన్ కంపెనీ, యాక్సిస్ బ్యాంకు, డాక్టర్ రెడ్డీస్, ఎన్‌టిపిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, కోటక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఏసియన్ పెయింట్స్, నెస్లే ఇండియా, టెక్ మహీంద్రా, విప్రో, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాబర్ ఇండియా షేరు 4శాతం పెరిగి ఇంట్రాడేలో 551 రూపాయల వద్ద గరిష్టానికి చేరింది. జెఎస్‌డబ్ల్యూ స్టీల్ అమెరికా విభాగం ఆధునికీకరణకు ఇటలీకి చెందిన బ్యాంకు రుణ మంజూరుకు ముందుకొచ్చాయి. దీంతో కంపెనీ షేరు 5శాతానికిపైగా పెరిగింది.

# వాణిజ్యం

## వచ్చే యేడాది జీతాల పెంపు అనుమానమే

**న్యూఢిల్లీ, అక్టోబరు 27:** 2023లో ప్రపంచ వ్యాప్తంగా జీతాల పెంపుపై ఒక సర్వే నిర్వహించారు. 2023లనూ ద్రవ్యోల్బణం పెరుగుతుందని అంచనా వేయడంతో ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. కంపెనీల పనితీరు కూడా పేలవంగా ఉన్నందున ఊహించిన స్థాయిలో జీతాల పెంపు ఉండదని నిపుణులు చెబుతున్నారు. చాలా దేశాల్లో కంపెనీలు శాలరీ హైక్స్ ప్రకటించవని తెలుస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో




కొన్ని దేశాల్లోమాత్రం ప్రస్తుత వేతనం కంటే ఎక్కువ చెల్లించనున్నట్లు సర్వేలో తేలింది. అయితే ఈ జాబితాలో భారత్ ఉంటుందా అని చాలా మంది ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అధిక ద్రవ్యోల్బణం ఉన్నప్పటికీ, భారత పారిశ్రామిక వృద్ధి శుభసూచికంగానే చెప్పుకోవచ్చు. అందువల్ల వచ్చే యేడాది యథావిధిగా జీతాల పెంపును కంపెనీలు ప్రకటిస్తాయని సర్వే నివేదిక వెల్లడించడం విశేషం. కెయు కార్మికులకు 2022 చెడ్డ సంవత్సరం అని చెప్పవచ్చు. ఎందుకుంటే అక్కడి ఉద్యోగులకు సగటున 3.5 శాతం వేతనాలు పెరిగినప్పటికీ, 9.1శాతం మంది ఉద్యోగులకు మాత్రం ద్రవ్యోల్బణం కారణంగా జీతాలు తగ్గించారు. 2023లో మరో 4 శాతం మంది బ్రిటన్‌లో వేతన కోతను ఎదుర్కోవచ్చని వెల్లడైంది. 2023లో జీతాలు పెరుగుతాయని భావిస్తున్న టాప్-10 దేశాల జాబితాను ఒకసారి గమనిస్తే, ఇందులో 4.6 శాతం వేతనాల పెంపుతో భారత్ అగ్రస్థానంలో నిలిచింది. దీని తర్వాత 4శాతంతో వియత్నాం, 3.8శాతంతో చైనా, 3.4శాతంతో బ్రెజిల్, 2.3 శాతంతో సౌదీ అరేబియా, 2.2శాతంతో మలేషియా, 2.2శాతంతో కంబోడియా, 2.2శాతంతో థాయిలాండ్, 2శాతంతో ఒమన్, 1.9శాతంతో రష్యా జీతాల పెంపును ప్రకటిస్తాయని సర్వే తెలిపింది.

# ఉబెర్‌కు రూ.20వేల జరిమానా

**ముంబై, అక్టోబరు 27:** ముంబైకి చెందిన ఓ వినియోగదారుల ఫోరం ఉబర్ ఇండియాపై 20వేల రూపాయల జరిమానా విధించింది. క్యాబ్ బుక్ చేసుకున్న వ్యక్తికి ఆలస్యంగా సేవలు అందించిన కారణంగా ఈ మేరకు తీర్పు వెలువరించింది. 2018లో జరిగిన ఈ ఘటన జరగ్గా, వినియోగదారుడికి అనుకూలంగా తాజాగా తీర్పు వెలువడింది. ముంబైకి చెందిన కవితా శర్మ అనే న్యాయవాది 2018 జూన్ 12న చెన్నైకి వెళ్లాల్సిన విమానం ఎక్కాల్సి ఉంది. విమానాశ్రయానికి 36 కి.మీ దూరంలో ఆమె ఇల్లుంది. అక్కడి నుంచి ఆమె మధ్యాహ్నం 3.29గంటలకు క్యాబ్ బుక్ చేశారు. కానీ యాప్‌లో చూపించిన దాని కంటే క్యాబ్ 14 నిమిషాలు ఆలస్యంగా వచ్చింది. అదీ మధ్యలో పలుసార్లు డ్రైవర్‌కు కాల్ చేయాల్సి వచ్చిందని కోర్టుకు అందించిన ఫిర్యాదులో పేర్కొన్నారు. పైగా ఫోన్‌లో మాట్లాడుతూ, ప్రయాణాన్ని మరింత ఆలస్యంగా ప్రారంభించాడని తెలిపారు. ఆపై వేరే మార్గంలో వెళ్లి కొంత సమయం సిఎన్‌జి స్టేషన్‌లో ఆపి మరింత జాప్యం చేశాడని చెప్పారు. దీంతో 15-20 నిమిషాలు ఆలస్యమైందని తెలిపారు. అప్పటికే విమానం వెళ్లిపోయిందన్నారు. దీంతో మరో టిక్కెట్ కొనుక్కొని తర్వాతి విమానానికి వెళ్లాల్సి వచ్చిందన్నారు.




# వాట్సాప్ అంతరాయంపై ఫోకస్

**న్యూఢిల్లీ, అక్టోబరు 27:** ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సాప్ సేవల్లో ఈ నెల 25న అంతరాయం ఏర్పడిన విషయం విదితమే. భారత్‌సహా పలు దేశాలు దాదాపు 2 గంటలపాటు సేవలు నిలిచి పోయాయి. ఆ సమయంలో సందేశాలు పంపడం వీలు పడలేదని, వెబ్ వాట్సాప్ కూడా కనెక్ట్ కాలేదని యూజర్లు ఫిర్యాదు చేశారు. కొంత సమయం తర్వాత సమస్య పరిష్కారమైంది. గతంలోనూ పలుమార్లు వాట్సాప్ సేవల్లో అంతరాయం ఏర్పడినప్పటికీ ఈ స్థాయిలో సమస్య తలెత్తడం ఇదే తొలిసారి. కలిగిన అసౌర్యానికిగానూ వాట్సాప్ క్షమాపణ సైతం చెప్పింది. కానీ అందుకు గల కారణాన్ని మాత్రం వెల్లడించలేదు. ఈ వ్యవహారంపై తాజాగా భారత




ప్రభుత్వం దృష్టిసారించింది. సేవల్లో అంతరాయానికి గల కారణాలను తెలియచేయాలని వాట్సాప్‌ను వివరణ కోరింది. సాంకేతిక సమస్య కారణంగా అంతరాయం ఏర్పడిందా? సైబర్ ఎటాక్ ఏమైనా జరిగిందా? అనే కోణంలో వాట్సాప్ నుంచి ఎలక్ట్రానిక్స్, ఐటి మంత్రిత్వ శాఖ వివరణ కోరినట్లు తెలిసింది. భారత్‌కు చెందిన కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్‌తో సమన్వయం చేసుకుంటూ అంతరాయానికి గత కారణాలను అన్వేషించాలని సూచించింది. వాట్సాప్ వివరణ కోరిన విషయాన్ని కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్ కూడా ధృవీకరించారు.

# ఇండస్ ఇండ్ బ్యాంకుతో కైనటిక్ గ్రీన్ టైఅప్

**న్యూఢిల్లీ, అక్టోబరు 27:** ప్రముఖ ఎలక్ట్రిక్ వాహన తయారీ కంపెనీ కైనటిక్ గ్రీన్ ఎనర్జీ అండ్ పవర్ సొల్యూషన్స్ వినియోగదారులకు ఫైనాన్స్ సౌకర్యాలు అందించేందుకు ఇండస్ ఇండ్ బ్యాంకుతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. దేశవ్యాప్తంగా కంపెనీ డీలర్‌షిప్‌ల వద్ద తన ఈవీలను కొనే కస్టమర్లకు సులభమైన, సరసమైన ఫైనాన్స్ అందించేందుకు ఈ ఒప్పందం చేసుకున్నట్లు ఓ ప్రకటనలో తెలిపింది. కైనటిక్ గ్రీన్ ఇప్పటి వరకు 60వేల ఈవీలను విక్రయించింది. ఇండస్ ఇండ్ బ్యాంకు భాగస్వామ్యం ద్వారా వినియోగదారులు 100శాతం రుణాన్ని పొందవచ్చని, సౌకర్యవంతమైన చెల్లింపుల వ్యవధి, సరసమైన వడ్డీతో లభిస్తుందని కంపెనీ తెలిపింది. ఈ రుణ సౌకర్యం వేతనజీవుతలోత పాటు స్వయం ఉపాధి పొందే వినియోగదారులకు కూడా లభిస్తుంది. అంతేకాకుండా తక్కువ డాక్యుమెంటేషన్ ప్రక్రియ ద్వారా డిజిటల్ విధానంలో వేగవంతంగా రుణ ఆమోదం పొందవచ్చని కంపెనీ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో వివరించింది. తమ కస్టమర్లకు సరసమైన, సులభమైన ఫైనాన్స్ సౌకర్యాలు అందించడానికి ఇండస్ ఇండ్ బ్యాంకుతో కలవడం సంతోషంగా ఉంది. దీని ద్వారా ఈవీలను కొనాలని భావించే వినియోగదారులకు అనువైన బ్యాంకింగ్, చెల్లింపు సేవలు లభిస్తాయని, పరిశ్రమలో గ్రీన్ మొబిలిటీ వేగవంతమవుతుందని కైనటిక్ గ్రీన్ వ్యవస్థాపకురాలు, సిఇఒ సులజ మోత్వాని అన్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.